

ఇతర రాష్ట్రాలు, ప్రపంచ దేశాల ముఖ్యమైన పరిణామాలు
సామాజిక, ఆర్థిక, రాజకీయ పుస్తక సమీక్షలు
ప్రతి ఆదివారం 'వార్త' మెయిన్‌లో ఒక పూర్తి పేజీ

epaper.vaartha.com WWW.VAARTHA.COM

తెలుగు జాతీయ దినపత్రిక

# వార్త

విశాఖపట్నం

fb.com/vaartha Digital

Published from Visakhapatnam, Vijayawada, Hyderabad,Rajahmundry, Guntur, Nizamabad, Ongole, Warangal, Tirupathi, Kadapa, Kurnool, Anantapur, Karimnagar, Mahabubnagar, Khammam, Nellore, Nalgonda, Tadepalligudem, Srikakulam

11-7-2025 శుక్రవారం సంపుటి: 31 సంచిక: 160 పేజీలు: 16 వెల: 6.50

## బీహార్ ఓటరు జాబితా సవరణకు సుప్రీం ఓకే

## బ్రెజిల్ సహా 8 దేశాలపై ట్రంప్ భారీగా సుంకాలు

5లో

# నాణ్యమైన విద్య

## విప్లవాత్మక మార్పులతో

### కార్పొరేట్‌కు దీటుగా ప్రభుత్వ బడులు

### టీచర్లతోపాటు తల్లిదండ్రులకూ కీలకపాత్ర

### గురుపూర్ణిమ సందర్భంగా 61 వేల స్కూళ్లలో పేరెంట్, టీచర్ మీట్

### కొత్తచెరువులో ఇండోర్ స్టేడియం నిర్మాణానికి రూ. 2 కోట్లు: సిఎం చంద్రబాబు



గురువారం కొత్తచెరువులో జరిగిన మెగా పిటిఎం సమావేశంలో మాట్లాడుతున్న ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు. చిత్రంలో మంత్రి లోకేష్

**శ్రీ సత్య సాయి జిల్లా, జులై 10, ప్రభాతవార్త ప్రతినిధి:** ప్రస్తుత ఆధునిక కాలానికి అనుగుణంగా విప్లవాత్మకమైన మార్పులతో నాణ్యమైన విద్యను అందించడమే ఎన్డీఏ ప్రభుత్వ లక్ష్యమని ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు పేర్కొన్నారు. గురువారం శ్రీ సత్యసాయి జిల్లా కొత్తచెరువు మండల కేంద్రంలోని శ్రీ సత్యసాయి ప్రభుత్వ జూనియర్ కళాశాల మైదానంలో ఏర్పాటు చేసిన మెగా పేరెంట్ టీచర్స్ మీట్ కార్యక్రమంలో పాల్గొని ప్రసంగించారు. ఈ సందర్భంగా ముఖ్యమంత్రి మాట్లాడుతూ, ప్రైవేటు కార్పొరేట్ పాఠశాలలకు దీటుగా ప్రభుత్వ పాఠశాలాలను తీర్చి దిద్దుతామన్నారు. గురుపౌర్ణమి రోజున రాష్ట్ర వ్యాప్తంగా 61 వేల పాఠశాలల్లో 2.28 కోట్ల మందితో ఈ సమావేశం నిర్వహించుకోవడం సంతోషంగా ఉందన్నారు. పాఠశాలలు ఆధునిక దేవాలయాలని, జ్ఞానాన్ని అందించే పుణ్యక్షేత్రాలనీ >>2



సిద్ధూ రూపొందించిన మోటారు సైకిల్ తొక్కుతున్న డిప్యూటీ సిఎం పవన్ కల్యాణ్

# విద్యార్థులలో సృజనాత్మకత పెంచాలి

### తల్లిదండ్రులు, ఉపాధ్యాయులు సమన్వయంతో కృషి చేయాలి: డిప్యూటీ సిఎం పవన్

### సిద్దూ సైకిల్ తొక్కిన ఉపముఖ్యమంత్రి

**విజయవాడ జులై 10 ప్రభాతవార్త ప్రతినిధి:** విద్యార్థుల్లో సృజనాత్మక శక్తిని వృద్ధిచేయడం తల్లి దండ్రులు, ఉపాధ్యాయుల సమన్వయంతో సాధ్యమగుతుందని డిప్యూటీ సీఎం పవన్ కల్యాణ్ వ్యాఖ్యానించారు. రాష్ట్ర వ్యాప్తంగా మెగా పిటిఎం 2.0 పేరెంట్స్, టీచర్ల మెగా సమావేశాల సందర్భంగా ఆయన అభినందనలు తెలిపారు. ఆ మేరకు ఆయన కార్యాలయం ప్రకటన విడుదల చేసింది. పిల్లలను బడికి పంపడంతో తల్లిదండ్రుల బాధ్యత ఆగిపోదన్నారు. వారి అధ్యయనం, నడవడిక ఇతరంశాలు పరిశీలించారు. ఉపాధ్యాయులు విద్యార్థుల బోధనతో పాటు, వారి వ్యక్తిత్వ నిర్మాణంలో కీలకంగా వ్యవహరించాలన్నారు. విద్యా ర్థుల తల్లిదండ్రులు., ఉపాధ్యాయులు ఈ అంశాలపై చర్చించాలన్నారు. తద్వారా విద్యార్థి ఆసక్తిని గుర్తించి ఆ దిశలో ప్రోత్సహించవచ్చునన్నారు, పర్యావరణ పరిరక్షణ, ఆరోగ్యవంత మైన సమాజ నిర్మాణం దిశలో ఆసక్తి పెంచాలన్నారు. ప్రతి విద్యార్థిలో క్రియేటివిటీ ఉంటుంది. అది గుర్తించి వారికి అండగా నిలవాలన్నారు.

**బ్యాటరీ సైకిల్‌ను రూపొందించిన సిద్ధూని అభినందించి, రూ.లక్ష ప్రోత్సాహకం అందజేత**

అతి తక్కువ ఖర్చుత బ్యాటరీతో నడిచే సైకిల్‌ను రూపొందించిన విజయనగరం >>2

# కరవు నివారణకు శాశ్వత చర్యలు

### వచ్చే పదేళ్లకు కార్యాచరణ ప్రణాళిక తయారు చేయండి

### వ్యవసాయ అనుబంధ రంగాల అధికారులు సమన్వయంతో పనిచేయాలి

### కేంద్రంనుంచి పూర్తి సహకారం: కేంద్ర వ్యవసాయమంత్రి శివరాజ్‌సింగ్ చౌహాన్




సమావేశంలో మాట్లాడుతున్న కేంద్రమంత్రి శివరాజ్ సింగ్ చౌహాన్ చిత్రంలో రాష్ట్ర వ్యవసాయ మంత్రి అచ్చెన్నాయుడు

**పుట్టపర్తి, జులై 10 ప్రభాతవార్త :** క్షేత్రస్థాయిలో పని చేసే అధికారులకు ఎక్కడ ఎలాంటి లోపాలు ఉన్నాయనేది క్షుణ్ణంగా తెలుసని, వాటిని ఏ విధంగా ఎదుర్కోవాలి, ఎలా అధిగమించవచ్చు అనేది కార్యాచరణ ప్రణాళిక తయారు చేసి కేంద్ర ప్రభుత్వ భాగస్వామ్యంతో కరువుకు శాశ్వత పరిష్కారం ఏ విధంగా తీసుకురావచ్చు అనేదానిపై దృష్టి పెట్టాలని కేంద్ర వ్యవసాయ మరియు గ్రామీణాభివృద్ధి శాఖా మాత్యులు శివరాజ్ సింగ్ చౌహాన్ పేర్కొన్నారు. గురువారం పుట్టపర్తి పట్టణం, శ్రీ సత్యసాయి జిల్లా కలెక్టరేట్‌లోని మినీ కాన్ఫరెన్స్ హాల్‌లో దక్షిణ ఆంధ్ర ప్రదేశ్‌లోని కరువు పీడిత జిల్లాల సమీక్ష సమావేశం నిర్వహించారు. అనంతరం పుట్టపర్తి మండలం, పెడబల్లి గ్రామ పొలాల్లో రైతులు, స్వయం సహాయక సంఘాల మహిళలతో జరిగిన ముఖాముఖి సమావేశంలో కేంద్ర వ్యవసాయ, రైతుల సంక్షేమం, గ్రామీణాభివృద్ధి శాఖా మంత్రి శివరాజ్ సింగ్ చౌహాన్ ముఖ్య అతిథిగా పాల్గొన్నారు. ఈ కార్యక్రమాల్లో కేంద్ర మంత్రితోపాటు రాష్ట్ర వ్యవసాయ శాఖ మంత్రి అచ్చెన్నాయుడు, రాష్ట్ర వ్యవసాయ శాఖ డైరెక్టర్ ఢిల్లీరావు, రాష్ట్ర హార్టికల్చర్ అండ్ సిరికల్చర్ కమిషనర్ కే.శ్రీనివాసులు, శ్రీ సత్యసాయి జిల్లా కలెక్టర్ టిఎస్ చేతన్, అనంతపురం జాయింట్ కలెక్టర్ శివ్ నారాయణ్ శర్మ, శ్రీ సత్యసాయి జిల్లా జాయింట్ కలెక్టర్ అభిషేక్ కుమార్, కర్నూలు జాయింట్ కలెక్టర్ నవ్య, తదితరులు పాల్గొన్నారు.

ఈ సందర్భంగా కేంద్ర మంత్రి శివరాజ్ సింగ్ చౌహాన్ మాట్లాడుతూ దక్షిణ ఆంధ్రప్రదేశ్‌లోని జిల్లాలలో కరువును శాశ్వతంగా పరిష్కరించాలన్నదే తమ ఉద్దేశంఅన్నారు. వ్యవసాయ అనుబంధరంగాల అధికారులు కలిసికట్టుగా కూర్చుని ఆలోచన చేయాలని, అలాగే కేంద్రంతో కూడా కరువు నివారణకు ఎలాంటి చర్యలు తీసుకోవాలనేది ఆలోచించాలన్నారు. అధికారులు ఆయా జిల్లాల యంత్రాంగంతో కలిసి వివిధ కార్యక్రమాలు చేపట్టాలన్నారు. తమ ఆధ్వర్యంలో రూరల్ డెవలప్‌మెంట్, ఎన్‌ఆర్‌ఇజిఎస్, వాటర్ షెడ్, తదితర వాటి కింద ఎలాంటి చర్యలు తీసుకోవచ్చు, ఇతర శాఖలకు సంబంధించి ఎలాంటి సహకారం కావాలన్నా తాము అందించడం జరుగుతుందన్నారు. ఇప్పుడు ఏం చేయాలి, రేపు, భవిష్యత్తులో ఏం చేయాలి, వచ్చే పదేళ్లకు ఎలాంటి చర్యలు తీసుకోవాలి అనేదానిపై కార్యచరణ ప్రణాళిక తయారు చేయాలని సూచించారు.

ఈ విషయం అధికారులు అంతా కలిసికట్టుగా కూర్చుని తగిన చర్యలు తీసుకోవాలని, ఇందుకోసం ఏమైనా ఆలోచనలు ఉంటే తెలియజేయాలన్నారు. ఇంటిగ్రేటెడ్ మోడల్ తయారుచేసి కరువు నివారణకు కృషి చేయాలన్నారు. రాష్ట్ర >>2

## మళ్లీ విచారణకు హాజరుకండి

### విజయసాయికి సిట్ నోటీసులు

**విజయవాడ,జులై10,ప్రభాతవార్తప్రతినిధి:** మద్యం ముడుపులో కేసులో మరోసారి విచారణకు రావాలని మాజీ ఎంపీ విజయసాయి రెడ్డికి సిట్ అధికారులు 179 బిఎన్‌ఎస్‌ఎస్ సెక్షన్ ప్రకారం నోటీసులు జారీ చేశారు. ఈనెల 12వ తేదీన ఉదయం 10గంటలకు విజయవాడ సిపి రెండవ అంతస్తులో ఉన్న సిట్ కార్యాలయానికి రావాలని నోటీసుల్లో పేర్కొన్నారు. రాజ్ కెసిరెడ్డిని అరెస్ట్ చేసినతర్వాత ఈకేసులో విజయసాయి రెడ్డినికూడా ఎఫ్ఐఆర్‌లో నిందితు డిగా సిట్ చేర్చింది. గతంలో కాకినాడ పోర్టు వాటాల కేసులో సిఐడి విచారణకు హాజరైన సమయంలో మొదటిసారి మద్యం ముడుపుల కుంభకోణంపై నోరు విప్పారు. కుంభకోణం కీలక పాత్రధారి, సూత్రధారి, కర్త, కర్మ, క్రియ కెసిరెడ్డి రాజశేఖరరెడ్డి అని మీడియా ముందు బహిరంగంగా విజయసాయి రెడ్డిచెప్పారు. మద్యం నూతన పాలసీకి సంబంధించి మొదటి సమావేశం హైదరాబాద్ జర్నలిస్ట్ కాలనీలోని తన నివాసంలో, రెండవ సమావేశం తాడేపల్లిలోని తన నివాసంలో జరిగిందని విజయసాయి రెడ్డి మీడియాకుతెలిపారు. అప్పటికి విజయ సాయిరెడ్డిని కేసులో నిందితుడిగా చేర్చలేదు. ప్రస్తుతం విజయసాయిరెడ్డిని రెండోసారి విచారణకు రావాలని సిట్ అధికారులు నోటీసు లివ్వటం ప్రాధాన్యత సంతరించుకుంది.

## జనగణనకు ప్రభుత్వం అనుమతి

**విజయవాడ, జులై10, ప్రభాతవార్తప్రతినిధి:** రాష్ట్రంలో జనగణన చేపట్టేందుకు రాష్ట్ర ప్రభుత్వం అనుమతినిచ్చింది. 2027 మార్చి 1 నుంచి ఎపి వ్యాప్తంగా జనగణన ప్రక్రియ ప్రారంభంకానుంది. ఈ మేరకు ఈరోజు (గురు వారం) జీఏడి ముఖ్య కార్యదర్శి ఎస్.ఎస్. రావత్ ఆదేశాలు జారీచేశారు. కేంద్ర ప్రభుత్వం జారీ చేసిన జనగణన గెజిట్ నోటిఫికేషన్‌ను సర్కార్ తిరిగి ప్రచురించింది. 2027లో దేశవ్యాప్తంగా జనగణన నిర్వహించాలని కేంద్ర ప్రభుత్వం నిర్ణయించింది. జనగణన కోసం ఈ ఏడాది జూన్ 16న కేంద్ర హోం శాఖ గెజిట్ నోటిఫికేషన్ ఇచ్చింది. 2027 మార్చి 1 నుంచి దేశవ్యాప్తంగా జనగణన ప్రారంభంకానుంది. అదేరోజు ఎపి వ్యాప్తంగాకూడా జనగణన ప్రక్రియ మొదలుకానుంది. భారత జనాభా లెక్కల ప్రక్రియను రెండు దశల్లో నిర్వహించాలని కేంద్రం నిర్ణయించింది. మొదటి దశ అక్టోబర్ 1, 2026 నుంచి మొదలుకానుంది. తొలిదశలో జమ్మూ కశ్మీర్, లడఖ్, హిమాచల్ ప్రదేశ్, ఉత్తరాఖండ్‌లో జనగణన జరుగనుంది. ఇక రెండవ దశ మార్చి 1, 2027 నుంచి దేశంలోని మిగిలిన రాష్ట్రాల్లో జనగణన ప్రక్రియ ప్రారంభమవుతుంది.

## జగన్ పర్యటన షరతుల ఉల్లంఘనపై 3 కేసులు

**చిత్తూరు, జులై 10 ప్రభాతవార్త:** మాజీ ముఖ్యమంత్రి వైఎస్ జగన్మోహన్‌రెడ్డి బుధవారం బంగారుపాళ్యం మామిడి మార్కెట్ యార్డులో మామిడి రైతులను పరామర్శించడానికి వచ్చిన సందర్భంలో పోలీసులు విధించిన షరతులను ఉల్లంఘించడంతో బంగారుపాళ్యం పోలీసులు గురువారం మూడు కేసులు నమోదు చేశారు. వైఎస్ జగన్ బంగారుపాళ్యంకు వచ్చి మామిడి రైతులను పరామర్శించడానికి ప్రభుత్వం మొదట అనుమతి ఇవ్వలేదు. హెలిప్యాడ్ ఏర్పాటుకు అనుమతులు ఇవ్వకపోవడంతో వైఎస్ జగన్ నేరుగా రోడ్డు మార్గంలో బంగారు పాళ్యం రావడానికి సిద్ధం కావడంతో చివరి నిముషంలో జిల్లా అధికార యంత్రాంగం బంగారు పాళ్యం మండలం కొత్తపల్లి గ్రామ సమీపంలో అనుమతి ఇచ్చారు. అలాగే వైఎస్ జగన్ బంగారుపాళ్యం కొత్తపల్లిలో హెలిప్యాడ్‌లో దిగినపుడు కేవలం 30మంది వైఎస్సార్సీ నాయకులు మాత్రమే హాజరై >>2

## రజత్ భార్గవ్‌కు సిట్ నోటీసులు

### మద్యం కుంభకోణం కేసు

**విజయవాడ, జులై10, ప్రభాతవార్తప్రతినిధి:** మద్యం కుంభకోణం కేసు కీలక మలుపు తిరిగింది. గత ప్రభుత్వ హయాంలో ఎక్సైజ్ శాఖ ప్రత్యేక ప్రధాన కార్యదర్శిగా పనిచేసిన విశ్రాంత ఐఎఎస్ అధికారి రజత్ భార్గవకి సిట్ అధికారులు నోటీసు జారీ చేశారు. శుక్రవారం ఉదయం 10 గంటలకు విజయవాడ లోని సిట్ కార్యాలయానికి విచారణకు రావాలని అందులో పేర్కొన్నారు. డిస్టిలరీలు, సరఫరా కంపెనీల నుంచి వైకాపా మద్యం ముఠా ముడుపులు కొల్లగొట్టేందుకు వీలుగా అడ్డగోలు విధాన నిర్ణయాలు తీసుకొని, ఉత్తర్వులు ఇచ్చి ప్రభుత్వ ఖజానాకు నష్టం కలిగించారని రజత్ భార్గవ్‌పై అభియోగాలున్నాయి. 'అప్పటి వైఎస్సార్సీ ఎంపీ వి.విజయసాయి రెడ్డి సిఫార్సుల మేరకు ఏపి స్టేట్ బేవరేజెస్ కార్పొరే >>2

## ధాన్యం బకాయిలు రూ. 659.39 కోట్లు జమ



గురువారం మీడియాతో మాట్లాడుతున్న మంత్రి నాదెండ్ల

### 100% సొమ్మును రైతు ఖాతాల్లో జమచేశాం

### నాడు మనిషిని తొక్కించారు.. నేడు మామిడి కాయలు తొక్కించారు

### రైతు పక్షాన ప్రశ్నించే మనస్తత్వం ఉంటే చర్చకు రండి : మంత్రి నాదెండ్ల

**గుంటూరు, ప్రభాతవార్త ప్రతినిధి, జులై 10:** రాష్ట్ర పౌర సరఫరాల సంస్థ ఖరీఫ్, రబీ 2024-25 సీజన్లో 2,01,934 రైతుల వద్ద నుండి 4575. 32కోట్ల విలువగల 19,84,098 మెట్రిక్ టన్నుల ధాన్యమును కొనుగోలు చేయటమైందని రాష్ట్ర పౌర సరఫరాల మంత్రినాదెండ్ల మనోహర్ పేర్కొన్నారు. గురువారం సాయంత్రం తెనాలిలో మంత్రి క్యాంపు కార్యాలయంలో ఆయన మీడియాతో మాట్లాడారు. రాష్ట్ర ప్రభుత్వం మునుపెన్నడూ లేని విధంగా ధాన్యము కొనుగోలు చేసిన 24గంటల నుంచి 48గంటలలోపే నగదు రైతుల యొక్క ఖాతాలలో నేరుగా జమ చేయడం జరిగిందన్నారు. ధాన్యం కొనుగోలు బకాయిలనిమిత్తం ది.10-07-2025న రూ.659.39 కోట్లరూపాయలను30,403 రైతుల ఖాతాలో జమ చేయడం జరిగిందని తెలిపారు.

దేశంలో మొదటిసారి 2024-2025 మొత్తము ఇప్పటివరకు 4575.32 కోట్ల రూపాయలను 2,01,934 రైతుల ఖాతాలో జమ చేయడం జరిగిందని మంత్రి వెల్లడించారు. 100 శాతం సొమ్మును రైతుల ఖాతాలలో జమ చేశామన్నారు. గడిచిన రబీకాలంలో 2021-22 లో 2,29,248 రైతుల నుంచి 26,23,535 కోట్ల రూపాయల విలువ గల 5,099.62 మెట్రిక్ టన్నుల ధాన్యం సేకరించడంజరిగిందని చెబుతూ, రబీ 2022-23 కాలంలో 1,58,784 రైతుల నుంచి 2,884.04 కోట్ల రూపాయల విలువ గల 14,12,881 మెట్రిక్ టన్నుల ధాన్యం సేకరించడం జరిగింది. రబీ 2023-24లో1,32,859 రైతులనుంచి 2,763. 86 కోట్ల రూపాయలు విలువగల 12,64,845 మెట్రిక్ టన్నుల ధాన్యం సేకరించడం జరిగిందని మంత్రి వెల్లడించారు. ఖరీఫ్ సీజన్లో 2024-25: 5,65, 662 మంది రైతుల నుండి 35.94 లక్షల మెట్రిక్ టన్నుల వరినిసేకరించారు, దీనివిలువ రూ.8282. 27 కోట్లు.24 గంటలనుంచి 48 గంటల్లోపు 5,65,662 మందిరైతులకు మొత్తం రూ.8282. 27 కోట్లు రూపాయలు చెల్లించడం జరిగింది. మొత్తం 24.31 లక్షల మెట్రిక్ టన్నుల బియ్య మును స్వీకరించడం జరిగిందని మంత్రి నాదెండ్ల స్పష్టం చేశారు.

**రైతు పక్షాన నిజాయితీగా ప్రశ్నించే తత్వం ఉంటే ...చర్చకు రండి:**

ఒక పార్టీ అధినేత చిల్లర మనస్తత్వంతో గతంలో మనిషిని తొక్కించారని, చిత్తూరు జిల్లా పర్యటనలో ఐదు ట్రాక్టర్లతో రెడీ చేసుకున్న పంటను దొంగ చాటుగా తీసుకువచ్చి రోడ్డుపై మామిడి కాయలు పోసి కేవలం ఫోటోలు కోసం వీడియోలు కోసం రైతు పండించిన పంటను ట్రాక్టర్లతో తొక్కేయడం దుర్మార్గం అన్నారు. రాజకీయాల్లో ప్రశ్నించే మనస్తత్వంఉంటే, రైతుపక్షాననిజాయితీగా ప్రశ్నించే తత్వం ఉంటే చర్చకురండి అని నాదెండ్ల మనోహర్ పిలుపునిచ్చారు. రాష్ట్రంలోశాంతిభద్రతల విఘాతం కలిగించేలా ప్రవర్తిస్తే కఠినంగా వ్యవహరించడం జరుగుతుందని హెచ్చరించారు.

# దేశానికే ఆదర్శంగా శ్రీకాకుళం

### ప్రజలు జిల్లానుంచి వలసపోకుండా చర్యలు

### అభివృద్ధి కార్యక్రమాల కోసం పెట్టుబడిదారులు ముందుకు రావాలి

### మెగా పేరెంట్, టీచర్‌డే సమావేశంలో కేంద్ర మంత్రి రామ్మోహన్ నాయుడు



గురువారం గార జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో జరిగిన మెగా పేరెంట్ టీచర్ డే సందర్భంగా విద్యార్థులతో కలిసి భోజనం చేస్తున్న మంత్రి రామ్మోహన్ నాయుడు

**శ్రీకాకుళం, జులై 10 ప్రభాతవార్త :** శ్రీకాకుళం జిల్లాను దేశానికే, ప్రపంచానికే ఆదర్శంగా నిలిపేందుకు తన వంతు కృషి చేస్తానని కేంద్ర పౌర విమానయాన శాఖ మంత్రి కింజరాపు రామ్మోహన్ నాయుడు స్పష్టం చేశారు. వలసల జిల్లాగా పేరుపడ్డ శ్రీకాకుళం నుంచి ఇకపై ఎవరూ బయటకు వెళ్లకుండా ఇక్కడే పని చేసుకునేలా చర్యలు తీసుకుంటామని ఆయన హామీ ఇచ్చారు. గురువారం గార జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో జరిగిన మెగా పేరెంట్ టీచర్ డే సమావేశానికి ముఖ్యఅతిథిగా హాజరైనసందర్భంగా ఆయన ఈవ్యాఖ్యలు చేశారు. 'శ్రీకాకుళంజిల్లాను పారిశ్రామికంగా మరింత అభివృద్ధి చేయాల్సి ఉంది. పెట్టుబడిదారులు ఆనందంగా ముందుకు రావాలంటే మన దగ్గర నైపుణ్యం ఉన్న మానవ వనరులు అవసరం. పెద్ద అవకాశాలను దక్కించుకోవాలంటే ఉన్నత చదువులు అవసరం' అని రామ్మోహన్ నాయుడు అన్నారు. పాఠశాలల్లో ఎలాంటి సమస్యలున్నా వాటిని పరిష్కరించేందుకు కృషి చేస్తామని ఆయన భరోసా ఇచ్చారు.

**నాన్న చదువుకున్న బడికి రావడం ఆనందం:**

'మా నాన్న, స్వర్గీయ కింజరాపు ఎర్రన్నాయుడు ఇదే పాఠశాలలో చదువుకున్నారు. నేను ఇక్కడికి రావడానికి ఇదే ప్రధాన కారణం' అని రామ్మోహన్ నాయుడు భావోద్వేగంగా చెప్పారు. విద్యార్థుల అభ్యున్నతికి అన్ని రకాలుగా కృషి చేస్తున్నామని, డొక్కా సీతమ్మ మధ్యాహ్న భోజన >>2

# నిండుకుండలా 'తుంగభద్ర'

### ఎగువ కాలువకు నీటి విడుదల

**అనంతపురం, జులై 10(ప్రభాత వార్త బ్యూరో):** ఆంధ్ర, కర్ణాటక ఉమ్మడి ప్రాజెక్టు తుంగభద్ర జలాశయం నిండుకుండలా ఉంది. జలాశయంలో 105 టిఎంసిల నీటి నిల్వగాను ఇప్పటికే 75.93 టిఎంసిల నీరు ఉంది. ఎగువ ప్రాంతంలో భారీ వర్షాలు వస్తున్నాడంతో తుంగభద్ర జలాశయంలోకి తుంగ, భద్ర ఉపనదుల నుంచి మీరు ఎక్కువగా వస్తోంది. గురువారం రోజు తుంగభద్ర జలాశయంలోకి 46,955 క్యూసెక్కుల నీరు వస్తుండగా అంతే నీటిని అంటే 45,500 క్యూసెక్కుల నీటిని దిగువకు వదులుతున్నారు. ఇందులో భాగంగా తుంగభద్ర జలాశయం నుంచి ఎగువ కాలువ (హెచ్చెల్సీ)కి నీటిని తుంగభద్ర బోర్డు అధికారులు గురువారం విడుదల చేశారు. ప్రత్యేక పూజలు నిర్వహించి అధికారులు నీటిని విడుదల చేశారు. తుంగభద్ర బోర్డు సెక్రెటరీ ఓ.ఆర్.కే రెడ్డి, ఎస్ఇ నారాయణ నాయక్, హెచ్చెల్సీ ఇఇ చంద్రశేఖర్ డ్యాంలో స్విచ్ ఆన్ చేసి తుంగభద్ర ఎగువ >>2



11-07pg2exHMNWJQE.qxd:11-07pg2exHMNWJQE.qxd 1/1/02 7:01 AM Page 1





గురువారం కొత్తచెరువులో జరిగిన మెగా పిటిఎం సమావేశంలో విద్యార్థులతో కలిసి భోజనం చేస్తున్న సిఎం చంద్రబాబు, మంత్రి లోకేష్

# నాణ్యమైన విద్య

>> పాఠశాలను రక్షించుకునే బాధ్యత మనందరిదీ అన్నారు. విద్యార్థుల అభివృద్ధిలో ఉపాధ్యాయులే కాదు తల్లితండ్రులు కూడా కీలక పాత్ర పోషించాలన్నారు. ప్రతి పిల్లవాడికి తల్లి మొదటి గురువు అని ఉపాధ్యాయులు ఇచ్చిన హోంవర్క్‌ను తల్లిదండ్రులు వారి ఇంటి వద్ద పూర్తిచేసేలా బాధ్యత తీసుకోవాలన్నారు. ఎన్ని కష్టాలు వచ్చినా తాను ఇచ్చిన మాటను నిలబెట్టుకుంటానని మెరుగైన సేవలు అందిస్తానని స్పష్టం చేశారు. ఎవరైనా గంజాయి ఇతరత్రా మత్తు పదార్థాలను ప్రోత్సహించినా, తమ పొలాల్లో గంజాయి సాగు చేసిన వారి ఆస్తులను జప్తు చేస్తానని హెచ్చరించారు. వారికి ఎటువంటి ప్రభుత్వ సంక్షేమ పథకాలు వర్తించకుండా రద్దు పరుస్తానని హెచ్చరించారు. తాను ఆడబిడ్డల పక్షపాతినని వారి సంక్షేమం కోసం డ్వాక్రా సంఘాలను ఏర్పాటు చేసింది తనని గుర్తు చేశారు. మహిళల సంక్షేమం కోసం ఎన్నో పథకాలు ప్రవేశపెట్టడం జరిగిందని భవిష్యత్తులో కూడా వారి అభివృద్ధికి శక్తివంచన లేకుండా కృషి చేస్తానన్నారు. పిల్లల తల్లిదండ్రులు మొత్తం బాధ్యతను ఉపాధ్యాయులపైన నెట్టకుండా ఎప్పటికప్పుడు ఉపాధ్యాయులతో వారి విద్యపై ఆరా తీయడం వల్ల మెరుగైన ఫలితాలు ఉంటాయన్నారు. లోకేష్ పాఠశాలలో ఉన్నప్పుడు పేరెంట్స్ మీటింగ్‌కు నేను ఎప్పుడూ వెళ్లలేకపోయానని, నా సతీమణి భువనేశ్వరి ఏ సమావేశాన్నీ విడిచిపెట్టకుండా వెళ్లి లోకేష్‌ను స్టాండ్ ఫర్డ్ యూనివర్సిటీ వరకూ చదివించటంలో శ్రద్ధ పెట్టారన్నారు. కుటుంబంలో ఉన్న ప్రతీ పిల్లవాడినీ చదివించాలనీ, తల్లిపైన పిల్లలకు గౌరవభక్తులు పెరగాలనే లక్ష్యంతో తల్లికి వందనం పథకాన్ని ప్రతి ఒక్క విద్యార్థికి వర్తింపజేశామన్నారు. ప్రభుత్వ పాఠశాలల్లో నో వేకెన్సీ బోర్డు పెట్టే స్థితికి తీసుకువచ్చేందుకు ఉపాధ్యాయులు కృషి చేయాలని పిలుపునిచ్చారు. పిల్లల భవిష్యత్తును తీర్చిదిద్దే విద్యాశాఖ బాధ్యతను లోకేష్ ఏరికోరి తీసుకున్నారు. మొదటి దఫా పేరెంట్ టీచర్ మీటింగ్‌ను 44 వేల పైచిలుకు పాఠశాలల్లో నిర్వహించామనీ, ఈసారి ప్రైవేటు స్కూళ్లలోనూ వీటిని నిర్వహించాలని ఆదేశించామన్నారు. మెగా పేరెంట్ టీచర్ మీటింగ్ 2.0కు 2.28 కోట్ల మంది హాజరయ్యారనీ, గిన్నీస్ రికార్డు సాధించేలా ఈ కార్యక్రమాన్ని చేపట్టమన్నారు. తల్లిపేరిట ప్రతీ విద్యార్థి ఒక మొక్క నాటేలా చర్యలుతీసుకున్నాం. వారికి గ్రీన్ పాస్ పోర్టు కూడా ఇచ్చామన్నారు. తల్లితండ్రులు లీప్ యాప్‌ను డౌన్ లోడ్ చేసుకోవాలనీ సూచించారు. పాఠశాలల్లోకి రాజకీయాలు రాకూడదన్న ఉద్దేశంతో విద్యార్థులకు ఇచ్చిన కిట్లపై ఎలాంటి వ్యక్తుల ఫోటోలు పెట్టలేదనీ, రూ.980 కోట్లు వీటి కోసం వ్యయం చేయడం జరిగిందన్నారు. తాను చదువుకున్న రోజుల్లో రానుపోను 12 కిలోమీటర్ల మేర నడిచేవాడినని, ప్రస్తుతం అలాంటి దుస్థితి లేదన్నారు. నాణ్యమైన సన్న బియ్యంతో మధ్యాహ్న భోజనం పెడుతున్నట్లు తెలియజేశారు. విద్యార్థుల్లో నైతిక విలువలు పెంచేలా చాగంటి కోటేశ్వరరావును విద్యాశాఖ సలహాదారుగా నియమించినట్లు తెలియజేశారు. మిస్సైల్ మాన్ అబ్దుల్ కలాం, రాజ్యాంగ రూపకర్త అంబేద్కర్ లాంటి వ్యక్తులు మనకు స్ఫూర్తి కావాలనారు. గతంలో 12 సార్లు డిఎస్సీలు నిర్వహించి 1.66 లక్షల ఉపాధ్యాయులను నియమించామని, గత ప్రభుత్వం ఒక్క డిఎస్సీ కూడా చేపట్టలేదనారు. విద్య వ్యవస్థ కూడా కొంటుపడిందన్నారు. కూటమి అధికారంలోకి వచ్చాక మెగా డిఎస్సీ నిర్వహించి 16,347 మంది ఉపాధ్యాయులను ఆగస్టులోపు నియమిస్తున్నట్లు తెలిపారు. కూటమి ప్రభుత్వ హయాంలో ఉపాధ్యాయుల బదిలీలను పారదర్శకంగా నిర్వహించాం. విద్యార్థుల్లో ప్రతిభను ప్రోత్సహించేలా షైనింగ్ స్టార్స్ అని అవార్డులు ఇస్తున్నామని, షైనింగ్ స్టార్స్ ఉన్న విద్యార్థుల అందరికీ నచ్చిన కాలేజీల్లో చదువుకునేలా ప్రణాళికలు రూపొందిస్తున్నామన్నారు. కొత్తచెరువులో ఇండోర్ స్టేడియం నిర్మాణానికి రూ.2 కోట్లు మంజూరు చేస్తానన్నారు. పిల్లల కొరకు ఒక ఎకరం భూమి సంపాదించే కంటే వారిని బాగా చదివిస్తే ఊహించని విధంగా వారి జీవితాల్లో మార్పు వస్తుందనారు. భవిష్యత్ అంతా నాలెడ్జ్ ఎకానమీదే. దానికి అనుగుణంగా మన విద్యార్థులను తీర్చిదిద్దాలనారు. పిల్లలపై ప్రత్యేక శ్రద్ధ తీసుకొని వారిని బాగా చదివించాలని వారి భవిష్యత్తుకు బంగారు బాట వేయాలని ముఖ్యమంత్రి కోరారు. ఈ కార్యక్రమంలో రాష్ట్ర విద్య, ఐటీ శాఖల మంత్రి నారా లోకేష్, హిందూపురం పార్లమెంట్ సభ్యులు బి.కే.పార్థసారధి, పుట్టపర్తి శాసన సభ్యురాలు పల్లె సింధూర రెడ్డి, మాజీ మంత్రి పల్లె రఘునాథరెడ్డి, విద్య శాఖ రాష్ట్ర ప్రిన్సిపల్ సెక్రెటరీ కోన శశి ధర్, జిల్లా కలెక్టర్ టీ.ఎస్. చేతన్, జిల్లా ఎస్పీ వి.రత్న, జిల్లా జాయింట్ కలెక్టర్ అభిషేక్ కుమార్, ఆర్డీవో సువర్ణ, ప్రభుత్వ జడ్పీహెచ్‌ఎస్ పాఠశాల హెచ్ఎం గోపాల్, విద్యార్థిని, విద్యార్థులు వాటి తల్లిదండ్రులు , ఉపాధ్యాయులు పాల్గొన్నారు.



వ్యవసాయ క్షేత్రంలో రైతులతో మాట్లాడుతున్న కేంద్రమంత్రి శివరాజ్‌సింగ్, మంత్రి అచ్చెన్నాయుడు

# కరవు నివారణకు శాశ్వత చర్యలు

>> ప్రభుత్వం కూడా కరువు నివారణ చర్యలపై దృష్టి పెట్టాలని, కేంద్రం కూడా ఇందుకు సహకారం అందిస్తుందన్నారు. ఈ సందర్భంగా శ్రీ సత్యసాయి జిల్లా కలెక్టర్ టిఎస్ చేతన్ మాట్లాడుతూ జిల్లాలో వ్యవసాయ అనుబంధ రంగాలు, ఉద్యాన శాఖ పరిధిలో పరిస్థితుల గురించి తెలియజేశారు. రాష్ట్ర వ్యవసాయ శాఖ డైరెక్టర్ ఢిల్లీరావు, రాష్ట్ర హార్టికల్చర్ అండ్ సిరికల్చర్ కమిషనర్ కే.శ్రీనివాసులు మాట్లాడుతూ రాయలసీమ జిల్లాలలో కరువు పరిస్థితి, వివిధ పంటల సాగు వివరాలు, ఇరిగేషన్ అంశాల గురించి ప్రజెంటేషన్ ద్వారా తెలియజేశారు. బుందేల్ఖండ్ రీజియన్ మాదిరిగా రాయలసీమ జిల్లాలకు కూడా ఆర్థిక సహాయం ప్రకటించాలని, సీమ అభివృద్ధికి అవసరమైన సహకారం అందించాలని కోరారు. ఇక్కడ జిల్లా కలెక్టర్ టి.ఎస్. చేతన్ సూచించిన ప్రకృతి వ్యవసాయ పద్ధతులను ఆయన ప్రత్యేకంగా ప్రశంసించారు. "ప్రకృతి వ్యవసాయంలో ఖర్చు తక్కువ, లాభం ఎక్కువ. ఇది దేశానికి ఆదర్శంగా మారుతుంది" అని మంత్రి గారు పేర్కొన్నారు. ఆధునిక సాంకేతికతను వినియోగించి, తక్కువ భూమిలోనూ అధిక లాభాన్ని సాధించవచ్చని, దీనివల్ల చిన్న రైతులకు అనేక అవకాశాలు ఉన్నాయని తెలిపారు. మహిళా సంఘాల సోదరీమణులు ఇప్పుడు స్వయం సమర్థులవుతున్నారు. తాను మధ్యప్రదేశ్ ముఖ్యమంత్రిగా ఉన్న సమయంలో ప్రారంభించిన "లాడ్లీ బహనా యోజన'ను గుర్తు చేస్తూ, మహిళల సాధికారతకు నేను ప్రాధాన్యం ఇస్తానన్నారు. ఈ సందర్భంగా పుట్టపర్తి, అనంతపురం.. ఉమ్మడి జిల్లాలకు చెందిన 53,746 ఎస్ హెచ్ జి సభ్యులకు రూ.437.09 కోట్ల బ్యాంకు లింకేజ్ చెక్కును అందించారు అంతకు ముందు పెదబల్లి గ్రామంలో సేంద్రీయ పద్ధతిలో సాగు చేసిన మిశ్రమ పంటను పరిశీలించారు. అలాగే వర్షాభావం వల్ల ఎండిన పంటలపై ఏర్పాటు చేసిన ఛాయా చిత్ర ప్రదర్శనను తిలకించారు. ముందుగా ఎస్ హెచ్ జి మహిళల ప్రార్థనతో కార్యక్రమం ప్రారంభమైంది ఈ కార్యక్రమంలో జేసి అభిషేక్ కుమార్, భారత ప్రభుత్వ రైతుల సంక్షేమ శాఖ జాయింట్ సెక్రటరీ పేర్ని దేవి, రాష్ట్ర సేర్ప్ సీ.ఈ.ఓ వి.కరుణ, ఆంధ్ర ప్రదేశ్ ప్రభుత్వపు అగ్రికల్చర్, మార్కెటింగ్, సహకార సంస్థ చైర్మన్ టి. విజయ్ కుమార్, డిఆర్డీఏ పీడి నర్సయ్య, రైతులు, మహిళా సంఘ సభ్యులు, రాయలసీమ జిల్లాల వ్యవసాయ, ఉద్యాన, అనుబంధ శాఖల అధికారులు, శాస్త్రవేత్తలు, తదితరులు పాల్గొన్నారు.

# విద్యాశాఖను సవాలుగా స్వీకరించా

## మంగళగిరిలో ఓడి గెలిచా..

### డొక్కా సీతమ్మ పేరుతో నాణ్యమైన మధ్యాహ్న భోజనం

### విలువలతో కూడిన విద్యకోసమే సలహాదారులుగా చాగంటి

### ప్రతి తరగతికి టీచర్ ఉండేలా చర్యలు: మంత్రి లోకేష్



గురువారం కొత్తచెరువులో జరిగిన మెగా పిటిఎం కార్యక్రమంలో తండ్రి చంద్రబాబుకు పాదాభివందనం చేస్తున్న మంత్రి లోకేష్

**కొత్తచెరువు, జులై 10, ప్రభాతవార్త:** రాష్ట్రంలో కూటమి ప్రభుత్వం అధికారంలో వచ్చిన వెంటనే తాను అతి క్లిష్టమైన విద్యాశాఖను సవాలుగా ఎంచుకున్నట్లు రాష్ట్ర విద్య ఐటీ శాఖ మంత్రి నారా లోకేష్ పేర్కొన్నారు. మండల కేంద్రమైన కొత్తచెరువులోని శ్రీసత్యసాయి జూనియర్ కళాశాల మైదానంలో ఏర్పాటు చేసిన మెగా పిటిఎం కార్యక్రమంలో మంత్రి పాల్గొని ప్రసంగించారు. ఈ సందర్భంగా నారా లోకేష్ మాట్లాడుతూ, తాను ఎప్పుడూ సవాళ్లను స్వీకరిస్తానని గతంలో ఎన్నికల్లో పోటీ చేసే అవకాశం లభించినప్పుడు రాష్ట్రంలోనే గత 37 సంవత్సరాలుగా తెలుగుదేశం పార్టీ విజయం సాధించలేని మంగళగిరి నియోజకవర్గంలో పట్టుబట్టి పోటీ చేశానని తొలిసారి ఓడిపోయినప్పటికీ, రెండవ సారి అత్యధిక మెజారిటీతో గెలుపొంది చూపించానని తెలియజేశారు. ముఖ్యమంత్రి సూచనమేరకు డొక్కా సీతమ్మ పేరుతో నాణ్యమైన మధ్యాహ్న భోజనాన్ని అమలు చేస్తున్నాం. విద్యార్థుల్లో పౌష్టికాహారం కోసం అన్నిప్రభుత్వ పాఠశాలలకు రాగి జావను ఉచితంగా అందిస్తున్న భగవాన్ శ్రీ సత్యసాయి ట్రస్ట్‌ను అభినందించారు. విలువలతో కూడిన విద్య ఎంతో అవసరమని, ఈ విషయం తనకు ముఖ్యమంత్రి చెప్పగానే క్యాబినెట్ ర్యాంకుతో చాగంటి కోటేశ్వరరావును ప్రభుత్వ సలహాదారుగా నియమించడం జరిగిందన్నారు. అయితే ప్రభుత్వం నుంచి అందించే ఎటువంటి సౌకర్యాలు తనకు అవసరం లేదని, విద్యాభివృద్ధికి తనవంతు కృషి చేస్తానని కోటేశ్వరరావు ముందుకు రావడం అభినందనీయమన్నారు. ఎన్ని కష్టాలు ఎదురైనా జీవితంలో లక్ష్య సాధన కోసం ముందుకు సాగాలని సబ్జెక్టుల్లో ఫెయిల్ అయ్యారని పిల్లలు ఆత్మహత్యలు చేసుకోవడం సమంజసం కాదన్నారు. ఫెయిల్యూర్ అనేది మనలో కసి పట్టుదలను పెంచాలి గాని, అధైర్య పడకూడదన్నారు. తాను విద్యాశాఖ మంత్రిగా అద్భుతమైన సంస్కరణలతో విద్యాశాఖలోసమూల మార్పులు చేస్తానన్నారు. విద్యా వ్యవస్థలో రాజకీయాలు వద్దని ఫలితాలపై దృష్టి పెట్టాలన్న లక్ష్యంతో పనిచేస్తున్నామన్నారు. దేశంలో ఎక్కడా లేనివిధంగా రాష్ట్రవ్యాప్తంగా ఒకేసారి ప్రభుత్వ ప్రైవేటు పాఠశాలలు జూనియర్ కళాశాలలో ఒక్కరోజే 2.5 కోట్లమందితో మెగా పిటిఎం నిర్వహించడం ఒక రికార్డు అన్నారు. మన పిల్లల్లో అద్భుతమైన శక్తి ఉందని దారి చూపిస్తే ప్రపంచాన్ని శాసిస్తారన్నారు.

పిల్లలను ప్రయోజకు లుగా మార్చే బాధ్యతను తాను తీసుకుంటాన న్నారు. తల్లికి వందనం ద్వారా 67.27 లక్షల మంది విద్యార్థుల తల్లుల ఖాతాల లోకి పదివేల కోట్లు జమచేశామన్నారు. బ్యాగ్ బరువు తగ్గిం చేందుకు సెమిస్టర్ వారీగా పుస్తకాలను రూపొం దించామని. సమగ్ర అభ్యాసం, విద్యా నైపుణ్యా లను పెంచడమే లక్ష్యంగా చేసుకుని లీప్ (లెర్నింగ్ ఎక్సలెన్స్ ఇన్ ఆంధ్రప్రదేశ్) పేరుతో ఆంధ్ర మోడల్ స్కూల్ ఎడ్యుకేషన్‌ను ప్రవేశపెట్టామన్నారు. లక్షమంది ప్రభుత్వ ఇంటర్మీడియట్ విద్యార్థులకు స్టడీ మెటీరియల్‌తో పాటు నీట్, జెఇఇ శిక్షణను అందిస్తున్నామన్నారు. విద్యార్థులు మాదకద్రవ్యాల వైపు మళ్లకుండా డ్రగ్స్ వద్దు బ్రో పేరుతో పెద్దఎత్తున ప్రచారం నిర్వహిస్తున్నామని మంత్రి లోకేష్ చెప్పారు.

# సత్యసాయి ట్రస్ట్ సేవలు అమోఘం

## కేంద్రమంత్రి శివరాజ్ సింగ్

**పుట్టపర్తి రూరల్ జులై 10 ప్రభాతవార్త :** సత్యసాయి సెంట్రల్ ట్రస్ట్‌చేస్తున్న సేవలు అమోఘం అని కేంద్ర వ్యవసాయ శాఖ మంత్రి శివరాజ్ సింగ్ చౌహాన్‌పేర్కొన్నారు. గురువారం ప్రశాంతి నిలయంలో నిర్వహించే గురుపూర్ణిమ వేడుకలకు ఆయన ముఖ్యఅతిథిగా పాల్గొని సత్యసాయి మహాసమాధిని దర్శించుకున్నారు. వేడుకలలో భాగంగా ప్రశాంతి భజన బృందం గురువందన కార్యక్రమం నిర్వహించారు. అనంతరం జూన్ 15న ప్రపంచ వ్యాప్తంగా నిర్వహించిన సాయి గాయత్రి జపం గిన్నిస్ బుక్ రికార్డు రావడంతో సత్యసాయి సమాధి చెంత ప్రధానం చేశారు. అనంతరం కేంద్రమంత్రి శివరాజ్ సింగ్ చౌహాన్ మాట్లాడుతూ సత్యసాయి సెంట్రల్ ట్రస్ట్‌ద్వారాఅందిస్తున్న త్రాగునీరు, విద్య, వైద్యం అమోఘమని పేర్కొన్నారు. గురువుకు అందరు సమానమేనని పేద ధనిక భేదాలు ఉండవు అన్నారు. ప్రశాంతి నిలయం నిస్వార్ధమైన సేవకు, శాంతికి ప్రపంచానికే కేంద్ర బిందువు అని కొనియాడారు. సత్యసాయి బాబా లాంటి కారణజన్ములు మనదేశంలో పుట్టడం మన అందరి అదృష్టమని పేర్కొన్నారు. పుట్టపర్తిని దర్శించడం జన్మజన్మల అదృష్టంగా భావిస్తున్నట్లు తెలిపారు.

# దేశానికే ఆదర్శంగా శ్రీకాకుళం

>> పథకాన్ని పకడ్బందీగా అమలు చేస్తున్నామని తెలిపారు. పాఠశాలల్లో అన్ని మౌలిక వసతులు, సౌకర్యాలు కల్పిస్తామని, సౌర వ్యవస్థ, ప్రయోగశాలలు, ఆట స్థలాలను ఏర్పాటు చేస్తామని ఆయన హామీ ఇచ్చారు. భవిష్యత్తు ఆంధ్రప్రదేశ్‌ను నిర్మించాలంటే విద్యారంగాన్ని అభివృద్ధి చేయడమే కీలకం. అలాంటి రంగాన్ని ఉన్నతంగా తీర్చిదిద్దేందుకు లోకేష్ బాబు చాలా ప్రతిష్టాత్మకంగా భావించి విద్యాశాఖ మంత్రి పదవిని తీసుకున్నారు. పిల్లలు బాగుంటే దేశం బాగుంటుంది. వారే భవిష్యత్తుకు పెట్టుబడి. గత పాలకులు మాత్రం పాఠశాల గోడలపై, పిల్లల పుస్తకాలపై, బ్యాగులపై తమ ఫోటోలు ముద్రించుకొని ఆదర్శాలను తుంగలో తొక్కారని ఆయన గత ప్రభుత్వాన్ని విమర్శించారు. గురుపౌర్ణమి సందర్భంగా అందరికీ శుభాకాంక్షలు తెలిపారు.

**మెగా పేరెంట్ టీచర్ దే భవిష్యత్తుకు బాట:**

జిల్లా కలెక్టర్ స్వప్నిల్ దినకర్ పుండ్కర్ అధ్యక్షతన జరిగిన ఈ సమావేశంలో కలెక్టర్ మాట్లాడుతూ మెగా పేరెంట్ టీచర్ డే ముఖ్య లక్ష్యం పిల్లల భవిష్యత్తును తీర్చిదిద్దడమే అన్నారు. పిల్లలకి తల్లిదండ్రులు ఇచ్చే అతిపెద్ద ఆస్తి చదువే. మంచి చదువు కంటే పెద్ద ఆస్తి మరేమీ లేదు. ఆర్థిక పరిస్థితి చదువుకు అడ్డంకి కాదు. పి4 మార్గదర్శి లాంటి ఎన్నో స్కీములు ఉన్నాయి. ప్రభుత్వం చదువుకు ప్రోత్సాహం ఇస్తోంది. మంచి నాణ్యతతో కూడిన మధ్యాహ్న భోజనం ఇస్తున్నాం. చదువు కోసం పుస్తకాలు, బూట్లు ఇస్తున్నామని కలెక్టర్ వివరించారు. తల్లిదండ్రులు పాఠశాల సమావేశాలకు హాజరు కావాల్సిన ఆవశ్యకతను కలెక్టర్ తన స్వంత అనుభవంతో వివరించారు. 'నాకు మూడున్నర ఏళ్ళ పాప ఉంది. ఇంట్లో మాటలు వినదు. తినదు. పేరెంట్ టీచర్ మీటింగ్‌కు వెళ్తే, అక్కడ అన్ని రకాలు తింటుందని, చాలా బాగా చదువుతుందని చెప్పారు. నేను స్కూలుకు పేరెంట్ టీచర్ మీటింగ్ కోసం వెళ్ళడం ద్వారానే తెలుసుకోగలిగాను. ప్రతి తల్లి తండ్రి అలాగే ఇలాంటి సమావేశాలకు హాజరు కావాలి' అని ఆయన కోరారు. డ్రగ్స్‌కు దూరంగా ఉండేలా చిన్నప్పటినుంచే తర్ఫీదు ఇవ్వాలని, సెల్ ఫోన్‌లో పిల్లలు ఏం చేస్తున్నారో చూడగలగాలని, ఫోన్‌కు దూరంగా ఉంచి బయట ఆటలకు ప్రాధాన్యం ఇచ్చేలా చూడాలని సూచించారు.

# సిట్ నోటీసులు

>> షన్ లిమిటెడ్ లోని (ఎపిఎస్‌బిసిఎల్) అత్యంత కీలకమైన ఎంఐఎస్ సెక్షన్‌లో ఏ.అనూష అనే మహిళను డేటా ఎంట్రీ ఆపరేటర్‌గా రజత్ భార్గవ ప్రత్యేక మెమో ద్వారా నియమించారు. ఆమె వైకాపా ముఠా ప్రతినిధిగా పనిచేసేవారు. ఎప్పటికప్పుడు మద్యం విక్రయాల డేటాను వాట్సప్ ద్వారా రాజ్ కెసిరెడ్డి(ఎ-1) ముఠాలో కీలక సభ్యుడైన సైప్ అహ్మద్‌కు పంపించేవారు. ఆ సమాచారం ఆధారంగా డిస్టలరీలకు వెళ్ళిన ఆర్డర్ల మొత్తం తెలుసుకొని, ముడుపులు ఎంత వసూలు చేయాలనే దానిపై సైప్ అహ్మద్ లెక్కలేసి రాజ్ కెసిరెడ్డికి పంపించేవారు. ఆయన ముప్పిడి అవినాష్‌రెడ్డి, బూనేటి చాణక్య ద్వారా ముడుపుల సొమ్ము వసూలు చేసి బిగ్‌బాస్‌కు చేర్చేవారు'అని సిట్ ఇప్పటికే దర్యాప్తులో గుర్తించింది. ఈ కుంభకోణానికి సంబంధించిన కుట్ర, దాని అమలులో రజత్ భార్గవ ప్రమేయంపై సిట్‌కు ఇప్పటికే కొన్ని కీలక ఆధారాలు లభించాయి. అరెస్టైన నిందితుల రిమాండు రిపోర్టుల్లోనూ రజత్ భార్గవ పేరును సిట్ ప్రస్తావించింది.

# ఉల్లంఘనపై 3 కేసులు

>> ఆయనకు స్వాగతం చెప్పాలని, అలాగే బంగారుపాళ్యం మామిడి మార్కెట్ యార్డులో 500 మంది మామిడి రైతులకు మాత్రమే అనుమతి వుంటుందని వీరిని మాత్రమే వైఎస్ జగన్ పరామర్శించాలని పోలీసులు షరతులు విధించారు. వైఎస్ జగన్ బంగారుపాళ్యం మార్కెట్ యార్డు పర్యటన నిర్వాహకులు పోలీసులు జారీ చేసిన నిబంధనలు ఉల్లంఘించారని స్థానిక విఆర్ఓ వెంకటరత్నం ఇచ్చిన ఫిర్యాదు మేరకు బంగారుపాళ్యం పోలీసులు పర్యటన నిర్వాహకులపై కేసు నమోదు చేశారు. అలాగే జగన్ పర్యటన సందర్భంగా వైఎస్ జగన్ కాన్వాయ్ ఎదుట బెంగళూరు-చెన్నై జాతీయ రహదారి తిమ్మోజిపల్లి గ్రామ సమీపంలో తుంబపాళ్యం గ్రామానికి చెందిన రైతు దేవేంద్ర ఐదు ట్రాక్టర్ల మామిడి కాయలను రోడ్డుపై పారవేసి ఆ కాయలను ట్రాక్టర్లతో తొక్కించి ట్రాఫిక్‌కు అంతరాయం కల్గించారని బంగారుపాళ్యం పోలీసులు దేవేంద్రతో పాటు ఐదు మంది ట్రాక్టర్ డ్రైవర్లపై కేసు నమోదు చేశారు.

# విద్యార్థులలో సృజనాత్మకత పెంచాలి

>> జిల్లాకు చెందిన ఇంటర్మీడియట్ విద్యార్థి రాజాపు సిద్దూని రాష్ట్ర ఉప ముఖ్యమంత్రి పవన్ కళ్యాణ్ అభినందించారు. వినూత్న ఆలోచనతో సరికొత్త ఆవిష్కరణకు రూపం ఇచ్చిన సిద్దూ గురించి సామాజిక మాధ్యమాల ద్వారా తెలుసుకుని అతన్ని మంగళగిరిలోని క్యాంపు కార్యాలయానికి పిలిపించుకుని ప్రత్యేకంగా మాట్లాడారు. సిద్దూ ఆవిష్కరించిన సైకిల్‌ని స్వయంగా నడిపారు. అతని ఆలోచనలు తెలుసుకుని అబ్బురపడ్డారు. సిద్దూ రూపొందించిన గ్రాసరీ గురూవాట్సప్ సర్వీస్ బ్రోచర్‌చూసి ప్రత్యేకంగా అభినందించారు. అతని ఆలోచనలకు మరింత పదునుపెట్టాలని ఆకాంక్షిస్తూ రూ.లక్ష ప్రోత్సాహకరం అందించారు. ఆ సైకిల్‌పై సిద్దూని కూర్చోబెట్టుకొని నడిపారు. విజయనగరం జిల్లా జాడవారి కొత్తవలస గ్రామానికి చెందిన సిద్దూ సుదూరంలో ఉన్న కాలేజీకి వెళ్లేందుకు స్వయంగా ఒక ఎలక్ట్రిక్ సైకిల్ తయారు చేశాడు. మూడు గంటల బ్యాటరీ ఛార్జ్ చేస్తే 80 కిలోమీటర్లు ప్రయాణించగల ఈ సైకిల్ సామాజిక మాధ్యమాల్లో వైరల్‌గా మారింది. ఇక సిద్దూ రూపొందించిన సైకిల్‌పై అతన్ని ఎక్కించుకుని పవన్ కొద్దిసేపు ఆ సైకిల్‌ను నడిపారు.

**మానవ అక్రమ రవాణా ముఠాల చెరలో మగ్గుతున్న మా కుమారుల్ని రక్షించండి...**

ఉద్యోగాల కోసం ప్రయత్నించి ఏజెంట్ చేతిలో మోసపోయి విదేశాల్లో మానవ అక్రమ రవాణా ముఠాల చెరలో మగ్గుతున్న తమ కుమారులను రక్షించాలంటూ గండబోయిన సూర్యకుమారి అనే మహిళ రాష్ట్ర ఉప ముఖ్యమంత్రి పవన్ కళ్యాణ్‌నికలిసి వినతిపత్రం సమర్పించారు. విజయనగరానికి చెందిన ఆమో -మయన్మార్ సరిహద్దుల్లో బందీలుగా ఉన్న తమ వారి ప్రాణాలు ప్రమాదంలో ఉన్నాయని, వారిని విడిపించేందుకు సాయం చేయాలని వేడుకున్నారు. దీనిపై స్పందించిన పవన్ కళ్యాణ్ విషయాన్ని కేంద్ర విదేశీ వ్యవహారాల మంత్రిత్వ శాఖ దృష్టికి తీసుకువెళ్లారు. మానవ అక్రమ రవాణా ముఠాల చెరలో చిక్కుకున్న వారిని రక్షించాలని కోరారు. ఈ వ్యవహారంపై విదేశీ వ్యవహారాల శాఖ సానుకూలంగా స్పందించింది. విదేశాల్లో మగ్గుతున్న వారిని వెనక్కి తీసుకురావడానికి తగిన హామీ ఇచ్చారు.

# 100 యేళ్ల వయసులోనూ నవయువకుడే!

## తన ఆరోగ్యసూత్రాలు వివరించిన మలేసియా మాజీ పిఎం మహాతిర్‌మహ్మద్

**సింగపూర్‌సిటీ, జులై 10:** వందేళ్ల వయసులోనూ పూర్తి ఆరోగ్యంతో, స్పష్టమైన ఆలోచనలతో, చురుకుదనంతో కనిపిస్తున్నారు మలేసియాను ఎక్కువ కాలం పాలించిన మాజీ ప్రధాని డాక్టర్ మహతీర్ మహమ్మద్ జులై 10న అంటే గురువారం 100వ వసంతంలోకి అడుగుపెట్టారు. ఈ వయసులో కూడా ఆయనలోని జ్ఞాపకశక్తి, వాక్పటిమ ఏమాత్రం తగ్గలేదు. తన సుదీర్ఘ, ఆరోగ్యవంతమైన జీవితం వెనుక ఎలాంటి మాయాజాలం లేదని, కేవలం క్రమశిక్షణతో కూడిన జీవనశైలే కారణమని ఆయన వెల్లడించారు. ది స్ట్రెయిట్స్ టైమ్స్‌కు ఇచ్చిన ఒక ఇంటర్వ్యూలో మహతీర్ మహమ్మద్ తన ఆరోగ్య సూత్రాలను పంచుకున్నారు. ఆయన చెప్పిన విషయాలు ఎంతో ఆచరణీయంగా ఉన్నాయి. శరీరాన్ని ఎప్పుడూ చురుకుగా ఉంచాలి. ఖాళీగా కూర్చోవడం ఆరోగ్యానికి హానికరమని ఆయన తెలిపారు. దీనికోసం జిమ్‌లలో కఠినమైన వ్యాయామాలు చేయాల్సిన అవసరం లేదని, రోజూవారీ పనుల్లో చురుకుగా ఉండటం, నడవడం వంటివి చేస్తే సరిపోతుందని ఆయన అభిప్రాయపడ్డారు. శరీరంతో పాటు మెదడుకు కూడా పదును పెట్టడం చాలా ముఖ్యమని మహతీర్ వివరించారు. మీరు మెదడును ఉపయోగించకపోతే, అది క్రమంగా క్షీణిస్తుంది, విషయాలు మరచిపోవడం మొదలవుతుంది. అందుకే నేను నిరంతరం చదువుతాను, రాస్తాను, ఇతరులతో మాట్లాడతాను, ఉపన్యాసాలు ఇస్తానని ఆయన పేర్కొన్నారు. రాజకీయాల నుంచి తప్పుకున్నాక కూడా ఆయన ప్రజా జీవితానికి దూరం కాలేదు. నిరంతరం ఏదో ఒక పనిలో నిమగ్నమవ్వడమే ఆయన మానసిక ఆరోగ్యానికి కారణం.

ఆహారపు అలవాట్ల గురించి మాట్లాడుతూ, మితంగా తినడమే తన సూత్రమని మహతీర్ చెప్పారు. ధూమపానం, మద్యపానం వంటి దురలవాట్లకు ఆయన ఎప్పుడూ దూరంగా ఉన్నారు. విపరీతమైన డైటింగ్ పద్ధతులను పాటించకుండా, సమతుల్యమైన, సాదాసీదా భోజనాన్ని ఇష్టపడతారు. రాజకీయ జీవితంలో ఎన్నో ఒత్తిళ్లు, సవాళ్లు ఎదుర్కొన్నప్పటికీ, వాటిని ప్రశాంతంగా ఎదుర్కోవడం కూడా తన ఆరోగ్యానికి దోహదపడిందని ఆయన పరోక్షంగా తెలిపారు.

## వారం - వర్జ్యం

11-07-2025, శుక్రవారం
శ్రీ విశ్వావసు నామ సంవత్సరం,
ఆషాఢ మాసం, ఉత్తరాయణం,
గ్రీష్మ ఋతువు, కృష్ణ పక్షం
పాడ్యమి రా.2.07
పూర్వాషాఢ ఉ.5.56
వర్జ్యం : మ.2.09-3.48
దు.ఉ.8.19-9.11, 2) 12.40-1.32
రాహుకాలం - ఉ.10.30-12.00

## వార్తాఫలం

**మేషం :** నూతన మిత్రులు పరిచయమై, నూతన కార్యక్రమాలకు శ్రీకారం చుడతారు. సంఘంలో ప్రతిష్ఠలు పెరుగుతాయి.

**వృషభం :** పోటీపరీక్షలు, ఇంటర్వ్యూ లలో పాల్గొంటారు. వృత్తి, వ్యాపారా లలో ఆటుపోట్లు ఎదురైనా అధిగమిస్తారు.

**మిథునం:** సభలు, సమావేశాలలో చురుకుగా పాల్గొంటారు. సేవా కార్యక్రమాలలో చురుకగా పాల్గొంటారు.

**కర్కాటకం:** భూవివాదాలు పరిష్కారమై నూతన ఒప్పందాలు కుదురుతాయి. ప్రయాణాలలో నూతనపరిచయాలు పెరుగుతాయి.

**సింహం:** జీవితభాగస్వామి సలహాతో నూతన కార్యక్రమాలను చేపట్టి సకాలంలో పూర్తి చేస్తారు.

**కన్య :** ఎంతో కాలంగా వేధిస్తున్న రుణాల నుండి బయటపడతారు. విలువైన వస్తువులు, ఆభరణాలు కొనుగోలు చేస్తారు.

**తుల :** షేర్లు, భూములు క్రయ విక్రయాలలో స్వల్పలాభాలు పొందుతారు.

**వృశ్చికం:** రాజకీయ, పారిశ్రామిక, కళారంగాల వారికి విశేషంగా రాణిస్తుంది.

**ధనుస్సు:** ఆరోగ్య సమస్యలు ఎదురైనా అధిగమిస్తారు. సోదరులతో ఏర్పడిన మాటపట్టింపులు కొంతవరకు తీరుతాయి.

**మకరం:** సభలు, సమావేశాలలో చురుకుగా పాల్గొంటారు. పనులు సకాలంలో పూర్తిచేస్తారు.

**కుంభం:** గృహనిర్మాణ ఆలోచనలు కార్యరూపం దాలుస్తాయి. వృత్తి వ్యాపారాలలో స్వల్పలాభాలు పొందుతారు.

**మీనం :** సోదరుల నుండి ముఖ్య విష యాలు అందుకొంటారు. అప్రయత్న కార్యసిద్ధి పొందుతారు.

- శ్రీమతి ములుగు శివజ్యోతి, కోఠి, హైదరాబాద్

# అరుణాచలాన్ని మించిన సింహాచలం అప్పన్న గిరి ప్రదక్షిణం

## 10 లక్షలకు మించిన భక్తులు



గురువారం సింహాచలం అప్పన్నను దర్శించుకుంటున్న భక్తులు

**సింహాచలం ప్రభాతవార్త జులై 10:** ఆషాడం పౌర్ణమి రోజు స్వామి వారికి నాలుగో విడత చందనం తెల్లవారు జామున సమర్పించారు. వైశాఖ మాసం తృతీయ చందనోత్సవం రోజు తొలి విడత చందన సమర్పణ, వైశాఖమాసం పౌర్ణమి రెండో విడత జ్యేష్ట పౌర్ణమి మూడో విడత ఆషాడపౌర్ణమి నాలుగో విడత మూడు మడుగుల చందనాన్ని సమర్పించారు. గిరిప్రదక్షి ణ చేసిన భక్తులు స్వామివారి దర్శనానికి సింహగిరి చేరడంతో సింహగిరి భక్తులతో కిటకిటలాడింది. సుమారుగా 70,000 మంది భక్తులు స్వామివారిని దర్శించుకుంటారని అంచనా వేశారు. అప్పన్న గిరి ప్రదక్షి ణ చేస్తే భూప్రదక్షి ణ చేసినంత పుణ్యం ...చూడడానికి మన రెండుకళ్లు సరిపోవు. అడుగులో అడుగేస్తూ.. హరి నామ స్మరణతో. అప్పన్నని కొలుస్తూ... భక్తులకి అలసటంటే తెలియకుండా 32 కిలోమీటర్ల గిరిప్రదక్షి ణ పూర్తి చేశారు. ఉభయ రాష్ట్ర భక్తులు పాల్గొనే అతి పెద్ద ఆలయ ప్రదక్షిణ సింహాద్రి అప్పన్న గిరి ప్రదక్షి ణ. 32 కిలోమీటర్ల కొండ చుట్టూ 32 స్వామి వారి నరసింహా క్షేత్రాలనుస్మరిస్తూ నరసింహ స్వామి వారి మూల మంత్ర 32 బీజ అక్షరాలను వల్లిస్తూ..లక్షల అడుగులో అడుగులు వేస్తూ సంతోషం సరదాలతో మురిసి మెరిసి ఎగిసి పడే భక్తుల కోలాహలంతో కలసి కదులుతూ ఒక రాత్రంతా ప్రకృతితో మమేకమై చీకటిలోచేసే ఆత్మ పరిశీలనా ప్రయాణం ఈ ఆధ్యాత్మిక గిరి ప్రదక్షిణం. ఈ వేడుకకు సింహాచలం.దేవస్థానం ఇఒ త్రినాథ్ రావు స్వీయ నేతృత్వంలో.. ఈ సంవత్సరం అధిక సంఖ్యలో భక్తులు సుమారుగా 12 లక్షల మంది భక్తులు పాల్గొన్నారు.

# నిండుకుండలా 'తుంగభద్ర'

>> కాలువ (హెచ్చెల్సీ)కి నీరు విడుదల చేశారు. అంతక ముందు బోర్డు అధికారులు డ్యాంపై ప్రత్యేక పూజలు చేశారు. అనంతరం సాంప్రదాయంగా వాయానం వదిలారు. అనంతరం బోర్డు సెక్రెటరీ ఓ.ఆర్.కే రెడ్డి మాట్లాడుతూ తుంగభద్ర ఎగువ కాలువకు తొలిత 100 క్యూసెక్కుల నీరు వదిలి తరువాత ప్రతి రెండు గంటలొకసారి నీరు విడుదల పెంచుతామని తెలిపారు. కాలువలో 500 క్యూసెక్కుల నీరు వదులుతున్నట్లు తెలిపారు. ఆంధ్ర, కర్ణాటక కోటా రెండు కలిపి కాలువకు నీరు విడుదల చేస్తున్నట్లు తెలిపారు. ఖరీఫ్ పంటల సాగుకు ఈ నెల 10 తేదీ నుంచి నవంబర్ 30 వరకూ దాదాపు 1,300 క్యూసెక్కులు వదులుతున్నట్లు తెలిపారు. తుంగభద్ర జలాశయంకు ఎన్నడులేని విధంగా జూలై మొదటి వారంలోనే డ్యాంలో నీరు పూర్తిస్థాయిలో నదికి నీటిని విడుదల చేశామన్నారు. తుంగభద్ర జలాశయం గరిష్ట నీటి నిల్వ సామర్థం 100 టిఎంసిల కాగా ప్రస్తుతం 80 టిఎంసిలకు కుదించిన్నట్లు తెలిపారు. ప్రస్తుతం డ్యాం పై భాగంలో వర్షాలు బాగా కురుస్తున్న నేపథ్యంలో ఇన్ఫ్లో గణనీయంగా డ్యాంలోకి వస్తుందని తెలిపారు. రైతులు పంటలు సాగు విషయంలో నీరు వృథా చేయకుండా వాడుకోవాలని చెప్పారు. 12వ తేదీ సాయంత్రం 6 గంటకల్లా ఆంధ్ర సరిహద్దులోని 105 కిలోమీటర్లు తుంగభద్ర జలాలు చేరుతాయని అధికారులు తెలిపారు. నీరు విడుదల పూజా కార్యక్రమంలో టిబి డ్యాం అధికారులు, సిబ్బంది పాల్గొన్నారు.

# ఉద్యాన ఉత్పత్తుల్లో ఎపి నం1:గవర్నర్ నజీర్



ప్రసంగిస్తున్న గవర్నర్

**గన్నవరం, జులై 10, ప్రభాతవార్త :** గత కొన్ని దశాబ్దాలుగా మన రాష్ట్రం ఉద్యాన ఉత్పత్తుల్లో గణనీయమైన ప్రగతిని సాధించిందని, 15.9లక్షల హెక్టార్ల విస్తీర్ణంలో 275.13 మెట్రిక్ టన్నుల ఉత్పత్తితో దేశంలోనే ఐదవస్థానంలో నిలిచిందని రాష్ట్రగవర్నర్ అబ్దుల్ నజీర్ పేర్కొన్నారు. పశ్చిమగోదావరి జిల్లా తాడేపల్లి గూడెం డాక్టర్ వైఎస్ఆర్ ఉద్యన విశ్వ విద్యాలయం 6వస్నాతకోత్సవ కార్యక్రమాన్ని కృష్ణాజిల్లా ఉంగుటూరు మండలం ఆత్కూరు గ్రామంలోని స్వర్ణభారత్‌ట్రస్ట్‌లో గురువారం ఉదయం నిర్వహించారు. ఈకార్యక్రమానికి విశ్వవిద్యాలయ ఛాన్సలర్‌హోదాలో గవర్నర్ ముఖ్యఅతిధిగా హాజరై బ్యాచిలర్ డిగ్రీ, పోస్టుగ్రాడ్యుయేషన్, పిహెచ్‌డి పూర్తిచేసిన విద్యార్దులకు పట్టాలు ప్రధానం చేసారు. ఉత్తమ ప్రతిభ కనపరచిన విద్యార్దులకు బంగారు పతకాలు, ప్రశంసాపత్రాలను గవర్నర్ చేతుల మీదుగా బహుకరించారు. ఈసందర్బంగా గవర్నర్ నజీర్ మాట్లాడుతూ వ్యవసాయ రంగంలో ఉద్యానపంటల పాత్ర ప్రముఖంగా ఉందన్నారు. ఉద్యాన పంటల సాగులో నూతన పద్దతులు పాటించటం ద్వారా అధిక దిగుబడులు సాధించవచ్చని ఈదిశగా శాస్త్ర వేత్తలు కృషిచేయాలని సూచించారు. పోషకాహారకొరతను నివారించటంతోపాటు రైతుల ఆదాయాన్ని పెంచటంలో ఉద్యానరంగం కీలక పాత్రపోషిస్తుందని అభిప్రాయపడ్డారు. 2024 జిడిపిలో వ్యవసాయ అనుబంధరంగాలు దాదాపు 16శాతం వాటాను కలిగి ఉన్నాయని తెలిపారు. వ్యవసాయం కేవలం జీవనోపాధి కాదు అది జీవన విధానం అన్న హరిత విప్లవ పితామహుడు స్వామినాధన్ మాటలను ఈసందర్భంగా ఊటంకించారు. మిరప, కోకో, ఆయిల్‌పామ్, బొప్పాయి, జీడిపప్పు, నారింజ, టమోట, అరటి వంటి అనేక పంటల ఉత్పత్తి, ఉత్పాదకతకు మార్గదర్శకంగా దేశంలోనే ప్రధాన ఉద్యాన కేంద్రంగా మన రాష్ట్రం నిలవ బోతుందన్న నమ్మకాన్ని వ్యక్తం చేసారు. ఈ విశ్వవిద్యాలయం స్థాపించిన అనతి కాలంలోనే ఎందరో విద్యార్దులను శాస్త్రవేత్తలుగా తీర్చిదిద్దటం అభినందనీయమన్నారు. ఈవిశ్వవిద్యాలయం ద్వారా 38 రకాల అధికదిగుబడినిచ్చే వంగడాలను అభివృద్ధిచేసి రైతులకు అందించినట్లు గవర్నర్ వివరించారు. వీటిలో 31 రకాలను గత రెండు సంవత్సరాలుగా జాతీయ స్థాయిలో సెంట్రల్ వెరైటీ రిలీజ్ కమిటీ అధికారికంగా ప్రకటించిందని గుర్తుచేసారు. విద్యాలయాలు జ్ఞానంతోపాటు, వ్యక్తిత్వ నిర్మాణానికి పునాధులుగా నిలుస్తాయని, ఇక్కడ నేర్చుకున్న విషయాపరిజ్ఞానాన్ని మరింత పెంపొందించుకుని క్షేత్రస్థాయిలో రైతులకు సాయం అందించాలని సూచించారు. విద్యార్దులకు స్నాతకోత్సవం చిరస్మరణీయమైన అనుభూతినిస్తుందని ఈ ఆనందం మరువలేనిదన్నారు.

## గన్నవరం విమానాశ్రయానికి గ్రీన్ ఛానల్ ద్వారా గుండె తరలింపు

**విజయవాడ,జులై 10,ప్రభాతవార్త ప్రతినిధి:** గుంటూరు ఓ కార్డియాక్ ఆస్పత్రి నుండి గన్నవరం విమానాశ్రయానికి గ్రీన్ ఛానల్ ద్వారా గుండెను తరలించారు. తిరుపతి పద్మావతి ఆస్పత్రిలో చికిత్స పొందుతున్న వ్యక్తికి దీన్ని అమర్చనున్నారు. విజయవాడకు చెందిన జోతిన భాను వాకింగ్ వెళ్ళి వస్తుండగా ద్విచక్ర వాహనం ఢీ కొట్టింది. ఈ ప్రమాదంలో ఆయన తనకు తీవ్ర గాయాలయ్యాయి. చికిత్స కోసం హుటాహుటిన గుంటూరు లోని ఓ ప్రైవేటు ఆస్పత్రికి తరలించారు. అప్పటికే బ్రెయిన్‌డెడ్ అయినట్లు వైద్యులు నిర్ధారించారు. దీంతో కుటుంబ సభ్యులు అవయవదానానికి అంగీకరించారు. ఈ క్రమంలో గుండెను తిరుపతి లోని పద్మావతి ఆస్పత్రికి తరలిస్తున్నారు.

## రాష్ట్రంలో ఘనంగా గురుపౌర్ణమి

**విజయవాడ,జూలై10,ప్రభాతవార్తప్రతినిధి:** గురుపౌర్ణమి సందర్భంగాసాయిబాబా ఆలయాలకు భక్తులు పోటెత్తారు. బాబా దర్శనం కోసం క్యూలైన్లలో వేచి ఉన్నారు. క్షీరాభిషేకాలు ప్రత్యేక పూజలు నిర్వహించారు సాయి ఆలయాలకు చేరుకుని పూజలు జరిపారు.

## అర్జీల పరిష్కార తీరుపై పునఃపరిశీలనకు ప్రత్యేక యంత్రాంగం

**విజయవాడ,జూలై10,ప్రభాతవార్తప్రతినిధి:** ప్రజల నుండి అధికారులకు అందే విజ్ఞప్తుల పరిశీలన, పరిష్కారం, తిరస్కృతి తీరును సమీక్షించేందుకు జిల్లాలో ప్రత్యేక యంత్రాంగం రాబోతోంది. ముఖ్యమంత్రి చంద్రబాబు ఆదేశాల మేరకు. ప్రతి జిల్లా కేంద్రంలో రిటైర్డ్ డిప్యూటీ కలెక్టర్, ఇద్దరు లేదా ముగ్గురు విశ్రాంత తహసీల్థార్‌లతో ప్రత్యేక బృందాలను ఏర్పాటు చేయనున్నారు. రెవిన్యూ చట్టాలపై అవగాహన ఉన్న వారిని ఒప్పంద విధానాల్లో నియమించాలని ప్రభుత్వం కలెక్టర్లకు పంపిన ఆదేశాల్లో స్పష్టం చేసింది. వీరి ఎంపికకు మౌఖిక పరీక్షలు కూడ నిర్వహించాలని తెలిపింది. రెవిన్యూ అధికారులు తిరస్కరించిన ప్రతి అర్జీని వీరిచేత పున:పరిశీలన చేయించాలంది. పరిష్కరించిన వాటిని కూడ ర్యాండమ్ విధానంలో పరిశీలన చేయించాలని పేర్కొంది. ఐవీఆర్ఎస్, ఇతర పద్దతుల్లో ప్రభుత్వం సేకరించిన అభిప్రాయాల సరళిని కూడ వీరు పరిశీలిస్తారు. మరో వైపుకొందరు ఒకే సమస్యపై రకరకాల రూపాల్లో ప్రభుత్వానికి అర్జీలు పంపుతున్నారు. దీనివల్ల ధరఖాస్తుల సంఖ్య పెరిగిపోతోంది. ఇకపై అర్జీ స్వీకరణ సమయంలో సదరు వ్యక్తి ఆథార్ నంబరు నమోదు చేయనున్నారు. దాన్ని ట్రాకింగ్ చేసే విధంగా ప్రభుత్వం చర్యలు చేపట్టనుంది.

# భవిష్యత్తును తీర్చిదిద్దేది చదువే

### - మంత్రి కొండపల్లి శ్రీనివాస్ - మరడాంలో స్ఫూర్తిదాయకంగా మెగా పిటిఎం - విద్యార్థులతో సహపంక్తి భోజనం



**దత్తిరాజేరు (విజయనగరం జిల్లా), జులై 10 ప్రభాతవార్త :** చదువు ఎదుగుదలకు దోహదం చేస్తుందని, అభివృద్ధికి మార్గం చూపుతుందని రాష్ట్ర ఎంఎస్ఎంఈ, సెర్ప్ ఎన్నారై వ్యవహారాల శాఖామంత్రి కొండపల్లి శ్రీనివాస్ అన్నారు. దత్తిరాజేరు మండలం మరడాం జిల్లా పరిషత్ పాఠశాల ప్రాంగణంలోని, జూనియర్ కళాశాలలో గురువారం నిర్వహించిన తల్లితండ్రులు, ఉపాధ్యాయుల ఆత్మీయ సమావేశానికి (మెగా పేరెంట్స్, టీచర్స్ మీటింగ్)కు మంత్రి శ్రీనివాస్ ముఖ్య అతిధిగా హాజరయ్యారు. మంత్రికి విద్యార్దులు, అధ్యాపకులు ఘన స్వాగతం పలికారు. ఈ సందర్భంగా మంత్రి మాట్లాడుతూ విద్య మన భవిష్యత్తును తీర్చి దిద్దుతుందని అన్నారు. చదువుకోవడం ద్వారా ఉన్నత స్థానాన్ని సాధించవచ్చునని అన్నారు. విద్య కోసం ప్రభుత్వం అత్యంత ప్రాధాన్యత ఇస్తోందని చెప్పారు. ప్రభుత్వం కల్పిస్తున్న సదుపాయాలను విద్యార్థులు సద్వినియోగం చేసుకోవాలని కోరారు. ప్రభుత్వం అందిస్తున్న తల్లికి వందనం డబ్బును విద్యార్థుల ఇతర అవసరాలకు వినియోగించాలని అన్నారు. విద్యార్థులు తమకు నచ్చిన రంగంలో ఎదిగేందుకు వీలుగా తల్లితండ్రులు, ఉపాధ్యాయులు వారికి సంపూర్ణంగా సహకారం అందించాలని సూచించారు. విద్యార్థుల సమస్యలను తెలుసుకొని, ఇక్కడ జూనియర్ కళాశాలను మంజూరు చేయడం జరి గిందని చెప్పారు. విద్యా ర్థులు తోటి విద్యార్థులతో కలిసిమెలిసి ఉండే విధానాన్ని గమనించడానికి, విద్యార్థుల సమస్యలను తెలుసుకొని వాటిని పరిష్కరించడానికి ఈ ఆత్మీయ సమావేశాలు దోహదపడతాయని అన్నారు. విద్యార్థులను ఉత్తమ పౌరు లుగా తీర్చిదిద్దడమే ప్రభుత్వ లక్ష్యమని మంత్రి స్పష్టం చేశారు. మెగా పిటిఎం అహ్లాదకర వాతావరణంలో స్ఫూర్తిదాయకంగా జరిగింది. మంత్రి కొండపల్లి శ్రీనివాస్, ఇతర ఉన్నతాధికారులు విద్యార్థులతో కలిసి సహపంక్తి భోజనం చేశారు. విద్యార్థులు తయారు చేసిన మెగా పిటిఎం సెల్ఫీపాయింట్ వద్ద ఫోటోలు దిగారు. విద్యార్థులతోపాటు పెద్ద సంఖ్యలో తల్లితండ్రులు కూడా ఈ సమావేశంలో భాగస్వాములయ్యారు. రంగోలి, టగ్ ఆఫ్ వార్ పోటీల్లో ఉత్సాహంగా పాల్గొన్నారు. ముందుగా కళాశాల ప్రిన్సిపాల్ ఆర్. మహేష్ అధ్యక్షోపన్యాసం చేస్తూ పాఠశాల ప్రగతిని వివరించారు. తల్లిదండ్రులతో ముఖాముఖి నిర్వహించి వారి అభిప్రాయాలను తెలుసుకున్నారు. విద్యార్థులు తమ పాఠశాలలో విద్యాబోధన గురించి వివరించారు. తల్లులకు విద్యార్థులు పాదపుష్పార్చన చేశారు.

# సెప్టెంబర్ 24నుండి తిరుమలేశుని వార్షిక బ్రహ్మోత్సవాలు

### - అసౌకర్యం లేకుండా రోడ్‌మ్యాప్, పార్కింగ్ స్థలాలు ఎంపిక : టిటిడి అదనపు ఇఒ వెంకయ్యచౌదరి



**తిరుమల.జులై 10ప్రభాతవార్తప్రతినిధి:** అఖిలాండకోటిబ్రహ్మాండనాయకుడు...ఏడుకొండల వేంకటేశ్వరస్వామి వార్షిక బ్రహ్మోత్సవాలు ఈ ఏడాది సెప్టెంబర్ 24వతేదీ నుండి అక్టోబర్ 2వరకు జరిపించేలా తిరుమల తిరుపతి దేవస్థానం ముహర్తం ఖరారుచేసింది. తొమ్మిది రోజులపాటు నిర్వహించనున్న దేవదేవుని వాహనసేవలు ఉదయం 8గంటలకు, రాత్రి 7గంటలకు మొదలవుతాయి. అన్ని ప్రత్యేక దర్శనాలు, విఐపి బ్రేక్ దర్శనాలు, దాతల దర్శనాలు కూడా రద్దుచేశారు. బ్రహ్మోత్సవాలకు దేశవిదేశాల నుండి తరలివచ్చే అశేషసంఖ్య భక్తులకు అసౌకర్యం కలగకుండా మాఢవీధుల్లో గ్యాలరీలకు చేరుకునేలా, వాహనాలకు పార్కింగ్ సదుపాయాలు తెలిపే రోడ్డుమ్యాప్ పక్కాగా ఉండేలా చూస్తున్నారు. ఈ ఏడాది వేంకటేశ్వరస్వామి సాలకట్ల వార్షిక బ్రహ్మోత్సవాలకు సంబంధించిన చేపట్టాల్సిన ఏర్పాట్లు, సౌకర్యాలు, ప్రణాళికా బద్దంగా తీసుకోవాల్సిన భద్రత చర్యలపై గురువారం మధ్యాహ్నం తిరుమల అన్నమయ్య భవనంలో టిటిడి అదనపు ఇఒ చిరుమామిళ్ళ వెంకయ్యచౌదరి అన్ని విభాగాల అధికారులతో సమావేశం నిర్వహించారు. ఈ ఏడాది బ్రహ్మోత్సవాలకు సెప్టెంబర్ 16వతేదీ మంగళవారం కోయిల్ ఆళ్వార్ తిరుమంజనం తొలి ఘట్టంగా, 23వతేదీ శాస్త్రోక్తంగా అంకురార్పణ జరుగుతుంది. సెప్టెంబర్ 24వతేదీ సాయంత్రం ధ్వజారోహణం, రాత్రి పెద్దశేషవాహనం, ఐదవరోజు సెప్టెంబర్ 28వతేదీ రాత్రి గరుడసేవ, అక్టోబర్ 1వతేదీ రథోత్సవం, 2వతేదీ చక్రస్నాన మహోత్సవం ముఖ్యమైన ఘట్టాలు. బ్రహ్మోత్సవాలు జరిగే తొమ్మిదిరోజులు భక్తుల రద్దీని దృష్టిలో ఉంచుకుని ప్రోటోకాల్ ప్రముఖులకు మినహాయించి మిగిలిన విఐపి బ్రేక్ దర్శనాలు పూర్తిగా రద్దుచేశారు. వృద్దులు, దివ్యాంగులు, ఎన్ఆర్ఐ భక్తులు, దాతల ,చంటిపిల్లల తల్లిదండ్రుల దర్శనాలు రద్దు. విజిలెన్స్ పోలీసు విభాగాల సమన్వయంతో పటిష్ఠ భద్రతా ఏర్పాట్లు, ట్రాఫిక్ సమస్య తలెత్తకుండా పార్కింగ్ స్థలాలు ఎంపిక పక్కాగా ఉండాలని అదనపు ఇఒ ఆదేశించారు. భక్తులకు దర్శన క్యూలైన్లు, ఆలయ మాఢవీదుల్లోకి చేరుకునేలా గ్యాలరీలు, ముఖ్యమైన ప్రాంతాల్లో విరివిగా అన్నప్రసాదాల పంపిణీకి కౌంటర్లు ,ఇంజనీరింగ్ పనులు, విద్యుద్దీపాలంకరణలు, ఫలపుష్ప ప్రదర్శన ఏర్పాటుచేయాలని ఆదేశించారు. ఈ ఏడాది బ్రహ్మోత్సవాలకు శ్రీవారిసేవకు యువతీ యువకలను ఆహ్వానించిమెరుగైన సేవలందించేందుకు కృషి చేయాలని చౌదరి ఆదేశించారు. సెప్టెంబర్ 27వతేదీ రాత్రి నుండి 29వతేదీ ఉదయం 6గంటల వరకు తిరుమల ఘాట్‌లో ద్విచక్రవాహనాలు నిషేధం..భక్తుల రద్దీకి తగ్గట్లు లడ్డూలు నిల్వవుంచుకోవాలన్నారు.

## హిందీ సలహా సమితిలో సభ్యునిగా డాక్టర్ యార్లగడ్డ

**విజయవాడ,జూలై 10,ప్రభాతవార్తప్రతినిధి:** కేంద్ర ఆర్థిక మంత్రిత్వ శాఖకు చెందిన రెవెన్యూ విభాగం లో పునఃరూపకల్పన చేసిన సంయుక్త హిందీ సలహా సమితిలో ఆంధ్రప్రదేశ్‌కు చెందిన ప్రముఖ విద్యావేత్త, రచయిత ఆచార్య యార్లగడ్డ లక్ష్మీప్రసాద్‌ను సభ్యునిగా నియమిస్తూ కేంద్ర ప్రభుత్వం ఉత్తర్వులు జారీ చేసింది. ఈ కమిటీకి ఆర్థిక మంత్రి ఛైర్మన్‌గా, సహాయ ఆర్థిక మంత్రి వైస్ ఛైర్మన్‌గా వ్యవహరిస్తారు. విభిన్న కేంద్ర శాఖలైన రెవెన్యూ, వ్యయము, పెట్టుబడి, ప్రభుత్వ ఆస్తుల నిర్వహణ, కంట్రోలర్ అండ్ ఆడిటర్ జనరల్ కార్యాలయాల పరిపాలనలో హిందీ భాషా వినియోగాన్ని ప్రోత్సహించడమే ఈ కమిటీ ముఖ్య ఉద్దేశంగా ఉంది. దేశవ్యాప్తంగా వివిధ రాష్ట్రాలకు చెందిన పార్లమెంటు సభ్యులు, భాషా నిపుణులు, హిందీ ప్రచార సంస్థల ప్రతినిధులు ఈ కమిటీలో సభ్యులుగా ఉన్నారు. అందులో భాగంగా లక్ష్మీప్రసాద్ గారికి అవకాశం లభించింది. పద్మశ్రీ పురస్కారాన్ని అందు కున్నారు. డా. యర్లగడ్డ, హిందీతో పాటు తెలుగు భాషా అభివృద్ధికి విశేష సేవలు అందించారు.

## గంజాయి స్మగ్లర్లపై పిట్ ఎన్‌డిపిఎస్ చట్టం

**విజయవాడ జులై 10 ప్రభాతవార్త ప్రతినిధి:** రాష్ట్రంలో గంజాయి స్మగ్లింగ్ రవాణా వంటి నేరాలకు తరచు పాల్పడుతున్నా వారిపై ఏడాది పాటు ముందస్తుగా నిర్భంధించనుంది. పిట్ ఎన్‌డీపీఎస్ చట్టం అమలులోకి తీసుకుని వచ్చింది. ఈమేరకు ఎక్సైజ్‌శాఖ ముఖ్య కార్యదర్శి ముకేశ్‌కుమార్ మీనా వేర్వేరుగా ఉత్తర్వులు జారీ చేశారు. అనకాపల్లి , అల్లూరి సీతారామరాజు జిల్లాల్లోని పలువురు గంజాయి స్మగ్లర్లు రవాణాదారులపై రాష్ట్ర ప్రభుత్వం పిట్ ఎన్‌డీపీఎస్ చట్టం ప్రయోగించింది. అనకాపల్లి జిల్లా పాయకరావుపేట మండలానికి చెందిన దుంగ మాణిక్యం, వి.మాడుగుల మండలానికి చెందిన బుదిరెడ్ల కొండలరావు, అల్లూరి సీతారామరాజు జిల్ల చింతపల్లి మండలానికి చెందిన గాలి సత్యనారాయణ జీకే వీధి మండలానికి చెందిన వంతల బాలు బద్దర్ ,హుకుంపేట మండలానికి చెందిన కొర్రా సీతారామ్, జి.మాడుగుల మండలానికి చెందిన వంచుర్చ కొండాబాబులు పిట్ ఎన్‌డీపీఎస్ చట్టం ఆపాదించారు.

# జగన్ అక్రమాస్తుల కేసులు కొట్టివేయండి హైకోర్టులో దాల్మియా సిమెంట్స్

**విజయవాడ జులై 10 ప్రభాతవార్త ప్రతినిధి:** ఏపీ మాజీ ముఖ్యమంత్రి వైఎస్ జగన్ మోహన్‌రెడ్డి అక్రమాస్తుల వ్యవహారంలో నమోదు చేసిన సీబీఐ కేసును కొట్టివేయాలని కోరుతూ దాల్మియా సిమెంట్స్ హైకోర్టులో పిటిషన్ దాఖలు చేసింది. అప్పటి వైఎస్ రాజశేఖరరెడ్డి ప్రభుత్వం దాల్మియా సిమెంట్స్‌కు అక్రమ పద్దతుల్లో లీజులు కట్టబెట్టినందుకు ప్రతిఫలంగా ఆయన కుమారుడు జగన్ కంపెనీల్లో దాల్మియా సిమెంట్స్ రూ.95 కోట్ల ముడుపులను పెట్టుబడిగా పెట్టిందని సీబీఐ కేసు నమోదు చేసింది. భారత సిమెంట్స్‌లో దాల్మియా వాటాలను ఫ్రెంచి కంపెనీకి విక్రయించగా రూ.146.58 కోట్లు వచ్చింది. అందులో పెట్టుబడులపై లాభం పన్ను పోనూ రూ.139 కోట్లు మిగిలింది. ఈ సొమ్మును ఖాతాల్లో చూపకుండా హవాలా మార్గంలో జగన్‌కు రూ.55 కోట్లు అందించిందని పేర్కొంది. దాల్మియా ఉద్యోగి జాయ్‌దీప్ బసు నుంచి ఆదాయపు పన్ను శాఖ స్వాధీనం చేసుకున్న పెన్‌డ్రైవ్ నుంచిరాబట్టిన సమాచారం ప్రకారం సీబీఐ దర్యాప్తును కొనసాగించగా జేఆర్ ఖాతాలో రూ.55 కోట్లకు సంబంధించిన లావాదేవీలు బయటపడ్డాయని, జేఆర్ అంటే జగన్ మోహన్‌రెడ్డేనని పేర్కొంది. హవాలా మార్గాల్లో వచ్చిన సొమ్ముకు సంబంధించి ఆడిటర్ విజయసాయి రెడ్డికి పునీత్ దాల్మియా, దాల్మియా ఉద్యోగుల మధ్య సంకేత భాషలో ఈమెయిల్ వ్యవహారాలు నడిచాయని తెలిపింది. 3500 టన్నులు అందాయంటే రూ.35 కోట్లు అందాయంటూ కోడ్ భాషలో సాగిన ఈమెయిల్ గుట్టు రట్టయిందని సీబీఐ పేర్కొంది. అయితే అక్రమంగా నమోదు చేసిన ఈ కేసును కొట్టివేయాలంటూ దాల్మియా సిమెంట్స్ దాఖలు చేసిన పిటిషన్‌పై జస్టిస్ కె.లక్ష్మణ్ విచారణ చేపట్టారు. పిటిషనర్ తరపు సీనియర్ న్యాయవాది టి.నిరంజన్‌రెడ్డి వాదనలు వినిపిస్తూ చట్టవిరుద్దంగా లీజులు మంజూరైతే జరిమానాలు ఉంటాయి తప్ప క్రిమినల్ కేసు ఉండదన్నారు. నీకది-నాకిది పెట్టుబుడులు పెట్టారని సీబీఐ ఆరోపిస్తోందని, దీన్ని విక్రయించడం ద్వారా లాభాలు వచ్చాయన్నారు. విక్రయించిన సొమ్ము జగన్‌కు అందిందని ఈ విషయం పెన్‌డ్రైవ్ ద్వారా బయటపడిందని సీబీఐ అంటోందని, ఈమెయిళ్లతో సంకేత భాష వినియోగించారాన్న ఊహాజనిత సీబీఐ నిరాకరించిందన్నారు. ఈకేసు ఆధారంగా ఎన్‌ఫోర్స్‌మెంట్ డైరెక్టరేట్ ఆస్తులను జప్తు చేస్తోందని అందువల్ల విచారణను నిలిపివేయాలని కోరారు. సీబీఐ తరపు ప్రత్యేక న్యాయవాది శ్రీనివాస్ కపాటియా వాదనలు వినిపిస్తూ ఇదే కోర్టుఇండియా సిమెంట్స్ కేసులో ఇచ్చిన తీర్పును ఆధారంగా చేసుకుని దాల్మియా సిమెంట్స్ ఈ పిటిషన్ దాఖలు చేసిందన్నారు. ఇండియా సిమెంట్స్‌పై కేసును కొట్టివేస్తూ ఈ కోర్టు ఇచ్చిన తీర్పుపై సుప్రీం కోర్టులో అప్పీలు దాఖలు చేశామని చెప్పారు. పూర్తి వివరాలతో కౌంటరు దాఖలు చేస్తామని అన్నారు. దీనికి న్యాయమూర్తి అనుమతిస్తూ విచారణను ఈనెల 23కి వాయిదా వేశారు.

# తిరుమల సమాచారం

## వేడుకగా శ్రీవారి గురుపౌర్ణమి గరుడసేవ



**తిరుమల,జూలై 10 ప్రభాతవార్తప్రతినిధి:** పవిత్రమైన ఆషాడమాసంలో గురువారం రోజు గురుపౌర్ణమి వేళ నిండుపున్నమి వెలుగుల్లో మలయప్పస్వామి రాత్రి గరుడ వాహనాన్ని అధిరోహించి భక్తులకు దర్శనమిచ్చారు. సాయంత్రం నిత్యకైంకర్యాలు ముగించుకుని సహస్రదీపాలంకరణసేవలో వయ్యారంగా పూజలందుకున్నారు. అక్కడ నుంచి బయలుదేరి వాహనమండపం చేరుకున్నారు. వాహన మండపం వద్ద ఆలయ అర్చకులు విశేష అలంకారభూషితుడైన మలయప్పను కొలువుదీర్చి వేదమంత్రాల నడుమ కర్పూర హారతులిచ్చారు. అనంతరం భక్తుల గోవింద నామస్మరణల మధ్య గరుడవాహనం మెల్లగా ఆలయం ముందునుంచి కదులుతూ మాఢవీధుల్లో ఊరేగారు. ఈ వాహనసేవలో టిటిడి అదనపు ఇఒచిరుమామిళ్ళ వెంకయ్యచౌదరి, ఆలయ డిప్యూటీ ఇఒ లోకనాధం, ఆలయ పేష్కార్ రామకృష్ణ, డిఎఫ్ఒ ఫణికుమార్‌నాయుడు, విఎస్ఒలు నెట్టెం తులసీవెంకటరామ్‌కుమార్, అల్లం సురేంద్ర, ఆలయ ఏవిఎస్ఒ రాజశేఖర్, భక్తులు పాల్గొన్నారు.

## గంగమ్మఆలయంలో వేడుకగా చండీహోమం



**తిరుపతి,జులై 10ప్రభాతవార్తప్రతినిధి:** రాయలసీమజిల్లాల్లోనే అత్యంత విశిష్టత మహిమ కలిగిన తిరుపతి గ్రామదేవత తాతయ్యగుంటగంగమ్మ ఆలయంలో గురువారం పౌర్ణమి వేళ చండీహోమం శాస్త్రోక్తంగా జరిపించారు. గురుపౌర్ణమి రోజున గంగమ్మ ఆలయంలో ఛండీహోమంలో గృహస్థభక్తులు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు. ఆలయ అర్చకులు, ఆలయ ఇఒ ఎ.జయకుమార్ గణపతి హోమంతో మొదలుపెట్టి అమ్మవారికి చండీ హోమాన్ని వేదమంత్రాలతో జరిపించారు. చివరగా పూర్ణాహుతితో హోమం ముగిసింది. హోమంలో పాల్గొన్న మహిళ భక్తులకు అమ్మవారి కుంకుమ, గాజులు, జాకెట్ అందజేశారు. భక్తులకు గంగమ్మదర్శనం చేయించి తీర్థప్రసాదాలు అందజేశారు.

## 15,16 రెండురోజులు విఐపి బ్రేక్ రద్దు

### -14,15న సిఫార్సు లేఖలు తేవద్దు

**తిరుమల,జూలై 10ప్రభాతవార్తప్రతినిధి:** ఆపద మొక్కులవాడు తిరుమల శ్రీవేంకటేశ్వరస్వామికి ఆణిమాసం చివరన ఆణివార ఆస్థానం పురస్కరించుకుని ఈనెల 15,16తేదీల్లో రెండురోజులు విఐపి బ్రేక్ దర్శనాలు టిటిడి రద్దుచేసింది. 15వతేదీ మంగళవారం ఆలయంలో కోయిల్ ఆళ్వార్ తిరుమంజనం ,16వతేదీ బుధవారం ఆణివార ఆస్థానం జరగనుంది. ఈ రెండు ప్రత్యేక రోజుల్లో ఆలయంలో విఐపి బ్రేక్ దర్శనాలు రద్దుచేశారు. ఇదే సమయంలో 14వతేదీ, 15వతేదీ మంగళవారం కూడా విఐపి బ్రేక్ దర్శనాల సిఫార్సులేఖలు తీసుకురావద్దని టిటిడి విజ్ఞప్తి చేసింది. భక్తులు

ఈ విషయాలను గమనించి టిటిడికి సహకరించాలని విజ్ఞప్తి చేసింది.

## శ్రీవారి ఆశీస్సులతో శుభాలు కలగాలి: ప్రముఖులు



**తిరుమల,జూలై 10ప్రభాతవార్తప్రతినిధి:** కలియుగప్రత్యక్షదైవమ్ శ్రీవేంకటేశ్వర స్వామి ఆశీస్సులతో అందరికీ శుభాలు కలగాలని స్వామివారిని ప్రార్థించినట్లు ప్రముఖులు తెలిపారు. గురువారం ఉదయం విఐపి బ్రేక్‌లో పోలీసుశాఖ ఐజి శ్రీకాంత్, సుప్రభాతసేవలో సినీ సంగీత దర్శకుడు డ్రమ్స్ శివమణి వీరిరువురూ వేర్వేరుగా స్వామివారిని దర్శించుకున్నారు. వేదపండితులు వేదాశీర్వచనం చేశారు. టిటిడి అధికారులు స్వామివారి తీర్థప్రసాదాలు అందజేశారు.

## వారాంతం ముందే నిండిన కొండ

### - వరుసగా రెండురోజులు సెలవులతో భారీగా భక్తులు



**తిరుమల,జూలై 10ప్రభాతవార్తప్రతినిధి:** వారాంతం రెండురోజులు ముందుగానే వరుససెలవులు రానున్న నేపథ్యంలో గురువారం ఉదయానికే తిరుమల కొండ భక్తులతోనిండిపోయింది. రానున్న రెండవ శనిఆదివారాలు వరుస సెలవులు నేపథ్యంలో గురువారం గురుపౌర్ణమి వేళ తిరుమల భక్తజన సంద్రంగా మారింది. ఏడుకొండల వెంకన్న దర్శనానికి భక్తులు భారీగా చేరారు. ఉదయానికి వైకుంఠం క్యూకాంప్లెక్స్‌లలోని కంపార్టుమెంట్లు నిండిపోయాయి. సర్వదర్శనానికి 20గంటలు సమయం పడుతుండగా ప్రత్యేక ప్రవేశ దర్శనానికి ఆరేడుగంటలపైగానే భక్తులు నిరీక్షిస్తున్నారు. సాయంత్రం వరకు 47వేలమంది భక్తులకు మహాలఘు దర్శనం చేయించారు. సాధారణంగా శని,ఆదివారాలు భక్తులు భారీగా తిరుమలకు వస్తారు. ప్రస్తుతం రెండురోజులు ముందుగానే చేరుకున్నారు. అదనపు ఇఒ వెంకయ్యచౌదరి ఏర్పాట్లను పరిశీలిస్తున్నారు.

## రోగుల పట్ల అశ్రద్ధ వద్దు :సీమ రైల్వేడివిజన్‌లో ప్రిన్సిపల్ సిఎండి నిర్మలా రాజారాం

**గుంతకల్లు రైల్వే, జూలై 10,ప్రభాతవార్త** ప్రాణాపాయస్థితిలో ఆసుపత్రికి వచ్చేరోగుల పట్ల నిర్లక్ష్యం, అశ్రద్ధ వహించకుండ సరైన సమయంలో సరైనచికిత్స అందించడం ద్వారా రోగుల ప్రాణాలు కాపాడవచ్చని దక్షిణ మధ్య రైల్వే ప్రిన్సిపల్ చీఫ్ మెడికల్ డైరెక్టర్ నిర్మలా రాజారాం ఉద్బోదించారు. అధికారిక పర్యటనలో భాగంగా గురువారం గుంతకల్లు రైల్వే డివిజన్‌లో పర్యటించిన ఆమె, సిఎంఎస్ డాక్టర్ జి వేణుగోపాల్ రెడ్డి, సీనియర్ డిఎంఓ అడ్మినిస్ట్రేషన్ డాక్టర్ పి మురళీమోహన్, ఏఎన్ఓ ఈశ్వరమ్మలతో కలిసి డివిజన్ ఆసుపత్రిలోని అన్ని విభాగాలలో సందర్శించి పనితీరును అడిగి తెలుసుకున్నారు. అనంతరం ఏర్పాటు చేసిన సమీక్షా సమావేశంలో డివిజన్ పరిధిలోని తొమ్మిది ప్రాథమిక ఆరోగ్య కేంద్రాల పేషెంట్ల ఆరోగ్య పరిస్థితిని, వివరాలను అడిగి తెలుసుకున్నారు. అవసరాలను, పరిస్థితులను దృష్టిలో ఉంచుకొని అత్యవసర కేసులను సమీపంలో ఉన్న రెఫరల్ ఆసుపత్రులకు తరలించి రోగుల ప్రాణాలను కాపాడవలసిందిగా ఆమె ఆదేశించారు.

గ్రేటర్ విశాఖపట్నం మునిసిపల్ కార్పొరేషన్, విశాఖపట్నం

G.V.M.C - LAYOUT/APDPMSNo.1086/0005/LP/BMLZ/2021 తేది.25-03-2025

పత్రిక ప్రకటన

ఇందుమూలముగా యావన్మందికి తెలియచేయునదేమనగా శ్రీ జస్టి మల్లిఖార్జునుడు & 4 అదర్స్ ద్వారా ప్రతినిధి జస్టి మల్లిఖార్జునుడు, విశాఖపట్నం జిల్లా, భీమునిపట్నం మండలం నేరేళ్ళవలస గ్రామం సందలి సర్వే సంఖ్య. 5/3, 5/4, 6/1p, 6/2 & 7/p లో కవరు చేయబడ్డ విస్తీర్ణం 12.1185 చ॥మీ॥ గల భూమిని లే ఔట్ అనుమతి నిమిత్తము దరఖాస్తు చేసియున్నారు. సదరు దరఖాస్తు ఈ కార్యాలయం ఫైల్ ఆర్.సి. నెం.1086/0005/LP/BMLZ/2021 నందు పరిశీలన నిమిత్తమైయున్నది. కావున పైన తెలిపిన లే ఔట్ అనుమతి నిమిత్తమై ఎవరికైననూ అభ్యంతరములు / సలహాలు కలిగి యున్న యెడల ఈ ప్రకటన జారీ చేసిన తేదీ నుండి 7 రోజులలోపు జి.వి.ఎం.సి కార్యాలయమునకు వ్రాతపూర్వకముగా తెలియచేయవలెను. లేని యెడల ఎట్టి అభ్యంతరములు/ సలహాలు లేవని భావించి, సదరు దరఖాస్తుపై తదుపరి చర్య తీసుకొనబడునని తెలియచేయుటమైనది.

Sd/- కమీషనర్, జి.వి.ఎం.సి

ANDHRA PRADESH CAPITAL REGION DEVELOPMENT AUTHORITY
Lenin Center, Governerpet, Vijayawada - 520002 (A.P.)

NIT No.:52/MIS/Dir/Plng/552/2017/VJA, Dated:28.06.2025

E Procurement Tender Notice

Name of Work :APCRDA-"RFP for selection of consultant for preparation of Urban Design and Architectural Guidelines and Regulations for Amaravati Capital City" - Publication".
The bid can be downloaded on AP e-procurement portal from 11.07.2025 to 28.07.2025 up to 14.00 Hrs. Due date for submission of Bid is 28.07.2025 up to 15.00 Hrs, Technical bid opening 28.07.2025 @16.00Hrs. For further details Please refer to www.apeprocurement.gov.in and www.crda.ap.gov.in.

Sd/- Commissioner, APCRDA, Vijayawada.

11-7Pg6exHMNWJQE.qxd/p:11-7Pg6exHMNWJQE.qxd 1/1/02 7:22 AM Page 1



# రాష్ట్ర వ్యాప్తంగా తల్లిదండ్రుల ఆత్మీయ సమావేశం




విజయవాడలోని నిర్మల హైస్కూల్‌లో మెగా తల్లిదండ్రుల ఆత్మీయ సమావేశంలో తల్లిదండ్రులకు స్వాగతగీతం పాడుతున్న విద్యార్థినిలు

**విజయవాడ, జూలై 10,ప్రభాతవార్తప్రతినిధి:** రాష్ట్ర వ్యాప్తంగా పండుగ వాతావరణంలో మెగా తల్లిదండ్రుల ఆత్మీయ సమావేశాలు జరిగాయి.రాష్ట్రమంతటా ప్రభుత్వ,.ప్రైవేటు పాఠశాలలలో ఈ ఉత్సవాలు జరిగాయి.సత్యసాయి జిల్లాలోని పుటపర్తిలో కొత్తచెరువు జిల్లాపరిషత్ హైస్కూలులో నిర్వహించిన మెగా పిటిఎం కార్యక్రమంలో ముఖ్యమంత్రి చంద్రబాబు,నారా లోకేష్ పాల్గొన్నారు.విద్యార్థులతో వారు ముచ్చటగా గడిపారు.వారికి పాఠాలు చెప్పారు.రాష్ట్రంలో మిగిలిన 25జిల్లాల్లోను తల్లిదండ్రుల ఆత్మీయ సమావేశాలుకు మంత్రులు, ఎంఎల్ఏలు ,వివిధ రంగాల ప్రముఖులు ఈ ఉత్సవాల్లో పాల్గొన్నారు., ఉపాధ్యాయుల, తల్లిదండ్రులు సమావేశమై పిల్లల విద్యా పురోగతితో పాటు వారిలో ఆయా రంగాల్లో ప్రతిభ గురించి చర్చించారు.ప్రతి పాఠశాలల్లో విద్యార్థులు సాంస్కృతిక కార్యక్రమాలు నిర్వహించారు.పటమట నిర్మలా హై స్కూల్ లో గురువారం నిర్వహించిన మెగా తల్లిదండ్రుల-ఉపాధ్యాయుల ఆత్మీయ సమావేశం ఎంతో స్ఫూర్తిదాయకంగా సాగింది. ఉపాధ్యాయులు మరియు తల్లిదండ్రుల చురుకుగా పాల్గొనడంతో పూర్తి విజయవంతం అయ్యింది. పరస్పర సహకారం ఫలితంగా ప్రభుత్వ సూచనల అమలు దిశగా కార్యక్రమం సజావుగా జరిగింది. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథులుగా స్కిల్ ఇండియా మిషన్ కన్సల్టింగ్ అడ్వైజర్ డాక్టర్ భాస్కర్ రెడ్డి, హైకోర్టు అడ్వకేట్ కేసి శివ శంకర్, నిర్మలా హై స్కూల్ కరస్పాండెంట్ సిస్టర్ మాథ్యూ, ప్రధానోపాధ్యాయురాలు సిస్టర్ గిబి ఆంటొనీ హాజరై తమ విలువైన అభిప్రాయాలను పంచుకున్నారు. "బాల్యం అనేది తియ్యని జ్ఞాపకం. అలాంటి అమూల్యమైన బాల్యాన్ని కోల్పోకుండా, విద్యార్థుల భవిష్యత్తుకు బలమైన పునాది వేయాల్సిన బాధ్యత తల్లిదండ్రులు, ఉపాధ్యాయులదే అని వారు ఈ సందర్భంగా పేర్కొన్నారు. సమాజంలో వేగంగా మారుతున్న ప్రతికూల ధోరణులు పిల్లలపై చెడు ప్రభావం చూపకుండా చూసుకోవడం అందరి బాధ్యత అని స్పష్టం చేశారు. ఈ ఆత్మీయ సమావేశం తల్లిదండ్రులు-ఉపాధ్యాయుల మధ్య సన్నిహిత సంబంధాలను బలోపేతం చేయడమే కాక, విద్యార్థుల భవిష్యత్తుకు దిశానిర్దేశం చేసింది.దాదాపు ప్రతి పాఠశాలల్లోను పండుగ వాతావరణం కన్పించింది.

# పేదరిక నిర్మూలనకు పి 4 పథకాన్ని పరుగులు పెట్టిద్దాం : సిఎం చంద్రబాబు

### - ఆగస్టు 15 నాటికి లక్షమంది మార్గదర్శకులను గుర్తిద్దాం




**విజయవాడ, జులై 10,ప్రభాతవార్తప్రతినిధి:** పేదరిక నిర్మూలన కీలక లక్ష్యం,అందులో భాగంగా అమలులోకి తీసుకుని వచ్చిన పీ4 పథకాన్ని పరుగులు పెట్టించాలని సీఎం చంద్రబాబు అన్నారు.మార్గదర్శులు,బంగారు కుటుంబాల విషయంలో సమగ్ర ప్రణాళిక,అవగాహన ఉండాలన్నారు.ఈ పథకాన్ని కచ్చితంగా అమలు చేస్తే ఎవ్వరి నోట పేదరికం అనే మాట రాదన్నారు.పీ4 (పబ్లిక్‌ప్రైవేట్‌పీపుల్ పార్టనర్ షిప్) కార్యక్రమాన్ని మరింత సమర్థవంతంగా అమలు చేసేందుకు ప్రభుత్వం కీలక ప్రణాళికలు సిద్ధం చేస్తోంది. త్వరలో మార్గదర్శకులతో ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు భేటీ కాబోతున్నారు. పీ4 - జీరో పావర్టీ కార్యక్రమంపై గురువారం సాయంత్రం దాటిన తరువాత తన క్యాంప్ కార్యాలయంలో సీఎం చంద్రబాబు సమీక్షించారు. పథకంలో నిర్దేశిత అంశాలు, మార్గదర్శకుల నుంచి లభిస్తున్న స్పందన తదితరంశాలపై ఆయన సమగ్రంగా చర్చించారు. పీ4 కార్యక్రమాన్ని మరింత ముందుకు తీసుకువెళ్లేందుకు చేపట్టాల్సిన చర్యలపై చర్చించారు. ఇప్పటి వరకు ఈ కార్యక్రమంలో మార్గదర్శులుగా ఉండేందుకు18,332 మంది ముందుకు వచ్చారు. వీరిలో పారిశ్రామిక వేత్తలు, ఎన్ఆర్ఐలు, ఉన్నత వర్గాల వారు ఉన్నారు. వీరి ద్వారా 1,84,134 బంగారు కుటుంబాలకు చేయూత లభిస్తోంది. అయితే ఆగస్టు 15వ తేదీ నాటికి ఒక లక్ష మంది మార్గదర్శులను గుర్తించేలా ప్రభుత్వం లక్ష్యం నిర్దేశించుకుంది. ఈ మేరకు కార్యక్రమాన్ని మరింత ముందుకు తీసుకెళ్లడంతో పాటు.. మార్గదర్శిగా ఉండే వారిని ప్రోత్సహించేందుకు పలు చర్యలు చేపట్టాలని సిఎం నిర్ణయం తీసుకున్నారు. మార్గదర్శులుగా ఉండేవారిని ప్రోత్సహించడానికి స్వయంగా వారితో చంద్రబాబు సమావేశం కానున్నారు. మార్గదర్శులుగా ఉండే 200 మంది టాప్ ఎన్ఆర్ఐలు, పారిశ్రామికవేత్తలు, భారీ నిర్మాణ సంస్థల ప్రతినిధులు, ఎమ్ఎన్సీ కంపెనీల ప్రతినిధులు, సెలబ్రిటీలతో సీఎం సమావేశం కానున్నారు. ఈ నెల 18వ తేదీన అమరావతిలో వీరిని డిన్నర్ కు ఆహ్వానించాలనే చర్చ ఈ సమీక్షలో జరిగింది. పీ4 లక్ష్యాలను వివరించి మరింత మందిని ఈ కార్యక్రమంలో భాగస్వాములను చేసేలా ప్రణాళికలను సిద్ధం చేయాలని చంద్రబాబు ఆదేశించారు. సమాజంలో పేదలకు అండగా ఉండేందుకు సిద్ధంగా ఉన్న అనేక వర్గాల వారిని ఒక తాటిపైకి తెచ్చేందుకు ఈ కార్యక్రమం ఉపయోగపడుతుందని సీఎం భావిస్తున్నారు. ఈ కార్యక్రమంలో ప్రణాళిక శాఖ ఉన్నతాధికారులు పాల్గొన్నారు.

## జాతీయ ఆహార భద్రతా చట్టాన్ని జిల్లాల్లో అమలు చేయాలి

### ఆహార కమిషన్ సభ్యుడు గంజి మాలాదేవి

**విజయవాడ,జూలై10,ప్రభాతవార్తప్రతినిధి:** జాతీయ ఆహార భద్రతా చట్టాన్ని జిల్లాల్లో కచ్చితంగా అమలు చేయాలని రాష్ట్ర ఆహార కమిషన్ సభ్యులు గంజి మాలాదేవి అన్నారు.ఎన్టీఆర్ జిల్లాలో జాతీయ ఆహార భద్రత చట్టం అమలును గురువారం రాష్ట్ర ఆహార కమిషన్ సభ్యులు గంజి మాలాదేవి క్షేత్రస్థాయిలో తనిఖీలు నిర్వహించారు. ఇందులో భాగంగా విజయవాడ రూరల్ ప్రసాదంపాడు, రామవరప్పాడు, ఇబ్రహీం పట్నం మండలం కొండపల్లి, కుంటుముక్కల గ్రామంలోని అంగన్వాడీలు, చౌక ధర దుకాణాలు, సంక్షేమ వసతి గృహాలలో తనిఖీ నిర్వహించి సంతృప్తి వ్యక్తం చేశారు. ఆహార భద్రతకు సంబంధించిన సమస్యలను పరిష్కరించడానికి ముఖ్యమైన చట్టం అన్నారు. దీని ద్వారా ఆహార భద్రతను నిర్ధారించి, ప్రజల జీవన ప్రమాణాలను మెరుగుపరచడం జరుగుతుందని తద్వారా పేదరికాన్ని తగ్గించడానికి దోహదపడుతుం దన్నారు. పోషకాహార లోపాన్ని నివారిం చేందుకు సహాయపడుతుందని రాష్ట్ర ఆహార కమిషన్ సభ్యులు గంజి మాలాదేవి అన్నారు. క్షేత్రస్థాయి పర్యటనలో డీఎస్ఓ పాపారావు, సంబంధిత శాఖల అధికారులు పాల్గొన్నారు.

## కలెక్టర్ డాక్టర్ లక్ష్మీశాకు గవర్నర్ ప్రశంసలు

### - రెడ్‌క్రాస్‌కు నిధుల సమీకరణ సభ్యత్వ నమోదు, సామాజిక సేవలో కృషికి గుర్తింపు..




ఎన్టీఆర్ జిల్లా కలెక్టర్‌కు బంగారు పతకాన్ని అందజేస్తున్నరెడ్ క్రాస్ సంస్థ రాష్ట్ర చైర్మన్, ఏపీ గవర్నర్ జస్టిస్ సయ్యద్ అబ్దుల్

**విజయవాడ,జూలై 10,ప్రభాత వార్తప్రతినిధి:** రెడ్‌క్రాస్‌కు నిధుల సమీకరణ, సభ్యత్వ నమోదులో విశేష ప్రతిభ కనబరచడమే కాకుండా.. సామాజిక సేవలో చేసిన కృషికి గుర్తింపుగా ఎన్టీఆర్ జిల్లా కలెక్టర్ లక్ష్మీశకు అవార్డు లభించింది. రెడ్ క్రాస్ సంస్థ రాష్ట్ర చైర్మన్, ఏపీ గవర్నర్ జస్టిస్ సయ్యద్ అబ్దుల్ నజీర్ నుంచి కలెక్టర్ లక్ష్మీ ఈ అవార్డును అందుకున్నారు.జిల్లా కలక్టరేట్ గురువారం విడుదల చేసిన సమాచారం పత్రంలో తుమ్మలపల్లి వారి క్షేత్రయ్య కళాక్షేత్రంలో బుధవారం జరిగిన వార్షిక సమావేశంలో అవార్డుగా బంగారు పతకాన్ని అందజేస్తూ "వెల్ డన్.. కీప్ ఇట్ అప్ "అంటూ లక్ష్మీశను గవర్నర్ అభినందించారని వివరించింది.ఇదే స్ఫూర్తితో రెడ్‌క్రాస్ ద్వారా మరిన్ని సేవా కార్యక్రమాలు నిర్వహించి, సంస్థకు మంచి పేరు తీసుకురావాలని సూచించారు. పార్వతీపురం ఐటీడీఏ పీవోగా వినూత్నంగా ప్రెగ్నెంట్ ఉమెన్ హాస్టల్ ఏర్పాటుకు శ్రీకారంచుట్టింది మొదలు ఆపై ఎక్కడ పనిచేసినా విధి నిర్వహణలో ప్రత్యేక గుర్తింపు సాధించారు లక్ష్మీశ ఇదే ఒరవడిని కొనసాగిస్తూ ఎన్టీఆర్ జిల్లాలోనూ రెడ్‌క్రాస్ ద్వారా పెద్దఎత్తున కార్యక్రమాలకు సారథ్యం వహిస్తున్నారు. నవ్య రాజధానికి గేట్‌వే అయిన విజయవాడలో ఎప్పటికప్పుడు భారీ కార్యక్రమాలు జరుగుతుంటాయి. ఈ కార్యక్రమాల్లోనూ రెడ్‌క్రాస్ భాగమై వాటి విజయవంతంలో కీలకపాత్ర పోషిస్తోంది. రక్తదాన శిబిరాల ఏర్పాటు, మాదకద్రవ్యాల దుష్పరిణామాలపై యువతను జాగృతం చేయడం.. ఇలా వివిధ కార్యక్రమాల్లో జిల్లా రెడ్‌క్రాస్ యూనిట్ ముందుంటోంది. పేదరికం లేని సమాజ నిర్మాణం లక్ష్యంగా గౌరవ ముఖ్యమంత్రి దేశంలో ఎక్కడాలేని విధంగా ఆవిష్కరించిన వినూత్న పీ4 విధానం అమల్లోనూ రెడ్‌క్రాస్ ఓ గొప్ప అడుగుతో అందరికీ స్ఫూర్తిదాయకంగా నిలిచింది. ఏకంగా ఒక సచివాలయం పరిధిలోని మొత్తం 278 బంగారు కుటుంబాలకు మార్గదర్శిగా వ్యవహరించేందుకు తాజాగా ముందుకొచ్చింది. గౌరవ గవర్నర్ నుంచి అవార్డు స్వీకరించడంతో తనపై మరింత బాధ్యత పెరిగిందని.. ఈ విజయం స్ఫూర్తితో రెడ్‌క్రాస్ ద్వారా సామాజిక సేవలో జిల్లాకు మరింత గుర్తింపు తెచ్చేందుకు కృషిచేస్తానని.. అదేవిధంగా స్వర్ణాంధ్ర 2047 లక్ష్యాల సాధనకు టీమ్ ఎన్టీఆర్‌తో కలిసి ముందుకు వెళ్తానని కలెక్టర్ లక్ష్మీశ పేర్కొన్నారు. రెడ్‌క్రాస్ రాష్ట్ర శాఖ ప్రధాన కార్యదర్శి ఏకే ఫరీదా, ఛైర్మన్ వైడీ రామారావు, వైస్ ఛైర్మన్ పి.జగన్‌మోహన్‌రావు, ట్రెజరర్ పి.రామచంద్రరాజు తదితరులు కార్యక్రమంలో పాల్గొన్నారు.

# సూపర్ సిక్స్ హామీలతో మోసం చేస్తున్న చంద్రబాబు

### - మాజీ మంత్రి పెద్దిరెడ్డి రామచంద్రారెడ్డి




**సదుం, జులై 10, ప్రభాతవార్త** రాష్ట్ర ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు సూపర్ సిక్స్ పేరుతో ప్రజలను మోసం చేశాడని మాజీ మంత్రి పుంగనూరు శాసనసభ్యులు పెద్దిరెడ్డి రామచంద్రారెడ్డి అన్నారు. గురువారం చిత్తూరు జిల్లా పుంగనూరు నియోజకవర్గం సదం మండలం ఎర్రతివారిపల్లెలో చంద్రబాబు మేనిఫెస్టోను గుర్తుచేస్తూ బాబు ష్యూరిటీ మోసం గ్యారంటీ కార్యక్రమంలో నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ చంద్రబాబు చెప్పిన హామీలు అమలు చేయకుండా ప్రశ్నించిన వారిపై తప్పుడు కేసులు పెట్టి జైలుకు పంపుతున్నాడని ఎన్నికలకు ముందు ఇచ్చిన ఏ ఒక్క హామీని పూర్తిగా అమలు చేయకుండా ప్రజలకు వెన్నుపోటు పొడిచారని చెప్పారు ముఖ్యమంత్రిగా ప్రజలకు జవాబు దారీతనం ఉండాల్సిన చంద్రబాబు అహంకారంతో మాట్లాడుతున్నాడని పైగా హామీలన్నింటినీ అమలు చేశారంటూ మాట్లాడటం విచిత్రంగా ఉందని పేర్కొన్నారు. ఎవరైనా హామీల అమలు చేయలేదంటే వారి నాలుక మందం అంటూ బెదిరింపులకు దిగుతున్నాడని ఇది చంద్రబాబు నైజం అన్నారు. ఆరోజు ఎన్నికల్లో చంద్రబాబులా వైయస్ జగన్మోహన్ రెడ్డి అబద్ధపు హామీలు ఇవ్వలేదని, 2019లో సీఎం అయిన తర్వాత రాష్ట్రంలో ఆర్థికంగా ఎన్ని సమస్యలు వచ్చినా ఇచ్చిన హామీలను అమలు చేసిన ఘనత వైయస్ జగన్మోహన్ రెడ్డికి దక్కుతుందని చెప్పారు రాష్ట్రంలో ప్రతి రైతు ఇబ్బంది పడుతున్నాడని మిర్చి మామిడి పొగాకు రైతులకు ధరలు లేక ఆందోళన చెందుతున్నారు చిత్తూరు జిల్లాలో మామిడిపండు ఎక్కువగా పండిస్తున్నారని మంత్రి అచ్చం నాయుడు రైతులపై అన్ని అబద్ధాలు చెబుతున్నాడు అన్నారు. బాబు ష్యూరిటీ మోసం గ్యారంటీ కార్యక్రమాల్లో నియోజకవర్గంలోనూ తర్వాత మండల స్థాయిలోను గ్రామస్థాయిలో నిర్వహిస్తామని ఆయన చెప్పారు వైఎస్ఆర్సిపి జిల్లా అధ్యక్షుడు భూమన కరుణాకర్ రెడ్డి మాట్లాడుతూ ఎన్నికలకు ముందు ఇచ్చిన 143 హామీలల్లో ఒక వాగ్దానం కూడా పూర్తిగా అమలు చేయలేదని చెప్పారు 85 లక్షలు మందికి తల్లికి వందనం ఇవ్వాల్సి ఉంటే 50 లక్షల మందికి ఇచ్చి మిగిలిన వారి జగనామం పెట్టారన్నారు. ఆగస్టు నుంచి ఉచిత బస్సు ప్రయాణం జిల్లాలకే పరిమితం అంటున్నారని ఎద్దేవా చేశారు

బంగారు పాలెం మార్కెట్ యార్డ్ పర్యటనకు వేలాది మంది పోలీసులతో వలయం సృష్టించి నారని అయితే రైతులు కొండలు తుప్పలు దాటుకుని జగన్మోహన్ రెడ్డి పర్యటనకు వచ్చారని చెప్పారు

చంద్రబాబు చేస్తున్న ద్రోహాన్ని మోసాన్ని తెలుసుకొని ప్రజలు భారీగా వచ్చినట్లు ఆయన పేర్కొన్నారు.

## నేడు తిరుపతి-చిక్కమగళూరు కొత్త రైలు ప్రారంభం

**గుంతకల్లు రైల్వే, జూలై 10,ప్రభాతవార్త** రాష్ట్రంలోని దక్షిణ మధ్య రైల్వే గుంతకల్లు డివిజన్ తిరుపతి నుంచి నైరుతి రైల్వే మైసూర్ డివిజన్ చిక్కమగళూరు మధ్య కొత్తగా ప్రవేశపెట్టిన నెంబర్ 07424ప్రత్యేక ఎక్స్‌ప్రెస్ రైలు సర్వీసును నేటి(ఈ నెల 11)నుంచి ప్రారంభిస్తున్నట్లు రైల్వే వర్గాలు తెలిపాయి. రాష్ట్రంలో రాయలసీమ,కర్ణాటక ప్రాంతాల ప్రజల సౌకర్యార్థం నేటి నుంచి ప్రారంభం కాబోతున్న ఈ ప్రారంభోత్సవపు ప్రత్యేక రైలు నిర్వహణకు సంబంధించిన వివరాలు ఇలా వున్నాయి. చిక్కమగళూరు నుంచి తిరుపతికి బయలుదేరే నెంబర్ 07424 ప్రారంభోత్సవ ప్రత్యేక ఎక్స్‌ప్రెస్ శుక్రవారం మధ్యాహ్నం 12.00 గంటలకు చిక్కమగళూరు నుంచి బయలుదేరి శనివారం తెల్లవారుజామున 2.30గంటలకు తిరుపతి చేరుకుంటుంది. ఈ రైళ్లు మార్గమధ్యలో శేఖరయ్య పట్టణం, బిసలెహళ్ళి,కోడూరు,బి దూర్,దేవనూరు, అరిసికెర, తిప్తూరు, తుముకూరు,చిక్ భన్వరా, బెంగళూరు, క్రిష్ణారాజాపురం, వైట్ ఫీల్డ్, బంగారుపేట్, కుప్పం, జోలార్‌పేట్, కాట్పాడి, చిత్తూరు,ఏాకాల స్టేషన్లలో నిలుస్తాయి.

## దేశీయ, విదేశీయ వస్తువుల నాణ్యతను భారత ప్రమాణాల బ్యూరో పరిశీలిస్తోంది

### - పరిశ్రమల శాఖ అదనపు డైరెక్టర్ రామలింగేశ్వరరాజు

**విజయవాడ,జూలై10,ప్రభాతవార్తప్రతినిధి:** భారత ప్రమాణాల బ్యూరో (బిఐసి) దేశంలో తయారైన వస్తువులు,ఇతర దేశాల నుండి వస్తున్న వస్తువులు దేశీయ క్వాలిటీ కలిగి ఉన్నాయో లేదో పరిశీలిస్తుందని ఏపీ పరిశ్రమల శాఖ అదనపు డైరెక్టర్ ఏ. రామలింగేశ్వరరాజు అన్నారు.. గురువారం మినర్వా హోటల్ లో భారత ప్రమాణాల బ్యూరో (బిఐసి) ఆధ్వర్యంలో పరిశ్రమల శాఖ, ఫెడరేషన్ ఆఫ్ స్మాల్ అండ్ మీడియం ఎంటర్ ప్రైజెస్ ఇండియా ల సహకారంతో ఏర్పాటు చేసిన ఇండస్ట్రియల్ మీట్ కార్యక్రమానికి ముఖ్య అతిధిగా పరిశ్రమల శాఖ అడిషనల్ డైరెక్టర్ ఏ. రామలింగేశ్వరరాజు హాజరయ్యారు. ఈ సందర్భంగా అడిషనల్ డైరెక్టర్ ఏ. రామలింగేశ్వరరాజు మాట్లాడుతూ రాష్ట్రంలో 16 లక్షల ఎమ్ఎస్ఎమ్ఈ పరిశ్రమలు, 1100 బారీ పరిశ్రమలు ఉన్నాయన్నారు. బిఐసీమార్క్ తీసుకోని వాటిలో ఎక్కువగా చిన్న పరిశ్రమలు ఉంటాయన్నారు. బిఐసీమార్క్ తీసుకోవడానికి ఎక్కువ ఖర్చు అవుతుందనే కారణంతో అంత ఆసక్తి చూపించటం లేదన్నారు. ఇతర దేశాలకు ఈ వస్తువులను పంపిచాల్సి వచ్చినప్పుడు బిఐసీసర్టిఫికేషన్ అవసం తప్పనిసరి అవుతుందన్నారు. మారుతున్న పరిస్థితుల్లో సర్టిఫికేషన్ పొందటం చాలా సులువుగా ఉందన్నారు. ఎమ్ఎస్ఎమ్ఈ లు బిఐసీసర్టిఫికేషన్ పొందటానికి కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు సబ్సిడీలు కూడా అందిస్తున్నాయని రామలింగేశ్వర రాజు అన్నారు. బిఐసీ డైరెక్టర్ ప్రేమ్ సజినీ పట్నాల మాట్లాడుతూ ఇండియాలో స్టాండర్డ్స్ చేయాలంటే అది బిఐసీ మాత్రమే చేయాలన్నారు. ఇండియాలో ప్రాడక్ట్ తయారీ, నిల్వ, అమ్మకాలు చేయాలన్నా తీ.ళీ సర్టిఫికేషన్ చేయాలన్నారు. ఇండియాలో 816 వస్తువులకు బిఐసీ సర్టిఫికేషన్ పొందేలా తప్పనిసరి చేశారన్నారు. ఇతర దేశాలకు చెందిన వస్తువులు ఇండియాలో అమ్మాలన్నా బిఐసీ సర్టిఫికేషన్ అవసరం ఉందన్నారు. సంవత్సరానికి రెండుసార్లు తనిఖీలు నిర్వహిస్తామని, ఫిర్యాదులు వస్తే దాడులు నిర్వహిస్తామని ఆమె చెప్పారు. ఆన్‌లైన్‌లో నాణ్యత నియంత్రణలో ఆ వస్తువు వివరాలు రెండుసార్లు కంటే ఎక్కువ కనిపించకపోతే, ఎవరైనా తీ.ళీ మార్క్ యాప్‌లో ఫిర్యాదు చేయవచ్చని ఆమె చెప్పారు.

# మరో రూ.363 కోట్లతో 5 కొత్త విద్యుత్ ప్రాజెక్టులు

### రూ.12,000 కోట్ల విలువైన ట్రాన్స్‌మిషన్ నెట్ వర్క్ ప్రాజెక్టులను అమలు చేస్తోన్న రాష్ట్ర ట్రాన్స్‌కో

### - ప్రాజెక్టుల పురోగతిపై సమీక్ష చేసిన సిఎస్ కె. విజయానంద్



**విజయవాడ, జూలై 10:, ప్రభాతవార్త ప్రతినిధి:** రాష్ట్ర వ్యాప్తంగా ఏపీట్రాన్స్‌కో ఆధ్వర్యంలో దాదాపు రూ.12,000 కోట్ల విలువైన ట్రాన్స్మిషన్ నెట్ వర్క్ ప్రాజెక్టులను చేపట్టినట్లు రాష్ట్ర ప్రభుత్వ ప్రధాన కార్యదర్శి విజయానంద్ తెలిపారు. రాష్ట్ర వ్యాప్తంగా ఏపీ ట్రాన్స్కో ఆధ్వర్యంలో చేపట్టిన ప్రాజెక్టుల పురోగతిపై గురువారం జేఎండీ కీర్తి చేకూరి, డైరెక్టర్లుఏ కె వి భాస్కర్, .వెంకటేశ్వర రావు, సీఈ సుధీవన్ కుమార్ తో పాటు రాష్ట్రం లోని ట్రాన్స్కో యస్ ఈ లతో సచివాలయం నుండి వీడియో కాన్ఫరెన్స్ ద్వారా సమీక్షించారు. రాష్ట్రంలో పెరుగుతున్న విద్యుత్ డిమాండ్‌ను తీర్చేందుకు , వినియోగదారులకు నిరంతరాయంగా నాణ్యమైన విద్యుత్‌ను అందించేందుకు , విద్యుత్ ట్రాన్స్మిషన్ నెట్‌వర్క్‌ను బలోపేతం చేసే లక్ష్యం లో భాగంగా ఏపీట్రాన్స్‌కో దాదాపు రూ.12,000 కోట్లకు పైగా విలువైన ట్రాన్స్మిషన్ ప్రాజెక్టులను చేపడుతోందని, వీటిలో గత రెండు నెలల్లో రూ.155.04 కోట్లు విలువ చేసే 7 ప్రాజెక్టులు విజయవంతంగా పూర్తయ్యాయని తెలిపారు. అలాగే రూ.8,131 కోట్లు విలువ చేసే 62 ప్రాజెక్టులు ప్రస్తుతానికి వివిధ దశల్లో ఉన్నాయని, రూ.363.13 కోట్లు విలువచేసే 5 ప్రాజెక్టులు చేపట్టేందుకు అనుమతులు మంజూరయ్యాయని పేర్కొన్నారు. మరో రూ.3,614 కోట్లు విలువ చేసే 31 విద్యుత్ ప్రసార పనులకు టెండర్లు ఆహ్వానించినట్లు సిఎస్ తెలిపారు . ఈ ప్రాజెక్టులను వేగవంతంగా పూర్తి చేయాలనీ ఏపీట్రాన్స్కో అధికారులను రాష్ట్ర ప్రభుత్వ ప్రధాన కార్యదర్శి ఆదేశించారు. రాష్ట్రంలో ప్రత్యేకించి పారిశ్రామిక కారిడార్లు, పట్టణ క్లస్టర్ల వంటి ప్రాధాన్యత కలిగిన ప్రాంతాల్లో ప్రాజెక్టులపై రోజువారీ స్థాయిలో సమీక్షించాలని, వారానికోసారి పురోగతి నివేదికలు సమర్పించాలని సూచించారు. జిల్లా కలెక్టర్లు, స్థానిక సంస్థలతో సమన్వయం తో ప్రాజెక్టులు వేగంగా పూర్తి చేయాలని, ప్రత్యేకంగా రాజధాని ప్రాంతంలోని ప్రాజెక్టులపై ప్రత్యేక దృష్టి పెట్టాలని, ఇది రాష్ట్ర అభివృద్ధికి కీలకమని పేర్కొన్నారు. నిర్మాణ పనులన్నీ నాణ్యత ప్రమాణాలకు అనుగుణంగా ఉండాలని, థర్డ్ పార్టీ ద్వారా నాణ్యత పరీక్షలు చేయాలని క్రమం తప్పకుండా ఆడిట్లు నిర్వహించాలని ఆదేశించారు.

## పిఐబి డైరెక్టర్‌గా పి.రత్నాకర్

### సిబిఐ, పిఆర్‌జిఐలో అదనపు బాధ్యతలు

**విజయవాడ జులై 10 ప్రభాతవార్త ప్రతినిధి:** ప్రెస్ ఇన్ఫర్మేషన్ బ్యూరో డైరెక్టర్‌గా పి.రత్నాకర్ నియమితులయ్యారు. ఏపీ సెంట్రల్ బ్యూరో ఆఫ్ కమ్యూనికేషన్స్ డైరెక్టర్‌గా ప్రెస్ రిజిస్ట్రార్ జనరల్ ఆఫ్ ఇండియా డిప్యూటీ రిజిస్ట్రార్ జనరల్‌గా రత్నాకర్ అదనపు బాధ్యతలు నిర్వహించనున్నారు. విజయవాడలోని పీఐబీ కార్యాలయంలో ఆయన బాధ్యతలు చేపట్టారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ తనకు అప్పగించిన బాధ్యతలను అందరితో సమన్వయం చేసుకుంటూ సమర్థంగా నిర్వహిస్తానన్నారు. ఇండియన్ ఇన్ఫర్మేషన్ సర్వీస్ సీనియర్ అధికారి అయిన రత్నాకర్ ఇప్పటి వరకు సీబీసీలో ప్రాంతీయ కార్యాలయ డైరెక్టర్‌గా విధులు నిర్వహించారు.

## స్కిట్ ఇంజినీరింగ్ కళాశాల ఆగస్టు 4న పునఃప్రారంభం

**శ్రీకాళహస్తి,జూలై 10 ప్రభాతవార్త** శ్రీకాళహస్తీశ్వరాలయంలో 1999లో ప్రతిష్టాత్మకంగా చేపట్టిన స్కిట్ ఇంజనీరింగ్ కళాశాల 2019లో మూత పడింది. అయితే ఎన్నికలకు ముందు ప్రచారంలో శాసనసభ్యుడు బొజ్జల సుధీర్‌రెడ్డి, యువగళం పాదయాత్రలో నారాలోకేష్‌లు స్కిట్ పునఃప్రారంభానికి భరోసా ఇచ్చారు. ఇచ్చిన మాట ప్రకారం స్కిట్ కళాశాల పునఃప్రారంభానికి గ్రీన్ సిగ్నల్ ఇచ్చారు. ఈ కళాశాల నిర్వహణను ప్రభుత్వం అనంతపురం జేయన్‌టియుకు అప్పగిస్తూస్కిట్‌ను విలీనం చేస్తూ నిర్ణయం తీసుకున్నారు. ఇంజనీరింగ్ కళాశాల నిర్వహణ కోసం ప్రభుత్వం రూ.120కోట్లు నిధులు మంజూరు చేస్తూ ఫైనాన్షియల్ క్లియరెన్స్ ఇచ్చినట్లు గురువారం శాసనసభ్యుడు సుధీర్‌రెడ్డి వివరించారు.ఈ మేరకు ఆయన స్కిట్ ఇంజనీరింగ్ కళాశాల ఆవరణను పరిశీలించి పరిస్థితి పరిశీలించారు. స్కిట్ కళాశాలలో ఆగస్టు 4 నుంచి మొదటి సంవత్సరం తరగతులు ప్రారంభమౌతాయని సుధీర్‌రెడ్డి తియ్యటి ప్రకటన చేసారు. విద్యాహబ్‌గా శ్రీకాళహస్తి: శ్రీకాళహస్తి నియోజకవర్గాన్ని విద్యాహబ్‌గా తీర్చి దిద్దుటకు ప్రణాళికలు రూపొందించి అమలు చేస్తున్నామన్నారు. తన తండ్రి హయాంలో ప్రతిష్టాత్మకమైన ఐఐటి, ఐసర్ కేంద్ర విద్యాసంస్థలు వచ్చాయని వివరిస్తూ రాబోవు రోజుల్లో నాసా స్పేస్ యూనివర్శిటి ఏర్పాటుప్రతిపాదన ఉందన్నారు.

## శాకంబరి ఉత్సవాలకు పూర్ణాహుతితో స్వస్తి

### - గురు పౌర్ణమి సందర్భంగా వేదపండితులకు గురుపూజ

**ఇంద్రకీలాద్రి, జూలై 10, ప్రభాతవార్త** ఇంద్రకీలాద్రిపై శాకంబరి ఉత్సవాలను పూర్ణాహుతితో స్వస్థి పలికారు. గురువారం నిర్వహించిన పూర్ణాహుతి కార్యక్రమంలో ఇఓ వికె శీనా నాయక్ దంపతులు పాల్గొన్నారు. సప్తశతీ పారాయణం, మహావిద్యా పారాయణము, హోమము, శాంతి పౌష్టిక హోమాలు, మంటపపూజ, ఉదయం 9.30కు పూర్ణాహుతి నిర్వహించారు. ఈ సందర్భంగా ఇఓ వికె శీనా నాయక్ మట్లాడుతూ సుమారు 2 లక్షల మంది భక్తులు ఈ ఉత్సవాల్లో దుర్గమ్మవారిని సజావుగా ఆనందంగా దర్శించుకున్నారన్నారు. శాకంబరి మాతగా దుర్గమ్మను దర్శించుకోడానికి చివరి రోజు కావడంతో భక్తులు వెల్లువెత్తారు. ఒక దశలో చాలా సేపు అంతరాలయ దర్శనాలను నిలిపేయాల్సి వచ్చింది. ఇఓ వికె శీనా నాయక్ పలు సూచనలు ఆదేశాలిస్తూ అధికారులను అప్రమత్తం చేయడంతో క్యూలైన్లు త్వరితంగా ముందుకు సాగి భక్తులందరికి సాఫీ దర్శనమయింది. ఈ సందర్భంగా భక్తులందరికి శ్రీ అమ్మవారి అన్న ప్రసాదం అందేలా ఇఓ ఆదేశాల మేరకు ఆలయాధికారులు చర్యలు తీసుకున్నారు. ఈ మూడురోజుల ఉత్సవాల్లో అలంకరించిన పండ్లు కూరగాయలతో రూపొందించిన కదంబ ప్రసాదాన్ని భక్తులకు పంచిపెట్టారు. దుర్గమ్మ వారు వేంచేసియున్న ఇంద్రకీలాద్రి గిరి ప్రదక్షణ కార్యక్రమం గురువారం వైభవంగా జరిగింది. ఆషాఢమాసం గురు పౌర్ణమి సందర్భంగా ఉదయం 5.55లకు ఘాట్‌రోడ్డులో వేంచేసియున్న శ్రీ కామధేను ఆలయం వద్ద ప్రారంభించారు. ఇఓ వికె శీనా నాయక్ దంపతులు పాల్గొని ప్రత్యేక పూజలు నిర్వహించారు. వ్యాసపౌర్ణమి సందర్భంగా భక్తులు పెద్ద ఎత్తున గిరి ప్రదక్షణ కార్యక్రమంలో పాల్గొని శ్రీ అమ్మవారి ఆశీస్సులు అందుకున్నారు. గిరి ప్రదక్షణ సందర్భంగా భక్తబృందాలు కోలాట ప్రదర్శన, నృత్యఅభినయాలు, విచిత్రవేషధారణలతో ముందు ప్రదర్శనగా సాగుతుండగా డప్పు, ఢమరుక, డోలు, సన్నాయి నాదాలతో వేదమంత్రాలను పఠిస్తూ గిరి ప్రదక్షణను పూర్తి చేశారు. దుర్గమ్మవారి ఆలయంలో జరిగే నిత్యాన్నదాన కార్యక్రమానికి ఇఓ వికె శీనా నాయక్ శ్రీ అమ్మవారి ఆలయంలో అందిన తన మొదటి జీతంలో రు.50వేలను విరాళంగా గురువారం అందించారు. ఈ సందర్భంగా ఈఓకు వేదపండితులు వేదాశీర్వచనం పలికారు.

## ఆస్తుల రిజిస్ట్రేషన్లు అక్రమంగా జరిగితే వాటిని రద్దుచేసే అధికారాన్ని జిల్లా కలెక్టర్‌కే.. - నోటిఫికేషన్ జారీ చేసిన ప్రభుత్వం

**విజయవాడ జులై 10 ప్రభాతవార్త ప్రతినిధి:** ఆస్తుల రిజిస్ట్రేషన్లు అక్రమంగా జరిగితే వాటిని రద్దుచేసే అధికారాన్ని జిల్లా కలెక్టర్ నేతృత్వంలోని ప్రత్యేక కమిటీకి దాఖలు పరుస్తూ కూటమిప్రభుత్వం నోటిఫికేషన్ జారీచేసింది. ఇది వెంటనే అమలులోకి వచ్చింది. రాష్ట్రంలోని అన్ని రిజిస్ట్రార్ కార్యాలయాలకు ఉత్తర్వులు అందాయి.ఇవి అందిన వెంటనే అమలు చేయాలని ప్రభుత్వం ఆదేశించింది. 2023 మార్చిలో చట్టసభల ద్వారా ఆమోదం పొందిన బిల్లుకు రాష్ట్రపతి ఆమోదం లభించడంతో జారీచేసిన ఈ నోటిఫికేషన్ అమల్లోకి వచ్చిందని రెవెన్యూశాఖ ప్రత్యేక ప్రధానకార్యదర్శి జయలక్ష్మి వెల్లడించారు. సివిల్ కోర్టులకు మినహా అక్రమ ఆస్తుల రిజిస్ట్రేషన్లు రద్దుచేసే అధికారి ప్రస్తుతం ఎవరికీ లేదు. దీనివల్ల ఫోర్జరీ డాక్యుమెంట్లు, ఇతర అక్రమ పద్ధతుల్లో ఆస్తుల విక్రయాల రిజిస్ట్రేషన్లకు అడ్డుపడడం లేదు. ఈ నేపథ్యంలో అక్రమ ఆస్తుల రిజిస్ట్రేషన్ల నిరోధానికి జాతీయ రిజిస్ట్రేషన్ చట్టం- 1908 ను సవరించిన బిల్లుకు 2023 మారిచ 20న శాసనసభ ఆమోదం తెలిపింది. దీనికి రాష్ట్రపతి ఆమోదం తెలిపారు. దీని అమలు ఉత్తర్వులు ఇప్పుడు వెలువడ్డాయి. రిజిస్ట్రేషన్లు అక్రమ పద్ధతుల్లో జరిగినట్లు ఫిర్యాదులుఅందగానే జిల్లా రిజిస్ట్రార్ వాటిని పరిశీలిస్తారు, ఆధారల ప్రాతిపదికన కలెక్టర్ నేతృత్వంలో ఏర్పడే కమిటీకి సిఫార్సు చేస్తారు. ఈ కమిటీ లో జిల్లా కలెక్టర్‌తో పాటు జిల్లా రిజిస్ట్రార్ ఇతర అధికారులు ఉంటారు. నిషిద్ధ జాబితా నుంచి విడిపించిన 13 లక్షల ఎకరాల ఫ్రీహోల్డ్ భూముల్లో 25వేల ఎకరాలకు రిజిస్ట్రేషన్లు జరిగాయి. ఇందులో అక్రమాలు జరిగినవి 7వేల ఎకరాల వరకు ఉన్నాయి. తాజా ఉత్తర్వులతో ఇలాంటి రిజిస్ట్రేషన్లను రద్దుచేయడం సులువవుతుంది. నిషిద్ధ జాబితాలో ఉన్న భూములకు రిజిస్ట్రేషన్లు చేసినా ఒకే ఆస్తికి రెండుసార్లు రిజిస్ట్రేషన్ చేసినా, కోర్టు ఎటాచ్‌మెంట్‌లో ఉన్నవాటికి రిజిస్ట్రేషన్లు చేసినా అలాంటి సబ్- రిజిస్ట్రార్లకు మూడేళ్ల వరకు జైలుశిక్ష విధిస్తారు. ఈ మేరకు సవరించిన చట్టంలో పేర్కొన్నారు. విధినిర్వహణలో సబ్-రిజిస్ట్రార్ వ్యవహరించిన తీరు వల్ల క్రయ, విక్రయదారులకు నష్టం వాటిల్లినట్లు రుజువైతే ఏడేళ్ల వరకు జైలుశిక్ష విధించవచ్చని ఇప్పటికే అమల్లో ఉన్న రిజిస్ట్రేషన్ చట్టంలో పేర్కొన్నారు.

## ఎసిబి గాలానికి చిక్కిన అవినీతి సబ్ రిజిస్ట్రార్

### - 50వేలు లంచం డిమాండ్

**గిద్దలూరు,జూలై 10,ప్రభాతవార్త** లంచం అనే మహమ్మారి సోకి బలైన గిద్దలూరు సబ్ రిజిస్ట్రార్ అవినీతికి అడ్డాగా గిద్దలూరు ప్రభుత్వ కార్యాలయాలుగిఫ్ట్ డీడ్ చేసేందుకు డబ్బులు డిమాండ్ చేసిన గిద్దలూరు సబ్‌రిజిస్ట్రార్ ఎన్ కృష్ణమోహన్‌ను అవినీతి నిరోధక శాఖ(ఏసీబీ) అధికారులు గురువారం సాయంత్రం రెడ్ హ్యాండెడ్‌గా పట్టుకున్నారు. గిద్దలూరు పట్టణానికి చెందిన ఖాదర్ బాషా తన తల్లికి చెందిన ఇంటిని తనకు గిఫ్ట్ డీడ్ చేయాలనీ కోరగా ప్రభుత్వ చలానా కాకుండా అదనంగా తనకు రూ 50వేలు లంచంగా ఇవ్వాలని డిమాండ్ చేయగా, రూ 35వేలు ఇస్తానని రిజిస్టర్ చేయాలనీ కోరాడు. అయితే డాక్యుమెంటు సక్రమంగా ఉన్నప్పటికీ లంచం ఇవ్వడం ఇష్టంలేని ఖాదర్ భాషా ఏసీబీ అధికారులను ఆశ్రయించాడు. ఏసీబీ వారి సూచనల మేరకు గురువారం ఖాదర్‌బాషా రూ.35 వేలను స్థానిక సబ్ రిజిస్ట్రార్ కార్యాలయ వెనుక భాగంలో సబ్‌రిజిస్ట్రార్ ఎన్.కృష్ణమోహన్‌కు ఇస్తుండగా ఏసీబీ అధికారులు రెడ్‌హ్యాండెడ్‌గా పట్టుకున్నారు. పట్టుబడిన డబ్బుతోపాటు సబ్ రిజిస్ట్రార్ ఎన్ కృష్ణమోహన్ ను ఏసీబీ కోర్టులో హాజరుపరుస్తామని కర్నూలు ఏసీబీ, ప్రకాశం ఏసీబీ ఇంచార్జి డీఎస్పీ సోమన్న తెలిపారు.తీరు మార్చుకొని ప్రభుత్వ అధికారులుగతంలో పట్టణ ప్రణాళిక విభాగం, పోలీస్‌స్టేషన్‌లో పట్టుబడినప్పటికీ అవినీతి అధికారుల తీరు మాత్రం మారడం లేదు. ఇంకా ఇంకా పేద ప్రజలు రక్తం చిందించి కష్టపడిన సొమ్మును దోచుకుతింటూనే ఉన్నారు.

11-7Pg5.qxd:11-7Pg5.qxd 1/1/02 5:50 AM Page 1





# ఐదేళ్లూ నేనే సిఎం..

## సిద్ధరామయ్య స్పష్టీకరణ

**బెంగళూరు, జులై 10:** కర్ణాటక ముఖ్యమంత్రి మార్పుపై వస్తున్న వార్తలపై సిఎం సిద్ధ రామయ్య క్లారిటీ ఇచ్చారు. కర్ణాటకలో సిఎంగా ఐదేళ్ల పాటు తానే కొనసాగుతానని ముఖ్య మంత్రి సిద్ధరామయ్య స్పష్టం చేశారు. ఓ ఆంగ్ల ఛానెల్‌కు ఇచ్చిన ఇంటర్వ్యూలో మాట్లాడిన ఆయన రాష్ట్రంలో నాయకత్వ మార్పుపై వస్తున్న ఊహాగానాలను కొట్టిపారేశారు. డికె శివకుమార్‌ను ముఖ్యమంత్రిగా చేయడం కోసం తనను కాంగ్రెస్ హైకమాండ్ రాజీనామా చేయ మని కోరినట్లు జరుగుతున్న ప్రచారం పూర్తిగా అవాస్తవమని వెల్లడించారు. ఐదేళ్లూ నేనే సిఎంగా ఉంటాను. ఈ విషయాన్ని నేను ఎప్పుడో స్పష్టంగా చెప్పాను. జులై 2వ తేదీన కూడా దీనిపై ప్రకటన రిలీజ్‌చేశాను. ఆ సమ యంలో డికె శివకుమార్‌కూడా అక్కడే ఉన్నారు. ఆయన కూడా పోటీదారే. అందులో తప్పు ఏముంది. 'కుర్చీ ఇప్పుడు ఖాళీగా లేదు' అని శివకుమారే అన్నారని తెలిపారు. నాయకత్వం మార్పుపై పార్టీ హైకమాండ్ టైమ్‌లైన్ లేదా సూచనలు ఏమీ చేయలేదని సిఎం సిద్ధ రామయ్య ప్రకటించారు. రెండున్నర సంవత్స రాల అంశాన్ని ఎవరూ నిర్ణయించలేదని వెల్లడిం చారు. హైకమాండ్ నిర్ణయం తీసుకొంటే తమకు చెబుతుందని, వాటిని తాము అమలు చేస్తామని వివరించారు. ఇక పార్టీ నాయకత్వంపై కాంగ్రెస్ రణ్‌దీప్ సుర్జేవాలా ఎటువంటి ప్రశ్నలు లేవనెత లేదని చెప్పారు. అయితే, డికె శివకుమార్‌కు మద్దతు ఇచ్చే కొద్దిమంది ఎమ్మెల్యేలు కూడా ఉన్నారని ఆయన అంగీకరించారు. తాను గురు వారం అగ్రనేత రాహుల్‌గాంధీ అపాయింట్ మెంట్ కోరానని, కానీ ఇప్పటివరకు దానిపై ఎలాంటి కన్ఫర్మేషన్‌లేదని తెలిపారు. రాష్ట్రంలో ఆర్థిక పరిస్థితి ఆరోగ్యకరంగానే ఉందని ముఖ్యమంత్రి సిద్ధరామయ్య అన్నారు.

# కోర్టుకంటే ఐఎఎస్ అధికారి గొప్పవారా?

## జిసిసి కమిషనర్‌కు హైకోర్టు చురకలు

**చెన్నై,జులై 10:** ఐఎఎస్‌అధికారి కోర్టుకంటే గొప్ప వారా అని జిసిసి కమిషనర్ కుమరగురుపరన్‌ను ఉద్దేశించి మద్రాస్ హైకోర్టు ప్రశ్నించింది. కోర్టు ఉల్లంఘన కేసులో గురువారం విచారణకు తప్పనిసరిగా హాజరుకావల్సిందేనని ఉన్నత న్యాయస్థానం ఉత్తర్వులు జారీచేసింది. జిసిసి పరిధిలోని ఐదవ జోన్ రాయపురంలో అను మతి లేకుండా నిర్మించిన భవనాలపై జిసిసి ఎటువంటి చర్యలు చేపట్టలేదని దాఖలైన పిటిషన్‌పై విచారణ జరిపిన హైకోర్టు చట్టవిరుద్ధ నిర్మాణాలపై చర్యలు తీసుకోవల్సిందిగా 2021 డిసెంబర్‌లో ఉత్తర్వులు జారీచేసింది. అయితే ఎటువంటి చర్యలు తీసుకోని జిసిసికి వ్యతిరే కంగా రుక్మాంగదన్ హైకోర్టులో కోర్టు ఉల్లంఘన కేసు దాఖలు చేశారు. బుధవారం ఈ పిటిషన్ విచారణకు రాగా, హైకోర్టు ప్రథమ ధర్మాసనం ముందు అడినల్ సోలిసిట్ జనరల్ జె.రవీంద్రన్ హాజరై జిసిసి కమిషనర్‌కు విధించిన రూ.లక్ష జరినామా ఉత్తర్వులను రద్దుచేయాలని కోరారు. అప్పుడు జోక్యంకలుగజేసుకున్న ప్రధాన న్యాయ మూర్తి శ్రీరామ్ తన అభిప్రాయాలను వ్యక్తం చేశారు. తన తరుపు న్యాయవాదులు సమ ర్పించే ప్రమాణపత్రాలను చదవకుండా సంతకం పెడితే ఆయన కమిషనర్‌గా ఉండేందుకు అర్హత లేదన్నారు. కోర్టు కంటే ఐఏఎస్ అధికారి గొప్పవారా అని మందలింపు ధోరణిలో ప్రభుత్వ న్యాయవాదిని ప్రశ్నించారు. కోర్టు ఉల్లంఘన కేసు విచారణకు మంగళవారం హాజరుకాని జిసిసి కమిషనర్ కుమరగురుపరన్ తప్పనిసరిగా హాజరుకావల్సిందేనని ఉత్తర్వులు జారీచేశారు.

# వడోదరలో 17కి పెరిగిన మృతుల సంఖ్య

**వడోదర,జులై 10:** గుజరాత్‌లోని వడోదరలో నదిపై కూలిన వంతెన ప్రమాదంలో మృతుల సంఖ్య 17కి పెరిగింది. సహాయక బృందాలు మరో నలుగురు మృతదేహాలను వెలికితీసారు. మహీసాగర్ నదిపై నిర్మించిన వంతెన కూలి పోయి పదిమందికిపైగా మృతిచెందిన సంగతి తెలిసిందే. బుధవారం రాత్రినుంచి నిర్వహించిన గాలింపుచర్యల్లో మరో నలుగురి మృతదేహాలు లభించాయని వడోదర కలెక్టర్ అనిల్ ధామే లియా వెల్లడించారు. ఇప్పటికీ ముగ్గురు వ్యక్తుల ఆచూకీ లభించడంలేదని ఆయన చెప్పారు. ఎన్డీఆర్‌ఎఫ్, ఎస్డీఆర్‌ఎఫ్ బృందాలునదిలో ఇప్ప టికీ గాలింపు జరుపుతూనే ఉన్నాయి. ప్రజలు తాము ఏర్పాటుచేసిన కంట్రోల్‌రూమ్‌కు కాల్ చేయవచ్చని ఆయన స్పష్టంచేసారు. భారీ వర్షాలు నదిలో భారీగాఉన్నబురద కూడా గాలింపుచర్యలకు విఘాతం కలిగిస్తోంది. ఈ వంతెన కూలిన ప్రాంతంలో మరో ప్రత్యేక వంతె నను నిర్మించి ముందు నదిలో కూలిపోయిన వాహనాలను వెలికి తీసేందుకు కృషిచేస్తున్నట్లు చెప్పారు. ముజ్‌పూర్‌బ్రిడ్జి శ్లాబు కూలిపోవడంతో ఈ ఘోరప్రమాదం జరిగింది.

# బీహార్ ఓటరు జాబితా సవరణకు సుప్రీం ఓకే



## ప్రాథమిక పత్రాలుగా ఆధార్, రేషన్‌కార్డు, ఐడి కార్డును పరిగణనలోకి తీసుకోవాలని సూచన

**న్యూఢిల్లీ, జులై 10:** ఓటరు జాబితా ప్రత్యేక సమగ్ర సవరణకు గురువారం సుప్రీంకోర్టు అనుమతించింది. ఎస్‌ఐఆర్‌ను నిర్వహించాలన్న ఎన్నికల సంఘం నిర్ణయంపై స్టే విధించేందుకు నిరాకరించింది. ప్రాథమిక పత్రాలుగా ఆధార్, రేషన్‌కార్డుతో పాటు స్వయంగా ఎన్నికల సంఘం జారీ చేసిన ఐడి కార్డును పరిగణనలోకి తీసుకోవాల్సిన సూచించింది. వెరిఫికేషన్ కోసం పరిశీలించాలనుకుంటున్న 11 పత్రాల్లో ఆధార్, ఓటర్ ఐడి కార్డులను చేర్చకపోవడం వివాదా స్పదమైంది. ఎన్నికల సంఘం ప్రస్తావించిన ఆ పత్రాలు సమగ్రంగా లేవని తాజాగా అత్యున్నత న్యాయస్థానం పేర్కొంది. ఆధార్, ఓటర్, రేషన్ కార్డులను పరిగణనలోకి తీసుకోవడం న్యాయబద్ధమైందని మా అభిప్రాయం. వాటిని పరిగణించాలా లేదా? అన్నది ఎన్నికల సంఘమే నిర్ణయించాలి.. ఒకవేళ తీసుకోకపోతే అందుకు గల కారణాలను వెల్లడించాలి అని సుప్రీం పేర్కొంది.

ఇసిని అనుమానించడానికి ఏమీ లేదని, ఈ అంశంపై మరింత విచారణ జర గాల్సి ఉందని వ్యాఖ్యానించింది. అలాగే తదుపరి విచారణను జులై 28కి వాయిదా వేసింది. జులై 21కి కౌంటర్ అఫిడవిట్‌ను దాఖలు చేయాలని ఈసిని ఆదేశించింది. ఇదే అంశంపై గురువారం జరిగిన విచారణలో కొన్ని ప్రశ్నలు సంధించింది. ఈ ప్రక్రియలో ఎలాంటి తప్పులేదు. ఎన్నికలు సమీపిస్తున్న వేళ ఒక వ్యక్తి ఓటును కోల్పోతే దాని గురించి అడిగేందుకు సదరు వ్యక్తికి సమయం ఉండదు. ఆ సవరించిన జాబితాను సవాలు చేసేందుకు వీలు ఉండదు. అలాగే ఈ ప్రక్రియ నిర్వహించడానికి ఇసికి ఉన్న అధికారం ఈ సవరణ ప్రక్రియ చెల్లుబాటు నిర్వహిస్తున్న సమయంపై వివరణ ఇవ్వాలి అని ఆదేశించిన సంగతి తెలిసిందే. దాదాపు 20 ఏళ్ల క్రితం ఓటర్ల జాబితా ప్రక్షాళన జరిగింది. ఈ క్రమంలో మరోసారి సవరణలు చేయాల్సిన అవసరం ఉన్నప్పటికీ ఎన్నికల సంఘం ఎంచుకున్న సమ యంపై కొంత వ్యతిరేకత వ్యక్తమవుతోంది. ఈ వివాదంపై దాఖలైన పిటిషన్లపై సుప్రీంలో నేడు విచారణ జరిగింది.

అసెంబ్లీ ఎన్నికలు సమీపిస్తోన్న తరుణంలో ఓటరు జాబితా ప్రత్యేక సమగ్ర సవరణను నిర్వహించాలన్న ఎన్నికల సంఘం నిర్ణయం బీహార్ రాజకీయాల్లో వివాదాస్పదమవుతోంది. దీనిని వ్యతిరేకిస్తూ ప్రతిపక్షాలు సుప్రీంకోర్టును ఆశ్రయించగా అక్కడ చుక్కెదురైంది. ఇసి చర్యలను సుప్రీం ధర్మాసనం సమర్థించింది. ఇది రాజ్యాంగం ప్రకారం జరుగుతోన్న ప్రక్రియే నని వ్యాఖ్యానించింది. అయితే ఎన్నికల ముందు నిర్వహించడాన్ని మాత్రం ప్రశ్నించింది.

# హాసీనాపై ప్రత్యేక ట్రిబ్యునల్ అభియోగాలు



**ధాకా, జులై 10:** బంగ్లాదేశ్‌లో పదవీచ్యుతి పొంది భారత్‌లో ఆశ్రయం పొందుతున్న మాజీ ప్రధాని షేక్ హాసీనాపై పలు అభియోగాలను నమోదుచేస్తూ ప్రత్యేక విచారణకమిటీ నిర్ణయిం చింది. ఆమెతోపాటు ఆనాటి హోంమంత్రి అసదుజ్జమాన్‌ఖాన్, మాజీ పోలీస్‌చీఫ్ చౌదరి అబ్దుల్లా అల్‌మమన్‌లపైనా ఐదు అభియోగాలు నమోదుచేసారు. హాసీనా వీరు లేకుండానే వీరిపై విచారణచేసి తీవ్రస్థాయి నేరాలకు పాల్పడినట్లు ముగ్గురుసభ్యుల ప్రత్యేకకమిటీ నిర్ణయించింది. జస్టిస్ గోలమ్ మొర్తుజా మొజుందార్ అధ్యక్షతన ఉన్న ఈకమిటీ వీరుముగ్గురిపైనా ఐదు అభియోగాలునమోదుచేసింది. ఈట్రిబ్యునల్ జూన్ ఐదో తేదీ ప్రారంభం అయింది. హాసీనాను హాజరుకావాలని, వార్తాపత్రికల్లో ప్రకటనలు కూడా ఇచ్చారు. గత ఏడాది ఆగస్టు ఐదోతేదీ నుంచి షేక్ హాసీనా భారత్‌లోనే ఆశ్రయం పొందుతున్నారు. నోబల్ పురస్కార గ్రహీత మహ్మద్‌యూనస్ అధ్యక్షతన తాత్కాలిక ప్రభుత్వం ఏర్పాటయింది. హాసీనాను తమదేశా నికి అప్పగించాలంటూ భారత్‌కు విజ్ఞప్తిచేసింది. అల్‌మమెన్‌ను గురువారమే అరెస్టుచేసారు. జడ్జిలు ఆమనపై అభియోగాలు నమోదుచేసిన వెంటనే ఆయన్ను అరెస్టుచేసారు. ఆలహామమన్ తాను నిర్దోషినని, విచారణలో ప్రాసిక్యూషన్‌కు అనుకూలంగానే నివేదిక ఇస్తానని ఆయన అభ్యర్థించారు.

ప్రాసిక్యూటర్లు హాసీనా చేసిన వ్యాఖ్యలకు సంబంధించి లీక్ అయిన ఆడియో లను ఆధారాలుగాచూపిస్తున్నారు. షేక్ హాసీనా, ఖాన్‌ల తరపున ప్రభుత్వమే న్యాయవాదిని నియమించింది. ట్రిబ్యునల్‌ముందు ఆయన తమ క్లయింట్లపేర్లను విత్‌డ్రాచేయాలనికోరుతూ పిటిషన్‌వేస్తే ట్రిబ్యునల్ వాటిని తిరస్కరించింది. తదుపరి విచారణను ఆగస్టు 3వ తేదీకి వాయిదా వేసింది. ఆమరుసటిరోజు ప్రాసిక్యూషన్ అందిం చిన నివేదికపై విచారణ జరుగుతుందని, సాక్షుల వాంగ్మూలాలుకూడా నమోదు అవుతా యని ట్రిబ్యునల్ జడ్జి వెల్లడించారు. హాసీనా, ఆమె అవామీ లీగ్‌పార్టీలు ట్రిబ్యునల్, ప్రాసిక్యూ షన్ టీమ్‌ను తీవ్రస్థాయిలో విమర్శించాయి. వీరికి రాజకీయ పార్టీలతో సంబంధాలున్నాయని, ప్రత్యేకించి జమాతే ఇస్లామీ పార్టీతో విస్తృత సంబంధాలున్నాయని ఆరోపించారు. రాష్ట్ర బలగాలకు ఆదేశాలు జారీచేసినందుకుగాను హాసీనా బాధ్యతవహిస్తారని అవామీ లీగ్‌పార్టీ అనుబంధ విభాగాలు మూకుమ్మడి దాడులు చేసి సామూహిక దాడులు, హత్యలు తీవ్రంగా గాయపరచడం వంటి హింసాత్మక విధానాలు అవలంభించడానికి కారణం అయ్యారని ప్రాస క్యూషన్ ఆరోపిస్తోంది.

క్షతగాత్రులకు చికిత్సను కూడా నిరాకరించారని ఆరోపించారు. గత ఫిబ్రవరిలోనే ఐక్యరాజ్య సమితి మానవహక్కుల విభాగం సుమారు 1400 మందికిపైగా చనిపో యారని, విద్యార్థుల నిరసనలతో కూడిన హింసాత్మక వాతావరణంతో ఈ మారణకాండ కొనసాగిందని ఆరోపించింది. 227 మంది హత్యకు బాధ్యులైన షేక్ హాసీనా హక్కుల ఉల్లంఘనకు పాల్పడ్డారని చెపుతూ ఆరునెలల జైలు శిక్ష విధించింది. ఈట్రిబ్యు నల్‌ను షేక్ హాసీనా 2009లో ఏర్పాటుచేసారు. బంగ్లాదేశ్ విముక్తిపోరాటంలో జరిగిన నేరాల విచారణకు ఈ ట్రిబ్యునల్ ఏర్పాటయింది. జమాతే ఇస్లామీ పార్టీకి చెందిన అనేక మందిని ఈ ట్రిబ్యునల్ విచారించింది. తొమ్మిది నెలల యుద్ధంలో ఈ పార్టీనేతలపైనే ఎక్కువ విచారణ చేసింది.

# తైవాన్ తీరంలో చైనా భారీ సైనిక విన్యాసాలు



**తైపేయి, జులై 10:** చైనా మరోసారి పసిఫిక్ మహాసముద్రంలో సైనిక ఉద్రిక్తతలను పెంచింది. తైవాన్ తీరాన్ని గురువారం చైనా పీపుల్స్ లిబరేషన్ ఆర్మీకి చెందిన 12 యుద్ధవిమానాలు, 7 నౌకలు చుట్టుముట్టాయి. తమ పరిసర జలాల్లో యుద్ధ విమానాలు, నౌకలు కదలాడినట్లు తైవాన్ రక్షణ మంత్రిత్వ శాఖ తెలిపింది. ఈ విమానాల్లో పది విమానాలు మధ్యరేఖను దాటి, తైవాన్ దక్షిణ-పశ్చిమగగన రక్షణ గుర్తింపు మండలిలోకి చొరబడ్డాయని వివరించింది. అయితే చైనాకు దీటుగా బదులిచ్చేందుకు తాము సిద్ధంగా ఉన్నట్లు ఎంఎన్‌డీ పేర్కొంది. చైనా సైనిక కదలికలపై తైవాన్ తగిన జవాబు ఇచ్చింది. మా సార్వభౌమత్వాన్ని, ప్రాంతీయ భద్రతను పరిరక్షించేందుకు అన్ని చర్యలు తీసుకుంటున్నాం. మా విమానాలు, నావికాదళ నౌకలు, తీర రక్షణ క్షిపణి వ్యవస్థలు మోహరించాం. పరిస్థితిని నిరంతరం పర్యవేక్షిస్తున్నామని తైవాన్ రక్షణ మంత్రిత్వ శాఖ పేర్కొంది. తీరంలో చైనా ఉద్రిక్తతలు పెంచుతున్న నేపథ్యంలో 'హాన్ గువాంగ్ 2025' పేరుతో తైవాన్ భారీ స్థాయిలో సైనిక డ్రిల్స్ చేపట్టింది. ఇప్పటి వరకు గతంలో ఎన్నడూ లేని విధంగా ఎక్కువ రోజులుపాటు ఈ డ్రిల్స్ నిర్వహించాలని తైవాన్ నిర్ణయించింది. ఈ డ్రిల్స్‌లో తాజా తయారు చేసిన ఆయుధాలు, అమెరికా నుంచి దిగుమతి చేసిన అబ్రామ్స్ ట్యాంకులు, హై మొబిలిటీ ఆర్టిల్లరీ రాకెట్ సిస్టమ్ వంటివి వినియోగించనున్నారు. ఈ డ్రిల్స్‌లో అన్ని సర్వీసుల రెగ్యులర్ దళాలతో పాటు 22,000 మంది రిజర్వ్ ఫోర్స్ కూడా పాల్గొననుంది. రాత్రి పగలు అనే తేడా లేకుండా ఈ డ్రిల్స్ జరగనున్నాయి. సైనిక విన్యాసాల సమయంలో విమాన ప్రయాణాలు, రవాణా వ్యవస్థలో తాత్కాలిక అంతరాయాలు ఏర్పడే అవకాశమున్నాయని తైవాన్ ప్రభుత్వం హెచ్చరించింది. అలాగే డ్రిల్స్ నేపథ్యంలో ప్రచారమవుతున్న తప్పుడు సమాచారాన్ని నమ్మవద్దని ప్రజలకు విజ్ఞప్తి చేసింది. తైవాన్ సైనిక డ్రిల్స్‌పై చైనా ధ్వజమెత్తింది. హాన్ గువాంగ్ డ్రిల్స్ పేరుతో తైవాన్ అధికార పార్టీ డిపిపి ఆదేశ ప్రజలను మోసం చేస్తోందని చైనా రక్షణ మంత్రిత్వ శాఖ ప్రతినిధి కర్నల్ జియాంగ్ బింగ్ విమర్శించారు. డిపిపి పార్టీ ప్రస్తుతం తైవాన్‌లో అధికారంలో ఉంది. తైవాన్‌పై చైనా ఆధిపత్యాన్ని డిపిపి వ్యతిరేకిస్తోంది. తైవాన్ స్వతంత్ర్యాన్ని డిపిపి కోరుతోంది. ఈ క్రమంలో అధికార డిపిపి చర్యలపై చైనా తీవ్ర విమర్శిస్తోంది. తైవాన్ ప్రజలను 'స్వతంత్ర్యం' పేరిట డిపిపి భ్రమింపజేస్తోందని కర్నల్ జియాంగ్ బింగ్ అన్నారు. వాళ్లు ఎంత శిక్షణ తీసుకున్నా, ఎంత ఆధునిక ఆయుధాలు వినియోగించినా, చైనా దాడిని తట్టుకోలేరు. తైవాన్ – చైనా పునఃఏకీకరణ చారిత్రక అవసరం అని ఆయన వ్యాఖ్యానించారు.

# మరణశిక్ష పడిన కేరళ నర్సుపై విచారణకు సుప్రీంకోర్టు ఆమోదం



**న్యూఢిల్లీ, జులై 10:** యెమెన్‌లో వ్యాపార భాగస్వామిని హత్య చేసిన కేసులో కేరళ నర్సు నిమిష ప్రియకు మరణశిక్ష పడిన సంగతి తెలిసిందే. ఈ నెల 16న ప్రియకు ఉరిశిక్ష అమలుకానున్నట్లు తెలుస్తోంది. ఈ క్రమంలో కీలక పరిణామం చోటుచేసుకుంది. ఈ కేసుపై నమోదైన పిటిషన్‌ను విచారించేందుకు తాజాగా అత్యున్నత న్యాయస్థానం అంగీకరించింది. మరణశిక్ష నుంచి నిమిషను రక్షించేందుకు దౌత్యమార్గాన్ని ఉపయోగించాలని కేంద్రాన్ని ఆదేశించాలని కోరుతూ సుప్రీంలో పిటిషన్ దాఖలైంది. తాజాగా ఈ పిటిషన్‌ను విచారించేం దుకు సుప్రీంకోర్టు ధర్మాసనం అంగీకరించింది. దీనిపై తదుపరి విచారణ ఈ నెల 14న ఉండనున్నట్లు తెలిపింది. కాగా 16న మరణశిక్ష అమలు నేపథ్యంలో దౌత్య చర్చలకు కేవలం రెండు రోజులు మాత్రమే ఉంటుందని, అది ప్రభావం చూపకపోవచ్చని సీనియర్ న్యాయవాది రాజేంత్ బసంత్ పేర్కొన్నారు. కాబట్టి త్వరగా విచారణ జరపాలని కోరారు.

ఈ సందర్భంగా షరియత్ చట్టం ప్రకారం బాధిత కుటుంబ సభ్యులకు నష్ట పరిహారం చెల్లిస్తే నిమిషను విడుదల చేయవచ్చని ఆయన ధర్మాసనానికి తెలిపారు. పాలక్కాడ్ జిల్లాకు చెందిన నిమిష నర్సుకోర్సు పూర్తిచేసిన తర్వాత 2008లో యెమెన్‌కు వెళ్లారు. 2011లో వివాహం చేసుకున్న ఆమె అక్కడే ఓ క్లినిక్ తెరవాలనుకున్నారు. యెమెన్ చట్టాల ప్రకారం ఆ దేశానికి చెందిన తలాల్ అదిబ్ మెహదీనికి ఆమె వ్యాపార భాగస్వామిగా చేసుకుంది. వీరిద్దరూ కలిసి అల్ అమన్ మెడికల్ కౌన్సిల్ అనే సెంటర్‌ను ప్రారంభించగా అది కొంతకాలం సజావుగా సాగింది. భర్త, కుమార్తె కేరళకు వెళ్లిపోయాక నిమిష ప్రియకు మెహదీ నుంచి వేధింపులు మొదలయ్యాయి. 2017లో అక్కడి నుంచి పారిపోయేందుకు ఆమె ప్రయత్నించింది. మెహదీకి మత్తుమందు ఇచ్చి, తన పాస్‌పోర్టు లాక్కోవాలని భావించింది. ఈ ప్రయత్నంలో మత్తుమందు మోతాదు ఎక్కువకావడంతో మెహదీ చనిపోయాడు. ఈ కేసును విచారించిన కోర్టు ఆమెకు మరణశిక్ష విధించింది. గత ఏడాది నిమిష తల్లి ప్రేమకుమారి యెమెన్‌కు వెళ్లారు. బాధిత కుటుంబానికి నష్ట పరిహారం ఇచ్చి తన కుమార్తెను కాపాడుకునేందుకు ప్రయత్నించినప్ప టికీ అవి ఫలించలేదు.



## బ్రెజిల్‌సహా 8 దేశాలపై

# ట్రంప్ భారీగా సుంకాలు!

**వాషింగ్టన్,జులై 10:** అమెరికా అధ్యక్షుడు డొనాల్డ్ ట్రంప్ మరోసారి గ్లోబల్ వాణిజ్యాన్ని ఉలిక్కిపడేలా చేశారు. బ్రెజిల్‌తో సహా ఎనిమిది దేశాలపై భారీ దిగుమతి సుంకాలు విధిస్తున్నట్లు బుధవారం అధికారికంగా ప్రకటించారు. వాటిలో బ్రెజిల్‌పై ఏకంగా 50 శాతం టారిఫ్ విధించడం సంచలనంగా మారింది. ఆగస్టు 1 నుంచి కొత్త సుంకాలు అమల్లోకి రానున్నాయి. ఈ విషయాన్ని ట్రంప్ తన ట్రూత్ సోషల్ వేదికగా వెల్లడించారు. ఈ మేరకు బ్రెజిల్ సహా 8 దేశాలకు సుంకాల విధింపుపై లేఖలు రాసినట్లు పేర్కొన్నారు. కొత్తగా టారిఫ్‌లు విధించిన 8 దేశాల్లో బ్రెజిల్- 50శాతం, అల్జీరియా, ఇరాక్, లిబియా, శ్రీలంక-30 శాతం, బ్రునై, మోల్డోవా - 25 శాతం, ఫిలిప్పీన్స్ - 20 శాతం. ఈ దేశాలతో ట్రంప్ సుంకాలు విధించిన దేశాల సంఖ్య 22కి పెరిగింది. కేసు విచారణ వల్ల ఏప్రిల్‌లో అమలు చేసిన 10శాతం టారిఫ్‌ను ఇప్పుడు ఐదింతలుగా పెంచారు. ట్రంప్ దక్షిణ కొరియా, జపాన్‌లపై25శాతం టారిఫ్ విధించిన అనంతరం మయన్మార్, లావోస్, దక్షిణాఫ్రికా, కజకస్తాన్, మలేషియా, టునీషియా, ఇండోనే సియా, బోస్నియా, బాంగ్లాదేశ్, సెర్బియా, కంబోడియా, థాయ్‌లాండ్‌పై సుంకాలను పెంచారు. ఇప్పుడు మరో 8 దేశాలపై సుంకా లను విధించారు. బ్రిక్స్ కూటమిపై ఇప్పటికే ట్రంప్ తీవ్ర విమర్శలు చేశారు. బ్రిక్స్ కూటమి ఉద్దేశపూర్వకంగా అమెరికాకు నష్టం కలిగించేం దుకు ఏర్పాటయ్యిందని ఆరోపించారు. అందుకే అందులో భాగస్వాములైన భారతదేశంతో సహా అన్ని దేశాలపై త్వరలో 10 శాతం టారిఫ్ విధిస్తామని తెలిపారు. బ్రిక్స్‌లో ఉన్న ఎవరైనా 10శాతం టారిఫ్ చెల్లించాల్సిందే.

బ్రిక్స్ ఏర్పాటుఅనేది అమెరికా డాలర్‌ను దిగజార్చడా నికే అని స్పష్టంగా కనిపిస్తోందని ట్రంప్ పేర్కొన్నారు. ప్రపంచ వాణిజ్యంలో డాలర్ ప్రామాణిక కరెన్సీగా కొనసాగాలి. అదే ఒక దేశ బలాన్ని నిర్ధారిస్తుంది. గతంలో పాలన సాగించిన కొందరు నేతల వల్లే డాలర్ స్థానం ప్రమాదంలో పడింది. కానీ నేను అలా జరగనివ్వనని డొనాల్డ్ ట్రంప్ అన్నారు. అంతేకాక, తమ దేశంలో ఉత్పత్తి కేంద్రాలను నెలకొల్పే విదేశీ కంపెనీలకు ఈ టారిఫ్‌ల నుంచి మినహాయింపు కల్పిస్తామని ట్రంప్ వెల్ల డించారు.

# చైనాతో అరుణాచల్‌కు సరిహద్దేలేదు..

## మా సరిహద్దు అంతా టిబెట్‌తోనే: సిఎం పెమా ఖండూ

**ఇటానగర్, జులై 10:** అరుణాచల్ ప్రదేశ్ ముఖ్య మంత్రి పెమా ఖండు, చైనాకు గట్టి షాకిచ్చేలా సంచలన వ్యాఖ్యలు చేశారు. అరుణాచల్ ప్రదేశ్‌కు చైనాతో అసలు సరిహద్దే లేదని, తమ రాష్ట్రానికి టిబెట్‌తో మాత్రమే సరిహద్దు ఉందని ఆయన స్పష్టం చేశారు. ఈ వ్యాఖ్యలు ఇరు దేశాల మధ్య సరిహద్దు వివాదంపై కొత్త చర్చకు దారితీశాయి. ప్రముఖ వార్తా సంస్థ పిటిఐకి ఇచ్చినఇంటర్వ్యూలో పెమాఖండు ఈ వ్యాఖ్యలు చేశారు. ఇంటర్వ్యూలో భాగంగా, అరుణాచల్ ప్రదేశ్ చైనాతో 1200 కిలోమీటర్ల సరిహద్దును పంచుకుంటుందని విలేకరి ప్రస్తావించగా, సిఎం ఖండు వెంటనే కలగజేసుకున్నారు. ఈ విష యంలో నేను మిమ్మల్ని సరిదిద్దాలి. మాకు చైనాతో కాదు, టిబెట్‌తో సరిహద్దు ఉందని ఆయన వివరించారు. భారతదేశంలోని ఏ రాష్ట్రా నికీ చైనాతో సరిహద్దు లేదని ఆయన అన్నారు. చారిత్రక అంశాలను ప్రస్తావిస్తూ, 1950లో చైనా టిబెట్‌ను బలవంతంగా ఆక్రమించుకుందని పెమా ఖండు గుర్తుచేశారు. అధికారికంగా టిబెట్ ఇప్పుడు చైనాఆధీనంలో ఉందని మాకు తెలుసు. కానీ వాస్తవానికి మా సరిహద్దు ఎప్పుడూ



టిబెట్‌తోనే ఉండేది. అరుణాచల్ ప్రదేశ్ భూటాన్, మయన్మార్‌లతో పాటు టిబెట్‌తో అంతర్జాతీయ సరిహద్దులను పంచుకుంటోందని ఆయన తెలిపారు. అరుణాచల్ ప్రదేశ్‌ను తమ భూభాగంలోని దక్షిణ టిబెట్ (జాంగ్నాన్) అని చైనా చాలాకాలంగావాదిస్తోంది. తమ మ్యాపుల్లో కూడాచూపిస్తూ వివాదాన్ని రాజేస్తోంది. అయితే, చైనా వాదనలను భారత్ ఎప్పటికప్పుడు తీవ్రంగా ఖండిస్తూ వస్తోంది. అరుణాచల్ ప్రదేశ్ భారత్‌లో అంతర్భాగమని తేల్చి చెబుతోంది. ఈ నేపథ్యంలో పెమా ఖండు చేసిన వ్యాఖ్యలు చైనా వాదనను మరింత బలహీనపరిచేలా ఉన్నాయని విశ్లేషకులు భావిస్తున్నారు.

# సంక్షిప్తంగా..

## గాలిలోనే విమానాలు ఢీకొని కేరళ పైలట్‌మృతి

**టొరంటో, జులై 10:** కెనడాలో జరిగిన విమాన ప్రమాదంలో కేరళకు చెందిన భారతీయ యువ పైలట్ ఒకరు మరణించారు. మానిటోబా ప్రావిన్స్‌లో రెండు శిక్షణా విమానాలు గాల్లో ఢీకొనడంతో ఈ విషాదకర సంఘటన చోటుచేసుకుంది. మృతుడిని కేరళకు చెందిన శ్రీహరి సుకేష్ (21)గా గుర్తించారు. ఈ ప్రమాదంలో కెనడాకు చెందిన సవన్నా మే రాయ్స్ (20) అనే మరో యువ పైలట్ కూడా మరణించాడు. శ్రీహరి, సవన్నా ఇద్దరూ మానిటోబాలోని హార్వ్స్ ఎయిర్ పైలట్ ట్రైనింగ్ స్కూల్‌లో శిక్షణ పొందుతున్నారు. స్టెయిన్‌బాచ్ పట్టణం వద్ద శిక్షణలో భాగంగా చిన్న విమానాల్లో టేకాఫ్, ల్యాండింగ్‌లను ప్రాక్టీస్ చేస్తున్నారు. ఈ క్రమంలో ఇద్దరూ ఒకే రన్‌వేపై ఒకేసారి ల్యాండ్ అయ్యేందుకు ప్రయత్నించారు. దీంతో సుమారు 400 మీటర్ల ఎత్తులో వారి విమానాలు ఒకదానికొకటి ఢీకొన్నాయని ట్రైనింగ్ స్కూల్ అధ్యక్షుడు ఆడమ్ పెన్నర్ పేర్కొన్నారు.

## మాకూ 'నోబెల్' ఇవ్వాలి: కేజ్రీవాల్



**చండీగఢ్, జులై 10:** తన పాలనకు గానూ తనకు నోబెల్ బహుమతి ఇవ్వాలని ఆమ్ ఆద్మీ పార్టీ (ఆప్) అధినేత, ఢిల్లీ మాజీ ముఖ్యమంత్రి అరవింద్ కేజ్రీవాల్ చేసిన వ్యాఖ్యలు రాజకీయ దుమారాన్ని రేపాయి. ఆయన వ్యాఖ్యలపై బిజెపి తీవ్రస్థాయిలో మండిపడింది. చండీగఢ్‌లో జరిగిన ది కేజ్రీవాల్ మోడల్ పుస్త కావిష్కరణ కార్యక్రమంలో కేజ్రీవాల్ ఈ వ్యాఖ్యలు చేశారు. ఢిల్లీలో లెఫ్టినెంట్ గవర్నర్ సహా ఎన్నో శక్తులు మా ప్రభుత్వాన్ని అడ్డుకున్నా, మేము అద్భుతంగా పనిచేశాం. ఇన్ని అడ్డంకుల మధ్య ఇంత గొప్ప పాలన అందించినందుకు నాకు నోబెల్ బహుమతి ఇవ్వాలని కేజ్రీవాల్ అన్నారు. ఈవ్యాఖ్యలపై బిజెపి ఢిల్లీ అధ్యక్షుడు వీరేంద్ర సచ్‌దేవా స్పందిస్తూ.. అసమ ర్థత, అరాచకం, అవినీతి విభాగాల్లో నోబెల్ బహుమతి ఉండుంటే కేజ్రీవాల్‌కు తప్పకుండా వచ్చేదని ఎద్దేవా చేశారు.

## ట్రంప్‌పై దాడి కేసు: ఆరుగురి సస్పెన్షన్

**వాషింగ్టన్, జులై 10:** అమెరికా అధ్యక్ష ఎన్నికల ప్రచార సమయంలో పెన్సిల్వేనియాలోని బట్లర్ కౌంటీలో డొనాల్డ్ ట్రంప్‌పై కాల్పులు ఘటనకు సీక్రెట్ సర్వీస్ ఏజెంట్ల వైఫల్యమే కారణమని తేల్చారు. ఈ క్రమంలో నాడు విధుల్లో ఉన్న ఆరుగురిని సస్పెండ్ చేస్తూ సీక్రెట్ సర్వీస్ నిర్ణయం తీసుకొంది. ఈ విషయాన్ని ఆ సంస్థ డిప్యూటీ డైరెక్టర్ మ్యాట్ క్విన్ వెల్లడించారు. వీరందరిని భవిష్య త్తులో కీలక విధులకు దూరంగా ఉంచుతామన్నారు. బట్లర్‌లో జరిగిన ఘటనకు పూర్తి బాధ్యత సీక్రెట్ సర్వీస్‌దేనని చెప్పారు. అదో ఆపరేషనల్ వైఫల్యమని అంగీకరించారు. మరోసారి ఇలాంటివి జరగకుండా జాగ్రత్త పడతామన్నారు. ట్రంప్‌పై దాడి జరిగి మరో మూడు రోజుల్లో యేడాది పూర్తికానున్న వేళ సీక్రెట్ సర్వీస్ ఏజెన్సీ ఈ నిర్ణయం వెలువరించడం గమనార్హం.

## తాయెత్తులతో సంపాదన రూ.106 కోట్లు!

**లక్నో, జులై 10:** ఒకప్పుడు సైకిల్‌పై తిరుగుతూ ఉంగరాలు,తాయెత్తులు అమ్ముకునే ఒక సాధారణ వ్యక్తి ఇప్పుడు ఏకంగా రూ.106 కోట్ల సామ్రాజ్యాన్ని సృష్టించాడు. ఉత్తరప్రదేశ్‌లో సంచలనం సృష్టించిన మతమార్పిడుల ముఠా గుట్టు రట్టుకావడంతో జమాలుద్దీన్ అలియాస్ ఛంగూర్ బాబా అక్రమాల పుట్ట పగిలింది. ఈ కేసు తీవ్రత దృష్ట్యా ఇప్పుడు ఎన్‌ఫోర్స్‌మెంట్ డైరెక్టరేట్ (ఇడి) కూడా రంగంలోకి దిగింది. బలరాంపూర్ జిల్లాకు చెందిన ఛంగూర్ బాబా, అతని సహచరి నీతూ అలియాస్ నస్రీన్‌ను పోలీసులు ఇటీవల లక్నోలో అరెస్ట్ చేశారు. పేదలు, నిస్సహాయ కార్మికులు, వితంతువులే లక్ష్యంగా డబ్బు,పెళ్లి ఆశచూపి లేదా బెదిరించి ఈముఠా మత మార్పిడులకు పాల్పడి నట్లు పోలీసుల దర్యాప్తులో తేలింది. ఛంగూర్ బాబాకు చెందిన 40 వేర్వేరు బ్యాంకు ఖాతాల్లోకి మధ్యప్రాచ్య దేశాల నుంచి రూ.106 కోట్లకు పైగా నిధులు వచ్చినట్టు అధికారులు గుర్తించారు.

## రష్యాకు గట్టి ఎదురుదెబ్బ

**బ్రస్సెల్స్, జులై 10:** అంతర్జాతీయ వేదికపై రష్యాకు గట్టి ఎదురుదెబ్బ తగిలింది. దశాబ్దం క్రితం మలేసియా ఎయిర్‌లైన్స్‌కు చెందిన ఎంహెచ్17 విమానాన్ని కూల్చివేసింది రష్యానే అని యూరప్ అగ్రశ్రేణి మానవ హక్కుల న్యాయస్థానం (ఇసిహెచ్‌ఆర్) సంచలన తీర్పు వెలువరించింది. అంతేకాకుండా, 2022 నుంచి ఉక్రెయిన్‌లో రష్యా పాల్పడుతున్న హత్యలు, అత్యాచారాలు, మౌలిక సదుపాయాల ధ్వంసం వంటి అఘాయిత్యాలకు కూడా మాస్కోనే బాధ్యురాలని స్పష్టం చేసింది. 2014 జులై 17న ఆమ్‌స్టర్‌డామ్ నుంచి కౌలాలంపూర్‌కు వెళ్తున్న మలేసియా ఎయిర్‌లైన్స్ విమానం తూర్పు ఉక్రెయిన్‌లో కూలిపోయిన విషయం తెలిసిందే.

Main tab page 2_2_Main tab page 2_2.qxd 7/11/2025 12:45 AM Page 1



## ప్రభుత్వ పాఠశాలల్లో కార్పొరేట్ ఉచిత విద్యాసౌకర్యాలు కల్పన: ఎమ్మెల్యే శిరీషాదేవి

**రాజవొమ్మంగి, జూలై 10, ప్రభాతవార్త**



ప్రభుత్వ విద్యాభివృద్ధికి ప్రభుత్వం కార్పొరేట్ స్థాయి ఉచిత సౌకర్యాలను విద్యా సంవత్సర ప్రారంభంలోనే అందించడం జరిగిందని రంపచోడవరం ఎమ్మెల్యే మిరియాల శిరీషాదేవి అన్నారు. గురువారం రాజవొమ్మంగి గిరిజన సంక్షేమ గురుకుల బాలికోన్నత పాఠశాలలో గురుకుల కళాశాల సంయుక్తంగా తల్లిదండ్రులు ఉపాధ్యాయులు ఆత్మీయ సమావేశం ప్రిన్సిపాల్ సత్యవేణి అధ్యక్షతన నిర్వహించారు. ఈకార్యక్రమానికి ముఖ్య అతిదు లుగా ఎమ్మెల్యే. యం. శిరీషాదేవి, ఐ. టి. డి. ఏ ప్రాజెక్ట్ అధికారి కట్టా సింహాచలం విచ్చేసారు. ముందుగా జ్యోతి ప్రజ్వలన చేశారు. విద్యార్థినుల దింసా నృత్య ప్రదర్శనలో ఎమ్మెల్యే, ఎంపిపి, మహిళా ప్రజాప్రతినిధులు కలిసి వేశారు. పదోతరగతి, ఇంటర్ ఫలితాల్లో ప్రతిభను కనబర్చిన విద్యార్థినులను ఎమ్మెల్యే, పి. ఓ శాలువాలను కప్పి సత్కరించి, ప్రశంసాపత్రాలను అందించి అభినందించారు. బాలికల కళాశాల ప్రగతిని ప్రిన్సిపాల్ షీలా వివరించారు. ప్రభుత్వం విద్యాభివృద్ధికి అన్ని సౌకర్యాలను కల్పిస్తోందని విద్య పట్ల మాత్రమే దృష్టిని సారించాలని చైర్మన్ పొట్టబోయిన అచ్చియ్యమ్మ అన్నారు.ఎమ్మెల్యే శిరీషాదేవి మాట్లాడుతూ తాను ఎమ్మెల్యేగా గెలుపొందిన వెంటనే ఈపాఠశాలలో త్రాగునీటి సమస్య పరిస్కారానికి సొంతంగా చేయించడం జరిగిందన్నారు. 11 మండలాల్లో అన్ని పాఠశాలల్లో సౌకర్యాల కల్పనకై తాను దృష్టి సారించాలన్నారు. కళాశాలలో నీటి సమస్య పరిస్కారానికి పి. ఓ హామీ ఇచ్చారన్నారు. ఐ. టి. డి. ఏ ప్రాజెక్ట్ ఆఫీసర్ సింహాచలం మాట్లాడుతూ విద్య, వైద్యంపై తాను ప్రధానంగా దృష్టిని సారించానని అన్నారు. విద్యా బోధన విషయంలో తల్లిదండ్రులు సహకారం అవసరమని అన్నారు. విద్య విషయంలో అన్యాయం జరిగితే ఊరుకోనన్నారు. అనంతరం పాఠశాల ఆవరణలో ఎమ్మెల్యే మొక్కలను నాటారు. ఈకార్యక్రమంలో ఎమ్మెల్యే యం. శిరీషాదేవి, పి.ఓ కె. సింహాచలం, ఎంపిపి గోము వెంకటలక్ష్మి, జడ్పీటీసీ వడుగుల జ్యోతి, వైస్ ఎంపిపి సప్పా సత్యచంద్రరాణి, సర్పంచ్ గొల్లపూడి రమణి, తహసీల్దార్ అల్లు సత్యనారాయణ, ఎంపిడిఓ లోకుల యాదగిరేశ్వరరావు, యం.ఇ.ఓ లు కె.వి.వి. సత్యనారా యణ దొర, టి. సూరయ్యరెడ్డి, సిఆర్పీ శ్రీనివాస్, మండల టిడిపి అధ్యక్షులు గొల్లపూడి పెద్దిరాజు, దంతులూరి శివరామచంద్రరాజు, మార్కెట్ కమిటీ చైర్మన్ లోతా లక్ష్మణరావు, సి. ఐ సన్యాసినా యుడు, ఉపాధ్యాయులు, విద్యార్థులు, తల్లిదండ్రులు పాల్గొన్నారు. ఆత్మీయ విందును ఏర్పాటు చేశారు.

## మండలంలో ఘనంగా మెగా పేరెంట్స్ మీట్ సభలు

**చింతపల్లి జూలై 10 ప్రభాతవార్త**



చింతపల్లి మండలంలో విద్యార్థుల తల్లిదండ్రులతో ఏర్పాటు చేసిన సభలు విజయవంతంగా నిర్వహించబడ్డాయి. స్థానికంగా ఉన్న గిరిజన ప్రభుత్వ బాలికల పాఠశాల, ప్రభుత్వ బాలుర పాఠశాలలో, మరియు కాలేజీలలో నిర్వహించిన మెగా పేరెంట్స్ మీటింగ్ విజయవంతంగా జరిగాయి. తాజంగి ఉన్నత పాఠశాలలో నిర్వహించిన మెగా పేరెంట్స్ మీట్లు చింతపల్లి మండల ప్రజా పరిషత్ అధ్యక్షురాలు కోరారు అనూష దేవి పాల్గొని మాట్లాడారు. విద్యార్థుల తల్లిదండ్రులు ఉపాధ్యాయులు పిల్లలతో స్నేహంగా మెలగాలని అప్పుడే వారిలో ఉన్నటువంటి బెరుకుతను తొలగిపోయి హుషారుగా తయారవుతారన్నారు. ఈ సందర్భంగా నిర్వహించిన పాఠశాలలలో మొక్కలను నాటారు. ఉత్తమ ప్రతిభ కనబరిచిన విద్యార్థిని విద్యార్థులకు బహుమతులు అందజేశారు. విద్యార్థులు ఏం చేస్తున్నారన్న విషయం తల్లిదండ్రులు గమనిస్తూ ఉండాలని పిల్లలు పాఠశాలకు వెళ్లి వచ్చిన తర్వాత ఆరోజు ఏం జరిగిందన్న విషయం తల్లిదండ్రులు అడిగి తెలుసుకుని వారితో ఒక స్నేహితుడి మాదిరిగా మెలగాలని అన్నారు. ఉపాధ్యాయులు కూడా పిల్లలపట్ల ప్రేమ ఆప్యాయత చూపించి విద్యను బోధించినప్పుడే అత్యుత్తమ విద్యను వాళ్లు పొందగలుగుతారన్నారు. ఒకపక్క స్నేహంగా ఉంటూనే మరోపక్క పోటీ ప్రపంచానికి తగ్గట్టుగా పిల్లలను సిద్ధం చేయాలన్నారు ఈ విషయంలో ఉపాధ్యాయులు కీలక పాత్ర పోషించాల్సిన అవసరం ఉంటుందన్నారు. ప్రపంచంలో ప్రధానమంత్రి అయిన, ముఖ్యమంత్రి అయిన, డాక్టర్ అయిన, ఇంజనీర్ అయిన గురువుల వలన అది సాధ్యపడుతుందని అటువంటి మహత్తరశక్తి ఉపాధ్యాయులకు ఉందని ఆమె కొనియాడారు. పిల్లలతో అన్ని విషయాలను కూలంకుషంగా ఉపాధ్యాయులు చర్చించినప్పుడే వారితో స్నేహబంధం బలపడుతుందన్నారు. పాఠశాలకు వచ్చి ప్రతి విద్యార్థినీ విద్యార్థుల్లో ఏదో ఒక ప్రతిభ దాగి ఉంటుందని దానిని వెలికి తీసి బయట ప్రపంచానికి తెలియజేసే బాధ్యత ఉపాధ్యాయులు దేనిని అన్నారు. రాష్ట్రవ్యాప్తంగా నిర్వహించిన ఈ కార్యక్రమంలో మండలంలోని అన్ని పాఠశాలలలోని ఉపాధ్యాయులు సిబ్బంది తల్లిదండ్రులు విద్యార్థినీ విద్యార్థులు పాల్గొన్నారు.

## ఏకలవ్యలో ఘనంగా మెగా పేరెంట్స్ ఈవెంట్

**చింతూరు జూలై 10 ప్రభాతవార్త**



చింతూరు మండలం లక్కవరం లో ఉన్న ఈ యం ఆర్ ఎస్ లో గురువారం మెగా పేరెంట్స్ ఈవెంట్ ఘనంగా నిర్వహించారు. విద్యార్థుల తల్లులకు ముగ్గుల పోటీలు నిర్వహించారు. పాఠశాల మైదానంలో మొక్కలు నాటారు. ఏజెన్సీ కి వన్నె తెచ్చే ల కేంద్ర ప్రభుత్వం ఏర్పాటు చేసిన ఈ పాఠశాలలో తమ పిల్లలకు సీటు లభించటం తమ అదృష్టం అని పేరెంట్స్ తెలిపారు. ఈ కార్యక్రమంలో కళాశాల ప్రిన్సిపాల్ దళిప్ సింగ్,ఏ పి ఓ జనార్దన్ రావు,ఏ టీ. డబ్ల్యూ. ఓ. సుజాత,యం ఈ ఓ లక్ష్మీనారాయణ, ఎస్ ఏం సి చైర్మన్ నరేష్ తదితరులు పాల్గొన్నారు.

## విద్యా ప్రమాణాలు మెరుగు కూటమి ప్రభుత్వానికే సాధ్యం

**పాడేరు,జూలై10 ,ప్రభాతవార్త**



విశాఖపట్నం గిరిజన గురుకుల సంక్షేమ స్కూల్ మారికవలసలో జరిగిన పేరెంట్స్ టీచర్స్ మీటింగ్ కార్యక్రమంలో టీడీపీ డివిజన్ నాయకులు, దారాల నర్సింగ్ పాంగి పాండురంగ స్వామి పాల్గొన్నారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ కూటమి ప్రభుత్వంతోనే విద్యా ప్రమాణాలు మెరుగు పడుతుందని,గ్రామంలో విద్యాభివృద్ధి నిస్వార్థముగా మొదలైందని విద్యారంగం ఎంతటి విప్లవాత్మక మార్పు సాధిస్తుందని రాష్ట్ర విద్యా శాఖ మంత్రి ప్రోత్సాహంతో పాఠశాలలు అధునిక సమాచారం డిజిటల్ తరగతులు కల్పించారని మన పిల్లల భవిష్యత్తు బంగారు కావాలంటే చదువులో రాణించాలని అన్నారు ఈ సందర్భంగా స్కూల్ ఆవరణలో మొక్కలు నాటారు.ఈ కార్యక్రమంలో విద్యాకమిటీ చైర్మన్ సుబ్రహ్మణ్యం,ప్రిన్సిపాల్ రోజా ఉపాధ్యాయులు సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

## ఏకలవ్యలో మెగా పేరెంట్స్ మీటింగ్ బహిష్కరణ

**రాజవొమ్మంగి, జూలై 10, ప్రభాతవార్త**



రాజవొమ్మంగి ఏకలవ్య ఇంగ్లీష్ మీడియం మోడల్ పాఠశాలలో మౌలికసౌకర్యాల సమస్యలను పరిష్కరించడం లేదంటూ గురువారం జరిగిన మెగా పేరెంట్స్ సమావేశాన్ని చైర్మన్ లోసుల రాజబాబు ఆధ్వర్యంలో తల్లిదండ్రులు బహిష్కరించారు. సుదూరమునుండి విద్యార్థులు తాగు న్నారని, మెను ప్రకారం భోజనం లేదని, జ్వరాలు, వంటి సమస్యల పట్ల తమ నిరసనను వెల్లడించారు. సమస్యలను తెలుసుకున్న ఐటీడీఏ ప్రాజెక్ట్ అధికారి కె. సింహాచలం పాఠశాలకు చేరుకొని తాగునీటి సమస్యను పరిష్కరిస్తానని హామీ ఇచ్చారు. ప్రహరీ గోడ పూర్తికి నిధులు లేవన్నారు. విద్యార్థుల అనారోగ్యం పట్ల నిర్లక్ష్యం చేయవద్దని ప్రిన్సిపాల్ కృష్ణారావును ఆదేశించారు. ఎమ్మెల్యే మిరియాల శిరీషాదేవి పాఠశాలల సందర్శించి విద్యాకమిటీ చైర్మన్ రాజబాబు, తల్లిదండ్రులతో మాట్లాడి సమస్యలను తెలుసుకున్నారు. విద్యార్థినులతో ప్రత్యేకంగా మాట్లాడారు. విద్యార్థులకు మంచి భోజనం, తాగునీరు, అనారోగ్య సమస్యలను ఎమ్మెల్యేకి తెలియజేశారు. పాఠశాలలో ఉన్న సౌకర్యాలను ఎమ్మెల్యే చూశారు. త్రాగునీటి సమస్య పరిష్కారానికి ఆర్.ఓ ప్లాంట్ ఏర్పాటు చేయిస్తానని ఎమ్మెల్యే శిరీషాదేవి హామీ ఇచ్చారు. ఈ కార్యక్రమంలో ఎమ్మెల్యే మిరియాల శిరీషాదేవి, పీవో కట్టా సింహాచలం, తెలుగు యువత అధ్యక్షుడు మళ్ల విజయభాస్కర్, ప్రిన్సిపాల్ కృష్ణారావు, అరుణ్, తహసీల్దార్ అల్లు సత్యనారాయణ ఎంపీడీవో లోకుల యాదగిరేశ్వరరావు, టిడిపి అధ్యక్షుడు గొల్లపూడి పెద్దిరాజు, పార్లమెంటు ఉపాధ్యక్షుడు దంతులూరి శివరామచంద్రరాజు, ఎంఈఓలు సత్యనారాయణ దొర, టి. సూరయ్యరెడ్డి, సి.ఆర్.పి శ్రీనివాస్, సి.ఐ. సన్యాసినాయుడు,విద్యార్థులు పాల్గొన్నారు.

## 51 వ వార్డు వైసిపి ప్రెసిడెంట్‌గా నాకు అవకాశం ఇవ్వండి

### - నగర్ అధ్యక్షులు కే. కే. రాజుకు విన్నవించుకున్న పప్పు

**మాధవధార, జూలై 10, ప్రభాతవార్త**



51 వ వార్డు వైకాపా అధ్యక్షుడిగా తనకు అవకాశం ఇవ్వాలని వైకాపా నగర అధ్యక్షుడు కేకే రాజుకు విన్నవించు కున్నట్లు ఆ వార్డు సీనియర్ నాయకులు పప్పల. లక్ష్మణరావు ఒక ప్రకటనలో తెలుపుకున్నారు. రాష్ట్ర వైకాపా అధ్యక్షులు, మాజీ ముఖ్యమంత్రి జగన్మోహన్ రెడ్డి పార్టీ స్థాపించను కానించి, పార్టీ అభివృద్ధి కోసం విశేషంగా కృషి చేశానని, 2019 ఎన్నికల్లో వైసీపీ విజయం సాధించడం కోసం ఉత్తరాంధ్ర జిల్లాలోని భవన నిర్మాణ కార్మికులందరినీ, అదే విధంగా కళింగ సామాజిక వర్గానికి చెందిన ఓటర్స్ ను వైసీపీ అభిమానులుగా మార్చడంలో చాలా కష్టపడ్డాను అని, పార్టీకి మరింత సేవ చేసే అవకాశం ఇస్తే 51 వార్డులో పార్టీ బలోపేతానికి విశేషం కృషి చేస్తానని కేకే రాజుకు తెలిపినట్లు పప్పల పేర్కొన్నారు. వాస్తవానికి పప్పల లక్ష్మణరావు ఆర్థికంగా, సామాజికంగా, భవన నిర్మాణ కార్మికుల ఆశీస్సుల ఉండటం వలన వార్డు అధ్యక్షుడు కు అన్ని విధాలు అనుకోవాలని వైసిపి కార్యకర్తలు, అభిమానులు కేకే రాజుకు తెలియజేయడంతో పాటు వి ఎం ఆర్ డి మాజీ చైర్మన్ సనపల. చంద్రమోళి, 51 వ వార్డ్ కార్పొరేటర్ రేయ.వెంకటరమణ ఆశీస్సులు పప్పల లక్ష్మణ్‌కు ఉండడం కోసం మెరుపు.

## విద్యార్థుల భవిష్యత్తు రూపకల్పనలో తల్లిదండ్రులు, ఉపాధ్యాయుల సమన్వయం కీలకం

**మాధవధార, జూలై 10, ప్రభాతవార్త**



జీవీఎంసీ 50వ వార్డ్ మాధవధార జీవీఎంసీ హై స్కూల్‌లో జరిగిన మెగా పేరెంట్‌టీచర్ మీటింగ్‌లో నార్త్ ఎమ్మెల్యే విష్ణు కుమార్ రాజు పాల్గొన్నారు. విద్యార్థుల భవిష్యత్తు రూపకల్పనలో తల్లిదండ్రులు మరియు ఉపాధ్యాయుల సమన్వయం కీలకమని పేర్కొన్నారు.స్కూల్‌లో విద్యా నాణ్యత మరియు మౌలిక సదుపాయాలను మెరుగుపరచడానికి తమ వంతు సహకారం అందిస్తామని ఎమ్మెల్యే హామీ ఇచ్చారు. ఎమ్మెల్యే సొంత నిధులతో స్కూల్లో అత్యధిక మార్కులు వచ్చిన విద్యార్థులకు 1000 రూపాయలు చొప్పున అలాగే స్కాలర్షిప్ పొందిన విద్యార్థులకు 1000 రూపాయలు చొప్పున నగదు అందించారు.కార్యక్రమంలో టీడీపీ ,బీజేపీ, నాయకులు నజీర్ వార్డ్ అధ్యక్షులు సనపల వరప్రసాద్,పద్మజ,వెంకట రావు,రమణ,రాకేష్, బంగారూ రాజు, జయ శ్రీ, స్కూల్ ప్రిన్సిపాల్ హేమలత పాల్గొన్నారు.

## ఉన్నత విద్యతో భవిష్యత్తుకు బంగారు బాట వేసుకోవాలి

**మాధవధార, జూలై 10, ప్రభాతవార్త**



ఉన్నత విద్యతో భవిష్యత్తుకు బంగారు బాట వేసుకోవాలని బర్మా కాలనీ ప్రభుత్వ పాఠశాల ప్రధానోపాధ్యాయులు వసంతకుమారి అన్నారు. గురువారం పాఠశాల ఆవరణలో ఉపాధ్యాయ తల్లిదండ్రుల ఆత్మీయ సమావేశం ఏర్పాటు చేశారు.ఈ "మెగా పేరెంట్స్ - టీచర్స్ మీటింగ్" ద్వారా ఉపాధ్యాయులు,విద్యార్థుల తల్లిదండ్రులకు మధ్య సత్సంబంధాలు గణనీయంగా పెరుగుతాయని వసంతకుమారి అన్నారు.ప్రభుత్వ అందిస్తున్న యూనిఫామ్,తల్లికి వందనం, మధ్యాహ్న భోజన పథకంను విద్యార్థులు సద్వినియోగం చేసుకోవాలన్నారు.విద్యార్థులు ఉన్నత విద్యను అభ్యసించి భవిష్యత్తుకు బంగారు బాట వేసుకోవాలని సూచించారు. చెడు అలవాట్లకు దూరంగా ఉండాలని వసంతకుమారి పేర్కొన్నారు.

## ముట్నూరు జలజాక్షి గారికి గురు సత్కారం

**విశాఖపట్నం జూలై 10 ప్రభాతవార్త**



రామ్నగర్ మెయిన్ రోడ్డు శ్రీ రాఘవేంద్ర స్వామి మఠంలో వ్యాస మహర్షి జయంతి గురు పౌర్ణమి సందర్భంగా ఐవియల్ శాస్త్రి సంగీత సమితి వారిచే ప్రముఖ కర్ణాటక సంగీత విద్వాంసురాలు ఎం జలజాక్షి గారిని సాంప్రదాయ రీతిలో " గురుసత్కారం " పేరున ఘనంగా సన్మానం చేశారు. ముందుగా ఈ కార్యక్రమాన్ని ఎం జలజాక్షి, ఏ వెంకటరావు జ్యోతిని వెలిగించి ప్రారంభించారు. అనంతరం ఏ వెంకటరావు ప్రసంగిస్తూ జలజాక్షి గారు కర్ణాటక సంగీత వైభవానికి ఆమె చేసిన నిస్వార్థ సంగీత సేవలను కొనియాడారు. ఆమె దగ్గర సంగీత విద్యను నేర్చుకున్న ఎందరో శిష్యులు ఉత్తమ సంగీత కళాకారులుగా రాణిస్తున్నారని పేర్కొన్నారు . ఐవియల్ శాస్త్రి సంగీత సమితి శిష్య బృందం భక్తితో గురు వందనాన్ని సమర్పించారు. ఘన సత్కారాన్ని పొందిన ఎం జలజాక్షి గారు సంస్థ కార్యవర్గ సభ్యులకు కృతజ్ఞతలు తెలిపారు. వేడుకగా నిర్వహించిన ఈ కార్యక్రమంలో సంస్థ చైర్మన్ ఎ వెంకటరావు , వైస్ చైర్మన్ కే సుబ్రహ్మణ్యం , కార్యదర్శి పి జగన్ మోహనరావు , కోశాధికారి ఎం మధుబాబు , సంయుక్త కార్యదర్శి వి మధుసూదనరావు, ఎం నాగేశ్వరరావు, సంస్థ ప్రతినిధులు శిష్యులు తదితరులు పాల్గొన్నారు .

## భక్తి శ్రద్ధలతో గురుపౌర్ణమి వేడుకలు

**గాజువాక,జులై 10,ప్రభాతవార్త**



జీవీఎంసీ 45వ వార్డ్ సిందియా న్యూకాలనీలోని శ్రీ షిర్డీ సాయి బాబా ఆలయంలో గురువారం గురు పౌర్ణమి వేడుకలు వైభవంగా జరిగాయి. గురుపౌర్ణమి సందర్భంగా శ్రీ షిర్డీ సాయి బాబాకు అర్చకులు శ్రీను పర్యవేక్షణలో ప్రత్యేక పూజలు,పంచామృత అభిషేకాలు నిర్వహించారు. ఈ కార్యక్రమానికి గాజువాక నియోజకవర్గం టీడీపీ సీనియర్ నాయకులు,ప్రముఖ గుత్తెదారుడు సాలాపు రామారావు (చిన్నా )పాల్గొని బాబా ను దర్శించుకున్నారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ బాబా ను పూజిస్తే కోరిన కొర్కెలు తీరుతాయని,అది భక్తుల విశ్వాసం అని అన్నారు. ప్రతీ ఏడాది గురుపౌర్ణమి రోజున నిర్వహిస్తున్న వేడుకల్లో కుటుంబ సమేతంగా పాల్గొంటున్నట్లు తెలిపారు. అనంతరం ఆలయ కమిటీ సాలాపు రామారావు ను ఘనంగా సత్కరించారు. ఈ కార్యక్రమంలో ఎ జగదీష్,నాగభూషన్, ఎ నాగేష్ బాబు,ఆలయ కమిటీ ప్రతినిధులు,భక్తులు తదితరులు పాల్గొన్నారు.

## విద్యా సంస్థలకు మంచి పేరు ప్రఖ్యాతులు తేవాలి

**జగదాంబ, జులై 10,ప్రభాతవార్త**



రాష్ట్ర విద్యాశాఖ, ఐటీ శాఖ మంత్రి నారా లోకేష్ ఆదేశాల ప్రకారం జీవీఎంసీ 33 వ వార్డు లో విల్లూరి చిన్నతల్లి చారిటబుల్ ట్రస్ట్ ఆధ్వర్యంలో గురువారం బంగారమ్మమెట్ట, అల్లిపురం న్యూ మోడల్ స్కూల్, ప్రాథమిక పాఠశాలలో విద్యను అభ్యసిస్తున్న సుమారు 100 మంది విద్యార్థినీ, విద్యార్థులకు నోట్ బుక్స్, పెన్నులు, పెన్సిల్స్, రబ్బర్సు, షాప్నర్లు, స్కేళ్లు, బిస్కెట్ ప్యాకెట్లు ముఖ్య అతిధి ఆంధ్ర మెడికల్ కాలేజ్ మాజీ జూనియర్ అసిస్టెంట్ కొండ శంకర్రావు చేతుల మీదుగా పంపిణీ చేసారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ అనేక సేవా కార్యక్రమాలు చేపడుతున్న విల్లూరి చిన్నతల్లి చారిటబుల్ ట్రస్ట్ నిర్వాహకులు అతని తల్లి పేరు మీద సేవా కార్యక్రమాలు నిర్వహిస్తున్న విల్లూరి చక్రవర్తి, విల్లూరి తిరుమల దేవీలను అభినందించారు. విశాఖ టిడిపి పార్లమెంటు ఉపాధ్యక్షుడు, ట్రస్ట్ చైర్మన్ విల్లూరి డాక్టర్ చక్రవర్తి మాట్లాడుతూ నేటి బాలురే రేపటి పౌరులని, తాను కూడా ప్రేమ సమాజం స్కూల్లో చదువుకొని న్యాయవాదిగా, రాజకీయ నాయకుడిగా ఎదిగానన్నారు. ఈ కార్యక్రమంలో అల్లిపురం న్యూ మోడల్ స్కూల్ ప్రిన్సిపల్ ఏ కనకరాజు ఉపాధ్యాయులు, వి వినోద్, స్కూల్లో చదువుతున్న విద్యార్థుల తల్లిదండ్రులు పెద్ద ఎత్తున కార్యకర్తలు పాల్గొన్నారు

## ఉపాధ్యాయులకు సత్కారం

**నక్కపల్లి ,ప్రభాతవార్త**

గురు పౌర్ణమి సందర్భంగా మండలంలోని పెద్ద బోధిగలం ఉన్నత పాఠశాలలో గురు పౌర్ణమి సందర్భంగా పాఠశాల ప్రధానోపాధ్యాయురాలు జయశ్రీ ఆధ్వర్యంలో గ్రామ పెద్దలు గొర్ల గోవిందు ,దుర్గ, పాఠశాల కమిటీ చైర్మన్ మహబూబా నిషా, ఇమామ్ హుస్సేన్, ప్రముఖ న్యాయవాది ఎంఏ రజాక్, బషీర్ల చేతుల మీదుగా ఉపాధ్యాయులను ఘనంగా సత్కరించారు.

## యువత మాదకద్రవ్యాలకు దూరంగా ఉండాలి

### : సిఐ అల్లు స్వామినాయుడు

**కశింకోట, జూలై 10, ప్రభాతవార్త**



విద్యార్థులార కష్టపడి కాకుండా ఇష్టపడి చదవండి అని కశింకోట సిఐ స్వామి నాయుడు విద్యార్థులకు సూచించారు. మండలం, లోని తీడ గ్రామం లో ప్రభుత్వ శాఖల అనుమతులతో 202526 విద్యాసంవత్సరం నుండి ప్రారంభించిన "విజన్ వ్యాలీ స్కూల్"నందు గురువారం మెగా పేరెంట్ టీచర్ మీటింగ్ స్కూల్ కమిటీ చాలా ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా కశింకోట సిఐ స్వామి నాయుడు విచ్చేసారు. ఈ సందర్భంగా పేరెంట్స్ టీచర్ మీటింగ్ యొక్క ప్రాముఖ్యతను తెలియచేసారు..సమాజం లో జరుగుతున్న ఆన్లైన్ మోసాలు,మత్తు పదార్థాల వినియోగం వాటి వలన జరిగే అనర్థాలను గురించి అవగాహన కల్పించారు. సంస్థ ప్రిన్సిపల్ శైలజ, కరస్పాండెంట్ ఏం.ఎస్.నాయుడు మాట్లాడుతూ నూతన విద్యా సంస్థ విద్యార్థులను అన్ని రంగాల్లో తీర్చిదిద్దే విధంగా సకల సౌకర్యాలతో ఏర్పాటు చేశామన్నారు.విద్యార్థుల ఉజ్వల భవిష్యత్తు కు బంగారు బాటలు వేయడం మా ప్రధాన లక్ష్యం అన్నారు. ఈ కార్యక్రమం లో విద్యార్థులు, తల్లిదండ్రులు అధ్యాపకులు తదితరులు పాల్గొన్నారు.

## గురు పౌర్ణమి సందర్భంగా పాకలపాటి గురుదేవులు ఊరేగింపు

**గొలుగొండ జులై 10, ప్రభాతవార్త**



శ్రీశ్రీ శ్రీ పాకలపాటి గురుదేవుల ఆశ్రమం అప్పన్నపాలెం లో. గురు పౌర్ణమి సందర్భంగా గురువారం పాకలపాటి గురుదేవులు కు ప్రత్యేక పూజలు నిర్వహించారు. శీ న న్నరెడ్డి కొండలరావు ఆధ్వర్యంలో ప్రత్యేక పూజలు ఊరేగింపు కార్యక్రమాలు చేపట్టారు. అనంతరం అక్కడే అన్న సమారాధన ఏర్పాటు చేసి భక్తులకు ప్రసాదాలు అందించారు. మధ్యాహ్నం మూడు గంటల నుండి అప్పన్నపాలెం, సుద్దలపాలెం అడ్ల లోవ, కంటవరం,,ఎర్రవరం చీడిగుమ్మలలో, శ్రీ దామరాజు వెంకట రామ యోగేశ్వర స్వామి వారికి ఊరేగింపు నిర్వహించి భక్తులకు దర్శన భాగ్యం కల్పించారు. ఈ కార్యక్రమంలో అప్పన్నపాలెం గ్రామం తో పాటు పరిసర గ్రామాల ప్రజలు పాల్గొన్నారు.

## పాఠశాలల ప్రాంగణంలో ఆకట్టుకున్న ఫోటో ఫ్రేమ్

**నక్కపల్లి, ప్రభాతవార్త**



శాశ్వతం ప్రతిష్టాత్మంగా విద్యాసంస్థల్లో నిర్వహించిన మెగా పేరెంట్స్ డే సందర్భంగా పాఠశాల ఆవరణలో ఏర్పాటుచేసిన ఫోటో ఫ్రేమ్ తల్లిదండ్రులను, ఉపాధ్యాయులను, అధికారులను విశేషంగా ఆకట్టుకుంది. ఈ మేరకు ఎండిఓ దెందుకూరు సీతారామరాజు, తాసిల్దార్ నరసింహ మూర్తి ,ఉప తాసిల్దార్ నారాయణరావు లు ఫోటో ఫ్రేమ్ వద్ద ఫోటోలు దిగారు.

## ఎస్ఎస్ఎఫ్ ఆధ్వర్యంలో రాష్ట్రవ్యాప్తంగా 350 కేంద్రాలు ప్రారంభోత్సవం

**ఎలమంచిలి ,జులై 10, ప్రభాతవార్త**



తిరుమల తిరుపతి ఆర్థిక సహకారంతో,సమరసత సేవ ఫౌండేషన్ ఆధ్వర్యంలో నిర్మాణం చేసిన దేవాలయాల్లో బాల వికాస్ కేంద్రాలు గురు పౌర్ణమి సందర్భంగా రాష్ట్రవ్యాప్తంగా 350 కేంద్రాలు ప్రారంభించడం జరిగింది అని ఉత్తరాంధ్ర జోనల్ ధర్మ ప్రచారక్ ఆడారి గంగాధర్అన్నారు. ఈ సందర్భంగా ఎలమంచిలి పట్టణంలో అయోధ్యపురి కాలనీలో నిర్మాణం చేసిన రామాలయంలో బాల వికాస్ కేంద్రాన్ని గురువారం నాడు ప్రారంభించారు. ఈ సందర్భంగా గంగాధర్ మాట్లాడుతూ బాల వికాస్ కేంద్రాలు నడపడం ద్వారా బాలల్లో మంచి సంస్కారం అలవడి చదువుల్లో నైపుణ్యత సాధిస్తారని, ప్రతిరోజు రెండు గంటలపాటు సాయంత్రం సమయంలో ఈ కేంద్రాలు నడుపుతూ గంటపాటు హోమ్ వర్కులు చేయించి, గంటపాటు నీతి పద్యాలు అభినయ గేయాలు, శనివారం భజన, ఆదివారం పగలు ఆటలాడించడం జరుగుతుందని, ఈ కేంద్రాల ద్వారా విద్యార్థుల్లో చిన్ననాటి నుండి మంచి పరివర్తన వస్తుందని అన్నారు. ఈ బాల వికాస్ కేంద్రంలో విద్యార్థులకు ఎస్ఎస్ఎఫ్ ద్వారా ఆటల సామాగ్రి అందజేయగా, వెంకటేశ్వర ఫైనాన్స్ అధినేత కర్రీ ధన రెడ్డి విద్యార్థులకు బ్యాగులు ఉచితంగా అందజేశారు. ఈ కార్యక్రమంలో మండల సహ కన్వీనర్ శివకోటి సతీష్, ఆలయ కమిటీ గార సత్తిబాబు, లక్ష్మి, సంతోష్, అర్చకులు కనకరాజు, జిల్లా ధర్మ ప్రచాక్ మైలపల్లి శ్రీను, తల్లిదండ్రులు, విద్యార్థులు పాల్గొన్నారు.

## అక్రమంగా తరలిస్తున్న 15 టన్నుల పిడిఎస్ రైస్‌ను వాహనం పట్టివేత

**ఎలమంచిలి,జూలై 10, ప్రభాతవార్త**



మండలంలోని చెరువు పల్లి గ్రామ శివారు ఎటువంటి అనుమతులు లేకుండా అక్రమంగా పిడిఎస్ బియ్యాన్ని తరలిస్తున్న వాహనాన్ని రూరల్ ఎస్సై ఉపేంద్ర అదుపులోకి తీసుకున్నారు. రూరల్ ఎస్సై ఉపేంద్ర తెలిపిన వివరాలు ప్రకారం గురువారం ఉదయం 7 గంటల సమయంలో అనుమానంతో ఒక వాహనాన్ని ఆపి తనిఖీ చేయగా ఆ వాహనంలో పిడిఎస్ బియ్యం గమనించి వాహనాన్ని అదుపులోకి తీసుకున్నామని, దీనిపై పూర్తి విచారణ చేయగా రైస్ మిల్ ఓనర్ బాలం కొండబాబు చందనాడ గ్రామం నక్కపల్లి మండలం వ్యాన్ డ్రైవర్ సదరక్ ఇద్దరు వ్యక్తులను అదుపులోకి తీసుకున్నట్లు రూరల్ ఎస్సై తెలిపారు. ఈ బియ్యం విలువ సుమారు 3 లక్షల రూపాయలు ఉంటుందని ఇద్దరు వ్యక్తులను విచారణ చేయగా పిడిఎస్ బియ్యం మొత్తం కాకినాడ పోర్టు ఏరియాకు తరలిస్తున్నట్లు తెలిపారు. ఇద్దరు వ్యక్తులను పిడిఎస్ బియ్యం కలిగి ఉన్న వాహనాన్ని అదుపులోకి తీసుకున్నట్లు తెలిపారు.

## త్రుటిలో తప్పిన ప్రమాదం

**నక్కపల్లి, ప్రభాతవార్త**

నక్కపల్లి పోలీస్ స్టేషన్ సమీపంలో కారు అదుపుతప్పి ముందెలుతున్న లారీని ఢీ కొట్టి పక్కన ఉన్న డివైడర్ పైకి వెళ్లిపోవడంతో ప్రమాదం తప్పింది. వైజాగ్ నుంచి కాకినాడ వైపు వెళుతున్న ఈ కారు ప్రమాదం నుంచి బయట పడింది. క్షేమంగా బయటపడ్డారు. ప్రమాదం జరిగిన సమయంలో పోతిరెడ్డి శ్రీనివాసరావు, సీఐ కే. కుమార్ స్వామి అప్రమత్తమై ట్రాఫిక్ సమస్య లేకుండా చేశారు.

## విద్యార్థుల మధ్య మంత్రి "అనిత" కుమారుడు నిఖిల్ పుట్టినరోజు వేడుకలు..

**నక్కపల్లి, ప్రభాతవార్త**

రాష్ట్ర హోం మంత్రి వంగలపూడి అనిత కుమారుడు నిఖిల్ పుట్టినరోజు వేడుకలను నక్కపల్లి జూనియర్ కళాశాల ఆవరణలో విద్యార్థుల మధ్య గురువారం నిర్వహించారు. ఈ సందర్భంగా పాయకరావుపేట టిడిపి నియోజకవర్గ కన్వీనర్ కొప్పిశెట్టి వెంకటేష్, అధ్యాపకురాలు హేమలతల ఆధ్వర్యంలో విద్యార్థుల కేక్ కట్ చేసి శుభాకాంక్షలు తెలిపారు. పుట్టినరోజు సందర్భంగా కళాశాలకు కంప్యూటర్స్ ను అదేవిధంగా కాలేజీ గ్రౌండ్ ప్లాట్ఫారం చేసేందుకు తన సొంత నిధులు కేటాయిస్తానని నిఖిల్ ప్రకటించారు.

## వైభవంగా గురు పౌర్ణమి ఉత్సవాలు

**రాంబిల్లి ప్రభాతవార్త**

రాంబిల్లి మండలంలో పలు గ్రామాల్లో గురువారం గురు పౌర్ణమి ఉత్సవాలు వైభవంగా జరిగాయి పురోహితులు బృందాల శాస్త్రోక్త మంత్రాల మధ్య సాయిబాబాకు ప్రత్యేక అభిషేకాలు నిర్వహించారు మండలంలో అప్పన్నపాలెం, ధార భోగాపురం, వెంకయ్య పాలెం, పెద్దకలవలపల్లి, రాంబిల్లి, దిమిలి, గ్రామాల ఆలయాల్లో భక్తులు భక్తిశ్రద్ధలతో బాబాను దర్శించుకుని పూజలు చేశారు, ఉత్సవాల సందర్భంగా ఆలయాల వద్ద భారీ అన్న సమారాధనలు నిర్వహించారు,ఆలయాల్లో పూలమాలలు విద్యుత్ అలంకరణలతో సుందరంగా అలంకరించారు. పలు సాంస్కృతిక ఆధ్యాత్మిక ప్రదర్శనలు జరిపారు.

## భూ వివాదంలో ముగ్గురుకి గాయాలు

**అనంతగిరి, ప్రభాతవార్త**

అనంతగిరి మండలంలోని భీంపోలు పంచాయతీ సరియాపల్లి రెవెన్యూ పరిధిలో గల సర్వేనెంబర్ 69లో ఎకరా పల్లం భూమి విషయంపై 2 వర్గాల మధ్య జరుగుతున్న వివాదం గొడవలకు దారితీసింది. గుమ్మడి గంగులు మామిడి.సుకరయ్య గత 50 సంవత్సరాల క్రితం ఉమ్మడిగా భూమిని కొనుగోలు చేసుకుని రిజిస్ట్రేషన్ చేసుకొన్నారు.. అయితే మామిడి సుకరయ్య కుమారుడు మామిడి.అప్పలకొండ తన రాజకీయ పలుకుబడి అడ్డం పెట్టుకొని 2022లోని మామిడి సుకరయ్య కుమారుడైన మామిడి. అప్పలకొండ తనతల్లి అయిన మామిడి రాధమ్మ పేరు మీద ఆన్లైన్ రికార్డులు నమోదు చేయించుకు న్నాడు. ఈ విషయాన్ని తెలుసుకున్న గుమ్మడి. గంగుల కుమారులు గుమ్మడి.లక్ష్మణరావు గుమ్మడి. రామకృష్ణ గుమ్మడి.రాములు పలుమార్లు మా వాటా భూమి మాకు కావాలని అడిగియున్నారు. అయినా సరే మీకు నేను వాటా ఇవ్వను అప్పటినుండి బెదిరింపులకి పాల్పడుతున్నాడు. దీనిపై కోర్టులో కేసు కూడా ఆశ్రాయించారు.. ఇదిలా ఉండగా ఎకరా భూమిలో సగభాగం మామిడి.అప్పలకొండ వ్యవ సాయం చేయుచుండగా మిగిలిన అరఎకరా భూమి వ్యవసాయంలో భాగంగా దుక్కు వేయుటకు గుమ్మ డి లక్ష్మణరావు గుమ్మడి. రామకృష్ణలు గురువారం భూమి వద్దకు వెళ్లగా మామిడి.అప్పలకొండ తామరపల్లి.అప్పారావు సిరగం.అశోక్ కలిసి మూకుమ్మడిగా దాడికి పాల్పడ్డారు. ఈ గొడవల్లో గుమ్మడి లక్ష్మణరావు ఎడమ చేయి విరిగిపోయింది.

# సింహాద్రినాథుని దర్శించుకున్న కలెక్టర్ దంపతులు

సింహాచలం, జూలై 10, ప్రభాతవార్త

గురువారం స్వామివారిని విశాఖపట్నం జిల్లా కలెక్టర్ హరేంధీర ప్రసాద్ దంపతులు దర్శించుకున్నారు. వీరికి ఆలయ కార్యనిర్వహణాధికారి అధికారి వేంద్ర త్రినాధరావు ప్రధాన అర్చకులు శ్రీనివాసచార్యులు వేద పండితులు నాదస్వర వేద మంత్రాలతో స్వాగతం పలికి ముందుగా స్వామివారి కప్పస్తంభం ఆలింగనం బేడా మండపం ప్రదక్షణ స్వామివారి దర్శనం అనంతరము అమ్మవారి వద్ద ప్రత్యేక పూజ తదుపరి నాదస్వర వేదమంత్రాలతో వేద ఆశీర్వచనము ఇచ్చి స్వామివారి శేష వస్త్రంతో సత్కరించి ఆలయ కార్య నిర్వహణ అధికారి వేంద్ర త్రినాధరావు స్వామివారి పటము ప్రసాదాలను బహుకరించారు.



# ఘనంగా గురుపౌర్ణమి వేడుకలు

## ప్రముఖులతో పోటెత్తిన ఈస్ట్ సాయిబాబా ఆలయం -భక్తులకు ఎటువంటి ఇబ్బందులు లేకుండా చర్యలు తీసుకున్న ఆలయ సిబ్బంది







8లో

# అరుణాచల గిరిని మించిన అప్పన్న గిరిప్రదక్షిణ..



10 లక్షలకు చేరువలో భక్తులు.. ఏర్పాట్లలో సక్సెస్ అయిన అన్ని విభాగాల అధికారులు.. భక్తులకు అసౌకర్యం కలగకుండా దగ్గరుండి పరిశీలించిన సిపి శంఖబ్రత బాగ్చీ.. విశాఖ సింహాచలం.. సింహాద్రి అప్పన్న స్వామికి నాలుగో విడత చందన సమర్పణ... భక్తులతో కిక్కిరిసిపోయిన సింహగిరి..



8లో

# విద్యలో తల్లిదండ్రులు పాత్ర కీలకం



## మెగా పేరెంట్స్ మీటింగ్‌లో పాల్గొన్న స్పీకర్ అయ్యన్నపాత్రుడు

గొలుగొండ, జూలై 10, ప్రభాతవార్త

విద్యలో తల్లిదండ్రులు పాత్ర చాలా కీలకమని, వారి అవగాహన కోసమే మెగా పేరేంట్స్ డే నిర్వహిస్తున్నట్లు స్పీకర్ చింతకాయల అయ్యన్నపాత్రుడు అన్నారు. గొలుగొండ మండలంలోని ఏఎల్ పురం జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో బుధవారం నిర్వహించిన మెగా పేరెంట్స్ మీటింగ్ కార్యక్రమంలో స్పీకర్ అయ్యన్నపాత్రుడు ముఖ్య అతిథిగా పాల్గొన్నారు. ఈ సందర్భంగా పాఠశాల ఉపాధ్యాయులు, పేరెంట్స్ కమిటీ సభ్యులు స్పీకర్‌ని హార్ధికంగా ఆహ్వానించి సన్మానించారు. కార్యక్రమంలో ఆయన మాట్లాడుతూ రాష్ట్రవ్యాప్తంగా జరుగుతున్న మెగా పేరెంట్స్ మీటింగ్ కార్యక్రమం ప్రధానంగా తల్లిదండ్రులకు విద్యపై అవగాహన పెంపొందించేందుకు నిర్వహిస్తున్నదని పేర్కొన్నారు. పిల్లల చదువు పట్ల 8వ పేజీలో

విద్యార్థుల భవిష్యత్ దృష్ట్యా

# పటిష్టమైన బాటలో ప్రభుత్వ చర్యలు

## విద్యార్థులతో కలిసి భోజనం చేసిన ఎంపీ శ్రీభరత్





8లో

# పనిమనిషికి పాదాభివందనం చేసిన హోం మంత్రి తనయుడు



8లో

విద్యను మించిన ఆస్తి లేదు..

# కూటమి ప్రభుత్వం విద్యకు పెద్దపీట వేశారు..!

## మంత్రి నారా లోకేష్ ఆలోచన అద్భుతం : హోం మంత్రి వంగలపూడి అనిత



8లో

# విద్యా వ్యవస్థలో విప్లవాత్మకమైన మార్పులు



విశాఖపట్నం ప్రతినిధి, జూలై 10, ప్రభాతవార్త

కూటమి ప్రభుత్వం అధికారంలోకి వచ్చాక విద్యా వ్యవస్థలో విప్లవాత్మకమైన మార్పులు తీసుకువచ్చారని వీఎంఆర్డీయే చైర్మన్ ఎంవీ ప్రణవ్ గోపాల్ అన్నారు. విశాఖపట్నంలో ప్రఖ్యాతి గాంచిన కెడిపిఎం హైస్కూల్లో తల్లి దండ్రుల, ఉపాధ్యాయుల ఆత్మీయ సమావేశం జరిగింది. ఈ ఆత్మీయ సమావేశంలో ముఖ్య అతిథిగా పాల్గొన్న ఆయన మాట్లాడుతూ విద్యా వ్యవస్థలోనే ఇదొక విప్లవాత్మకమైన మార్పు అని తల్లిదండ్రులు, ఉపాధ్యాయులు సమావేశం అనేది ఎక్కువగా ప్రైవేట్ స్కూల్లో చూస్తూ ఉంటాం అన్నారు. అలాంటిది కూటమి ప్రభుత్వం అధికారంలోకి వచ్చాక మంత్రి నారా లోకేష్ 8వ పేజీలో

# బాబాకు ప్రత్యేక పూజలు నిర్వహించిన స్పీకర్ సతీమణి పద్మావతి



8లో

విద్యాభివృద్ధికి ఉపాధ్యాయులు,

# తల్లిదండ్రులు సమన్వయం అవసరం

## ఎమ్మెల్యే విష్ణుకుమార్ రాజు



8లో

## బాబాకు ప్రత్యేక పూజలు నిర్వహించిన ..

నర్సీపట్నం, జూలై 10, ప్రభాతవార్త

నర్సీపట్నం షిరిడి సాయి ఆలయంలో గురుపౌర్ణమి మహోత్సవ పర్వదినాన్ని పురస్కరించుకొని గురువారం స్పీకర్ చింతకాయల అయ్యన్న పాత్రుడు సతీమణి కౌన్సిలర్ చింతకాయల పద్మావతి సందర్శించారు. స్వామివారికి విశేష పూజలు నిర్వహించిన వీరిని ఆలయ కమిటీ వేద పండితులు వేదమంత్రాలతో స్వాగతం పలికారు. ఈ సందర్భంగా స్పీకర్ అయ్యన్నపాత్రుడు సతీమణి పద్మావతి రాష్ట్ర ప్రజలకు గురుపౌర్ణమి శుభాకాంక్షలు తెలిపారు. స్వామివారి తీర్థ ప్రసాదములు భక్తులు, ప్రజలు స్వీకరించాలని కోరారు. అనంతరం పద్మావతి ని ఆలయ కమిటీ సత్కరించారు. ఆలయ కమిటీ ప్రెసిడెంట్ పెద్దిరెడ్ల చింటూ మాట్లాడుతూ గురు పౌర్ణమి ఘనంగా నిర్వహిస్తున్నట్లు తెలియజేశారు. వేకుజామున కాగడ హారతి, అనంతరం ఉదయం 6:30 నిమిషాలకు నిత్యపూజ, నిత్య హెూమం, అభిషేకాలు నిర్వహించినట్లు తెలిపారు. మధ్యాహ్నం 12:00 గంటలకు హారతితో పాటుగా అన్నసమారాధన కార్యక్రమం నిర్వహించినట్లు చెప్పారు. ఈ కార్యక్రమంలో ప్రెసిడెంట్ పెద్దిరెడ్ల చింతల పాత్రుడు (చింటూ), వైస్ ప్రెసిడెంట్ బొంతు రమేష్, సెక్రటరీ వేగిసాని రాజు, కోశాధికారి ఈశ్వర రావు, కమిటీ సభ్యులు పాల్గొన్నారు.

## అరుణాచల గిరిని మించిన..

సింహాచలం, జూలై 10, ప్రభాతవార్త

ఆషాడం పౌర్ణమి రోజు స్వామి వారికి నాలుగో విడత చందనం తెల్లవారుజామున సమర్పించారు. వైశాఖ మాసం తృతీయ చందనోత్సవం రోజు తొలి విడత చందన సమర్పణ, వైశాఖమాసం పౌర్ణమి రెండో విడత జ్యేష్ట పౌర్ణమి మూడో విడత ఆషాడపౌర్ణమి నాలుగో విడత మూడు మడుగుల చందనాన్ని సమర్పించారు. గిరిప్రదక్షిణ చేసిన భక్తులు స్వామివారి దర్శనానికి సింహగిరి చేరడంతో సింహగిరి భక్తులతో కిటకిటలాడింది. సుమారుగా 70000 మంది భక్తులు స్వామివారిని దర్శించుకుంటారని అంచనా వేశారు. అప్పన్న గిరి ప్రదక్షిణ చేస్తే భూప్రదక్షిణ చేసినంత పుణ్యం... చూడడానికి మన రెండు కళ్ళు సరిపోవు.అడుగులో అడుగేస్తూ.. హరి నామ స్మరణతో అప్పన్నని కొలుస్తూ... భక్తులకి అలసటంటే తెలియకుండా 32 కిలోమీటర్ల గిరిప్రదక్షిణ పూర్తి చేశారు. ఉభయ రాష్ట్ర భక్తులు పాల్గొనే అతి పెద్ద ఆలయ ప్రదిక్షణ సింహాద్రి అప్పన్న గిరి ప్రదక్షిణ. 32 కిలోమీటర్ల కొండ చుట్టూ 32 స్వామి వారి నరసింహ క్షేత్రాలను స్మరిస్తూ నరసింహ స్వామి వారి మూల మంత్ర 32 బీజ అక్షరాలను వల్లిస్తూ.... లక్షల అడుగులో అడుగులు వేస్తూ సంతోషం సరదాలతో మురిసి మెరిసి ఎగసి పడే భక్తుల కోలాహలంతో కలసి కదులుతూ ఒక రాత్రంతా ప్రకృతితో మమేకమై చీకటిలో చేసే ఆత్మ పరిశీలనా ప్రయాణం ఈ ఆధ్యాత్మిక గిరి ప్రదిక్షణం. ఈ వేడుకకు సింహాచలం దేవస్థానం ఈఓ త్రినాథ్ రావు స్వీయ నేతృత్వంలో.. ఈ సంవత్సరం అధిక సంఖ్యలో భక్తులు సుమారుగా 12 లక్షల మంది భక్తులు పాల్గొన్నారు.

## పనిమనిషికి పాదాభివందనం చేసిన..

నక్కపల్లి, జూలై 10, ప్రభాతవార్త

ఎదిగిన కొద్దీ ఒదిగి ఉండడం విద్యావంతుల లక్షణం. ఈ లక్షణాలు కలిగి ఉన్న యువత ఈ రోజుల్లో చాలా అరుదు అనే చెప్పాలి. రాజకీయ నాయకుల వారసుల నుంచి ఈ లక్షణాలు కలిగి ఉన్న వారు మరీ అరుదు. హెూం మంత్రి వంగలపూడి అనిత తనయుడు నిఖిల్ ఒక అసాధారణ ఘట్టాన్ని ఆవిష్కరించి హెూం మంత్రితో పాటు అందరినీ విస్మయానికి గురి చేసారు. వివరాల్లోకి వెళితే తన పుట్టినరోజు సందర్భంగా తల్లి అనిత ఆశీర్వాదం తీసుకోవడానికి ముందు తన ఇంట్లో పని చేస్తున్న పని మనిషి వద్దకు తీసుకెళ్లి ఆమె కాళ్ళకు నమస్కరించి ఆశీర్వాదం తీసుకోవడం విశేషం. హఠాత్తుగా జరిగిన ఈ పరిణామానికి ఆ పనిమనిషి ఒక్కసారిగా ఆశ్చర్యానికి గురైంది. షాక్ నుంచి తేరుకోని ఆమెను దగ్గరకు తీసుకుని మీలాంటి తల్లి ఆశీర్వాదం కావాలి అని చెప్పడం సంస్కారానికి నిదర్శనంగా చెప్పవచ్చు. అనంతరం తల్లి అనితకు పాదాభివందనం చేసి ఆశీర్వాదం తీసుకున్నారు. ఆ సన్నివేశం చూసిన ప్రతి ఒక్కరు ఆశ్చర్యానికి గురయ్యారు. డబ్బు, అధికారం ఉన్నప్పటికీ ఆ భేషజాలు లేకుండా ఒదిగి ఉండే నిఖిల్‌లో ఈ గుణం చూసి తెలుగు దేశం పార్టీ శ్రేణులు సంతోషం వ్యక్తం చేశారు. మంత్రి కుమారుడు నిఖిల్ పుట్టినరోజు వేడుకలను మంత్రి క్యాంప్ కార్యాలయం వద్ద అభిమానులు పార్టీ శ్రేణులు ఘనంగా నిర్వహించారు. ఈ పుట్టినరోజు వేడుకల్లో పాయకరావుపేట నియోజకవర్గం టిడిపి కన్వీనర్ కొప్పిశెట్టి వెంకటేష్‌తోపాటు జిల్లా ప్రధాన కార్యదర్శి లాలం కాసినాయుడు, అమలకంటి అబద్ధం, గుర్రం రామకృష్ణ, గోసల శ్రీకాంత్, ఇందుకూరు సుధా రాజు, రవిరాజు ఉన్నారు.

## విద్యను మించిన ఆస్తి లేదు..

నక్కపల్లి, జూలై 10, ప్రభాతవార్త



ప్రతి మనిషి జీవితంలో ఉన్నత శిఖరాలు చేరుకోవాలని ఆలోచన ఉంటాది కనుక ఆ ఆలోచన కనుగొనంగా చేరుకోవాలంటే చదువు చాలా అవసరమని, ఆ చదువులు తల్లిని గౌరవించినప్పుడు అనుకునేది సాధించ గలమని అందుకు అనుగుణంగా కూటమి ప్రభుత్వం పెద్దపేట వేసిందని రాష్ట్ర హెూం మంత్రి వంగలపూడి అనిత అన్నారు. గురు వారం జరిగిన మెగా పేరెంట్స్ డే సందర్భంగా నక్కపల్లి ప్రభుత్వ జూనియర్, డిగ్రీ కాలేజీలో ఆత్మీయ సమా వేశంలో పాల్గొన్నారు. ఈ సందర్భంగా కళాశాలకు వచ్చిన హెూం మంత్రి వంగలపూడి అనితలకు అధ్యాప కులు ఘనంగా స్వాగతం పలికారు. ఈ కార్యక్రమంలో విద్యార్థులు, తల్లిదండ్రులు, అధ్యాపకులు పెద్దఎత్తున హాజరయ్యారు. పరీక్షల్లో ఉత్తమ ప్రతిభ కనబరిచిన విద్యార్థులను మంత్రి స్వయంగా సన్మానించారు. అనంతరం తల్లిదండ్రులు, విద్యార్థులతో కలిసి సహపంక్తి భోజనం చేశారు. ఈ సభలో మంత్రి అనిత మాట్లా డుతూ నేటి విద్యా విధానంలో అనేకమైన సంస్కరణలు తీసుకొచ్చారంటే దానికి ప్రధాన కారణం కూటమి ప్రభుత్వమేనని ఆ బాటలో రాష్ట్ర విద్యా మంత్రి నారా లోకేష్ విశేషమైన కృషితో రాష్ట్రంలో ఎన్నడు చూడను ఫలితాలను చూడగలిగామని అన్నారు. కనిపించే దేవత అమ్మ అని, అమ్మను ప్రతీఒక్కరూ గౌరవిం చాలన్నారు. మా నాన్న ఇచ్చిన ఆస్తి చదువేనని, అదే చదువు రాజ కీయాల్లోకి పెట్టుబడి అయిందని సంతోషంతో చెప్పారు. ఆ విధంగా ఈనాడు పేద ప్రజలకు సేవ చేసుకునే భాగ్యం కలిగిందని అన్నారు. ప్రైవేటు పాఠశాలల నుండి పిల్లలు ఇప్పుడు ప్రభుత్వ పాఠశాలల్లో చేరుతున్నా రని, ఒకప్పుడు పేరెంట్-టీచర్స్ మీటింగ్స్ ప్రైవేటు పాఠశాలలకే పరిమితమయ్యేవని, ఇప్పుడు రాష్ట్రవ్యాప్తంగా అన్ని ప్రభుత్వ పాఠశాలల్లో, కళాశాలల్లో జరుగుతున్నాయని చెప్పారు. విద్యకు ఎన్డీయే ప్రభుత్వం అత్యంత ప్రాధాన్యత ఇస్తోందని, మధ్యాహ్న భోజన పథకంలో సన్న బియ్యం వాడుతున్నామన్నారు. గంజాయి మత్తులో పిల్లల జీవితాలు నాశనం అవుతున్నాయని,ఎన్డియే ప్రభుత్వం గంజాయిపై ఉక్కుపాదం మోపుతుందని, గం జాయి కేసుల్లో పట్టుబడిన వారికి సంక్షేమ పథకాలు రద్దు చేస్తున్నామని ఘాటుగా చెప్పారు. గంజాయి రహిత ఆంధ్రప్రదేశ్‌ను నిర్మిద్దాం అని పిలుపునిచ్చారు. పిల్లలు సామాజిక మాధ్యమాలను జాగ్రత్తగా వినియోగిం చాలని సూచించారు. తప్పుడు పోస్టులు పెడితే చట్టపరమైన చర్యలు తీసుకుంటున్నామన్నారు. ఆడ, మగ అన్న తేడా లేకుండా పిల్లలను సమానంగా చూడాలని, వారి నడవడికపై తల్లిదండ్రులు నిత్యం శ్రద్ధ వహిం చాలని హెూం మంత్రి అనిత తల్లిదండ్రులకు సూచించారు. రాష్ట్ర సివిల్ సప్లై కార్పొరేషన్ డైరెక్టర్ బోడపాటి శివదత్, ఎండిఓ దెందుకూరు సీతారామరాజు, తహశీల్దార్ ఆర్.నరసింహమూర్తి, డిఆర్‌డిఏ పిడి సచితాదేవి, ఎంఈఓ కే.నరేష్, డిగ్రీ, జూనియర్ కళాశాలల ప్రిన్సిపాల్, బాలుర ఉన్నత పాఠశాల ప్రధానోపాధ్యాయు రాలు, పాయకరావుపేట నియోజకవర్గం టిడిపి కన్వీనర్ కొప్పిశెట్టి వెంకటేష్, పార్టీ నాయకులు మండల పార్టీ అధ్యక్షులు గింజల లక్ష్మణరావు, జిల్లా పార్టీ ఉపాధ్యక్షులు కురందాసు నూకరాజు, అడ్డూరి లోవరాజు, అడ్డూరి పెద్ద, కొప్పిశెట్టి వీరబాబు, కొప్పిశెట్టి హేమలత, గోసల చిన్న తాతారావులతోపాటు పలువురు ఉన్నారు.

## విద్యలో తల్లిదండ్రుల పాత్ర కీలకం

7వ తరువాయి ..

తల్లిదండ్రులు అధిక శ్రద్ధ తీసుకోవాల్సిన అవసరం ఉందని సూచించారు. "తల్లికి వందనం" కార్యక్రమం ద్వారా రాష్ట్రవ్యాప్తంగా సుమారు 67 లక్షల మంది విద్యార్థులకు ప్రయోజనం కలిగిందని స్పీకర్ తెలిపారు. పాఠశాలలు ప్రారంభమయ్యే ముందు, స్కూల్‌కి వెళ్ళే విద్యార్థుల తల్లిదండ్రుల బ్యాంకు ఖాతాల్లో ఒక్కో విద్యార్థికి రూ.13,000 చొప్పున జమ చేశామని, దీనికోసం రాష్ట్ర ప్రభుత్వం రూ.8,700 కోట్లు ఖర్చు చేసినదని వివరించారు. అదనంగా రూ.2,000 పాఠశాల నిర్వహణ ఖర్చుల నిమిత్తం అందజేసినట్టు తెలిపారు. ప్రభుత్వ పాఠశాలలో చదువుతున్న విద్యార్థులందరికీ స్కూల్ బ్యాగులు, బెల్టులు, నోట్‌బుక్స్, పాఠ్య పుస్తకాలు, షూస్, సాక్స్, యూనిఫార్మ్ వంటి అవసరమైన వస్తువులు సమగ్రంగా అందించామని స్పీకర్ వివరించారు. పదవ తరగతిలో 500 మార్కులకుపైగా సాధించిన విద్యార్థులకు ప్రభుత్వం రూ.20,000ల చొప్పున ప్రోత్సాహకంగా అందించనున్నదని చెప్పారు. విద్యార్థులను టీవీలు, సెల్‌ఫోన్లకు దూరంగా ఉంచే బాధ్యత తల్లిదండ్రులదేనని స్పీకర్ స్పష్టం చేశారు. పిల్లలు చదువుకునే సమయంలో ఇంట్లో టీవీలు ఆపి వేయాలని, చదువు ఒక్కటే నిజమైన ఆస్తి అని, అది ఎప్పటికీ పోదని పేర్కొన్నారు. ప్రతి గ్రామంలో పాఠశాల కమిటీ, గ్రామ పెద్దలు, నాయకులు నెలకు ఒకసారి సమావేశమై పాఠశాల సమస్యలపై చర్చించవలసిన అవసరం ఉందని సూచించారు. వచ్చే విద్యా సంవత్సరానికి ఏ ఎల్ పురం జెడ్పీ హైస్కూల్‌ను జిల్లా స్థాయిలో మొదటి స్థానంలో నిలిపేలా కృషి చేయాలని ఆకాంక్షించారు. ఈ కార్యక్రమంలో పాఠశాల ప్రధానోపాధ్యాయులు గాలి కృష్ణ ప్రసాద్, స్కూల్ కమిటీ చైర్మన్ లగుడు రాజుల నాయుడు, సర్పంచ్ లోచుల సుజాత, టిడిపి మండల అధ్యక్షులు అడిగర్ల నాని బాబు, జనసేన పార్టీ ఇంచార్జ్ రాజన్న సూర్యచంద్ర, మాజీ జెడ్పీటీసీ చిటికెల తారక వేణుగోపాల్, లాయర్ చింతల సూర్య ప్రకాష్, తల్లిదండ్రులు, విద్యార్థులు పాల్గొన్నారు.

## విద్యా వ్యవస్థలో విప్లవాత్మకమైన మార్పులు

7వ తరువాయి ..

విద్యాశాఖ మంత్రిగా విద్యాశాఖలో పెను మార్పులు తీసుకురావడం జరిగిందని, ప్రైవేట్ స్కూల్స్‌కి ధీటుగా ఈరోజు ప్రభుత్వ పాఠశాలలో రూపురేఖలు మారాయన్నారు. విద్యా బోధనపై ఉపాధ్యాయులు, పేరెంట్స్ ను అడిగి తెలుసుకున్నారు విద్యార్థులతో సెల్ఫీలు దిగారు. ప్రతి విద్యార్థికి తల్లికి వందనం పడటంతో తల్లిదండ్రులు చాలా ఆనందంగా ఉన్నారని, ఇలాంటి మంచి పథకాన్ని అమలు చేస్తున్నందుకు ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడుకి ప్రత్యేక ధన్యవాదాలు తెలిపారు. అనంతరం విద్యార్థులతో కలిసి భోజనం చేశారు. హెడ్ మిస్ట్రెస్ సుమతి భాయి, జోన్ %-%1 మీడియా కోఆర్డినేటర్ బైరెడ్డి పోతన రెడ్డి తెలుగుదేశం పార్టీ యువ నాయకులు చిన్నిపిల్లి నరేంద్ర రెడ్డి,వాసు,ఈశ్వర రావు కూటమి నేతలు పాల్గొన్నారు.

# ఘనంగా గురుపౌర్ణమి వేడుకలు











విశాఖపట్నం, జూలై 10, ప్రభాతవార్త

గురు పౌర్ణమి సందర్భంగా గురువారం షిరిడి బాబా ఆలయాల్లో గురుపౌర్ణమి వేడుకలు ఘనంగా నిర్వహించారు. వేకువ జాము నుండి బాబాకి అభిషేకాలు ప్రత్యేక పూజలు నిర్వహించారు. ఆలయాలు శోభాయ మానంగా అలంకరించారు. ఈస్ట్ షిరిడి సాయిబాబా ఆలయంలో వేడుకల అంబరాన్ని తాకాయి. బాబా వారికి ఉదయం పలు రకాల పళ్ళ రసాలు, సుగంధ ద్రవ్యాలతో అభిషేకాలు నిర్వహించి స్వామివారికి హెూమం చేశారు. అనంతరం బాబావారు భక్తులకు దర్శనం ఇచ్చారు. ఆలయ అర్చకులు భక్తులకు తీర్థం అందజేశారు ఆలయ యాజమాన్యం ఏర్పాటుచేసిన ప్రసాదం భక్తులకు అందజేశారు. ప్రముఖులు తోపాటు రాజకీయ నాయకులు బాబావారిని దర్శించేందుకు ఆలయానికి వచ్చారు. సామాన్య భక్తులతో ఆలయం రద్దీగా మారింది. ఎక్కడ ఎవరికి ఇటువంటి ఇబ్బందులు లేకుండా ఆలయ వర్గాలు చర్యలు చేపట్టారు.

## పిల్లలు రాణించాలంటే తల్లిదండ్రులు పాత్ర కీలకం

### స్పీకర్ సతీమణి పద్మావతి

నర్సీపట్నం, జూలై 10, ప్రభాతవార్త




పిల్లలు విద్యలో రాణించాలంటే ఉపాధ్యాయులతో పాటు తల్లి దండ్రుల పాత్ర ఎంతో కీలకం అని స్పీకర్ చింతకాయల అయ్యన్నపాత్రుడు సతీమణి, మున్సిపల్ కౌన్సిలర్ పద్మావతి అన్నారు. నర్సీపట్నం మండలం శివపురంలోని మోడల్ ప్రైమరీ పాఠశాలలో గురువారం నిర్వహించిన మెగా పేరెంట్ టీచర్ మీటింగ్ (పిటిఎం) 2.0 కార్యక్రమంలో ఆమె ముఖ్య అతిథిగా పాల్గొ న్నారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ "తల్లికి వందనం" పథకాన్ని కూటమి ప్రభుత్వం నిష్పక్షపాతంగా అమలు చేస్తున్నదని తెలిపారు. ప్రతి విద్యార్థికి నాణ్య మైన బ్యాగులు, మూడు జతల యూనిఫార్ములు, అవసరమైన పాఠ్యపుస్తకాలు సమకూర్చిన విధానం విద్యకు పెట్టిన ప్రాధాన్యతకు నిదర్శనమని పేర్కొన్నారు. ఎంతమంది పిల్లలు ఉంటే అందరికీ ఈ వసతులు సమానం గా అందించిన విధానాన్ని ఆమె ప్రస్తావించారు. చదువులో పిల్లలు రాణించాలంటే ఉపాధ్యాయులు మాత్రమే కాదు, తల్లిదండ్రుల పాత్ర కూడా ఎంతో కీలకమని ఆమె పేర్కొన్నారు. పిల్లల చదువుపై తల్లిదండ్రులు ప్రత్యేక దృష్టి పెట్టాలని, వారికి మరింత ఉత్సాహాన్నిచ్చేలా ప్రోత్సహించాలన్నారు. ఈ కార్యక్రమంలో పెద్ద సంఖ్యలో తల్లిదండ్రులు, ఉపాధ్యాయులు, విద్యార్థులు పాల్గొన్నారు.

## విశాఖపట్నం రైల్వే స్టేషన్‌లో క్యాప్సూల్ హెూటల్

### జోన్‌లో మొదటిది -ప్రయాణీకులకు సౌకర్యవంతమైన బస -నాన్-ఫేర్ రెవెన్యూ కింద ప్రాజెక్ట్

విశాఖపట్నం, జూలై 10, ప్రభాతవార్త



విశాఖపట్నం రైల్వే స్టేషన్‌లో నాన్-ఫేర్ రెవెన్యూ కింద స్లీపింగ్ పాడ్ సౌకర్యాన్ని (క్యాప్సూల్ హెూటల్) ఏర్పాటు చేస్తున్నట్లు డిఆర్‌ఎం తెలిపారు. గురువారం డిఆర్‌ఎఫ్ కార్యాలయంలో జరిగిన విలేకరుల సమావేశం జరిగింది. డివిజనల్ రైల్వే మేనేజర్ శ్రీ లలిత్ బోహ్రా మాట్లాడుతూ, వైద్య చికిత్స, పర్యాటకం, విద్య, పారిశ్రామిక ఉపాధి కోసం వచ్చే వారి వంటి విభిన్న శ్రేణి ప్రయాణీకులకు వసతి సౌకర్యాలకు స్థిరమైన డిమాండ్ ఉందని, చాలా సార్లు, ఉన్న వసతి సౌకర్యాలు అధికంగా ఉంటాయి. అందువల్ల, ఈ డిమాండ్‌ను పరిష్కరించడానికి విశాఖపట్నం సందర్శకులకు సౌకర్యవంతమైన బస ప్రయాణ అనుభవాన్ని నిర్ధారించడానికి, వాల్టెయిర్ డివిజన్ అనేక మెట్రోపాలిటన్ నగరాల్లో అమలు చేయబడిన నమూనాను అనుసరించి ఈ ప్రాజెక్ట్‌ను పైలట్ ప్రాతిపదికన ప్రారంభించిందని డిఆర్‌ఎం చెప్పారు. ఈ సౌకర్యం జోన్‌లో ఇదే మొదటిది, ఇది ప్రయాణీకులకు ఆధునిక బడ్జెట్-స్నేహపూర్వక వసతి సౌకర్యం. మహాలక్ష్మి ఏజెన్సీ ఈ ప్రాజెక్టును 5 సంవత్సరాల పాటు ఇ-వేలంలో పొందింది. ఈ సౌకర్యం ప్లాట్ ఫామ్ నంబర్ 1, గేట్ నంబర్ 3, విశాఖపట్నం రైల్వే స్టేషన్ 1వ అంతస్తులో ప్రయాణీకులకు అందుబాటులో ఉంది.

## గిరి ప్రదక్షణ విజయవంతం చేయడంలో భాగస్వాములైన వారికి ధన్యవాదాలు : ఈవో వేంద్ర త్రినాధరావు

సింహాచలం, జూలై 10, ప్రభాతవార్త



భక్తులే భగవంతునికి ప్రతినిధులు అలాంటి భక్తులకు స్వామివారి 32 కిలోమీటర్ల మేర గిరి ప్రదక్షణ రోజున ఎటువంటి అసౌకర్యాలు కలుగకుండా సౌకర్యవంతమైన గిరి ప్రదక్షిణ కు గాను ప్రాధాన్యత అంశముగా తీసుకోవడం జరిగింది. అందులో భాగంగాఎక్కడ ఏ విధమైన అవాంఛనీయ సంఘటనలు జరగకుండా ప్రతి విషయాన్నీ క్షుణ్ణంగా పరిశీలించి.ఏర్పాట్లను ఎప్పటికప్పుడు సమీక్షించిన కలెక్టర్ హరేంధిర ప్రసాద్, సిపి శంకబ్రత బాగ్చీ ,దేవాదాయ కమిషనర్ రామచంద్ర మోహన్. జివిఎంసి కమిషనర్ కేతన్ గార్గ్, జాయింట్ కలెక్టర్, అశోక్ డి ఎం, అండ్ హెచ్ ఓ జగదీశ్వర్ రావు ఏడీసీపీలు అజిత, మేరీ ప్రశాంతి,, జిల్లా రెవెన్యూ అధికారి బీహెచ్ భవానీ శంకర్, ఆర్డీవో సంగీత్ మాథుర్, వివిధ విభాగాల జిల్లాస్థాయి అధికారులు, గిరి ప్రదక్షణ విజయవంతం కావడంలో ఎంతగానో సహకరించినందుకు వారికి ఆలయ కార్యనిర్వహణాధికారి వేంద్ర త్రినాధరావు ధన్యవాదాలు తెలియజేసుకున్నారు. సహకరించిన మీడియా వారికి ముఖ్యముగా భక్తులు గిరి ప్రదక్షణ చేయుటకు అవసరమైన ప్రణాళికలు ముందుగా తయారు చేసుకొని అధికారుల అనుమతులు తీసుకొని జిల్లాలో వివిధ శాఖల అధికారులతో కలెక్టర్ అధ్యక్షతన జరిగిన సమన్వయ సమావేశంలో తెలిపిన అంశాలను పరిగణలోకి తీసుకుంటూ వివిధ శాఖలను సమన్వయంతో ఏర్పాట్లు చేసుకున్న ఇంజనీరింగ్ అధికారులు వైదిక మరియు సేర్వ్యులర్ సిబ్బంది వివిధ స్వచ్ఛంద సేవా సంస్థలు సేవా వాలంటరీలు సంపూర్ణ సహకారంతో ఒక టీంగా వర్క్ చేయడం ద్వారా ఈ గిరి ప్రదక్షిణ సుమారు 12 లక్షలకు పైగా భక్తులు విజయవంతంగా స్వామివారి గిరి ప్రదక్షణ చేయుటకు సహకరించిన పోలీస్ డిపార్ట్మెంట్ వారికి. వివిధ శాఖల అధికారులుకు ఆలయ సిబ్బంది డిప్యూటేషన్ సిబ్బందికి . సూచనలు సలహాలు ఇచ్చి సహకరించిన మీడియా మిత్రులకు పేరుపేరునా ఆలయ కార్యనిర్వహణాధికారి వేంద్ర త్రినాధరావు ధన్యవాదాలు తెలియజేశారు.

## విద్యార్థుల భవిష్యత్ దృష్ట్యా..

విశాఖపట్నం ప్రతినిధి, జూలై 10, ప్రభాతవార్త



విశాఖపట్నం జిల్లా వ్యాప్తంగా ప్రభుత్వ, ఎయిడెడ్, ప్రైవేట్ పాఠ శాలలు, జూనియర్ కళాశాలల్లో మెగా తల్లిదండ్రులు-ఉపాధ్యాయుల సమావేశాలు (పీటీఎం 2.0)అద్భుతంగా జరిగాయి. విద్యార్థులు, తల్లిదండ్రులు పెద్ద సంఖ్యలో పాల్గొని ఉత్సాహంగా స్పందించారు. ఈ నేపథ్యంలో భీమిలి, విశాఖ ఉత్తర, దక్షిణ నియోజకవర్గంలో విశాఖ పార్లమెంట్ సభ్యులు మతుకుమిల్లి శ్రీభరత్ ముఖ్యఅతిథిగా హాజరై మాట్లాడారు. భీమిలి నియోజకవర్గంలో ఎస్ ఎస్ కాలనీ జడ్పీహెచ్ఎస్ స్కూల్, విశాఖ దక్షిణ నియోజక వర్గంలోని డాబా గార్డెన్స్ వద్ద ఉన్న ఉమెన్స్ కాలేజీ, ఎన్‌జీజో కాలనీ జడ్పీహెచ్ఎస్ పాఠశాల, 42వ వార్డులోని కె.ఎం. హైస్కూల్‌లో నిర్వహించిన పీటీఎం సమావేశాల్లో పాల్గొన్నారు. ఈ సందర్భంగా ఎంపీ శ్రీభరత్ మాట్లాడుతూ "రాష్ట్రంలో విద్యావ్యవస్థను గాడిలో పెట్టేందుకు ఉపాధ్యాయుల బదిలీల వ్యవహారంలో రాజకీయ లాభనష్టాల ను పక్కన పెట్టి, పారదర్శకతతో వ్యవహరిస్తున్న విద్యాశాఖ మంత్రి చర్యలు శ్లాఘనీయమైనవని అన్నారు. ఈ దిశగా ప్రభుత్వ నడక మరింత మంచి ఫలితాలను తీసుకురావాలని ఆశిస్తున్నా," అన్నారు. తల్లిదండ్రులతో మాట్లాడుతూ "విద్యార్థులు మత్తు పదార్థాలకు బానిసలు కాకుండా ఉండేందుకు మనమంతా కలిసి పనిచేయా లని, స్కూళ్ల పరిసరాల్లో మత్తుపదార్థాల ప్రభావం కనిపించకుండా ఉండేలా ఉపాధ్యాయులు, తల్లిదండ్రులు అప్రమత్తంగా ఉండాలని, విద్యార్థులు మంచి పౌరులుగా ఎదగాలంటే కుటుంబం, పాఠశాల ఒకటిగా పనిచేయాలి," అని పిలుపునిచ్చారు. ప్రస్తుతం విద్యావ్యవస్థను మార్పు దిశగా నడిపేందుకు ప్రభు త్వం చేపడుతున్న కార్యక్రమాలకు సమాజం నుండి పూర్తి మద్దతు అవసరమని ఎంపీ శ్రీభరత్ వ్యాఖ్యా నించారు. ఇలాంటి సమావేశాలు పాఠశాలల స్థాయిలో తల్లిదండ్రుల భాగస్వామ్యాన్ని పెంచి, విద్యార్థుల మానసిక వికాసానికి దోహదపడతాయని అన్నారు. "ప్రభుత్వ విద్యను నమ్మి చదువుతున్న లక్షలాది పిల్లల కోసం మన బాధ్యత మరింత పెరుగుతుంది," అంటూ ఉపాధ్యాయులను, తల్లిదండ్రులను ఆయన చైతన్యపరిచారు.

## గీతంలో మెటల్ కాస్టింగ్ ప్రయోగశాల ప్రారంభం

విశాఖపట్నం ప్రతినిధి, జూలై 10, ప్రభాతవార్త



భారత ప్రభుత్వ గనుల మంత్రిత్వ శాఖ అల్యూమినియం రీసైకిలింగ్ ప్రాజెక్టులో భాగంగా గీతం డీమ్డ్ విశ్వవిద్యాలయం స్కూల్ ఆఫ్ టెక్నాలజి మెకానికల్ ఇంజనీరింగ్ విభా గంలో ఏర్పాటు చేసిన అధునాతన మెటల్ కాస్టింగ్ ప్రయోగశాలను గురువారం ఆటోమోటివ్ కాంపోనెం ట్ మ్యానుఫ్యాక్చర్స్ అసోసియేషన్స్ ఆఫ్ ఇండియ (ఎసిఎమ్ఎ) ప్రాంతీయ అధిపతి మరియు డ్కెరక్టర్ క్రిశ్ శరవణన్ ముఖ్యఅతిధిగా హజరై గీతం ప్రో.వైస్ ఛాన్సలర్ ప్రొఫెసర్ వై.గౌతమ్‌రావు సమక్షంలో ప్రారంభించారు. సాంకేతిక రంగం ఎదుగుతున్న దశలో విద్యార్థులు, పరిశోధకులు, కంపెనీలు ఈ టెక్నాలజి లో నూతన ఆవిష్కరణలకు దారితీయాలని సూచించారు. గీతం స్కూల్ ఆఫ్ టెక్నాలజి డ్కెరక్టర్ ప్రొఫెసర్ కె.నాగేంద్రప్రసాద్,కోర్ ఇంజనీరింగ్ విభాగం అసోసియేట్ డీన్, అల్యూమినియం రీసైకిలింగ్ ప్రాజెక్టు అధిపతి ప్రొఫెసర్ ఎ.కె.ప్రసాదరావు, గీతం ఆర్అండ్‌డి విభాగం సంయుక్త సంచాలకులు ప్రొఫెసర్ గణపతి, మెకానికల్ విభాగం అధిపతి డా.ఆర్.రాజేశ్వరరెడ్డి, సీనియర్ ప్రొఫెసర్‌లు ఎమ్.ఆర్.ఎస్. సత్యనారాయణ, బి.ఎస్.మూర్తి పాల్గొన్నారు. (ఎసిఎమ్ఎ) ప్రాంతీయ అధికారి క్రిశ్ శరవణన్ మాట్లాడుతూ ఆటోమోటివ్ రంగంలో ప్రపంచంలో భారత దేశం నాలుగవ స్థానంలో ఉందని, గడిచిన దశాబ్దిలో ఎగుమ తులు శాతం గణనీయంగా పెరిగిందన్నారు. ఆటోమోటివ్ రంగంలో నూతన సాంకేతిక పరిజ్ఞానం పెద్ద ఎత్తున ఉపయోగించడంతో యువతకు అవకాశాలు పెరుగుతున్నాయన్నారు. ముఖ్యంగా విద్యుత్తు వాహ నాలు, అటానమస్ వాహనాలు, బ్యాటరీ మేనేజ్‌మెంట్, కొలాబరేటివ్, రోబోట్స్, వెహికిల్ డ్కెనమిక్స్ ఇంజనీరింగ్ వంటి నైపుణ్యాలకు యువత సిద్ధం కావాలని సూచించారు. దేశంలోని 200కు పైగా సాంకేతిక విద్యా సంస్థలతో ఎసిఎమ్ఎ అనుబంధం కలిగి ఉందని ఇంజనీరింగ్ విద్యార్థులకు నూతన సాంకేతిక పరిజ్ఞానంపై ప్రత్యేక శిక్షణ కార్యక్రమాలు నిర్వహిస్తున్నామని వెల్లడించారు. గీతం విశ్వవిద్యాల యంతో త్వరలో అవగాహన ఒప్పందం కుదుర్చుకుంటామన్నారు. గీతం అల్యూమినియం రీసైకిలింగ్ ప్రాజెక్టు అధిపతి ప్రొఫెసర్ ఎ.కె.ప్రసాదరావు మాట్లాడుతూ అల్యూమినియం వాడకం ఆటో మొబైల్, వైమానిక రంగంలో ఎక్కువగా ఉంటుందని గీతంలో నిర్వహిస్తున్న ప్రాజెక్టుద్వారా అల్యూమినియం వ్యర్థాల నుంచి పారిశ్రామిక ఉత్పత్తులను తయారు చేయాలన్నది తమ లక్ష్యం అన్నారు. దేశంలో ఈ తరహా ప్రాజెక్టు ఇదే ప్రథమం అని దీనికి పలు పరిశ్రమల సహితం సహకారం అందిస్తున్నాయన్నారు. ఆటోమొబ్కెల్ రంగంలో విడిభాగాల తయారీ, పరిశోధనలకు గీతంలో ఏర్పాటు చేసిన అధునాతన మెటల్ కాస్టింగ్ ప్రయోగశాల ఉపయోగపడుతుందన్నారు.

## విద్యాభివృద్ధికి ఉపాధ్యాయులు..

విశాఖపట్నం ప్రతినిధి, జూలై 10, ప్రభాతవార్త

విద్యాభివృద్ధి విషయంలో ఉపాధ్యాయులు, తల్లిదండ్రులు మధ్య సమన్వయం అవసరం అని శాసన సభ్యులు, బీజేపీ ఫ్లోర్ లీడర్ పి.విష్ణుకుమార్ రాజు అన్నారు. ఉత్తర నియోజకవర్గం 50వ వార్డు మాధవధార జీవీఎంసీ హైస్కూల్‌లో జరిగిన మెగా పేరెంట్-టీచర్ మీటింగ్‌లో ఆయన ముఖ్య అతిథిగా పాల్గొన్నారు. ఈ సమావేశంలో విద్యార్థుల విద్యా ప్రగతి, స్కూల్ అభివృద్ధి, తల్లిదండ్రుల సహకారంపై చర్చ జరిగింది. ఈ కార్యక్రమంలో టీడీపీ, బీజేపీ, నాయకులు నజీర్, వార్డ్ అధ్యక్షులు సనపల వరప్రసాద్, పద్మజ, వెంకటరావు, రమణ, రాకేష్, బంగారురాజు, జయశ్రీ, స్కూల్ ప్రిన్సిపాల్ హేమలత పాల్గొన్నారు. వారు విద్యార్థుల శ్రేయస్సు కోసం స్కూల్‌లో అమలు చేయవలసిన కార్యక్రమాలు, సౌకర్యాలపై తమ అభిప్రాయాలను పంచుకున్నారు. పి.విష్ణుకుమార్‌రాజు మాట్లాడుతూ విద్యార్థుల భవిష్యత్తు రూపకల్పనలో తల్లిదండ్రులు, ఉపాధ్యాయుల సమన్వయం కీలకమని పేర్కొన్నారు. స్కూల్‌లో విద్యా నాణ్యత, మౌలిక సదుపాయాలను మెరుగుపరచడానికి తమవంతు సహకారం అందిస్తామని హామీ ఇచ్చారు. ఎమ్మెల్యే సొంతంగా స్కూల్లో అత్యధిక మార్కులు వచ్చిన విద్యార్థులకు రూ.1000 చొప్పున అలాగే స్కాలర్షిప్ పొందిన విద్యార్థులకు రూ.1000 చొప్పున అందజేయడం జరిగింది.

# కష్టమొస్తే పిలిస్తే పలికే దేవుడు.. సీపీ శంఖబ్రత బాగ్చి

## గిరి ప్రదక్షిణలో విశాఖ పోలీసుల సేవలు ప్రశంసనీయం -తూటిపాల గ్రామ వాసి అడిగట్ల గణేష్

(విశాఖ క్రైమ్-ప్రభాతవార్త)




కష్టం వస్తే దేవునికి మనం పిలిస్తే...పలుకుతాడో........లదో నాకు తెలియదు గానీ..నేను చెబుతున్న..ఈ నెంబర్‌కు మాత్రం... 24/7, పగలు గాని రాత్రి గాని ప్రజలకు ఏ కష్టమొచ్చిన ...ఏ ఇబ్బంది కలిగిన(7995095799) ఫోన్ చేస్తే వెంటనే ఫోన్ లిఫ్ట్ చేసి వారి కష్టాన్ని ..విని.. ఓదార్పుగా మాట్లాడి ..మీకు నేనున్నాను అనే భరోసాని ఇస్తారు.. విశాఖపట్నం నగర కమిషనర్ శంఖబ్రత బాగ్చి.. నాలాంటి పేద ప్రజలకు ఎంతోమందికి రక్షణగా.. నిలుస్తున్న విశాఖపట్నం సిటీ పోలీస్ శాఖకు వందనాలు అంటూ నర్సీపట్నం నియోజకవర్గానికి చెందిన తూటిపాల గ్రామానికి చెందిన, మాకవరపాలెం మండలం,అడిగట్ల గణేష్ పోలీస్ కమిషనర్ శంఖబ్రత సేవలు కీర్తించారు. అడిగట్ల గణేష్ విశాఖ పోలీసుల సేవలు కోసం ఏం చెప్పారంటే ప్రస్తుతం అడిగట్ల గణేష్ అనే నేను హైదరాబాద్‌లో మెకానిక్‌గా ఉద్యోగం చేస్తున్నాను.మా కుటుంబ సభ్యులు 2025 జూలై 9న సింహాచలం గిరి దర్శనానికి వెళ్లిన సందర్భంలో మా అమ్మ కన్నతల్లి అయినా, వయసు సుమారు 55 సంవత్సరాలు మార్గమధ్యంలో కనిపించకుండా పోయారు. ఈ విషయం తెలిసిన వెంటనే నేను మా కుటుంబ సభ్యులు తీవ్ర ఆందోళనకు గురయ్యాము. బాధతో ఉండగానే ఒక గ్రామస్తుడు ఇచ్చిన సమాచారం మేరకు విశాఖపట్నం నగర పోలీస్ కమిషనర్ గారికి ఫోన్ ఫోన్ చేస్తే తక్షణమే మీకు న్యాయం జరుగుతుందని చెప్పగా, నేను కమిషనర్‌కి ఫోన్ చేశాను. ఆయన స్పందన చూసి ఆశ్చర్యపోయాను. అంత బిజీగా ఉన్నా, ఆయన నా సమస్యను ఓర్పుగా విన్నారు, వెంటనే ట్రేస్ చేస్తామని హామీ ఇచ్చారు.కేవలం కొన్ని నిమిషాల్లోనే కంట్రోల్ రూమ్ సిబ్బంది,వారి టీమ్ స్పందించి, వివరాలను సేకరించి, అతి తక్కువ సమయంలో మా అమ్మను ట్రేస్ చేసి కుటుంబ సభ్యులకు కలిపారు. ఇది పోలీసులు ఎంత నిష్టగా, బాధ్యతగా పనిచేస్తున్నారనే దానికి జీవంత ఉదాహరణ. "దేవుడు ఎక్కడో లేదు%ౌ% పోలీస్ శాఖలో ఉన్నాడు. నాకు న్యాయం చేసిన వారు విశాఖ నగర పోలీస్ కమిషనర్ కి నా హృదయపూర్వక పాదాభివందనలు." మనస్ఫూర్తిగా తెలియజేసుకుంటున్నాను. ఈ సంఘటనను తన బంధువులతో, గ్రామస్తులతో పంచుకుంటూ, పోలీసులపై నమ్మకాన్ని ఆనందాన్ని పంచుకున్నానని ..మీకు నేను సంతోషంగా చెప్తున్నాన అని గణేష్ వీడియో ద్వారా వివరించారు..ఈ సందర్భంగా విశాఖపట్నం సిటీ పోలీస్ డిపార్ట్‌మెంట్ కి, కమిషనర్‌కి... మొత్తం పోలీస్ సిబ్బందికి ప్రజల తరపున ప్రత్యేక కృతజ్ఞతలు తెలియజేస్తున్నానన్నారు.

# సింహాచలం గిరి ప్రదక్షిణలో పోలీసుల సేవలు భేష్

## 200 మంది భక్తులను గుర్తించి సురక్షితంగా కుటుంబ సభ్యుల చెంతకు - మీడియా సమావేశంలో వివరాల వెల్లడించిన డిసిపి- 2 మేరీ ప్రశాంతి




(విశాఖ క్రైమ్ - ప్రభాతవార్త)

సింహాచలం గిరి ప్రదక్షణలో పోలీసులు విశిష్ట సేవలు అందించినట్టు డిసిపి- 2 మేరీ ప్రశాంతి తెలిపారు.. గురువారం రాత్రి పోలీస్ సమావేశ మందిరంలో ఏర్పాటుచేసిన మీడియా సమావేశంలో ఆమె గిరి ప్రదక్షణకు సంబంధించిన పోలీసు సేవలను వివరించారు.. సింహాచలం గిరి ప్రదక్షిణ కార్యక్రమానికి లక్షలాది భక్తులు హాజరయ్యారనీ తెలిపారు. ఈ కార్యక్రమంలో విశాఖపట్నం జిల్లాతో పాటుగా ఆంధ్రప్రదేశ్ రాష్ట్రంలోని ఇతర జిల్లాల నుండి, అలాగే ఒడిశా, తమిళనాడు, జార?ండ్, ఛత్తీస్‌గఢ్ వంటి ఇతర రాష్ట్రాల నుండి కూడా అనేక మంది భక్తులు పాల్గొన్నారన్నారు. మొత్తం 32 కిలోమీటర్ల పరిధిలో జరిగిన ఈ గిరిప్రదక్షిణ అత్యంత భక్తిశ్రద్ధలతో, శ్రద్ధా భక్తులతో జరిగిందన్నారు.భారీ భక్తజన సమూహం మధ్య, అనేక మంది భక్తులు తమ బంధువులు, స్నేహితులు నుండి తప్పిపోయారన్నారు.. ఈ నేపథ్యంలో విశాఖపట్నం పోలీస్ కమిషనర్ శంఖబ్రత బాగ్చి ప్రత్యేక శ్రద్ధ తీసుకున్నారనీ డీసీపీ తెలిపారు.. తప్పిపోయిన సుమారు 200 మంది భక్తులను నగర పోలీసులు గుర్తించి, తిరిగి సురక్షితముగా వారి వారి కుటుంబ సభ్యుల చెంతకు చేర్చడం జరిగిందన్నారు.కొండ దిగువనున్న కమాండ్ కంట్రోల్ కేంద్రం ఆధ్వర్యంలో, తప్పిపోయిన వారి ఆచూకీ గుర్తించేందుకు ప్రత్యేక ఏర్పాట్లు చేశారన్నారు భక్తులు వారి బంధువులు కనిపించకపోయినప్పుడు, వారు కమాండ్ కంట్రోల్ కేంద్రానికి వచ్చి ఫిర్యాదు చేసినట్లయితే, వారి వివరాలను నమోదు చేసి, అనౌన్స్మెంట్ల ద్వారా, సోషల్ మీడియా గ్రూపుల ద్వారా ప్రచారం చేశారన్నారు. కొన్ని ప్రాంతాల్లో మొబైల్ సిగ్నల్స్ పనిచేయకపోయినప్పటికీ, పోలీసు బృందాలు తక్షణ ప్రతిస్పందనతో తప్పిపోయినవారిని గుర్తించి తిరిగి వారి కుటుంబ సభ్యులకు అప్పగించారనీ డీసీపీ తెలిపారు..కమాండ్ కంట్రోల్ వద్ద ప్రత్యేక సిబ్బంది, స్పెషల్ బ్రాంచ్, లోకల్ పోలీస్ అధికారులు పనిచేశారు. భక్తుల అవసరాలను దృష్టిలో ఉంచుకుని, వివిధ భాషలలో నైపుణ్యం గల సిబ్బందిని అక్కడ నియమించారన్నారు.. చిన్న పిల్లలు, వృద్ధులు, వికలాంగులు వంటి వారు మిస్ అయిన సందర్భాల్లో వారి ఆర్ఎఫ్ఐటి ట్యాగ్ ఆధారంగా, మానవీయ దృక్పథంతో గుర్తించి, సురక్షితంగా వారి కుటుంబ సభ్యుల వద్దకు చేరవేశామన్నారు. ఈ సందర్భంగా పలువురు భక్తులు నగర పోలీసు కమీషనర్ డా.శంఖబ్రత బాగ్చి, ఆధ్వర్యంలో నగర పోలీసులు ఏర్పాటు చేసిన సేవలను, సౌకర్యాలను అభినందించారు. గిరి ప్రదక్షిణ సందర్భంగా పోలీస్ విభాగం చేసిన సేవలు, వినూత్న ఏర్పాటు భక్తుల ప్రశంసలు అందుకున్నామన్నారు. ఈ విధంగా కనీవిని ఎరుగని రీతిలో జన సంద్రంతో నిండిన గిరి ప్రదక్షిణను విశాఖ సిటీ పోలీసులు విజయవంతంగా నిర్వహించారన్నారు.

# గిరి' భక్తుల సేవలో ఆరిలోవ జర్నలిస్టులు

ఆరిలోవ, జూలై 10, ప్రభాతవార్త




సింహాచలం శ్రీ వరహా లక్ష్మీ నరసింహ స్వామి వారి గిరిప్రదక్షిణ సందర్భంగా బుధవారం గిరి ప్రదక్షిణ వచ్చిన భక్తులకు ఆరిలోవ ప్రెస్ క్లబ్ జర్నలిస్టుల ఆధ్వర్యంలో భారీ ఎత్తున అన్నదానం ఏర్పాటు చేసి భక్తుల ఆకలి తీర్చారు. ఈ అన్నదానం కార్యక్రమాన్ని స్థానిక కార్పొరేటర్ కెల్లా సునీత సత్యనారాయణ హాజరై ఆమె చేతుల మీదుగా ప్రారంభించారు. సాయంత్రం 6గంటలకు ప్రారంభిం చిన అన్నదానం రాత్రి 12 గంటల వరకు భక్తులకు భోజన ప్రసాద వితరణ చేశారు. సుమారు 5 వేల మందికి పైగా భక్తులు అన్నదానంలో పాల్గొని ప్రసాదం స్వీకరించారు. ఆరిలోవ ప్రెస్ క్లబ్ జర్నలిస్టుల సేవలకు భక్తులు సంతృప్తి వ్యక్తం చేశారు. ఆరిలోవ ప్రెస్ క్లబ్ జర్నలిస్టులు అందరూ కలిసి ఏర్పాటుచేసిన ఈ సేవా కార్యక్రమాన్ని అందరూ అభినందిస్తున్నారు. గిరి ప్రదక్షిణ రోజు భక్తుల కోసం ఏర్పాటుచేసిన ఈ అన్నదానం కార్యక్రమం నిర్వహించడం ఆనందంగా ఉందని కమిటీ సభ్యులందరూ సంతోషం వ్యక్తం చేశారు. అసోసియేషన్ సభ్యులతో పాటు స్థానిక నాయకులు, పెద్దలు పాల్గొని సహాయ సహకారాలు అందించారు.

# గిరి ప్రదక్షిణ కార్యక్రమంలో ప్రసాద వితరణ

## ఏపీ బీసీ సంక్షేమ సంఘం అధ్యక్షుడు డా.పెబ్బిలి రవికుమార్

విశాఖపట్నం, జూలై10, ప్రభాతవార్త



విశాఖ జిల్లా అఖిల గాండ్ల తెలికుల సంక్షేమ సంఘం ట్రస్టుబోర్డు చైర్మన్ ఏపీ బీసీ సంక్షేమ సంఘం అధ్యక్షుడు డా. పెబ్బిలి రవికుమార్ ఆధ్వర్యంలో ఆర్థిక సహాయంతో శ్రీ వరాహ లక్ష్మీ నరసింహస్వామి గిరి ప్రదక్షిణ సందర్భంగా ప్రసాద వితరణ కార్యక్రమాన్ని నిర్వహిం చారు. ఈసందర్భంగా 3వేల మంది భక్తులకు పులిహోర ప్రసాదం వంద కేజీల అన్న ప్రసాదం, 1000కిలోగ్రాముల ఉండలు, 10వేల మంచి నీటి బాటిల్స్ ను జిల్లా సంఘం కమిటీ సభ్యుల చేతుల మీదుగా భక్తులకు పంచిపెట్టారు. ఈసందర్భంగా డాక్టర్ రవికుమార్ మాట్లాడుతూ ఉత్తరాంధ్ర ప్రజల ఇలవేల్పు శ్రీవరాహలక్ష్మీ నరసింహస్వామి గిరిప్రదక్షిణ సుమారు 10లక్షల మంది భక్తులు భారీగా తరలివచ్చారని అని వారికి కావాల్సిన అన్ని సదుపాయాలు కూటమి ప్రభుత్వం ఆలయ అధికారులు ఏర్పాట్లు చేశారన్నారు. భక్తులు కావాల్సిన ప్రసాద వితరణ చేయడం సంతోషం కలిగించిందని.

# ఘనంగా నార్త్ షిరిడి సాయిబాబా మందిరంలో గురుపౌర్ణమి వేడుకలు



ఆరిలోవ, జూలై 10, ప్రభాతవార్త

చినగదిలి శ్రీనార్త్ షిరిడి సాయిబాబా మందిరంలో గురుపౌర్ణమి వేడుకలు ఎంతో ఘనంగా నిర్వహించారు. ఉదయం 5 గంటల నుండి సుప్రభాత సేవ కాకడ హారతి అభిషేక సేవా కార్యక్రమాలు విశేష పూజా కార్యక్రమాలు జరిగాయి. ఉదయం 11:30 నిమిషములకు గురు బాబా వారి సన్నిధానంలో అన్నాభిషేక కార్యక్రమాన్ని నిర్వహించారు. అనంతరం భక్తులందరికీ మహా అన్నదానాన్ని ఏర్పాటు చేశారు. ఆలయ అర్చకులు ఎం నగేష్ శర్మ అర్చకులు బి ప్రభాస్ నిర్వహించిన సాయి హోమం భక్తులను విశేషంగా ఆకట్టుకుంది. ఆలయ చైర్మన్ వానపల్లి అప్పారావు ఆధ్వర్యం లో వేడుకలు జరిగాయి.

# ఘనంగా ఆషాఢ గురు పౌర్ణమి



జగదాంబ, జులై 10, ప్రభాతవార్త

ఘనంగా అషాడ గురు పౌర్ణమి ఇండస్ట్రియల్ కాలనీ ఊపాలీ బుద్ధ విహార వద్ద ముందుగా బుద్ధిని కంచు విగ్రహం వద్ద అడ్వైసర్ కమిటీ కాకర పోలరావు పుష్పాంజలి ఘటించారు. బోర వేణు గోపాల్ గౌతం త్రీశరణ,పంచశీల వివరించారు. అనంతరం బుద్ధ విహార ఆర్గనైజర్ సెక్రెటరీ పేయ్యిల సిద్ధార్థ మాట్లాడుతూ బౌద్ధులకు అషాడ పౌర్ణమి ఎంతో ప్రాముఖ్యమైనదని ఈ రోజును గురు పౌర్ణమిగా ధర్మ చక్ర ప్రవర్తన దినంగా పాటిస్తారని తెలియజేశారు. ఆనంద రావు మాట్లాడుతూ గౌతం బుద్ధుడు సారనాధ్ లో నీ ఐదుగురు బికివులకు కౌ0డీన్యుడు,కశ్యపుడు,బధియ,అశ్వజీతు,మయనాయడుకు ధమ్మ దీక్ష ఇచ్చిన రోజు ఈ కార్యక్రమంలో కామేశ్వర రావు, వెంకట లక్ష్మీ ,సునీత, సమత,సుజాత,చార్లెస్ తదితరులు పాల్గొన్నారు.

# కుర్రపల్లి పాఠశాల ఉపాధ్యాయులను సన్మానించిన బీజేపీ నాయకులు

పద్మనాభం, జూలై 10, ప్రభాతవార్త



మండలంలో కుర్రపల్లి గ్రామంలో ఉన్న ప్రాథమిక పాఠశాల ఉపాధ్యాయలను గురుపౌర్ణమి సందర్భంగా గురువారం బిజెపి నాయకులు ఘనంగా సన్మానించారు. ఈ సందర్భంగా మండల బిజెపి అధ్యక్షరాలు తమటపు నాగమణి, రాష్ట్ర వైద్య విభాగ అధ్యక్షుడు రూపాకులు రవికుమార్, నాయకులు శ్రీనివాసరావు, కృష్ణారావు, తదితరులు పాఠశాల ఉపాధ్యాయరాలును, మజ్జివలస ఆనందాశ్రమం గురువును శాలువతో ఘనంగా సన్మానించారు.

# పద్మనాభం మండల పాఠశాలలో కోలాహలంగా మెగా తల్లిదండ్రుల ఆత్మీయ సమావేశం



పద్మనాభం, జూలై 10, ప్రభాతవార్త

మండలంలో రేవిడి వెంకటాపురం జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో రాష్ట్ర ప్రభుత్వం అదేశాల మేరకు గురువారం మెగా తల్లిదండ్రుల ఆత్మీయ సమావేశంను నాయకులు, ప్రజలు, ఉపాధ్యాయులు కోలాహలంగా నిర్వహించారు. ఈ సందర్భంగా పాఠశాలలను మామిడి తోరణాలు,అరటి చెట్లుతో అలంకరించి తల్లిదండ్రులకు ఉపాధ్యాయులు స్వాగతం పలికారు. అనంతరం సమావేశంలో పిల్లల గత సంవత్సరం సాధించిన ప్రతిభను తల్లిదండ్రులకు వివరించారు. అనంతరం పిల్లలు జానపద గీతాలకు నృత్యం చేసారు.అలాగే తల్లిదండ్రులు కూడా ఆటలాడారు. అలాగే తల్లిదండ్రులకు పిల్లలు పాదాబివందనం చేసి పూజలు చేసారు. ఈ కార్యక్రమంను ఉత్సాహంగా నిర్వహించారు. అలాగే పలు పాఠశాలలో కూడా ఈ కార్యక్రమంను ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమంలో సర్పంచ కర్రి రమణ ,ఎంపిటీసీ సూరప్పడు, గంగరాజు, పాఠశాల చైర్మెన్లు ,నాయకులు ఎం అప్పారావు,పాల్గొన్నారు.



# 10న మన్యుసూక్త హెూమం

విశాఖపట్నం, జూలై 10, ప్రభాతవార్త

స్థానిక మెయిన్ రోడ్ లో గల శ్రీ ఆంజనేయ స్వామి వారి దేవస్థానంలో ఆషాడ గురుపౌర్ణమినాడు ఉదయం 9 గంటలకు మాన్యుసూక్త హెూమం జరిగినదని కార్యనిర్వహణాధికారి అల్లు జగన్నాథరావు తెలిపారు .రుసుము 516/-. ప్రతి నెల పౌర్ణమి తిది నాడు మన్యుసుక్త హెూమం జరుగును. సదరు హెూమం ఫలితం:- నరగోషా, శత్రుగోషా,ఋణబాధ, గ్రహదోషా నివారణ మరియు కార్యసిద్ధి కలుగును.

# ప్రైవేట్ పాఠశాలలకు ధీటుగా ప్రభుత్వ పాఠశాలలు -ఏపీ టీడీపీ అధ్యక్షులు ఎమ్మెల్యే పల్లా శ్రీనివాసరావు



గాజువాక,జులై 10,ప్రభాతావార్త

ప్రైవేట్ పాఠశాలలకు దీటుగా ప్రభుత్వ పాఠశాలను కూటమి ప్రభుత్వం నడిపిస్తుందని రాష్ట్ర టిడిపి అధ్యక్షులు, గాజువాక ఎమ్మెల్యే పల్లా శ్రీనివాసరావు అన్నారు. రాష్ట్రవ్యాప్తంగా ప్రభుత్వం ఘనంగా చేపట్టిన పేరెంట్ టీచర్ మీటింగ్ కార్యక్రమాన్ని 68వ వార్డు అక్కిరెడ్డిపాలెం హైస్కూల్లో ఎమ్మెల్యే పల్లా చేతుల మీదగా అధికారులు ప్రారంభించారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా ఎమ్మెల్యే పల్లా శ్రీనివాస్ పాల్గొని మాట్లాడుతూ ముఖ్యంగా టీచర్స్ పేరెంట్స్ మధ్య పిల్లలు యొక్క భవిష్యత్తు ఆధారపడి ఉందని, పిల్లలు యొక్క చదువు భవిష్యత్తు కోసం పేరెంట్ టీచర్ మధ్య సమావేశం జరిగితే భవిష్యత్తు చాలా గొప్పగా ఉంటాయని భావించి ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా ఈ కార్యక్రమాన్ని చేపట్టిందని ఎమ్మెల్యే పల్లా అన్నారు. హెూలిస్టిక్, గ్రీన్ పాస్పోర్ట్, హెల్త్ కార్డ్ అనే నూతన ఒరవడికి రాష్ట్ర విద్యాశాఖ మంత్రి పూనుకోవడం చాలా సంతోషకరమైన విషయం అని, దీని ద్వారా విద్యార్థులు పేరెంట్స్ పిల్లలు బడికి పంపించడానికి చాలా సంతోషకరంగా ఉంటుందని ఎమ్మెల్యే పల్లా శ్రీనివాసరావు అన్నారు. ఈ కార్యక్రమంలో కూటమి నేతలు,మండల విద్యా అధికారులు తదితరులు పాల్గొన్నారు.

# నవజాత శిశువు చెత్త పాలు..! -ఎంపీవీ పిఎస్ పరిధిలో ఘటన

( విశాఖ క్రైమ్ - ప్రభాతవార్త)



తల్లి ప్రేమను అపహాస్యం చేసే జగుప్సాకర ఘటన విశాఖ జిల్లాలోని ఎంవిపి పోలీస్ స్టేషన్ పరిధిలో చోటు చేసుకుంది. నగరం నడిబొడ్డులో అర్ధరాత్రి అప్పుడే పుట్టిన శిశువుని చెత్తబుట్టలో పడేసిన ఘటన కలకలం రేపింది. మద్దిల పాలెం ఆర్టీసీ డిపో వెనుక వెలుగు చూసిన ఈ విషాద కర దృశ్యం స్థానికులను కలచివేసింది. స్థానికుల సమాచారం మేరకు సంఘటనా స్థలానికి చేరుకున్న పోలీసులు శిశువుని బతికి ఉందని గమనించి ఉండడంతో వెంటనే కేజీహెచ్ హాస్పిటల్‌కి తరలించారు. సీసీ ఫుటేజీలా తరంగా ఎంవిపి పోలీసులు కారుకులె వరనేది విచారిస్తున్నారు. ఈ ఘాతుకానికి పాల్పడింది కసాయి తల్లిదండ్రులా లేదా ఆసుపత్రి యాజమాన్యాల అనే కోణాలపై దర్యాప్తు చేస్తున్నారు.. కొన్ని ప్రైవేటు ఆసుపత్రుల్లో తరచు అర్ధరాత్రిలో పూట అబార్షన్ చేయడం శిశువులను చెత్త పాలు చేయడం సర్వసాధారణంగా మారిపోయిందని స్థానికులు అంటున్నారు.

# రోటరీ క్లబ్ నూతన కార్యవర్గం బాధ్యతలు స్వీకరణ




విశాఖపట్నం, జూలై 10 ప్రభాతవార్త

రోటరీ క్లబ్ వైజాగ్ మెట్రో 2025- 26 సంవత్సర నూత కార్యవర్గం ప్రమాణ స్వీకార మహెూత్సవం స్థానిక రాష్ట్రబ్ లో క్లబ్ అధ్యక్షుడు డా.గంగాధర్ అధ్యక్షతన నిర్వహించారు. క్లబ్ 2025- 26 సంవత్సర కాలంకి రోటరీ క్లబ్ వైజాగ్ మెట్రో అధ్యక్షులుగా కూటికుప్పల రవికిరణ్ ప్రసాద్, కార్యదర్శి గా పి.బి.ఎస్.ఎన్ రెడ్డి, కోశాధికారిగా ప్రశాంతి, ఉపాధ్యక్షులుగా షీలా, రోటరీ 3020 జిల్లా గవర్నర్ డాక్టర్ కళ్యాణ్ చక్రవర్తి చేతుల మీదుగా పదవీ బాధ్యతలు స్వీకరించారు. ఈ సందర్భంగా క్లబ్ డైరెక్టరులుగా వైవివి సత్యనారాయణ, మిరియాల వేణు గోపాల్, రామ్ పలిశెట్టి, శ్రీనివాస్ రెడ్డి, హరిత, షర్మిల, నాగిరెడ్డి, కిష్టయ్యా పదవి బాధ్యతలు స్వీకరించారు. జిల్లా గవర్నర్ డాక్టర్ కళ్యాణ్ చక్రవర్తి, రోటరీ క్లబ్ వైజాగ్ మెట్రో చేస్తున్న ఎన్నో సమాజ సేవా కార్యక్రమాలను అభినందించారు ప్రత్యేకంగా, క్లబ్ జీవీఎంసీ వారి సంయుక్త నిర్వహణ లో స్థానిక హనుమంతవాక జంక్షన్‌లో గ్రీన్ బెల్ట్ ఏరియాలో మెట్రో గ్రీన్స్ పేరిట మొక్కలను పెంచుతూ, చెట్లను సంరక్షించే కార్యక్రమాన్ని, స్థానిక గోపాలపట్నం ఏరియాలో మహిళా సాధికారిక కార్యక్రమంలో భాగంగా నిర్వహిస్తున్న కుట్టు శిక్షణా కేంద్రం న్నీ అభినందించారు. రోటరీ 2024.25 సంవత్సర జిల్లా అసిస్టెంట్ గవర్నర్ సునీత లావణ్య, క్లబ్ వ్యవస్థాపక అధ్యక్షుడు మొదిలి మహేష్ పాల్గొన్నారు.

# రోడ్డు ప్రమాదంలో బీటెక్ విద్యార్థి మృతి - ముగ్గురికి తీవ్ర గాయాలు

(విశాఖ క్రైమ్ - ప్రభాతవార్త)



ఆనందపురం టూ పెందుర్తి సర్వీస్ రోడ్డు పై జరిగిన రోడ్డు ప్రమాదంలో వ్యక్తి మృతి చెందగా, ముగ్గురికి తీవ్ర గాయాలయ్యాయి. వివరాలు ఇలా ఉన్నాయి. అనకాపల్లి జిల్లా మాడుగుల ప్రాంతానికి చెందిన నందారపు ఉమా పవన్ (20) తగరపువలస దరి అవంతి డిగ్రీ కళాశాలలో బీటెక్ తృతీయ సంవత్సరం చదువుతున్నాడు.. ఇది ఇలా ఉండగా బుధవారం గిరి ప్రదక్షిణ ముగించుకొని తిరిగి ప్రయాణంలో గురువారం ఉదయం అడవివరం జంక్షన్లో అటో ఎక్కి నీలంసత్తర్వు జంక్షన్లో దిగారు ..అక్కడ మరో ఆటో ఎక్కి సర్వీస్ రోడ్లో తన స్నేహితులతో వస్తుండగా శోంఠ్యాం రైస్ మిల్ దగ్గరకు చేరుకునేసరికి అకస్మాత్తుగా ఆవు ఆటో వైపు రోడ్డుపైకి వచ్చింది. దీనిని గమనించిన డ్రైవర్ కనకరాజు ఒక్కసారిగా బ్రేక్ వేయడంతో ఆటో బోల్తా పడింది. ఈ ప్రమాదంలో ఆటోలో ప్రయాణిస్తున్న ఉమా పవన్ తలకు బలమైన గాయాలు అవ్వడంతో అక్కడికక్కడే మృతి చెందాడు. మిగిలిన ముగ్గురు ప్రయాణికులకు గాయాలయ్యాయి ..సమాచారం అందుకున్న ఆనందపురం పోలీసులు ఘటన స్థలానికి చేరుకొని క్షతగాత్రులను అంబులెన్సులో ఆసుపత్రికి తరలించారు. మృతదేహాన్ని పోస్టుమార్టం నిమిత్తం భీమిలి ప్రభుత్వ ఆసుపత్రికి తరలించారు. మృతుడు తండ్రి నందారపు రాము ఇచ్చిన ఫిర్యాదు మేరకు కేసు నమోదు చేసి సిఐ. సిహెచ్.వాసు నాయుడు ఆధ్వర్యంలో ఎస్సై సంతోష్ కేసు దర్యాప్తు చేస్తున్నట్లు తెలిపారు.

# సీఎం నవుతా.... చంద్రబాబులా మంచి పనులు చేస్తా

## ఆనందపురం హైస్కూల్ మెగా పిటిఎంలో అబ్బురపరిచిన విద్యార్థి



ఆనందపురం, జూలై 10, ప్రభాతవార్త

ఎమ్మెల్యే వస్తేనే వెనుక ఇంతమంది వస్తున్నారు. సీఎం అయితే ఇంకా ఎక్కువమంది వస్తారు. నేను కూడా సీఎం నయ్యి చంద్రబాబు నాయుడిలా రాష్ట్రంలో మంచి పనులు చేస్తా ... అంటూ ఆనందపురం హైస్కూల్లో గోపీ అనే విద్యార్థి స్టేజ్ పై మాట్లాడి అందరినీ అబ్బురపరచాడు. గురువారం హైస్కూల్లో నిర్వహించిన మెగా పి టిఎం 2.0 లో ముఖ్య అతిథిగా హైజరైన భీమిలి ఎమ్మెల్యే గంటా శ్రీనివాసరావు భవిష్యత్తు లో ఏం కావాలనుకుంటున్నారనేది విద్యార్థులను అడిగి తెలుసుకున్నారు. చాలామంది విద్యార్థులు ఐఏఎస్, ఐపీఎస్, డాక్టర్ అని రాయిగా గోపీ అనే విద్యార్థి సీఎం అని రాయడం ఎమ్మెల్యే గంటా శ్రీనివాసరావు దృష్టిని ఆకర్శించి. ఆవిద్యార్థిని స్టేజ్ పైకి పిలిచి ఎందుకు సీఎం అవ్వాలని అనుకుంటున్నావ్ అని ప్రశ్నించారు. సీఎంగా చంద్రబాబు రాష్ట్రానికి ఎంతో చేస్తున్నారని ఆ విద్యార్థి చెప్పారు. ఆయన 4సార్లు సీఎం గా చేసి...జాతీయ రాజకీయాలను ప్రభావితం చేసిన చంద్రబాబు దేశంలో ఎంతోమందికి ఆదర్శమని అన్నారు. అలాంటి దిగ్గజాన్ని స్ఫూర్తిగా తీసుకోవాలన్న ఆ విద్యార్థి ఆలోచనను మెచ్చుకున్నారు. అయితే సర్పంచ్... ఎంపిటీసీ...జెడ్పీటీసీ...ఎమ్మెల్యే...ఎంపీ...వంటి రాజకీయ పదవుల గురించి ఆకళింపు చేసుకోవాలని అన్నింటికి మించి చంద్రబాబు లా ఉన్నత చదవులు ముందుగా పూర్తి చేసుకోవలని సూచించారు. సామాజిక సేవ చేయడమంటే ఇష్టమని అందుకే ఐఏఎస్ అవుదామని లక్ష్యంగా చేసుకున్నానని దీపిక వర్షిణి అనే పదో తరగతి విద్యార్థిని చెప్పింది. కుటుంబ పోషణకు , తనను చదివించడానికి ఎంతో కష్టపడుతున్న తండ్రి కోసం ఐపీఎస్ అవుతానని సత్యనారాయణ అనే విద్యార్థి చెప్పాడు తన ఊరిలో సరైన వైద్య సౌకర్యం లేకఅందరు ఇబ్బంది పడుతున్నారని పెద్దయ్యాక డాక్టర్ గా ఊరికి సేవ చేస్తానని భాగ్యశ్రీ అనే విద్యార్థి తెలిపింది.

### ధాంక్యూ సీఎం సార్......

ఆరో తరగతి చదువుతున్న పరిమళ అనే విద్యార్థిని మాట్లాడుతూ ఇంట్లో ఎంత మంది పిల్లలుంటే అంతమందికి తల్లికి వందనం ఇవ్వడం వల్ల తనతో పాటు తన తమ్ముడికి కలిపి రూ. 26వేలు పడ్డాయని ...విద్యామిత్ర కింద నాణ్యమైన స్కూల్ బ్యాగ్ యూనిఫారం, షూస్, సాక్స్ అందాయని ...ధ్యాంక్యు సీఎం సార్ అంటూ చెప్పిన మాటలు ఆకర్శించాయి.

# బాగా చదువుకొని ఉన్నత శిఖరాలకు చేరుకోవాలి



గాజువాక,జులై 10,ప్రభాతవార్త:

విద్యార్థులు బాగా చదువుకొని ఉన్నత శిఖరాలకు చేరుకోవాలని జీవీఎంసీ 69వ వార్డ్ కార్పొరేటర్ కాకి గోవిందరెడ్డి అన్నారు. గురువారం జీవీఎంసీ 69వ వార్డు ప్రభుత్వ ప్రాథమిక పాఠశాలలో మెగా పేరెంట్ -టీచర్ ప్రోగ్రాం నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా కాకి గోవిందరెడ్డి పాల్గొని మాట్లాడుతూ కూటమి ప్రభుత్వం ప్రజలికి చేస్తున్న మంచి, అలాగే ప్రభుత్వ పాఠశాలలో కల్పిస్తున్న మౌలిక సదుపాయాలు గురించి పిల్లలు తల్లితండ్రులకి వివరించారు. ఈ కార్యక్రమంలో విద్యాకమిటి చైర్మన్స్,ఉపాధ్యాయలు పిల్లలు తల్లీ తండ్రులు పాల్గున్నారు.

# సింహాచలం గిరి ప్రదక్షిణలో మోడేకుర్తి సేవలు

గాజువాక,జులై10 ప్రభాతవార్త:



గాజువాకకు చెందిన మోడేకుర్తి వీర వెంకట సత్యనారాయణ ఈనెల 9,10 తేదీల్లో నిర్వహించిన సింహాచలం శ్రీ వరాహ లక్ష్మీ నృసింహస్వామి వారి గిరిప్రదక్షిణ ఉత్సవంలో ప్రతీ సంవత్సరం లాగే ఈ సంవత్సరం కూడా తన స్వచ్ఛంద సేవలు అందజేశారు. కొండక్రింద తొలిపావంచా వద్ద ఏర్పాటుచేసిన కమాండ్ కంట్రోల్ సెంటర్ నుండి 9 వతేదీ బుధవారం ఉదయం 9 గంటలనుండి 10 వతేదీ గురువారం మధ్యాహ్నం 2 గంటల వరకూ నిరాఘాటంగా సుమారు 24 గంటలపాటు పబ్లిక్ అనౌన్స్మెంట్ సిస్టమ్ మైక్ ద్వారా అనౌన్సర్ గా భక్తులకు సూచనలు, జాగ్రత్తలు,తప్పిపోయిన వారి వివరాలు చెబుతూ తన స్వచ్ఛందసేవ ను అందించారు. గిరిప్రదక్షిణ, గురుపౌర్ణమి సందర్భంగా వరుసగా రెండు రోజులు పాటు మోడేకుర్తి సత్యనారాయణ అందించిన సేవలను పోలీస్ అధికారులు,సింహాచలం దేవస్థానం అధికారులు ప్రత్యేకంగా అభినందించారు.కాగా,మోడేకుర్తి సత్యనారాయణ గత 4 సంవత్సరాలుగా సింహాచలం దేవస్థానం చందనోత్సవం,గిరి ప్రదక్షిణ,వైకుంఠ ఏకాదశి ఉత్సవాల సందర్భంగా దేవస్థానం, పోలీస్ విభాగాల తరపున మైక్ అనౌన్సర్ గా స్వచ్ఛందంగా కంట్రోల్ రూమ్ నుండి తన సేవలు అందజేస్తున్నారు.

# జీవీఎంసీ 68వ వార్డులో మెగా పేరెంట్స్ -టీచర్స్ ప్రోగ్రాం



గాజువాక,జులై 10,ప్రభాతవార్త

జీవీఎంసీ 68వ వార్డ్ మింది జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో మెగా పేరెంట్స్ -టీచర్స్ ప్రోగ్రామ్ నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా వార్డ్ కార్పొరేటర్ గుడివాడ అనూష లతీష్ పాల్గొని మాట్లాడుతూ తల్లితండ్రులు పిల్లలు ఉపాధ్యాయులు నడుమ ఓ బలమైన వారధి ఈ ఆత్మీయ సమావేశమని అన్నారు. విద్యతో పాటు విలువలను కూడా మీ పిల్లలకు అందివ్వండి అని పేరెంట్స్ ను కోరారు. ఈ కార్యక్రమంలో ఎంఆర్‌ఒ, అఖిలపక్ష నాయకులు, ఉపాధ్యాయులు, విద్యార్థులు వారి తల్లితండ్రులు పాల్గొన్నారు.


# విద్యార్థులు ఉన్నతంగా ఎదిగేందుకు ప్రభుత్వ విశేష కృషి -డా కందుల నాగరాజు

జగదాంబ, జులై 10, ప్రభాతవార్త



విద్యార్థులు ఉన్నతంగా ఎదగడానికి ప్రభుత్వం కృషి చేస్తున్నదని విశాఖ దక్షిణ నియోజకవర్గం జనసేన పార్టీ నాయకులు, 32వ వార్డు కార్పొరేటర్ డా కందుల నాగరాజు అన్నారు. గురువారం విద్యా శాఖ మంత్రి నారా లోకేష్ ఆదేశాల ప్రకారం విశాఖ రైల్వే స్కూల్లో నిర్వహించిన తల్లిదండ్రులు, ఉపాధ్యాయుల ఆత్మీయ సమావేశానికి ఆయన ముఖ్య అతిథిగా పాల్గొన్నారు. ఈ సందర్భంగా ఎన్.సి.సి క్యాడేట్ ల గౌరవ వందనాన్ని స్వీకరించారు. అనంతరం 2024 -25 విద్యా సంవత్సరానికి ఎస్ ఎస్ సి లో టాపర్స్ గా నిలిచిన విద్యార్థిని విద్యార్థులకు ఐదు వెల రూపాయల స్కాలర్షిప్ లను అందజేశారు. అలాగే మొక్కలను పంపిణీ చేశారు. అనంతరం శ్రీనిధి స్కూలులో నిర్వహించిన కార్యక్రమంలో కూడా ఆయన ముఖ్య అతిథిగా పాల్గొని అక్కడ కూడా మొక్కలను పంపిణీ చేశారు. అనంతరం ఆయన మాట్లాడుతూ ప్రభుత్వ పాఠశాలలకు సకల సౌకర్యాలు సమకూర్చేందుకు సీఎం కృషి చేస్తున్నారన్నారు. ప్రభుత్వ పథకాలను సద్వినియోగం చేసుకుని విద్యార్థులు ఉన్నత శిఖరాలను చేరుకోవాలని ఆకాంక్షించారు. ఈ కార్యక్రమంలో రైల్వే స్కూల్ ప్రధాన ఉపాధ్యాయులు, వై.మీనాక్షి, డైట్ రిటైర్డ్ లెక్చరర్ డాక్టర్ రామమణి, ఆంధ్ర యూనివర్సిటీ ప్రొఫెసర్ పి. విశ్వనాథం, పాఠశాల ఎక్స్ అఫీషియల్ సభ్యులు ప్రసాదరావు, కాకర శ్రీనివాసరావు, ఆర్.ఏ. ప్రసన్నకుమార్,డి. హరనాథ్ తో పాటు పలువురు అధ్యాపకులు పాల్గొన్నారు.

# పద్మనాభంలో ఘనంగా రెండవ విజయరామరాజు సంస్మరణ దినోత్సవం




పద్మనాభం, జూలై 10, ప్రభాతవార్త

పద్మనాభం గ్రామంలో గోస్తనీ నది ప్రాంతంలో 1794 వ సంవత్సరం జూలై 10న బ్రిటిష్ పాలకులతో జరిగిన పద్మనాభం యుద్ధంలో వీరమరణ పొందిన విజయనగర సంస్థానాదీశులు పూసపాటి రెండవ విజయరామరాజు 232 వ సంస్మరణ దినోత్సవం ను గురువారం టీడీపి నాయకులు ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా రెండవ విజయరామరాజు సమాదిపై మాజీ ఎమ్మెల్యే ఆర్ ఎస్ డి పి అప్పలనర్సింహరాజు, మండల టీడీపీ అధ్యక్షుడు కె.రమణ,మాజీ జెడ్పిటీసీ దాము, ఎంపీటీసీ లక్ష్మీనాయుడు, నాయకులు నందీష్, ప్రసాదు, రామరాజు బార్నాల శ్రీను ఎర్రిబాబు,తదితరులు పూలమాలలు వేసి నివాళ్లు అర్పించారు. స్వతంత్ర కోసం పోరాడి అసువులు బాసిన రెండవ విజయరామరాజు చరిత్రలో నిలిచిపోతారని అన్నారు. ఈ కార్యక్రమంలో నాయకులు మహేష్, బుచ్చిపంతులు,కృష్ణ,నందిని, పైల శ్రీను ,సుమంత, చంద్రరావు, పాల్గొన్నారు.

# వివేకానంద సంస్థలో ఉచిత బీపీ, షుగర్ వ్యాదిగ్రస్థులకు వైద్య సేవలు

జగదాంబ, జులై 10, ప్రభాతవార్త



స్నేహ సంధ్య ఏజ్ కేర్ ఫౌండేషన్ వారు ఆధ్వర్యంలో ప్రతి నెల రెండవ గురువారం శ్రీ స్వామి వివేకానంద స్వచ్ఛంద సేవా సంస్థ నందు ఉచితంగా బీపీ, షుగర్ వైద్య సేవలు నిర్వహిస్తున్నారు. డాక్టర్ సూర్య తేజ పర్యవేక్షణలో పేషెంట్లను తనిఖీ చేసి, ఉచితంగా మందులు అందించారు. ఈ సందర్భంగా డాక్టర్ గారు మాట్లాడుతూ ప్రతి ఒక్కరూ వ్యాయామం తప్పనిసరిగా చేయాలని, సక్రమంగా మందులు వాడాలని, ఆహార నియమాలను పాటించాలని సూచించారు. ఈ వైద్య శిబిరంలో పుండరీకాక్షయ్య, ప్రసాద్ నాయుడు, కమల ప్రియ, వసంత, సాయి మొదలైన వారు పాల్గొన్నారు. ఈ ఉచిత వైద్య సేవలను అందరు వినియోగించుకోవాలని ఈ సందర్భంగా సంస్థ అధ్యక్షులు సూరడ అప్పారావు తెలియజేశారు.

Main tab page 7_2_Main tab page 7_2.qxd 7/11/2025 12:45 AM Page 1






## మహిళల భద్రతకు శక్తి టీం బలోపేతం: రాష్ట్ర హోం మంత్రి "అనిత"

**నక్కపల్లి, ప్రభాతవార్త**

సీసీ కెమెరాలు ఏర్పాటు వలన రోడ్డు ప్రమాదాలు నేరాలు నియంత్రణకు ఎంతో ఉపయోగపడతాయని క్షణాల్లో నేరాలకు పాల్పడే వారిని గుర్తించడానికి అవకాశం ఉంటుందని రాష్ట్ర హోం మంత్రి వంగలపూడి అనిత అన్నారు. ఎస్. రాయవరం మండలం అడ్డు రోడ్డు సర్కిల్ కార్యాలయం వద్ద గురువారం ఉదయం హోం మంత్రి వంగలపూడి అనిత హాజరై, హోం మంత్రి సొంత నిధులతో పాయకరావుపేట తాండవ జంక్షన్ నుండి ఎస్.రాయవరం, ధర్మవరం వరకు 100 సీసీ కెమెరాలతో ఏర్పాటైన సీసీటీవీ కంట్రోల్ రూమ్‌ను జిల్లా ఎస్పీ తుహిన్ సిన్హా ఆధ్వర్యంలో ప్రారంభించారు. ఈ సందర్భంగా పెన్‌వెస్కో క్యాపిటల్ ఇండియా లిమిటెడ్ సహకారంతో మహిళల భద్రత కోసం అందజేసిన 10 ఈవీ ద్విచక్ర వాహనాలను ఆమె చేతుల మీదుగా జెండా ఊపి ప్రారంభించారు. ఈ సందర్భంగా మంత్రి అనిత మాట్లాడుతూ రాష్ట్ర వ్యాప్తంగా లక్ష సీసీ కెమెరాలు ఏర్పాటు చేయడం ద్వారా నేరాల నివారణకు ప్రభుత్వం కృషి చేస్తుందని అన్నారు. 32 కిలోమీటర్ల పొడవైన పాయకరావుపేట జాతీయ రహదారిలో సీసీటీవీ వ్యవస్థ ఏర్పాటు చేయడం పోలీసులు సాంకేతికతను వినియోగిస్తున్నదని తెలిపారు. రాష్ట్రంలో క్రైమ్ రేట్ తగ్గిందని, పోలీసులు సమర్థంగా విధులు నిర్వహిస్తున్నారని చెప్పారు. గంజాయి రహిత ఆంధ్రప్రదేశ్ దిశగా పోలీసులు ఉక్కుపాదం మోపుతున్నారని తెలిపారు. యువత సామాజిక మాధ్యమాలను సరైన విధంగా ఉపయోగించుకోవాలని, మత్తుపదార్థాల వలలోపడి జీవితాలను నాశనం చేసుకోకూడదని సూచించారు. ఈ సందర్భంగా హోం మంత్రి అనిత ను జిల్లా ఎస్పి తుహిన్ సిన్హా సత్కరించారు. అనంతరం ముందుకొచ్చిన సంస్థ ప్రతినిధులను జిల్లా ఎస్పీ తుహిన్ సిన్హా పాటు డీఎస్పీలు పోతిరెడ్డి శ్రీనివాస్, మోహన్‌రావులను ఘనంగా హోం మంత్రి సత్కరించారు. ఈ కార్యక్రమంలో ఇటీవల నక్కపల్లిలో గంజాయి తరలింపును అడ్డుకునే విషయంలో పెద్ద ఎత్తున కృషి చేసిన సిఐకే .కుమార్ స్వామి, ఎస్సై సన్నీ బాబు, స్టేషన్ హెడ్ కానిస్టేబుల్ ,కానిస్టేబుల్, హోంగార్డులను రాష్ట్ర హోం మంత్రి వంగలపూడి అనిత అభినందించారు. ఇదే స్ఫూర్తితో ముందుకు కొనసాగాలని పిలుపునిచ్చారు. మేనేజింగ్ డైరెక్టర్ జక్కంపూడి రవీంద్రబాబు, రాష్ట్ర సివిల్ సప్లై కార్పొరేషన్ డైరెక్టర్ బోడపాటి శివ దత్ జనసేన నియోజకవర్గ ఇన్చార్జ్ గెడ్డం బుజ్జి, మండల టిడిపి అధ్యక్షులు అమల కంటి అబద్దం గుర్రం రామకృష్ణ పలువురు ప్రజాప్రతినిధులు ఎస్.బి ఇన్స్పెక్టర్ బాల సూర్యారావు, నక్కపల్లి ఎస్ రాయవరం సర్కిల్ సీఐలు లద్దు రామకృ ష్ణకె కుమార్ స్వామి, పాయకరావుపేట సీఐ అప్పన్న, ఎలమంచిలి సిఐ ధనుంజయ రావు, నర్సీపట్నం పట్టణ సీఐ గోవిందరావు, రిజర్వ్ ఇన్స్పెక్టర్ సంజీవరావు, ఎస్సైలు విభీషణ రావు, కోటవురట్ల ఎస్సై రమేష్, నర్సీపట్నం రూరల్ ఎస్సై రాజారావు తదితర అధికారులు, ప్రజా ప్రతినిధులు పాల్గొన్నారు.





## గురు శిష్యులతో తల్లిదండ్రులు 2.వీ

**రాంబిల్లి ప్రభాతవార్త**



రాంబిల్లి మండలంలో విద్యార్థులకు జ్ఞానోదయాన్ని అందించే దేవాలయాలు పాఠశాలలని వ్యక్తలు పేర్కొన్నారు, గురువారం అన్ని ప్రభుత్వ ప్రైవేటు పాఠశాలలు జూనియర్ కళాశాలల్లో తల్లిదండ్రులు ఉపాధ్యాయులు (మెగా పిటిఎం 2.0) సమావేశాలు ఘనంగా నిర్వహించారు, కూటమి ప్రభుత్వం ఎంతమంది పిల్లలు ఉన్నా తల్లికి వందనం కింద 15వేలు చొప్పున అందించింది అన్నారు, విద్యార్థులకు అవసరమైన పుస్తకాలు బ్యాగులు ఏకరూప దుస్తులు అందించి ప్రోత్సహిస్తుందని తల్లిదండ్రులు ఆనందం వ్యక్తం చేశారు , ఉన్నత పాఠశాలల్లో పరిశీలకులుగా నియమించిన మండల స్థాయి అధికారులు పర్యవేక్షణలో సమావేశాలు జరిగాయి, తల్లి పేరుతో ఒక మొక్క నాటేలా విద్యార్థులకు పంపిణీ చేశారు, దిమిలిలో మాజీ ఎంపీ పప్పల చలపతిరావు, లాలం కోడూరులో ప్రభుత్వ జూనియర్ కళాశాల ఉన్నత పాఠశాలలో రాష్ట్ర రహదారుల అభివృద్ధి కార్పొరేషన్ చైర్మన్ నియోజకవర్గ తెదేపా ఇన్చార్జ్ ప్రగడ నాగేశ్వరరావు ముఖ్య అతిథులుగా పాల్గొన్నారు, పాఠశాలల అభివృద్ధికి కట్టుబడి ఉంటామని అందరూ ప్రమాణం చేశారు, విద్యార్థులకు ప్రోగ్రెస్ కార్డులు పంపిణీ చేశారు, ఈ సమావేశాల్లో తెదేపా మండల కమిటీ అధ్యక్షుడు లాలం భరత్, తహసిల్దార్ శ్రీనివాసరావు, ఎంపీడీవో జయ మాధవి, ఎంఈఓ లు మల్ల సూర్యారావు, వి సూర్యనారాయణ, మరియు కూటమి నాయకులు వి. దిన్నుబాబు ,పప్పల నూకన్నా దొర, విద్యార్థుల తల్లిదండ్రులు పాఠశాలల యాజమాన్యం కమిటీల అధ్యక్షులు పాల్గొన్నారు.

## సందడి చేసిన తల్లిదండ్రులు, ఉపాధ్యాయులు

**నక్కపల్లి, ప్రభాతవార్త**



మండలంలో పెదబోదుగల్లం పాఠశాల తో పాటు రెసిడెన్షియల్, పలు ఎలిమెంటరీ ఉన్నత పాఠశాలలతో పాటు ప్రైవేట్ పాఠశాల తో సహా అన్నిచోట్ల ఉపాధ్యాయులు ,తల్లిదండ్రులు సందడి చేశారు. మండల ప్రత్యేక అధికారి విజయ ,ఎండిఒ దెందుకూరి సీతారామరాజు, తాసిల్దార్ ఆర్. నరసింహమూర్తి, ఉపతాసిల్దార్ నారాయణరావు, ఎంఈఓ కే. నరేష్ లతోపాటు పలువురు ప్రధానోపాధ్యాయులు ఆధ్వర్యంలో గురువారం రాష్ట్రప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా నిర్వహించిన మెగా పేరెంట్స్ సమావేశంలో భాగస్వాములై విజయవంతం చేశారు. పలు పాఠశాలలలో ఆటపాటలతో తల్లిదండ్రులు సందడి చేయగా ఆటపాటల్లో విజయం సాధించిన వారికి బహుమతులు అందజేశారు. కేజీబీవీ పాఠశాల నందు ప్రిన్సిపాల్ సలీమా తోపాటు సహా ప్రిన్సిపాల్ నాగలక్ష్మి, ఉపాధ్యాయులు నేరుగా పిల్లలకు భోజనాలు వడ్డించారు. హెచ్.ఎమ్ ఎస్.జయశ్రీ ఆధ్వర్యంలో పెద్ద బోదిగలం ఉన్నత పాఠశాలలో సంబరాలు సంబరాలు అంటాయి. గ్రామస్తులు ఉప తాసిల్దార్ నారాయణరావు, ఎంపీటీసీ సభ్యులు గొర్ల గోవింద, దుర్గ, పాఠశాల కమిటీ చైర్మన్ మహబూబా నిషా, ఇమామ్, హాస్మిన్, ప్రముఖ న్యాయవాది ఎంఏ రజాక్ ,బషీర్ లచేతుల మీదుగా గ్రామ పెద్దలు గురు పాద్యాలని సందర్భంగా ఉపాధ్యాయులను ఘనంగా సత్కరించారు. కార్యక్రమంలో ఉపాధ్యాయులు ఎన్ వి ఎస్ ఆచార్యులు ఎస్ .ఫాల్గుణరావు ,ఎ.వి.ఎల్.ఎన్.కుమారి, వి.పద్మావతి, శ్రీదేవి, నాగేశ్వరరావు, రమేష్ బాబు తో పాటు పలు పాఠశాలల ఉపాధ్యాయులు, అధ్యాపకులు సువర్ణ తదితరులు పాల్గొన్నారు.

## ఘనంగా మెగా పేరెంట్స్ డే వేడుకలు

**కశింకోట, జూలై 10, ప్రభాతవార్త**



మండలంలోని బయ్యవరం జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో మెగా పేరెంట్స్ వేడుకలు గురువారం పాఠశాల ప్రధానోపాధ్యాయుడు జివి రమణ ఆధ్వర్యంలో పాఠశాల కమిటీ చైర్మన్ ఆరిపాక వీరబ్రహ్మం సభా అధ్యక్షతన ఘనంగా జరిగాయి. ఈ సందర్భంగా విద్యార్థుల యొక్క ప్రోగ్రెస్ రిపోర్టు పరిశీలన, తల్లులకు ముగ్గుల పోటీలు, తల్లులకు పుష్పార్చన, మగవారికి కుర్చీ ఆటలు నిర్వహించారు. ఇంకా విద్యార్థుల చేత పలు సంస్కృతిక కార్యక్రమాలు నిర్వహించారు. ఈ కార్యక్రమాలు మండల ప్రత్యేక అధికారిని విఎల్ సుభాషిని, ఎంపీడీవో ఎండిఓ బివి రవికుమార్ సందర్శించి ఏర్పాట్లను అడిగి తెలుసుకున్నారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథులుగా జిల్లా మైనార్టీ సెల్ అధ్యక్షుడు ఎస్కే బాబార్, సిదిరెడ్డి ప్రసాద్, నిక్కల రామకృష్ణ, చెట్టుపల్లి అప్పలనాయుడు, వినయ్, ప్రవీణ్, సీరం వెంకటలక్ష్మి, గొల్లవిల్లి సాయిబు నాయుడు, తదితరులు పాల్గొని ప్రసంగించారు. ఈ కార్యక్రమంలో అధికారులు మండల విద్యాశాఖ అధికారి పివి సురేష్, డిప్యూటీ ఎంపీడీవో తోటరావ్, బయ్యవరం పంచాయతీ కార్యదర్శి డి.బాబురావు, విద్యార్థుల తల్లిదండ్రులు, ఉపాధ్యాయ బృందం పాల్గొన్నారు.

## హోం మంత్రి అనితకు ధన్యవాదాలు తెలిపిన దేవవరపు రాజుబాబు

**పాయకరావుపేట రూరల్, జులై 10, ప్రభాతవార్త**



మండలంలోని పాల్తేరు గ్రామానికి చెందిన తెలుగుదేశం పార్టీ సీనియర్ నాయకులు దేవవరపు రాజుబాబును హోం మంత్రి వంగలపూడి అనిత పాయకరావుపేట పిఎసిఎస్ నూతన ఛైర్మన్ గా నియమించిన సంగతి తెలిసిందే. ఈ మేరకు రాజుబాబు తనను పిఎసిఎస్ ఛైర్మన్ గా నియమించినందుకుగానూ గురువారం హోం మంత్రి వంగలపూడి అనితను ఆమె క్యాంపు కార్యాలయంలో కలసి ధన్యవాదాలు తెలిపారు. మండలంలో పార్టీ బలోపేతానికి చిత్తశుద్ధితో కృషి చేస్తానని తెలిపారు. ఈ కార్యక్రమంలో టిడిపి పాయకరావుపేట నియోజకవర్గ కన్వీనర్ కొప్పిశెట్టి వెంకటేష్ , సీనియర్ నాయకుడు యజర్ల వినోద్ రాజు, పాయకరావుపేట మండల మాజీ అధ్యక్షులు పెదిరెడ్డి చిట్టిబాబు, మండల ప్రధాన కార్యదర్శి బొందు కాశీ విశ్వనాథ్ తదితరులు పాల్గొన్నారు.

## ఉత్సవంలా నిర్వహించిన తల్లిదండ్రులు ఉపాధ్యాయుల ఆత్మీయ సమావేశం

**చోడవరం, జూలై 10, ప్రభాతవార్త**



చోడవరం మండలంలో 60 పాఠశాలల్లో తల్లిదండ్రులు ఉపాధ్యాయుల ఆత్మీయ సమావేశం ఉత్సవ వాతావరణంలా ఘనంగా నిర్వహించారు మహాత్మా గాంధీ జ్యోతిరావు పూలే బాలికోనత పాఠశాల, మహతి, ద్వారకా నగర్ ఎంపీపీ స్కూల్ లలో ముఖ్యఅతిథిగా పంచాయతీ సీనియర్ మెంబర్ టి శ్రీనివాస్ (మెంబర్ శ్రీనివాస్) పాల్గొన్నారు ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ కూటమి ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా చేపట్టిన తల్లిదండ్రులు ఉపాధ్యాయుల ఆత్మీయ సమావేశాన్ని ఒక ఉత్సవంలా జరపడం చాలా ఆనందంగా ఉందని తల్లికి వందనం పేరుతో ఇంట్లో విద్యార్థినీ విద్యార్థులు ఎంతమంది ఉన్నా అందరకు 13 వేల రూపాయలు చదువు కొనుటకు ఆర్థికంగా ఉపయోగపడతాయని తెలిపారు ప్రతి విద్యార్థి తల్లిదండ్రులను గురువులను పూజించి విద్యలో రాణించి మన పాఠశాలకు, కార్యక్రమంలో ఎం జె పి స్కూల్ ప్రిన్సిపాల్ ఉష, సరోజ, ద్వారపురెడ్డి శ్రీనివాసరావు, మహతి స్కూల్ డైరెక్టర్ సూర్యనారాయణ రాజు, లక్ష్మీ, హెల్త్ వర్కర్స్ సింహాచలం, ఆశావర్కర్ అరుణ, ఏఎన్ఎం హేమ, తల్లిదండ్రులు పాల్గొన్నారు.

## పాఠశాలల్లో పండగలా మెగా పేరెంట్స్ డే

**గొలుగొండ జులై 10 ప్రభాతవార్త**



రాష్ట్రవ్యాప్తంగా ప్రభుత్వం తలపెట్టిన మెగా పేరెంట్స్ డే మండలంలో అన్ని పాఠశాలలో పండగలా నిర్వహించారు. మండలంలో ఉన్న 59 పాఠశాలలో ఉపాధ్యాయులు విద్యార్థుల తల్లిదండ్రులను ఆహ్వానించి ఘన స్వాగతం పలికారు. మెగా పేరెంట్స్ డే లో తల్లిదండ్రులు ఎంతో ఉత్సాహంగా పాల్గొన్నారు. పాఠశాలలన్నీ పచ్చ తోరణాలతో ముస్తాబై విద్యార్థినిలు ప్రత్యేక దుస్తుల అలంకరణతో ఎంతో సందడిగా మెగా పేరెంట్స్ డే సాగింది. మండలంలో ఉన్న ఏడు హై స్కూల్ లు, గురుకుల పాఠశాలలో ప్రధాన ఉపాధ్యాయులు విద్యార్థులు తల్లిదండ్రులతో విద్యా బోధన, ప్రభుత్వాన్ని ఇస్తున్న ప్రోత్సాహం వివరించారు. పాఠశాల విడిచిన అనంతరం తల్లిదండ్రులు శ్రద్ధ వహించి ఇంటి వద్ద పాఠశాలలో అప్పగించిన హోంవర్క్ పూర్తి చేయించాలని సూచించారు. విద్యార్థులు ప్రవర్తన ఉపాధ్యాయులు వారి పట్ల వ్యవహరిస్తున్న తీరు ఎటువంటి లోపాలు ఉన్నా తెలియజేయాలని తద్వారా సర్దిద్దుకునే అవకాశం ఉంటుందన్నారు. పాఠశాలలో ఉపాధ్యాయులను విద్యా కమిటీ ఆధ్వర్యంలో ఘనంగా సన్మానించారు. ప్రతిపగల విద్యార్థులకు ప్రశంసా పత్రాలు అందజేశారు. ఈ కార్యక్రమంలో ఎంఈఓలు సత్యనారాయణ, మూర్తి, విద్యా కమిటీ చైర్మన్ లు, ప్రధాన ఉపాధ్యాయులు నాగభూషణం, ఉపాధ్యాయులు విద్యా కమిటీ సభ్యులు, విద్యార్థుల తల్లిదండ్రులు పాల్గొని సమావేశం అనంతరం అక్కడే ఏర్పాటు చేసిన భోజనాలు స్వీకరించి అనంతరం సమావేశాలు ముగించారు.

## నక్కపల్లి పట్టణంలో మగ్గం ద్వారా అల్లికల శిక్షణ కేంద్రం ఏర్పాటు

**నక్కపల్లి, ప్రభాతవార్త**

మండలం కేంద్రం నక్కపల్లిలో (ప్రధాన మంత్రి ఉపాధి కల్పన కార్యక్రమం)పథకం ద్వారా ఎంబ్రాయిడరీ తోపాటు మగ్గం వర్క్ శిక్షణ కేంద్రాన్ని పిడి శశిదేవి గురువారం ప్రారంభించారు. ఏపిఎం శ్రీనివాసరావు ఆధ్వర్యంలో డిఎల్ పురం గ్రామానికి చెందిన నిర్వాహకురాలు గొర్ల రమణి 2,50,000 రుణం తీసుకుని ఈ శిక్షణ కేంద్రాన్ని ఏర్పాటు చేశారు. నక్కపల్లి మండలం హెడ్ క్వార్టర్ లో ఒక షాపు ఏర్పాటు చేయడం అభినందనీయమన్నారు. పిడి శశి దేవి మాట్లాడుతూ డ్వాక్రా గ్రూప్ మహిళలు అందరూ ప్రభుత్వం కల్పిస్తున్న పథకాలు ఉపయోగించుకొని, ప్రతి మహిళా ఒక పారిశ్రామిక వేత్త గా ఎదగాలి పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో సీసీ లు ప్రసాద్, అప్పారావులు పాల్గొన్నారు.

## ఘనంగా పండగ వాతావరణంలా నిర్వహించిన తల్లిదండ్రులు ఉపాధ్యాయుల ఆత్మీయ సమావేశం

**చోడవరం, జూలై 10, ప్రభాతవార్త**




చోడవరం నియోజకవర్గంలో ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా చేపట్టిన తల్లిదండ్రులు ఉపాధ్యాయుల ఆత్మీయ సమావేశం కార్యక్రమాన్ని ఒక పండగ వాతావరణం లో ఘనంగా నిర్వహించారు చోడవరం నియోజకవర్గంలో సుమారు 200 ప్రభుత్వ ప్రైవేటు పాఠశాలలలో తల్లికి వందనం కార్యక్రమాన్ని లక్ష్మీవారం ఉదయం తొమ్మిది గంటలకు ప్రారంభించారు ముఖ్యఅతిథిగా చోడవరం బాలికోనత పాఠశాలలో శాసనసభ్యులు కే ఎస్ ఎన్ ఎస్ రాజు పాల్గొన్నారు ఈ సందర్భంగా ఎమ్మెల్యే రాజు మాట్లాడుతూ తల్లికి వందనం కార్యక్రమాన్ని ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా చేపట్టిందని అలాగే మనకు ప్రత్యక్షంగా కనిపించే దేవత అమ్మ అని, అమ్మని ప్రతి ఒక్కరూ పూజించాలని ఈ సందర్భంగా గుర్తు చేశారు. ఈ సందర్భంగా రాష్ట్రవ్యాప్తంగా ప్రతిష్టాత్మకంగా చేపట్టిన తల్లికి వందనం దిశా నిర్దేశం చూపిన విద్యాశాఖ మంత్రి నారా లోకేష్ బాబుకు కృతజ్ఞతలు తెలియజేశారు ఈ కార్యక్రమంలో ఎండిఓ ఆంజనేయులు, మండల విద్యాశాఖ అధికారులు, సిరిపురపు రమేష్, ఎంపీపీ గాడి కాసులమ్మ, మాజీ ఎంపీపీ గూనూరు వెంకట సత్యనారాయణ (పెదబాబు), సర్పంచ్ బండి నూకాలమ్మ శ్రీనివాస్, దవర కార్పొరేషన్ డైరెక్టర్ బొడ్డేడ నాగ గంగాధర్, టిడిపి మండల పార్టీ అధ్యక్షులు మచ్చిరాజు, టౌన్ పార్టీ అధ్యక్షులు ఎర్రం శెట్టి చిన్న, ఎంపీటీసీ కొట్టాపు రూపా దేవి చిన్న, పంచాయతీ వార్డు మెంబర్లు పట్నాల సంతోష్, రొంగలి దివ్య, ఉపాధ్యాయులు విద్యార్థిని విద్యార్థులు అధిక సంఖ్యలో తల్లిదండ్రులు పాల్గొన్నారు.

## తోటాడలో వేడుకగా గురుపూర్ణిపూజా కార్యక్రమాలలో పాల్గొన్న ఎమ్మెల్యే సుందరపు, మేయర్ శ్రీనివాసరావు

**అనకాపల్లి, జూలై 10, ప్రభాతవార్త**



తోటాడ గ్రామంలో శ్రీ ఆదినారాయణ స్వామి రాజ యోగాశ్రమం ట్రస్ట్ ఆధ్వర్యంలో గురుపూర్ణిమ వేడుకలు ఘనంగా నిర్వహించారు. ఓంకార పీఠం ప్రాంగణంలో గురుమూర్తుల చిత్రపటాలతో పాటు వ్యాసమహర్షి విగ్రహాన్ని ఉంచి పూజలు నిర్వహించారు. ఎమ్మెల్యే సుందరపు విజయ్ కుమార్, విశాఖ నగర మేయర్ పీలా శ్రీనివాసరావు పాల్గొని ప్రత్యేక పూజలు నిర్వహించారు. మేనేజింగ్ ట్రస్టీ సూరిశెట్టి సుషుమ్న కుమార్ నేతృత్వంలో పలు ఆధ్యాత్మిక సాంస్కృతిక కార్యక్రమాలు ఏర్పాటు చేశారు. భగవద్గీత శ్లోకాలు,కూచిపూడి నృత్య ప్రదర్శన ప్రత్యేక ఆకర్షణగా నిలిచింది.ఆశ్రమ ప్రాంగణంలో మూడు వేల మందికి అన్న సమారాధన ఏర్పాటు చేశారు. నియోజకవర్గ ఎమ్మెల్యే సుందరపు విజయ్ కుమార్, గ్రేటర్ విశాఖ నగర మేయర్ పీలా శ్రీనివాసరావు, డీసీసీబీ చైర్మన్ కోన తాతారావు తదితరులు గురుమూర్తుల చిత్ర పటాలకు పూజలు చేసి దర్శించుకున్నారు. జీవీఎంసీ కార్పొరేటర్లు,మండ్లలలోని నేతలు,పంచాయతీ పాలకవర్గ సభ్యులు, పెద్దలు పాల్గొన్నారు.

## దేవవరం పాఠశాలను అభినందించిన హోం మంత్రి "అనిత"

**నక్కపల్లి, ప్రభాతవార్త**



ఇటీవల మండలంలోని దేవవరం లో ఒకే రోజు 32 మంది విద్యార్థులను ప్రైవేట్ పాఠశాలలనుండి తీసుకుని వచ్చి వారికి పాఠశాలలో ప్రవేశాలు కల్పించడం నిజంగా అభినందనీయమని అన్నారు.అందరు ఉపాధ్యాయులు ఇలాంటి కార్యక్రమాలు చేపడితే ప్రభుత్వ వ్యవస్థ బలోపేతం అవుతుందన్నారు. హెచ్ఎం నూకరాజు వేమగిరి తోపాటు ఉపాధ్యాయులను అభినందించారు. ఈ కార్యక్రమంలో తెలుగుదేశం పార్టీ నియోజకవర్గ కన్వీనర్ కొప్పిశెట్టి వెంకటేష్,మండలఅభివృద్ధి అధికారి డి.సీతారామరాజు, గింజాల లక్ష్మణయావు,కురందాసు నూకరాజు, మండలవిద్యాశాఖాధికారి కే.నరేష్, పాఠశాల హెచ్.ఎమ్ పతివాడ విజయ ,టి.వి.రమణతదితరులు పాల్గొన్నారు.

## అమ్మను ప్రతి ఒక్కరూ గౌరవించాలి: ఎమ్మెల్యే సుందరపు

**ఎలమంచిలి,జూలై 10, ప్రభాతవార్త**



పట్టణంలోని ప్రభుత్వ జూనియర్ కళాశాలలోని తల్లిదండ్రుల ఉపాధ్యాయుల ఆత్మీయ సమావేశం 2.0 కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా ఎమ్మెల్యే సుందరపు విజయ్ కుమార్, రాష్ట్ర రహదారుల అభివృద్ధి కార్పొరేషన్ చైర్మన్ ప్రగడ నాగేశ్వరరావు పాల్గొన్నారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే సుందరపు విజయ్ కుమార్ మాట్లాడుతూ కనిపించే దేవత అమ్మ అమ్మను ప్రతి ఒక్కరు గౌరవించాలని విద్యను మించిన ఆస్తి లేదని అన్నారు. కూటమి ప్రభుత్వంలోని ప్రభుత్వ పాఠశాలలోనే విద్య అభ్యసించే విద్యార్థుల తల్లిదండ్రులు చాలా సంతోషంగా ఉన్నారన్నారు. రాష్ట్ర రహదారుల అభివృద్ధి కార్పొరేషన్ చైర్మన్ ప్రగడ నాగేశ్వరరావు మాట్లాడుతూ విద్యార్థులు ఉజ్వల భవిష్యత్తు కొరకు ముందుకు నడవాలని, మత్తు పదార్థాలకు దూరంగా ఉండాలని, క్రమశిక్షణతో, విలువలతో కూడిన విద్యను అభ్యసించాలని అన్నారు. ఈ సందర్భంగా మత్తు పదార్థాలకు సంబంధించిన రికార్డులను విడుదల చేశారు. కళాశాల ఆవరణలో మొక్కలు నాటారు. విద్యార్థులతో కలిసి సంక్షిప్త భోజనం చేశారు. విద్యార్థులను మధ్యాహ్నం డొక్కా సీతమ్మ మధ్యాహ్న భోజన పథకం ఎలా ఉందంటూ అడిగి తెలుసుకున్నారు. ఈ కార్యక్రమంలో రాష్ట్ర యాదవ కార్పొరేషన్ డైరెక్టర్ ధూళి రంగనాయకులు, జూనియర్ కళాశాల ప్రిన్సిపాల్, సర్కిల్ ఇన్స్పెక్టర్ ధనుంజయ్ రావు, పట్టణ తెలుగుదేశం పార్టీ అధ్యక్షుడు గొర్లె నానాజీ, జనసేన పట్టణ పార్టీ అధ్యక్షుడు బొద్దపు శ్రీనివాసరావు, కౌన్సిలర్ మజ్జి రామకృష్ణ, ఊటకూటి రమేష్ నాయుడు, కొటారు శ్రీనివాసరావు, గంధం శివ, చిట్టిబాబు, లాలం సోమనాయుడు, తదితరులు పాల్గొన్నారు.

## అజ్ఞాన తిమిరాన్ని తొలగించే జ్ఞాన జ్యోతి గురువుశ్రీ: రేజేటి చక్రవర్తి

**అనకాపల్లి, జూలై 10, ప్రభాతవార్త**



అజ్ఞాన తిమిరాన్ని తొలగించే జ్ఞాన జ్యోతి గురువు అని శిష్యులకు ప్రబోధించారు శ్రీ వెంకటేశ్వర స్వామి దేవస్థాన ప్రధాన అర్చకులు రేజేటి గోప అప్పలాచార్యులు (చక్రవర్తి). స్థానిక శ్రీ వెంకటేశ్వర స్వామి దేవస్థానంలో గురు పౌర్ణమి సందర్భంగా ఆలయ ప్రధాన అర్చకులు చక్రవర్తికి భక్త బృందం గురువారం ఘనంగా గురుపూజోత్సవ కార్యక్రమాన్ని భక్తి ప్రపత్తులతో నిర్వహించారు. ముందుగా భక్త బృందం చక్రవర్తిని గురుపీఠం పై సాదరంగా ఆహ్వానించి కూర్చోబెట్టారు. స్థానంలో కూర్చోబెట్టి ఆయన పాదపద్మములకు పాదపూజ నిర్వహించారు. పూలమాలలు వేసి శాలువాలు కప్పి ఆయనకు జ్ఞాపిక ను అందించారు. ఈ సందర్భంగా చక్రవర్తి మాట్లాడుతూ గురువు అనే పదానికి అర్థం "గు" అంటే అంధకారము లేదా అజ్ఞానము "రు" అంటే అంధకారాన్ని తొలగించేవాడు జ్ఞానాన్ని ప్రకాశింపజేసేవాడు అన్నారు. అంటే అజ్ఞానం అనే చీకటిని తొలగించి జ్ఞానమనే వెలుగును ప్రసాదించేవాడే గురువు అని వివరించారు ఈ గురు పౌర్ణమి నే వ్యాస పౌర్ణమి అంటారని గురువులకు ఆదిగురువు వ్యాస మహర్షి అని ఆ వేదవ్యాసుడు జన్మదినం నాడు ఈ గురు పౌర్ణమి జరుపుకుంటామని చెప్పారు. కార్యక్రమం లో పొన్న చలమాజి, పలక వరప్రసాద్, విల్లూరు నాయుడు, బుచ్చిరాజు, మంగారపు రమణాజీ, యల్లపు శ్రీవాణి, యల్లపు మాలతి, కోడూరు పాపాయి, రాజి, గొర్లి సత్య, కనకల గౌరీ, ఆకుల లక్ష్మీ, గౌరీ, సూర్యకాంతం,మంగావతి, దుర్గ,మణి అధికసంఖ్యలో భక్తబృందం సభ్యులు పాల్గొన్నారు

## శ్రీ చైతన్య పాఠశాలలో తల్లికి వందనం కార్యక్రమం

**ఎలమంచిలి జూలై 10, ప్రభాతవార్త**



పట్టణంలోని శ్రీ చైతన్య ఇంగ్లీష్ మీడియం పాఠశాల నందు విద్యార్థుల తల్లిదండ్రుల ఆత్మీయ సమావేశం నిర్వహించారు. ఈ కార్యక్రమంలో భాగంగా తల్లికి వందనం కార్యక్రమంలో విద్యార్థులు తమకు జన్మనిచ్చిన తల్లుల పాదాలకు పూజ చేసి వందన కార్యక్రమం చేశారు. ఈ సందర్భంగా విద్యార్థుల తల్లిదండ్రుల ఆటల పోటీలు నిర్వహించి బహుమతులు ప్రధానం చేశారు. ఈ సందర్భంగా పాఠశాల ప్రిన్సిపల్ చంద్రశేఖర్ మాట్లాడుతూ తల్లిదండ్రులకు పట్ల పిల్లలకి భక్తి భావంతో మెలగాలని, మనకు జన్మనిచ్చిన తల్లిదండ్రులే ప్రత్యక్ష దైవాలని తెలియజేశారు. తల్లిదండ్రుల కీర్తి ప్రతిష్టలు పెంపొందించాలంటే కష్టపడి చదువుకోవాలని సూచించారు. ఈ కార్యక్రమంలో భాగంగా విద్యార్థుల తల్లిదండ్రులచే పాఠశాల ఆవరణలో మొక్కలు నాటించారు. ఈ కార్యక్రమంలో ఆర్ఐ రమణ, సి బ్యాచ్ ఇంచార్జ్ లోవేశ్వరరావు, ప్రీ ప్రైమరీ ఇన్చార్జి భవాని, ప్రైమరీ ఇన్చార్జి శ్రీలక్ష్మి, ఏవో ప్రకాష్ ,ఉపాధ్యాయ సిబ్బంది పాల్గొన్నారు.

## పేద కుటుంబానికి అండగా నిలిచిన మంత్రి వంగలపూడి "అనిత"

**నక్కపల్లి, జూలై 10, ప్రభాతవార్త**



ప్రమాదానికి గురై కుటుంబాన్ని ఏరకంగా పోషించుకోలేని ఆ పేద కుటుంబానికి ధైర్యం చెప్పి నేనున్నానంటూ భరోసా కల్పించి ఆర్థికంగా ఆదుకున్న సంఘటన.! నక్కపల్లి క్యాంప్ కార్యాలయంలో యస్. రాయవరం మండలం దార్లపూడికి చెందిన బాబ్జి లక్ష్మీ దంపతుల పరిస్థితి తెలుసుకున్న రాష్ట్ర హోం మంత్రి వంగలపూడి అనిత ఆర్థికంగా ఆదుకున్నారు. మంత్రి హామీ మేరకు కుటుంబ పోషణ కోసం రెండు జెర్సీ ఆవులను కొనుగోలు చేసి గురువారం బాబ్జి కుటుంబానికి అందజేశారు. జెర్సీ ఆవులు ఇవ్వడమే కాకుండా ఆవుల పోషణ కోసం అవసరమైన కొంత నగదును కూడా బాబ్జికి అందించారు. 2012లో రోడ్డు ప్రమాదం బాబ్జిని వికలాంగుడిగా మార్చింది. వారం రోజులు క్రితం నక్కపల్లి క్యాంప్ కార్యాలయంలో హోంమంత్రిని కలిసి తన కష్టాలు చెప్పుకు న్నబాబ్జి పరిస్థితి మంత్రిని ఆలోచింపజేసింది. ఏదో ఈ కుటుంబానికి చేయాలని ఆలోచనతో ఆరోగ్యపరిస్థితి, కుటుంబ దీనస్థితి విని మంత్రి అనిత ముందుకు వచ్చారు. పేదరిక నిర్మూలన కోసం ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు ప్రవేశపెట్టిన జీరో పావర్టీ పి4 మార్గదర్శి బంగారు కుటుంబం కార్యక్రమం ద్వారా బాబ్జి కుటుంబానికి అన్ని విధాలా సహాయం అందిస్తామని హోం మంత్రి పేర్కొన్నారు. ఇక ఇప్పటికే బాబ్జి కుమారుడు రూపస్ చదువుకు అవసరమైన ఖర్చులను తాము భరించనున్నట్లు హామీ ఇచ్చిన, కొద్ది రోజుల్లో బాబ్జికి ట్రై మోటార్ సైకిల్ కూడా అందించనున్నట్లు తెలిపారు. తమ కుటుంబానికి అండగా నిలిచినందుకు బాబ్జి లక్ష్మీ దంపతులు సంతోషం వ్యక్తం చేస్తూ ఆ దేవుడే మా కోసం మిమ్మల్ని పంపించాడంటూ హోం మంత్రికి కృతజ్ఞతలు తెలిపారు.

## స్టేషన్ మినిట్స్ లో సంతకం చేసిన హోమ్ మంత్రి అనిత

**నక్కపల్లి, ప్రభాతవార్త**

పలు కార్యక్రమాల్లో పాల్గొనందుకు ఎస్. రాయవరం మండలం అడ్డు రోడ్డు సర్కిల్ కార్యాలయానికి వచ్చిన రాష్ట్ర హోం మంత్రి వంగలపూడి అనిత ముందుగా అక్కడ ఉన్న మినిట్స్ బుక్ లో స్టేషన్ నిర్వహణ, సిబ్బంది పనితీరును అభినందిస్తూ సంతకం చేశారు.

Main tab page 62_Main tab page 62.qxd 7/11/2025 12:45 AM Page 1






## కూటమి ప్రభుత్వంతోనే విద్యా విధానంలో విప్లవత్మాక మార్పు
### : రాష్ట్ర జీసీసీ చైర్మన్ కిడారి శ్రావణ్ కుమార్

**హుకుంపేట, జూలై 10, ప్రభాతవార్త**



విద్యా విధానంలో విప్లవాత్మక మార్పు కూటమి ప్రభుత్వంతోనే సాధ్యపడు తుందని రాష్ట్ర జిసిసి చైర్మన్ కిడారి శ్రావణ్ కుమార్ అన్నారు.మండలం లో బాకూరు ప్రభుత్వ బాలికల హై స్కూల్లో గురువారం జరిగిన ఉపాధ్యాయ తల్లితండ్రుల ఆత్మీయ సమావేశం లో ఆయన ముఖ్యఅతిథిగా పాల్గొన్నారు.ఈ సందర్భంగా విద్యార్థులు, ఉపాధ్యాయులు, తల్లితండ్రులు ఆయనకు పూలమాల వేసి ఘన స్వాగతం పలికారు. అనంతరం పాఠశాల ఆవరణలో మొక్కలు నాటే కార్యక్రమం చేపట్టారు. విద్యార్థులు తల్లితండ్రులతో కలిసి భోజనం చేశారు. అనంతరం ఆయన మాట్లాడుతూ విద్యా విధానంలో విప్లవాత్మక మార్పు ఒక్క కూటమి ప్రభుత్వంతోనే సాధ్యపడుతుందని ఆయన చెప్పారు. ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు నాయకత్వంలో రాష్ట్రంలో విద్యారంగానికి స్వర్ణయుగం మొదలైందని స్పష్టంగా చేశారు. చదువు మన బిడ్డల భవిష్యత్తును వెలుగుపరచే దీపంలా మారాలనే లక్ష్యంతో తీసుకుంటున్న స్వర్ణాంధ్ర విజన్ 2047 పథకం ఎంతో దిశానిర్దేశకంగా ఉందని కొనియాడారు. ఈ కార్యక్రమంలో డిస్ట్రిక్ట్ పంచాయతీ రాజ్ అధికారి,ఎంపీడీఓ,ఎంఈఓ చెల్లయ్య, బాకూరు సర్పంచ్ బాకూరు వెంకటరమణ రాజు, మాజీ ఎంపీటీసీ సదాశివాం, స్థానిక ఎంపీటీసీ,రాష్ట్ర ఎస్టీ సెల్ ఆర్గనైజషన్ సెక్రటరీ సాగర సుబ్బారావు,హుకుంపేట ఎంపీటీసీ కొమ్మ రమ, ప్రధాన కార్యదర్శి సిర్గం సూర్యకాంతం,,అరకు పార్లమెంట్ మహిళా ప్రధాన కార్యదర్శి సాగర సత్యవతి టీడీపీ సీనియర్ నాయకులు శతక బొంజిబాబు,ఉపాధ్యాయ సిబ్బంది విద్యార్థుల తల్లిదండ్రులు తదితరులు కూటమి నాయకులు పాల్గొన్నారు

## సాయి నాధుని దర్శనానికి పోటెత్తిన భక్తులు

**పాడేరు,జూలై10, ప్రభాతవార్త**



గురు పౌర్ణమి సందర్భంగా అల్లూరి జిల్లా కేంద్రం పాడేరు పట్టణం స్నుద్రుపుట్టులో కొలువు దీరి ఉన్న శ్రీ సద్గురు సాయిబాబా ఆలయంలో ఆలయ నిర్వాహకులు ఆధ్వర్యంలో గురుపౌర్ణమి వేడుకలు ఘనంగా గురువారం నిర్వహించారు.షిర్డీ సాయి నాధుని దర్శనం కోసమని స్నుద్రుపుట్టు ఆలయానికి భక్తులు పోటెత్తారు.ఉదయ నుంచి మధ్యాహ్నం వరకూ సాయి నాథున్ని దర్శనం కోసమని భక్తులు బారులు తీరారు.గురుపౌర్ణమి సందర్భంగా మధ్యాహ్నం సాయి బాబా ఆలయం ప్రాంగణంలో భారీ అన్న సమారాధన స్నుద్రుపుట్టు సాయి బాబా ఆలయ కమిటీ ఆధ్వర్యంలో నిర్వహించారు. పాడేరు పట్టణంలో ఉన్న వేలాది మంది భక్తులు మహిళలు,పురుషులు తరలి వచ్చి అన్న ప్రసాదాన్ని స్వీకరించారు.భారీ అన్న సమారాధనకు సుమారు నాలుగువేల మంది ప్రజలు హాజరై విజయవంతం చేసారు.

## విద్యార్థులు డ్రగ్స్, సైబర్ నేరాలకు దూరంగా ఉండాలి
### - ఏఎస్పీ పంకజ్ కుమార్ మీనా

**చింతూరు జూలై 10 ప్రభాతవార్త**



విద్యార్థులు డ్రగ్స్, సైబర్ నేరాలకు దూరంగా ఉండాలని చింతూరు ఏఎస్పీ పంకజ్ కుమార్ మీనా పిలుపు నిచ్చారు.గురువారం చింతూరు జిల్లా పరిషత్ హై స్కూల్లో మెగా పేరెంట్స్ డే కార్యక్రమంలో పాల్గొన్నారు. విద్యార్థులు మత్తుపదార్థాల జోలికి వెళ్లకుండా, మంచిగా చదివి ఉత్తమ శ్రేణిలో ఉత్తీర్ణులు అయి, పాఠశాలకు, తల్లిదండ్రులకు మంచి పేరు తేవాలని కోరారు. ఈ కార్యక్రమంలో జరిగిన ఆటల పోటీలో గెలుపొందిన విద్యార్థులకు బహుమతులు ఏఎస్పీ పంకజ్ కుమార్ మీనా, సీఐ దుర్గాప్రసాద్, ఎంఈఓ వెంకటేశ్వర్లు, లక్ష్మీనారాయణ బహుమతులు ప్రధానం చేశారు.

## సాంప్రదాయ బద్ధంగా గురుపూర్ణిమ వేడుకలు

**ముంచంగిపుట్టు జూలై 10, ప్రభాతవార్త**



అల్లూరి సీతారామరాజు జిల్లా మండల కేంద్రము ముంచంగిపుట్టు మండల కేంద్రంలో గురువారం గురు పూర్ణిమ పర్వదిన వేడుకలు సాంప్రదాయ బద్ధంగా జరిగాయి.తెల్లవారు జామునుండే భక్తులు పెద్ద ఎత్తున హాజరై స్వామి సేవలో మమేకమయ్యారు. పంచామృతాలతో బాబా వారి మూలవి రాట్టును అభిషేకించారు.వేదపండితుల మంత్రో ద్ఛారణ నడుమ ఈ వేడుకలు అంగరంగ వైభవంగా జరిగాయి.ఈ సందర్భంగా పెదగూడ చెందిన సేవకులు ఆలపించిన భక్తిగీతాలు ఎంతగానో ఆకట్టుకొన్నాయి.కట్ల కిరణ్ యాజమాన్యం వెంకట్రావు శ్రీను వారసురావు సోదరుల ఆధ్వర్యంలో ప్రసాద వితరణ ఏర్పాటు చేశారు.వచ్చిన తర భక్తులకు గ్రామ సంకీర్తనకు దాతలుకురుపతిరావు దేమమంగ వృజ్ఞ దంపతులు వద్ద ఏర్పాట్లు చేశారు.

## శ్రీ మోద కొండమ్మ అమ్మవారి ఆలయం వద్ద అన్న మహోత్సవం

**పాడేరు,జూలై10, ప్రభాతవార్త**



గురుపౌర్ణమి సందర్భంగా పాడేరు శ్రీ మోద కొండమ్మ అమ్మవారి ఆలయం ప్రాంగణంలో శ్రీ శ్రీ శ్రీ పరమ పూజ్య మహా ప్రేమావతార మూలాధార స్వయం భూ సద్గురు పర బ్రహ్మశ్రీ జైమహావిభో శ్రీ ఏకోపాసన మహా ధర్మం..ఓం నమోస్తుతే క్షేత్రంఆధ్వర్యంలో అన్న మహోత్సవం కార్యక్రమం గురువారం నిర్వహించారు.ఈ అన్నమహోత్సవం కార్యక్రమానికి అధిక సంఖ్యలో భక్తులు హాజరై అన్న ప్రసాదాన్ని స్వీకరించారు.ఈ కార్యక్రమంలో ఏకోపాసన మహా ధర్మం..ఓం నమోస్తుతే క్షేత్రం బృంద సభ్యులు,అమ్మవారి ఆలయం కమిటీ నిర్వాహకులు పాల్గొన్నారు.

## విద్యాభివృద్ధిపై తల్లిదండ్రులు దృష్టి సారించాలి: సుబ్రమణ్యేశ్వరి

**రాజవొమ్మంగి, జూలై 10, ప్రభాతవార్త**

తమ చిన్నారులు విద్యాభివృద్ధిపై తల్లిదండ్రులు కూడా దృష్టి సారిం చాలని ప్రధానోపాధ్యాయురాలు సుబ్రమణ్యేశ్వరి అన్నారు. గురువారం సింగంపల్లి గిరిజన సంక్షేమ బాలికొన్నత పాఠశాలలో మెగా పేరెంట్స్ ఆత్మీయ సమావేశం జరిగింది. ఈసందర్భంగా సుబ్రహ్మణ్యం మాట్లాడుతూ తరుచుగా విద్యార్థినులను ఇంటికి తీసుకొని వెళ్ళరాదన్నారు. పాఠశాలలో సౌకర్యాల్లో లోపాలు ఉంటే తమ దృష్టికి తేవాలన్నారు. విద్యార్థులు తల్లిదండ్రులకు మొక్కలను అందించారు. ఆత్మీయ విందును నిర్వహించారు. ఈకార్యక్రమంలో చైర్ పర్సన్ కె. రామలక్ష్మి, వైస్ చైర్మన్ పి. సత్యవతి, పెద్దలు నాగమణి, రెడ్డి , పి సుబ్రమణ్యేశ్వరి , వి లక్ష్మీబాయి, కె శాంతిపాప, ఎం సత్యవతి, డి. స్రవంతి , బి. విక్టోరియా రాణి, కె శాంతి, ఇందు, కె.భవాని, కె. వరలక్ష్మి, బి. ఫ్లారెన్స్ మణి, సిహెచ్. లావణ్య, కె. గౌతమిదేవి, సిహెచ్ నాగదేవి, ఎ.లక్ష్మి, కె నూకరాజు, వార్డెన్ పి. రాజ్యలక్ష్మి, విద్యార్థినులు, తల్లిదండ్రులు పాల్గొన్నారు..రాజవొమ్మంగి ప్రభుత్వ జూనియర్ కళాశాలలో తల్లిదండ్రులు ఆత్మీయ సమావేశం గురువారం. కళాశాల ప్రిన్సిపాల్ బల్లంగి శ్రీనివాస్ అధ్యక్షతన ఘనంగా నిర్వహించారు.ఈ కార్యక్రమంలో ఎంపీపీ గోము వెంకటలక్ష్మి, గ్రామ సర్పంచ్ గొల్లపూడి రమణి, ఎంపీటీసీ ॥ కనిగిరి గంగదుర్గ, టిడిపి మండల అధ్యక్షుడు గొల్లపూడి పెద్దిరాజు,,అధ్యాపక సిబ్బంది, పాల్గొన్నారు. ఈ కార్యక్రమంలో విద్యార్థుల తల్లిదండ్రులకు ఆటల పోటీలు గెలిచిన వారికి బహుమతులు ఇవ్వడం జరిగింది.

# విద్యాభివృద్ధికి రాష్ట్ర ప్రభుత్వం పెద్దపీట: కలెక్టర్ ఎ.ఎస్.దినేష్ కుమార్

**పాడేరు,జూలై10, ప్రభాతవార్త**




రాష్ట్ర ప్రభుత్వం విద్యాభివృద్ధికి పెద్ద పీట వేస్తోందని జిల్లా కలెక్టర్ ఎ.ఎస్.దినేష్ కుమార్ అన్నారు. ప్రభుత్వం అందిస్తున్న విద్యా పథకలను ప్రతీ ఒక్కరూ సద్వినియోగం చేసుకొని గిరిజన విద్యార్థులు ఉన్నత స్థానాలను అధిరోహించాలన్నారుపాడేరు మండలం గుత్తుల పుట్టు ప్రభుత్వ గిరిజన సంక్షేమ ఆశ్రమ పాఠశాలలో సర్వశిక్షాభియాన్ ఏర్పాటు చేసిన మెగా పి టి ఎమ్ 2.0 కార్యక్రమానికి జిల్లా కలెక్టర్ ఎ.ఎస్.దినేష్ కుమార్, ఎస్పీ జిల్లా ఎస్పీ అమిత్ బర్దార్, పాడేరు సబ్ కలెక్టర్ సౌర్య మాన్ పటేల్ తో కలిసి జ్యోతి ప్రజ్వలన చేసి కార్యక్రమాన్ని ప్రారంభించారు. జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ ఆత్మీయ కలయిక సమావేశం జిల్లాలో 2900 పాఠశాలలో కార్యక్రమం జరిగిందన్నారు. పాఠశాలలో వసతులు సమాకూర్చడంతో పాటు విద్యాప్రమాణాల స్థాయి ఎలా ఉందొ ప్రతీ విద్యార్ది తల్లిదండ్రులు తెలుసుకోవాలనే ఉద్దేశ్యంతోనే రాష్ట్ర ప్రభుత్వం కార్యక్రమం ఏర్పాటు చేసిందని, జిల్లాలో తల్లికి వందనం సంబంధించి ఎంత మంది పిల్లలు ఉన్న తల్లులకు తల్లికి వందనం అందజేయడం జరిగిందన్నారు. అందులో భాగంగా 202526 విద్యా సంవత్సరంలో జిల్లాలో 1,52,013 మంది తల్లులు ఉండగా 1,56,182 మంది పిల్లలకి గాను తల్లుల వ్యక్తిగత బ్యాంక్ ఖాతాలో రూ.20కోట్ల, 30లక్షల, 6,600 జామచేయడం జరిగిందన్నారు. ఈరోజు కార్యక్రమానికి సుమారు 95 శాతం తల్లిదండ్రులు హాజరుకా వడం చాలా ఆనందంగా ఉందన్నారు. జిల్లాలో 80 మంది పిల్లలు రెసిడెషియల్ లో ఉంటున్నారని, జిల్లా పిల్లలు క్రమశిక్షణతో ఉంటారన్నారు. యోగాంధ్రాకి హాజరై క్రమశిక్షణ తో పాల్గొని జిల్లాకి మంచి పేరు తెచ్చారని అభినందనలు తెలిపారు. కార్యక్రమంలో ఎస్పీ అమిత్ బర్దార్ మాట్లాడుతూ బాలికలే ఎక్కువ శాతం ఎన్రోల్ అవుతున్నారన్నారు. పిల్లలు మీ అభివృద్ధికి అవసరం అందుకు పిల్లలని స్కూల్ పంపాల్సిన భాద్యత తల్లిదండ్రులదె, నెలకి ఒక సారి పాఠశాలలకి తల్లిదండ్రులు వచ్చి పిల్లల చదువు తదితర అంశాలపై ఆరా తీయడమే కాకుండా మీ పిల్లకి అభిరుచిని గుర్తించి వారి అభ్యున్నతికి మార్గదర్శులు కావాలన్నారు. మాజీ ఎమ్మెల్యే ఈశ్వరి ప్రసంగించారు. పాడేరు సబ్ కలెక్టర్ సౌర్య మాన్ పటేల్ మాట్లాడుతూ జిల్లాలో 1.7 లక్షల మంది పిల్లలు కిట్స్ అందజేయడం జకరుగుందాన్నారి, ఒక లక్షలు మొక్కలు నాటే కార్యక్రమం చేపట్టడం జరుగుతుందన్నారు. అందరు తల్లిదండ్రులు తప్పక ఉపాధ్యాయని మాట్లాడాలి మీ పిల్లల భవిష్యత్తుకు ప్రణాళికలు రూపొందించు కోవాలన్నారు. కార్యక్రమంలో జిల్లా విద్యాశాఖాధికారి పి. బ్రాహ్మజీ రావు, సర్వశిక్షాభియాన్ ఎపిసి స్వామి నాయుడు, ట్రైబుల్ వెల్ఫర్ ఉపసంచాలకులు రజనీ, ట్రైకార్ డైరెక్టర్ కూడా కృష్ణా రావు, పాఠశాల ప్రధానోపాధ్యాయులు ఎస్. సింహాచలం, ఉపాధ్యాయులు తదితరులు పాల్గొన్నారు.

## నేడు మంత్రులు సంధ్యారాణి,అనిత పాడేరులో పర్యటన

**పాడేరు,జూలై10, ప్రభాతవార్త**





ఈ నెల 11 వ తేదీ శుక్రవారం రాష్ట్ర గిరిజన సంక్షేమ శాఖ,జిల్లా ఇన్చార్జి మంత్రి గుమ్మిడి సంధ్యారాణి అల్లూరి సీతారామరాజు జిల్లా ప్రోగ్రామ్ ఉ 10:30 గంటలకు పీ4 మీటింగ్ పాడేరు కలెక్టర్ కార్యాలయంలో పాల్గొంటారు. ఉ 11:30 గంటలకు మొక్కలు, విత్తనాలు పంపిణి కార్యక్రమంలో హోం మంత్రి వంగనపూడి అనితతో కలిసి కలెక్టర్ కార్యాలయంలో పాల్గొంటారు మ..2 గంటలకు పాడేరు, అరకు నియోజకవర్గాల తెలుగుదేశం పార్టీ కార్యకర్తలతో సమావేశంలో పాల్గొంటారు మ 3:30 గంటలకు ఇంటింటికి తెలుగుదేశం సుపరిపాలనలో తొలిఅడుగు 4.1" కార్యక్రమంలో పాల్గొంటారు. కార్యకర్తలు, నాయకులు అందరూ రావాలని కోరారు.

## పిల్లలు బంగారు భవిష్యత్తు కోసం కూటమి ప్రభుత్వం కృషి

**పాడేరు, జూలై 10, ప్రభాతవార్త**




ఆంధ్ర రాష్ట్రం ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు చేపట్టిన మెగా పేరెంట్స్ మరియు ఉపాధ్యాయులు సమావేశానికి మీ పిల్లలు బంగారు భవిష్యత్తు కోసం బడివైపు మరొక్క అడుగు కార్యక్రమం పాడేరు నియోజకవర్గం మేజర్ పంచాయతీలో ఉన్న ప్రభుత్వ పాఠశాల మరియు ప్రభుత్వ జూనియర్ కాలేజీ లో తెలుగుదేశం పార్టీ రాష్ట్ర కార్యదర్శి కొట్టగుల్లి సుబ్బారావు ప్రారంభించారు.ఈ కార్యక్రమంలో మేజర్ పంచాయతీ సర్పంచ్ కొట్టగుల్లిఉషారాణి, ప్రభుత్వపాఠశాల ఉపాధ్యాయులు మరియు ప్రభుత్వ కాలేజీలో ఉపాధ్యాయులు అధిక సంఖ్యలో తల్లిదండ్రులు పిల్లలు పాల్గొన్నారు.

## ప్రభుత్వం అందిస్తున్న సౌకర్యాలను సద్వినియోగపరచుకొని ఉజ్వల భవిష్యత్తును పొందాలి

**అరకు రూరల్, జూలై 10, ప్రభాతవార్త**



రాష్ట్రంలో విద్యాభివృద్ధికి ప్రభుత్వం అందిస్తున్న సౌకర్యాలను ప్రతి విద్యార్థి సద్వినియోగపరచుకొని ఉజ్వల భవిష్యత్ ను పొందాలని మండల విద్యాశాఖ అధికారి 2 భారతీయ రత్నం అన్నారు. గురువారం మండలంలోని కొత్తబల్లుగూడ జి టి డబ్ల్యూ ఏ బాలికల పాఠశాలలో తల్లిదండ్రులు ఉపాధ్యాయుల ఆత్మీయ సమావేశం ఘనంగా జరిగింది. ఈ కార్యక్రమంలో ముఖ్య అతిథిగా పాల్గొన్న ఎంఈఓ భారతీ రత్నం మాట్లాడుతూ ప్రభుత్వం అందిస్తున్న విద్యా సౌకర్యాలను ప్రతి విద్యార్థి అందిపుచ్చుకొని ఉన్నత శిఖరాలను అధిరోహించాలని ఆకాంక్షించారు. ప్రతి విద్యార్థి పై ఉపాధ్యాయులు తల్లిదండ్రులు ప్రత్యేక శ్రద్ధ చూపాలని, అలా చేసిన నాడే విద్యార్థులకు ఉజ్వల భవిష్యత్తు ఉంటుందని తెలిపారు. ఆరోగ్యకరమైన విద్యను అందివ్వాలాన్నారు. విద్యార్థులకు ఇష్టమైన విద్యను తల్లిదండ్రులు చదివించాలని పేర్కొన్నారు. తల్లిదండ్రుల భాగస్వామ్యంతోనే పాఠశాలలు కూడా అభివృద్ధి చెందుతాయని తెలిపారు. పాఠశాలల్లో నెలకొన్న సమస్యలను తల్లిదండ్రులు పరిష్కరించే దిశగా నిర్వాహకుల దృష్టికి తీసుకురావాలన్నారు. అలాగే విద్యార్థులకు ఆరోగ్య సమస్యలుంటే తెలియపరచాలని చెప్పారు. బిడ్డ ప్రవర్తన ఏ విధంగా ఉందో వారి తల్లిదండ్రులు తెలుసుకోవాలని, అలాగే దేశానికి కావలసిన మంచి పౌరులుగా విద్యార్థులను ఉపాధ్యాయులు తీర్చిదిద్దాలన్నారు. కాగా సమావేశంలో చిన్నారుల ప్రదర్శించిన నృత్యాలు అందరినీ ఆకట్టుకున్నాయి. ఈ సమావేశంలో పంచాయతీ సర్పంచ్ కొర్రా రాధిక , ఎంపీటీసీ, వార్డు సభ్యులు, వైసిపి నాయకుడు బలరాం, రంజపల్లి అర్జున్, నగేష్, పాఠశాల హెచ్ఎం పద్మావతి , వార్డెన్ లక్ష్మీ, ఎస్ జి టి మోహిని, ఉపాధ్యాయులు కాంతమ్మ, విజయలక్ష్మీ, పీ లక్ష్మీ, దేవి పాల్గొన్నారు.

## విద్యార్థులే భవిష్యత్తు ప్రతీకలు: జర్రేల సర్పంచ్ బొర్గం

**ముంచంగిపుట్టు జూలై 1, ప్రభాతవార్త**



అల్లూరి సీతారామరాజు జిల్లా ముంచంగిపుట్టు మండలంలో గల జర్రెల గ్రామపంచాయతీ పరిధిలోగల జర్రెల సెల్లుం ఫుట్ ఎంపీపీ ఎస్ మండిభ జి పి ఎస్ పాఠశాలల్లో మెగా పేరెంట్స్ టీచర్స్ మీట్ 2.0 కార్యక్రమంలో పురస్కరిం చుకుని భాగ్యవతి సేవా సంఘం అధ్యక్షురాలు జర్రెల పంచాయతీ సర్పంచ్ బో ర్గం బాగ్యావతి చేతులు మీదుగా సుమారు 120 మంది విద్యార్థిని విద్యార్థులకు స్టడీ మెటీరియల్స్ పెన్సిల్ కిట్స్ పంపిణీ చేశారు. గురువారం ఈ సందర్భంగా ఆయా పాఠశాలల్లో ఉపాధ్యాయులు ఏర్పాటుచేసిన మెగా పేరెంట్స్ టీచర్స్ మీట్ 2.0 కార్యక్రమాలు ఉద్దేశించి ఆమె మాట్లాడుతూ ప్రతి విద్యార్థిని విద్యార్థులకు తల్లిదండ్రులు క్రమం తప్పకుండా సమయానికి బడుల్లో పంపించాలన్నారు. ప్రభుత్వం జమ చేసిన తల్లికి వందన కార్యక్రమం గురించి తల్లి దండ్రులకు వివరించారు. అనంతరం సెల్లుమ్ ఫుట్ పాఠశాలలో విద్యార్థిని విద్యార్థులు తల్లులకు పుష్పగుచ్చాలు ఇచ్చి సాష్టాంగ పడి పాదాభివందనం చేసి ఆశీర్వదములు పొందారు. ఈ కార్యక్రమంలో ఆయా పాఠశాల ఉపాధ్యాయులు బోడి రాజ్ ఎస్ రామారావు ఆర్ కామేశ్వరరావు ఎం ధర్మారావు ఎస్ భారతి తో పాటు భాగ్యవతి సేవా సంఘ సభ్యులు బోర్గ పూర్ణ రావు నాయక్ సురేష్ కాంతారు మోహన్ విద్యా కమిటీ చైర్మన్ లు పి భీమరాజు భాష వాలంటీర్లు కె మోహన్ రావు సిద్దేశ్ పి దేవి ఆయా గ్రామ పెద్దలు తదితరులు పాల్గొన్నారు.

## సచివాలయాల్లో అన్నదాత సుఖీభవ జాబితాలు.. ఏ ఓ చక్రధర్

**రాజవొమ్మంగి, జూలై 10, ప్రభాతవార్త**

అన్నదాత సుఖీభవ అర్హులు జాబితా ప్రతీ సచివాలయంలో ఏర్పాటు చేయడం జరిగిందని ఏ. ఓ చక్రధర్ తెలిపారు. రైతు పేరు లేధనుకుంటే గ్రామ అగ్రికల్చర్ అసిస్టెంట్ ను సంప్రదించి గ్రీవెన్స్ లో అర్జీని ఇవ్వాలన్నారు. 13 తేదీ లోపు అర్జీ చేసుకోవాలన్నారు. భూమి కౌలు చేసుకునేవారు గ్రామ వ్యవసాయ అసిస్టెంట్, గ్రామ రెవెన్యూ అధికారి గాని సంప్రదించి కౌలు కార్డు తీసుకోగలరన్నారు.

## విరబూసిన బ్రహ్మ కమలాలు

**పాడేరు,జూలై10, ప్రభాతవార్త**

సమాచార పౌర సంబంధాల శాఖ డివిజనల్ పౌర సంబంధాల అధికారి పి. రాములు పెరట్లో బ్రహ్మ కమలాలు విరబూసి అందర్నీ ఆకర్షిస్తున్నాయి. మే 5 తేదీన 9 బ్రహ్మ కమలాలు వికసించాయి. గురువారం మరోసారి 11 బ్రహ్మ కమలాలు వికసించి చూపర్లను విశేషంగా ఆకర్షిస్తున్నాయి.

## గుట్కా పొగాకు ఉతత్తులు విక్రయిస్తే కఠిన చర్యలు: సిఐ కన్నపారాజు

**ఎటపాక: జూలై 10, ప్రభాతవార్త**



అల్లూరి సీతారామరాజు జిల్లా ఎస్పీ అమిత్ బర్దర్ ఆదేశాల మేరకు ఎటపాక మండల పరిధిలోని ఉన్నటువంటి పాఠశాలలకు సమీపంలో పొగాకు ఉత్పత్తులు విక్రయిస్తే కఠిన చర్యలు తప్పవని ఎటపాక సర్కిల్ ఇనస్పెక్టర్ కన్నపరాజు హెచ్చరించారు. ఆపరేషన్ సేఫ్ క్యాంపస్ జోన్ లో భాగంగా గురువారం ఎటపాక మండలంలోని నెల్లిపాక లో సిఐ కన్నపరాజు, ఎస్సై అప్పలరాజు పాఠశాల కు సమీపంలో ఉన్న దుకానాల్లో తనిఖీలు నిర్వహించారు.తనిఖీల అనంతరం నెల్లిపాక,నల్లకుంట పాటశాలలను సందర్శించి పొగాకు ఉత్పత్తుల పై అవగాహన కల్పించారు.ఈ సందర్భంగా సిఐ మాట్లాడుతూ విద్యా సంస్థల సమీపంలో సిగిరెట్లు, పాను, గుట్కా, గంజాయి వంటి పొగాకు ఉత్పత్తులు విక్రయిస్తే ఉపేక్షించేది లేదన్నారు.విద్యార్థుల ఉజ్వల భవిష్యత్ ను దృష్టిలో ఉంచుకొని విద్యాసంస్థల కు 100 మీటర్ల దూరంలో ఉన్న దుఖానాల్లో సిగిరెట్ లు, గంజాయి, పాన్, గుట్కా ఇతర పొగాకు ఉత్పత్తులు అమ్మరాదనే నిబంధన ఉందన్నారు.నిబంధనలు ఉల్లంగించి పొగాకు సంబందించిన ఉత్పత్తులు విక్రయిస్తే వారిపై చట్ట ప్రకారం చర్యలు తీసుకుంటామని హెచ్చరించారు.విద్యార్థులు లక్ష్య సాధన కోసం కృషి చేయాలని,చెడు వ్యసనాలకు బానిస కాకుండా ఉన్నత లక్ష్యాలు సాధించాలని కోరారు. ఈ కార్యక్రమం లో ఎస్సై అప్పలరాజు, పోలీసు సిబ్బంది పాల్గొన్నారు.

## చదువు ఒక్కటే శాశ్వతమైన ఆస్తి
### - ఏపీఎస్ఆర్టీసీ విజయనగరం జోన్ చైర్మన్ సియ్యారి దొన్ను దొర

**అరకులోయ, జూలై 10, ప్రభాతవార్త**




ప్రతి విద్యార్థికి చదువే ఒక శాశ్వతమైన ఆస్తి అని ఏపీఎస్ఆర్టీసీ విజయనగరం జోన్ చైర్మన్, తెలుగుదేశం పార్టీ అరకులోయ నియోజకవర్గం ఇన్చార్జి సియ్యారి దొన్నుదొర అన్నారు. గురువారం స్థానిక స్పోర్ట్స్ స్కూల్ క్రీడా మైదానం లో ప్రిన్సిపాల్ పిఎస్ఎన్ మూర్తి ఆధ్వర్యంలో నిర్వహించిన తల్లిదండ్రులు, ఉపాధ్యాయుల ఆత్మీయ సమావేశం ( మెగా పిటిఎం 2.0 ) కార్యక్రమంలో చైర్మన్ దొన్నుదొర ముఖ్యఅతిథిగా పాల్గొన్నారు. ఈ సందర్భంగా చైర్మన్ దొన్నుదొర మాట్లాడుతూ తల్లిదండ్రులు, ఉపాధ్యాయుల ఆత్మీయ సమావేశం విద్యార్థుల క్రమశిక్షణ, విద్యాభివృద్ధికి ఎంతగానో దోహదపడుతుందన్నారు. విద్యార్థుల తల్లిదండ్రులు, విద్యార్థులకు విద్యాభివృద్ధి తో పాటు మంచి నడవడికను నేర్పాలన్నారు, అలాగే ఉపాధ్యాయులు విద్యార్థులకు మంచి చదువును అందించడం తోపాటు , ఆరోగ్యాన్ని కూడా అందివ్వాలన్నారు. సర్పంచ్ దాసుబాబు మాట్లాడుతూ విద్యార్థులకు ఉపాధ్యాయులు మంచి విద్యను అందివ్వాలని, అలాగే తల్లిదండ్రులు విద్యార్థుల ప్రవర్తనను గమనిస్తూ మంచి మార్గంలో నడిచేలా చూడాలని అన్నారు. కాగా ఈ సమావేశంలో పలువురు విద్యార్థుల తల్లిదండ్రులు మాట్లాడుతూ పలు సలహాలు సూచనలను అందించారు. కాగా సమావేశంలో ప్రత్యేక ప్రతిజ్ఞ చేయించారు. ఇదిలా ఉండగా అరకులోయ మండలంలోని దండకారణ్య జూనియర్ కళాశాల, ఏపీ టీ డబ్ల్యూ ఆర్ బాలికలు (ఎండపల్లి వలస), ఈఎంఆర్ఎస్ లో జరిగిన తల్లిదండ్రులు ఉపాధ్యాయుల ఆత్మీయ సమావేశంలో చైర్మన్ దొన్నుదొర ముఖ్యఅతిథిగా పాల్గొని మాట్లాడారు. ఆయా కార్యక్రమాల్లో ఈ ఎన్ ఆర్ ఎస్ ప్రిన్సిపల్ సన్యాసినాయుడు, స్పోర్ట్స్ స్కూల్ చైర్మన్ రమేష్, వైస్ చైర్మన్ బృంద, టిడిపి మండల మాజీ అధ్యక్షుడు శెట్టి బాబురావు, వైస్ సర్పంచ్ చందు పాడి నిర్మల, నాయకులు అమ్మన్న, సుబ్బారావు, కుమార్, గంగ, బి బి లక్ష్మి , ఎంపీటీసీ భీమరాజు , ద్రౌపతి, అరకు అసెంబ్లీ కోఆర్డినేటర్ బాలు దొర, నూక రత్నం, నాగరాజు దామోదర్, దండకారణ్య కళాశాల వ్యవస్థాపకులు శ్రీను బాబు, వార్డెన్ రాజేంద్ర పాల్గొన్నారు.

## తల్లిదండ్రుల భాగస్వామ్యంతోనే విద్యాభివృద్ధి: ఐటీడీఏ పీవో

**డుంబ్రిగుడరూరల్, జూలై 10, ప్రభాతవార్త**



తల్లిదండ్రులు, ఉపాధ్యాయుల భాగస్వామ్యంతోనే గిరిజన విద్యాభివృద్ధి దోహదపడుతుందని ఐటీడీఏ పీవో అభిషేక్ గౌడ్ అన్నారు. జాముగుడ ప్రభుత్వ బాలికల ఆశ్రమ పాఠశాలలో తల్లిదండ్రులు, ఉపాధ్యాయుల ఆత్మీయ సమావేశంలో ఆయన పాల్గొన్నారు పాఠశాలలో సందర్శించిన ఆయనకు విద్యార్థుల ఆహ్వాన పత్రికలు, పూలబొక్కెలతో ఆహ్వానించారు సరస్వతిదేవి విగ్రహానికి పూలమాలలు వేసి ఘన నివాళులను అర్పించారు తల్లిదండ్రులు ఆత్మీయ సమావేశంలో ఆయన మాట్లాడ్లారు. గిరిజన విద్యాభివృద్ధికి రాష్ట్ర ప్రభుత్వం ప్రత్యేక చొరవ తీసుకుని ప్రైవేటు పాఠశాలలకు దీటుగా ప్రభుత్వ బడులను తీర్చిదిద్దుతోందన్నారు. కేజీబీవీలో జరిగిన ఆత్మీయ సమావేశంలో అరకు సీఐ హిమగిరి పాల్గొని మాట్లాడారు. బాల్య వివాహాలు విడనాడాలని, గంజాయి, మాదక ద్రవ్యలకు దూరంగా ఉండాలని ఆయన సూచించారు.కొండోయి అశోక్ కుమార్ చేతుల మీదుగా బహుమతుల అందజేశారు. ఈ కార్యక్రమంలో ఉపాధ్యాయులు నాగేశ్వరరావు, నర్సింగరావు, రాఘవేంద్రరావు తదితరులు పాల్గొన్నారు.

## బాలుర పాఠశాలలో ఘనంగా మెగా పేరెంట్స్ డే

**అరకులోయ, జూలై 10, ప్రభాతవార్త**



అరకులోయ రవ్వలగుడ జి టి డబ్ల్యూ ఏ బాలుర పాఠశాలలో బుధవారం తల్లిదండ్రులు, ఉపాధ్యాయుల ఆత్మీయ సమావేశం పాఠశాల హెచ్ఎం ఎం నాగేశ్వరరావు ఆధ్వర్యంలో ఘనంగా జరిగింది. ఈ కార్యక్రమంలో అసిస్టెంట్ కలెక్టర్ చిరంజీవి వెంకట సాయి ముఖ్యఅతిథిగా పాల్గొని మాట్లాడారు. ఉపాధ్యాయులు, తల్లిదండ్రుల భాగస్వామ్యంతో విద్యార్థుల ఉన్నతాభివృద్ధి సాధ్యమవుతుందని చెప్పారు. ఉపాధ్యాయులు విద్యార్థులకు ఆరోగ్యకరమైన విద్యను అందిపాలని, అలాగే విద్యార్థుల తల్లిదండ్రులు క్రమశిక్షణతో కూడిన విద్య కు సహకరించాలన్నారు. కార్యక్రమంలో పాల్గొన్న ఎంఈఓ త్రినాధ రావు మాట్లాడుతూ ప్రభుత్వం అందిస్తున్న సౌకర్యాలను ప్రతి విద్యార్థి అందిపుచ్చుకొని బంగారు భవిష్యత్తును పొందాలని ఆకాంక్షించారు. సమావేశంలో పాల్గొన్న పూర్వ విద్యార్థులు పట్టాసి చలపతిరావు, మోహన్ లు మాట్లాడుతూ చదువుకున్న పాఠశాలలో మెగా పేరెంట్స్ డే లో పాల్గొనడం ఎంతో ఆనందంగా ఉందన్నారు. గురువుల నేర్పిన విద్యను ప్రతి విద్యార్థి శ్రద్ధతో నేర్చుకోవాలని, తల్లిదండ్రులు అందించిన ఇష్టమైన విద్యను పూర్తిచేసుకుని ఉజ్వల భవిష్యత్తును సాధించాలని చెప్పారు. కార్యక్రమంలో పాఠశాల హెచ్ డబ్ల్యు ఓ జి రాం మూర్తి తదితరులు పాల్గొన్నారు.

## విద్యారంగానికి అత్యున్నత ప్రాధాన్యత: మంత్రి సంధ్యారాణి



**మక్కువ,జూలై 10, ప్రభాతవార్త:** గవర్నమెంట్ జూనియర్ కళాశాలలో నిర్వహించిన మెగా పేరెంట్ మీటింగ్ కార్యక్రమానికి స్త్రీ శిశు సంక్షేమ శాఖ మరియు గిరిజన శాఖ మంత్రి గుమ్మిడి సంధ్యారాణి ముఖ్యఅతిథిగా హాజరయ్యారు. విద్యార్థుల విద్యా స్థాయిని మెరుగుపరచడమే కాకుండా, తల్లిదండ్రులు అధ్యాపకుల మధ్య సామరస్యాన్ని పెంపొందించడమే ఈ కార్యక్రమం ఉద్దేశ్యమని మంత్రి పేర్కొన్నారు. డి వి ఈ ఓ మంజుల వీణ, విద్యాశాఖ అధికారులు, అధ్యాపకులు, విద్యార్థులు, తల్లిదండ్రులు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు.

**'ఇంటింటికీ తెలుగుదేశం'లో పాల్గొన్న మంత్రి**

మెగా పేరెంట్ మీటింగ్ అనంతరం దబ్బగడ్డ, కోన గ్రామాలలో ఇంటింటికి తెలుగుదేశం కార్యక్రమంలో భాగంగా మంత్రి సంధ్యారాణి ప్రభుత్వం అందిస్తున్న సంక్షేమ పథకాలు, ప్రభుత్వ పథకాలను గ్రామస్తులకు వివరించారు. ఈ కార్యక్రమంలో మండల తెలుగుదేశం పార్టీ అధ్యక్షుడు గొల వేణుగోపాల్ నాయుడు, ఏఎంసి వైస్ చైర్మన్ మింది సింహాచలం,కార్యకర్తలు పాల్గొన్నారు.

## పేరెంట్స్, టీచర్స్ స్నేహపూర్వకంగా మెలగాలి: ఎమ్మెల్యే లలితకుమారి

**శృంగవరపుకోట, జూలై 10. ప్రభాతవార్త:** పేరెంట్స్ టీచర్స్ స్నేహపూర్వకంగా మెలగాలని ఎమ్మెల్యే కోళ్ల లలితకుమారి తెలిపారు.ముఖ్యమంత్రి చంద్రబాబు,విద్యాశాఖ మంత్రి లోకేష్ బాబు ఆదేశాలు మేరకు గురువారం ఎస్.కోట ప్రభుత్వ జూనియర్ కళాశాలలో మెగా పేరెంట్స్ టీచర్స్ మీట్ కార్యక్రమం ఏర్పాటు చేశారు. ఎమ్మెల్యే కోళ్ల ముఖ్య అతిధిగా పాల్గొని మాట్లాడుతూ పేరెంట్స్ టీచర్స్ మధ్య తరుచూ మీట్ కార్యక్రమాలు జరగాలని విద్యార్థులు ఏమేరకు విద్య నభ్యసిస్తున్నారో వారి ప్రగతిని గుర్తించవలసిన అవసరం పేరెంట్స్ కు ఖచ్చితంగా ఉండాలన్నారు. మండల టీడీపీ పార్టీ అధ్యక్షులు జీఎస్ నాయుడు,రాష్ట్ర టీడీపీ కార్యదర్శి ఆర్.చంద్రశేఖర్,మాజీ ఎంపీపీ రెడ్డి వెంకన్న,మండల టీడీపీ కార్యదర్శి జుత్తాడ రామసత్యం టీడీపీ నాయకులు కార్యకర్తలు, విద్యార్థుల తల్లిదండ్రులు తదితరులు పాల్గొన్నారు.

## 'తొలి ఏడాదిలోనే సంక్షేమ పథకాలు అందించాం'



**శృంగవరపుకోట, జూలై 10. ప్రభాతవార్త:** కూటమి ప్రభుత్వం ఏర్పడి తొలి ఏడాది లోనే ప్రజలకు సంక్షేమ పథకాలు అందించామని ఎమ్మెల్యే కోళ్ల లలితకుమారి తెలిపారు.గురువారం మండలంలోని రేవళ్ళపాలెంలో స్వపరిపాలనలో తొలి ఏడాది తొలి అడుగు కార్యక్రమాన్ని నిర్వహించారు. ముఖ్యమంత్రి చంద్రబాబునాయుడు, ఉపముఖ్యమంత్రి పవన్ కళ్యాణ్ ఆధ్వర్యంలో కూటమి ప్రభుత్వం ముందుకు వెలుతుందని రాష్ట్రాభివృద్ధే ధ్యేయంగా పనిచేస్తుందన్నారు. మండల టీడీపీ పార్టీ అధ్యక్షులు జీఎస్ నాయుడు,రాష్ట్ర టీడీపీ కార్యదర్శి ఆర్.చంద్రశేఖర్,మాజీ ఎంపీపీ రెడ్డి వెంకన్న పలువురు టీడీపీ నాయకులు కార్యకర్తలు పాల్గొన్నారు.

## 'విద్యార్థులు ఉన్నతంగా చదివి గురువుల కీర్తి నిలపాలి'

**గరివిడి, జూలై 10, ప్రభాతవార్త:** విద్యార్థులు ఉన్నతంగా చదివి,గురువుల కీర్తి,పాఠశాల ఖ్యాతి నిలపాలని టీడీపీ రాష్ట్ర కార్యదర్శి కిమిడి రామ్ మల్లిక్ నాయుడు అన్నారు. మండలంలోని గొట్నంది పాఠశాలలో జరిగిన మెగా తల్లిదండ్రులు సమావేశంలో పాల్గొన్న ఆయన విద్యార్థులతో కలసి ముచ్చటించారు. విద్యార్థులు ఉన్నతంగా చదివి ఉత్తమంగా మెలగాలని కోరారు. విద్యార్థుల కు అసౌకర్యం కలగకుండా చూడాలని ఉపాధ్యాయులకు సూచించారు.మాజీ ఎంపిపి పైల బలరాం, మండల టిడిపి అధ్యక్షుడు సారేపాక సురేష్, కుమరాపు రమణ, ఉపాద్యాయులు, విద్యార్థుల తల్లిదండ్రులు పాల్గొన్నారు.

## ట్రిపుల్ ఐటీ విజేత సుప్రియకు సత్కారం

**గరివిడి, జూలై 10, ప్రభాతవార్త:** గరివిడి ఉన్నత పాఠశాలలో గురువారం మెగా తల్లిదండ్రులు సమావేశం ఉత్సాహ వాతావరణంలో జరిగింది. ట్రిపుల్ ఐటీ విజేతగా నిలిచిన పత్తిగుళ్ల సుప్రియ, ఆమె మాతృమూర్తికి ఉపాధ్యాయులు, ప్రజాప్రతినిధులు సత్కరించారు. మెగా పేరెంట్స్ సమావేశ ప్రాధాన్యతను ఈ సందర్భంగా వక్తలు వివరించారు. కార్యక్రమంలో సర్పంచ్ పి.ప్రమీల, ఉప సర్పంచ్ బమ్మిడి కార్తీక్, పి.కుమార్, ఉపాధ్యాయులు ఏ.సత్య శ్రీనివాస్, బి.బంగార్రాజు తదితరులు పాల్గొన్నారు.



## దత్తసాయి మందిరంలో ఘనంగా గురుపౌర్ణమి

**చీపురుపల్లి, జూలై 10, ప్రభాతవార్త:** దత్తసాయి మందిరంలో గురు పౌర్ణమి వేడుకలు గురువారం ఘనంగా జరిగాయి. ఈ సందర్భంగా స్వామివారికి వేకువ జామునే స్వామివారికి పాలాభిషేకం, ప్రత్యేక పూజలు నిర్వహించారు.మందిర నిర్మాణ దాత కుందుం విద్యాసాగర్ ఆలోచన మేరకు కార్యనిర్వాహకులు తంగుడు రామకృష్ణ, ప్రధాన అర్చకులు బి.హెచ్.మూర్తి శర్మ,, వి.వి. రవి శర్మ సాయినాధుని ప్రత్యేక పూజలు నిర్వహించారు. ఆలయ ట్రస్టీ రామకృష్ణ పాల్గొన్నారు. అనంతరం భారీ సంఖ్యలో భక్తులు హాజరై అన్నదాన ప్రసాదాలు స్వీకరించారు. మందిర సేవకులు మీసాల శాంతరావు, వెంకటరావు, ఇజ్జిరోతు గణేష్, రుంకాన రామారావు, రాంబాబు, అమర్నాథ్ సాయి సేవకులు తదితరులు పాల్గొన్నారు.

## కార్పొరేట్ విద్యకు ధీటుగా ప్రభుత్వ విద్య: వీరేష్ దేవ్

**కురుపాం, జూలై 10, ప్రభాతవార్త:** కార్పొరేట్ విద్యకు ధీటుగా ప్రభుత్వ పాఠశాలల్లో నేడు విద్య అభివృద్ధి చెందిందని టీడీపీ రాష్ట్ర కార్యదర్శి వైరిచర్ల వీరేష్ చంద్ర దేవ్ అన్నారు. గురువారం కురుపాం మండలంలోని పలు పాఠశాలలో పండుగ వాతావరణంలో మెగా పేరెంట్స్ డే కార్యక్రమం నిర్వహించారు. మండల కేంద్రం కురుపాంలో గల ఏ. పి మోడల్ స్కూల్, జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల, ప్రభుత్వ జూనియర్ కళాశాలలో ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వం చేపట్టిన తల్లిదండ్రులు ఉపాధ్యాయుల ఆత్మీయ సమావేశం కార్యక్రమంలో వీరేష్ చంద్ర దేవ్ పాల్గొన్నారు. ఎంపీడీఓ ఉమామహేశ్వరి, కురుపాం మండల పార్టీ కన్వీనర్ కొండయ్య, మాజీ మార్కెట్ కమిటీ చైర్మన్ కోలా రంజిత్ కుమార్, ఉపాధ్యాయులు, పిల్లల తల్లిదండ్రులు పాల్గొన్నారు.



## మా బతుకులు రోడ్డున పడ్డా.. మీకు పట్టదా? : 'జిందాల్' నిర్వాసితుల ఆవేదన

**శృంగవరపుకోట, జూలై 10, ప్రభాతవార్త:** మండలంలోని బొడ్డవరలో జరుగుతున్న జిందాల్ భూనిర్వాసితుల నిరసన కార్యక్రమం గురువారం వినూత్నంగా కొనసాగింది.మేము అన్ని పార్టీలకు చెందిన వ్యక్తులుగా ఉన్నామని కానీ గత 20 రోజులుగా అటు అధికార పార్టీలు ప్రతిపక్ష పార్టీలు గాని ఎవరూ కూడా తమ గోడును వినడానికి తెలుసుకోవడానికి ఎవరూ ఇప్పటి వరకు ఎవరూ ముందుకు రాలేదని భూనిర్వాసితులు వాపోయారు.కేవలం ఓట్లు మాత్రమే మీకు ముఖ్యమా అంటూ ఆరోజులు వ్యక్తం చేశారు. మా బతుకులను అధికార పార్టీలు ప్రతిపక్ష పార్టీలు కలిసి రోడ్డున పడేసారంటూ ధ్వజమెత్తారు.ఇప్పటికైనా అధికార పార్టీలు ప్రతిపక్ష పార్టీలు అధికారులు తమ గోడును విని తమకు న్యాయం చేయాలంటూ మిట్ట మధ్యాహ్నం ఎండలో గొడుగులు పట్టుకొని వినూత్న నిరసన చేపట్టారు.

## చీపురుపల్లి పోలీసులకు ఎస్పీ ప్రశంస

**చీపురుపల్లి,జూలై 10, ప్రభాతవార్త:** చీపురుపల్లి మెయిన్ రోడ్డు కొత్త బ్రిడ్జి దగ్గర మే నెల చివరి వారంలో వారణాసి సురేష్ కుమార్ ఇంటిలో జరిగిన దొంగతనం కేసును త్వరితగతిన ఛేదించి నిందితులను పట్టుకోవడం వలన చీపురుపల్లి పోలీసులను జిల్లా ఎస్పీ వకుల్ జిందాల్ ప్రశంసిస్తూ ప్రశంస పత్రాలు గురువారం అందజేశారు. ఈ కేసులో వెంటనే రెండు రోజుల్లో పదిమంది ముద్దాయిలను గుర్తించి అందులో 9 మంది ముద్దాయిలను అరెస్టు చేసి వారి దగ్గర నుంచి సొత్తును రికవరీ చేసి ప్రతిభ కనబరచినందుకు జిల్లా గౌరవ ఎస్ పి వకుల్ జిందాల్ చీపురుపల్లి సర్కిల్ ఇన్స్పెక్టర్ జి.శంకర్రావు, సబ్ ఇన్స్పెక్టర్ దామోదర్ రావు, సిబ్బంది భానోజీరావు,రాంబాబు, రమణలను ప్రశంసా పత్రాలను అందజేశారు. భవిష్యత్తులో మరిన్ని కేసులను ఛేదించి బాధితులకు న్యాయం చేయాలని తెలియజేశారు ఈ సందర్భంగా ఎస్పీ చీపురుపల్లి పోలీసులను సూచించారు.

## పిల్లల చదువు పట్ల తల్లిదండ్రులు శ్రద్ధ చూపాలి: జడ్పీటీసీ వలిరెడ్డి శ్రీను

**చీపురుపల్లి, జూలై 10, ప్రభాతవార్త:** పాఠశాలలు, కళాశాలలో ఏర్పాటుచేసిన మెగా పేరెంట్ సమావేశం ద్వారా విద్యార్థుల తల్లిదండ్రులు పిల్లల చదువుల పట్ల దృష్టి సారించి వారి స్థితిగతుల పరిశీలన చేయాలని చీపురుపల్లి జెడ్పిటిసి ప్రతినిధి వలి రెడ్డి శ్రీనివాస్ నాయుడు సూచించారు. గురువారం చీపురుపల్లి ప్రభుత్వ జూనియర్ కాలేజ్ పాఠశాల మరియు పోలీస్ లైన్ మండల పరిషత్ పాఠశాల,బస్టాండ్ స్కూల్ లో తల్లిదండ్రులు ఉపాధ్యాయుల ఆత్మీయ సమావేశం లో ముఖ్య అతిథులుగా పాల్గొన్నారు.




ఎంపీటీసీ ప్రతినిధి కోరుకొండ దాలయ్య,స్టూడెంట్ వింగ్ ప్రెసిడెంట్ కర్లోకు ప్రసాద్,మురళి,ప్రభుత్వ జూనియర్ కాలేజ్ ప్రిన్సిపాల్, స్టాఫ్, స్కూల్ ఉపాధ్యాయులు, విఐఓ తల్లి తండ్రులు, విద్యార్థులు పాల్గొన్నారు.

## 'ఉన్నత విద్యను విద్యార్థులకు అందించటమే ప్రభుత్వ లక్ష్యం'

**రామభద్రపురం, జూలై 10, ప్రభాతవార్త:** రంగం ఎంపీడీవో గురువారం మెగా పేరెంట్ డే మీటింగ్లో భాగంగా సోంపురం, ఇట్లామామిడిపల్లి గ్రామపంచాయితీలో ఉన్న ఎంపీపీ స్కూల్స్ ని విజిట్ చేయడం జరిగింది. దగ్గరుండి భోజనాలు వడ్డించి కార్యక్రమం విజయవంతం చేశారు.

## రావివలసలో 'సుపరిపాలనలో తొలి అడుగు'

**పార్వతీపురం, జూలై 10, ప్రభాతవార్త:** పార్వతీపురం మన్యం జిల్లా, గరుగుబిల్లి మండలం, రావివలస గ్రామంలో గురువారం నాడు జరిగిన సుపరిపాలనలో తొలి అడుగు కార్యక్రమంలో రాష్ట్ర ప్రభుత్వ విప్ మరియు కురుపాం ఎమ్మెల్యే తోయక జగదీశ్వరి పాల్గొన్నారు. గ్రామస్తులు పూలమాల వేసి ఘనంగా స్వాగతం పలికారు. ఇంటింటికి తిరిగి కరపత్రాలు పంచుతూ ఏడాదిలో కూటమి ప్రభుత్వం చేసిన అభివృద్ధి, సంక్షేమాన్ని ప్రజలకు వివరించారు. ఎమ్మెల్యే మాట్లాడుతూ వైసిపి ఐదేళ్ల పాలనలో జరగని అభివృద్ధి, సంక్షేమం కూటమి ఏడాది పాలనలోనే చేశామని అన్నారు. ఆగస్టు 15 నుంచి మహిళలకు ఉచిత బస్సు సౌకర్యం కల్పించబోతున్నామని తెలిపారు. పార్టీ రాష్ట్ర కార్యదర్శి దత్తి లక్ష్మణరావు, అరకు పార్లమెంట్ తెలుగు యువత ఉపాధ్యక్షులు రావివలస ఎం.పి.టి.సి కోట భరత్ కుమార్, విజయంకుశం, పురుషోత్తమ నాయుడు, రాంబాబు, మధుసూదన్ రావు, పూర్ణచంద్రరావు కూటమి నాయకులు కార్యకర్తలు ప్రజలు పాల్గొన్నారు.



## విద్యారంగ అభివృద్ధికి 'కూటమి' ప్రభుత్వం ప్రాధాన్యత: ఎమ్మెల్యే నాగమాధవి

**నెల్లిమర్ల, జూలై 10, ప్రభాతవార్త:** విద్యారంగ అభివృద్ధికి తమ కూటమి ప్రభుత్వం అధిక ప్రాధాన్యం ఇస్తున్నదని ఎంఎల్ఎ లోకం నాగమాధవి అన్నారు. సతివాడలోని ఆదర్శ పాఠశాలలో గురువారం జరిగిన పిటిఎం సమావేశానికి ఆమె ముఖ్య అతిథిగా హాజరయ్యారు. పాఠశాల ప్రిన్సి పాల్ శైలజ అధ్యక్షతన జరిగిన సమావేశంలో ఆమె మాట్లాదారు. పాఠశాల అభివృద్ధిలో తల్లిదండ్రులను భాగస్వామ్యం చేసేందుకే పిటిఎం సమావేశాలు నిర్వహిస్తున్నట్లు తెలిపారు. చిన్నారుల విద్యాభివృద్ధిని తల్లిదండ్రులు ప్రోత్సహించాలని ఆమె సూచించారు. నాయకులు చనమల్లు వెంకటరమణ, కరుమజ్జి గోవిందరావు, ఎడ్ల గోవిందరావు, చింతపల్లి శ్రీనివాసరావు, అంబళ్ల అప్పలనాయుడు, పతివాడ గోవిందరావు, మద్దిల అప్పన్న, మజ్జి రాంబాబు, పిఎంసి కమిటి చైర్మన్ కెల్ల సత్తిబాబు, ఎంపీడీవో రామకృష్ణారాజు, ఎం ఈ ఓ లు సూర్యనారాయణ మూర్తి, జ్ఞాన శంకర్, ప్రిన్సిపాల్ శైలజ, ఉపాధ్యాయులు, విద్యార్థుల తల్లిదండ్రులు పాల్గొన్నారు.



## 'జీవితం విలువ తెలియజేసేది ఉపాధ్యాయుడు మాత్రమే'

**పార్వతీపురం, జూలై 10, ప్రభాతవార్త:** జీవితంలో ఏ వ్యక్తికైనా బతుకు విలువ, మెతుకు విలువ తెలియజేసేది గురువులు మాత్రమేనని ఎమ్మెల్యే బోనెల విజయ్ చంద్ర అన్నారు. స్థానిక జూనియర్ కళాశాలలో గురువారం జరిగిన మెగా పేరెంట్స్ టీచర్ మీటింగ్ సమావేశంలో ఎమ్మెల్యే ముఖ్యఅతిథిగా పాల్గొన్నారు. ఈ సందర్భంగా విద్యార్థులతో ముచ్చటించి వారి భవిష్యత్తు గురించి అడిగి తెలుసుకున్నారు. ఎమ్మెల్యే మాట్లాడుతూ జీవితంలో తల్లిదండ్రులను చదువు చెప్పిన ఉపాధ్యాయులను పుట్టి పెరిగిన ఊరును ఎట్టి పరిస్థితుల్లోనూ మరిచిపోకూడదని అన్నారు.

## విద్యతోనే అభివృద్ధి: ఏఎంసీ చైర్మన్ గోపాలరాజు

**గజపతినగరం, జూలై 10, ప్రభాతవార్త:** విద్యతోనే అభివృద్ధి సాధ్యమని ఏఎంసి చైర్మన్ పి.వి.వి గోపాలరాజు అన్నారు. స్థానిక ప్రభుత్వ బాలికల ఉన్నత పాఠశాలలో నిర్వహించిన మెగా పేరెంట్స్ డే లో ఆయన పాల్గొన్నారు. తల్లిదండ్రులకు నిర్వహించిన ముగ్గుల పోటీలవిజేతలకు సబ్ఇన్స్పెక్టర్ కిరణ్ కుమార్ నాయుడు చేతుల మీదుగా బహుమతులు అందజేశారు .ప్రధానో పాధ్యాయులు సి.హెచ్.రమేష్ కుమార్, బిజెపి జాతీయ కౌన్సిల్ మెంబర్ రెడ్డి పావని, మండల పార్టీ అధ్యక్షులు భాస్కరరావు, ఏ.ఎస్.డబ్ల్యూ బిఆర్కె నాయుడు, ఎస్ఎంసి చైర్మన్ లెంక స్వామి నాయుడు, బూడి మన్మథరావు, శంకర్రావు, తుమ్మలగుంటి మూర్తి, ఉపాధ్యాయులు పాల్గొన్నారు.

## ఘనంగా ఎమ్మెల్యే విజయ్‌చంద్ర జన్మదిన వేడుకలు



**పార్వతీపురం, జూలై 10, ప్రభాతవార్త:** కూటమి నాయకులు, కార్యకర్తలు అభిమానుల సమక్షంలో ఎమ్మెల్యే విజయ్ చంద్ర జన్మదిన వేడుకలు ఘనంగా జరిగాయి. అభిమానులు మెగా రక్తదాన, వైద్య శిబిరా లు నిర్వహించారు. వేడుకల్లో బొబ్బిలి, కురుపాం, పాలకొండ ఎమ్మెల్యేలు బేబీ నాయన, తోయక జగదీశ్వరి, నిమ్మక జయకృష్ణ సహా పలువురు ప్రముఖులు విజయ్ చంద్రకు జన్మదిన శుభాకాంక్షలు తెలియజేశారు. ఎమ్మెల్యే భారీ కేకు కత్తిరించి కార్యకర్తలకు అభిమానులకు పంచిపెట్టారు. ఎమ్మెల్యే విజయ్ చంద్ర మరిన్ని ఉన్నత పదవులు అధిరోహించాలని వారు ఆకాంక్షించారు.

## వ్యాధులు ప్రబలకుండా చర్యలు: జడ్పీ సిఇఒ ఆదేశం

**గజపతినగరం,జూలై 10, ప్రభాతవార్త:** గ్రామాల్లో సీజనల్ వ్యాధులు ప్రబలకుండా పటిష్ట చర్యలు తీసుకోవాలని జిల్లా పరిషత్ సీ.ఈ.వో. వి.వి సత్యనారాయణ అన్నారు. గజపతినగరం మేజర్ పంచాయతీలో గురువారం ఆయన ఆకస్మికంగా తనిఖీలు చేపట్టారు. వీధుల్లో చెత్త సేకరణ కార్యక్రమం జరుగుతున్న విధానాన్ని ఆయన పరిశీలించారు. ఎస్.డబ్ల్యు.పి.సి కేంద్రాన్ని సందర్శించి సూచనలు చేశారు.ఎంపీడీవో బి. కళ్యాణి, డిప్యూటీ ఎంపీడీవో సి.హెచ్ సుగుణాకర్ రావు, పంచాయతీ ఈవో జె.జనార్దన్ రావు, తదితరులు పాల్గొన్నారు.

## 'విద్యార్థుల చదువు పట్ల ఉపాధ్యాయులు దృష్టిసారించాలి'

**పాచిపెంట, జూలై 10, ప్రభాతవార్త:** విద్యార్థుల పట్ల ఉపాధ్యాయులు ప్రత్యేక శ్రద్ధ చూపించి వారి అభివృద్ధికి కృషి చేస్తారని ఆశిస్తున్నాని ఏఎంసీ చైర్మన్ అన్నారు. పేరెంట్స్ తల్లిదండ్రులు సమావేశం సందర్భంగా పి కోనవలస, ప్రభుత్వ గిరిజన బాలుర గురుకుల కళాశాలకు ముఖ్యఅతిథిగా విచ్చేశారు. పాఠశాలలకు లేదా కళాశాలకు వచ్చిన తల్లిదండ్రులతో విద్యార్థుల యొక్క ప్రవర్తన వారు చూపిస్తున్న విద్య పైఆసక్తి తల్లిదండ్రులతో చర్చించి వారి లోటు పోట్లు ఉంటే సరిదిద్దే విధంగా పేరెంట్స్ ఈ అవగాహన సదస్సు ఎంతో దోహదపడుతుందని ఆయన అన్నారు. ప్రిన్సిపాల్ సిబ్బంది మండల టిడిపి నాయకులు కె.సత్యనారాయణ పాల్గొన్నారు.

## విద్యతోనే వ్యక్తిగత, సామాజిక అభివృద్ధి: బంగార్రాజు

**నెల్లిమర్ల, జూలై 10, ప్రభాతవార్త:** విద్యతోనే వ్యక్తిగత, సామాజిక అభివృద్ధి సాధ్యమని ఎపి మార్క్ఫెడ్ చైర్మన్, టిడిపి నెల్లిమర్ల నియోజక వర్గ ఇన్చార్జ్ కర్రోతు బంగార్రాజు అన్నారు. మండలంలోని సతివాడ ఆదర్శపాఠశాల, రామతీర్థం, నెల్లిమర్ల పాఠశాలల్లో గురువారం జరిగిన మెగా ఉపాధ్యాయులు, తల్లిదండ్రుల సమావేశంలో ఆయన పాల్గొన్నారు. టిడిపి సీనియర్ నాయకుడు. విశాఖ ఉత్తర



నియోజకవర్గ పరిశీలకుడు సువ్వాడ రవిశేఖర్, టిడిపి మండల కమిటి అధ్యక్షుడు కడగల ఆనంద్ కుమార్, పార్టీ జిల్లా అధికార ప్రతినిధి గేదెల రాజారావు. పార్టీ నాయకులు కోరాడ శ్రీనివాసరావు, కోటపాటి తిరుపతిరావు తాడ్డి సత్యనారాయణ, పోతల రాజప్ప న్న, నల్లం శ్రీనివాసరావు, పిఎంసి కమిటి చైర్మన్ కెల్ల సత్తిబాబు, ఎంపిడిఓ రామకృష్ణరాజు, ఎంఇఓలు సూర్యనారాయణమూర్తి, జ్ఞాన శంకర్, పాఠశాల ప్రిన్సి పాల్ శైలజ, రామతీర్థం హెచ్ఎం ఎ. నగేష్ కుమార్, ఉపాధ్యాయులు, విద్యార్థులు తల్లిదండ్రులు పాల్గొన్నారు.

## విద్యార్థుల తల్లిదండ్రులు, ఉపాధ్యాయులు స్నేహపూర్వకంగా మెలగాలి'



**కొమరాడ, జూలై 10, ప్రభాతవార్త:** పేరెంట్స్ , టీచర్స్ స్నేహపూర్వకంగా మెలగాలని రాష్ట్ర తూర్పు కాపు సంక్షేమ, అభివృద్ధి కార్పొరేషన్ డైరెక్టర్ కొమరాడ మండలం టీడీపీ అధ్యక్షుడు శేఖర్ పాత్రుడు అన్నారు. గురువారం కొమరాడ మండలం లో ఉన్న పాఠశాలు, కళాశాలలో నిర్వహించారు .కొమరాడ ప్రభుత్వ జూనియర్ కళాశాలలో మెగా పేరెంట్స్ టీచర్స్ మీట్‌లో పాత్రుడు మాట్లాడారు. ఎంపీడీవో రమేష్, నీలకంఠం,ఎంఈఓ జె నారాయణ స్వామి, తహసిల్దార్ సత్యనారాయణ ఈవోపిఆర్‌డి రాధాకృష్ణతో పాటు తెదేపా నాయకులు వప్పంగి రాఘవేంద్ర, బత్తిలి శ్రీను, నూకరాజు, గుళిపల్లి మురళి, పల్లి శ్రీకాంత్, ఉపేంద్ర, భాను,గుల్ల వెంకటనాయుడు, ఎస్ఎంసి చైర్మన్ లు సర్పంచులు ఎంపీటీసీలు తదితరులుపాల్గొన్నారు.



## భక్తిశ్రద్ధలతో గురుపౌర్ణమి

**బొబ్బిలి, జూలై 10, ప్రభాతవార్త:** బొబ్బిలి షిరిడి సాయి మందిరంలో గురుపౌర్ణమి పూజలు జరిగాయి. ఆలయ ప్రదాన అర్చకులు కృష్ణమూర్తి, నానాజిలు ఆలయ సిబ్బంది మురళి, రామారావు

## 'విద్యావ్యవస్థ బలోపేతమే ప్రభుత్వ లక్ష్యం'

**కోటబొమ్మాళి,జూలై 10, ప్రభాతవార్త:** విద్యావ్యవస్థ బలోపేతమే లక్ష్యంగా ప్రభుత్వం పని చేస్తోందని టిడిపి రాష్ట్ర కార్యదర్శి బోయిన గోవిందరాజులు అన్నారు. స్థానిక జిల్లా పరిషత్ బాలుర, బాలికల ఉన్నత పాఠశాలల్లో గురువారం జరిగిన మెగా పేరెంట్ టీచర్ మీటింగ్ 2.0 లో ముఖ్యఅతిథిగా ఆయన పాల్గొన్నారు. హెచ్ఎం గోవిందరావు , మండల టిడిపి అధ్యక్షుడు బోయిన రమేష్, మండల మాజీ ఉపాధ్యక్షుడు కే. నాగయ్య రెడ్డి, మాజీ సర్పంచులు కే.లక్ష్మణరెడ్డి, సింహాద్రమ్మ, కోరాడ గోవిందరావు, ఎస్ఎంసి చైర్మన్ బి.వెంకటరమణమూర్తి, ఎస్ఎంసి సభ్యులు పాల్గొన్నారు. మెగా పేరెంట్ టీచర్ మీటింగ్ సందర్భంగా స్థానిక జడ్పీ ఉన్నత పాఠశాలలో పండగ వాతావరణం నెలకొంది. ఈ సందర్భంగా వచ్చిన తల్లిదండ్రులకు వారి పిల్లలతో ప్రత్యేక ఫోటో బూత్‌లో గ్రూప్ ఫోటోలు దిగారు. అనంతరం తరగతి గదిలో విద్యార్థుల ప్రగతిపై ఉపాధ్యాయులను అడిగి తల్లిదండ్రులు తెలుసుకొన్నారు.



విజయనగరం వార్త
పార్వతీపురం మన్యం

## 'కూటమి' పాలనలో మంచి విద్యావిధానం: ఎమ్మెల్యే కళా వెంకట్రావు



**చీపురుపల్లి, జూలై 10, ప్రభాతవార్త:** రాష్ట్రంలో కూటమి ప్రభుత్వం అధికారం చేపట్టిన తర్వాత పాఠశాలల మంచి విద్య విధానం అమలు జరుగుతుందని చీపురుపల్లి శాసనసభ్యులు కిమిడి కళా వెంకట్రావు అన్నారు. గురువారం నాడు చీపురుపల్లి బాలుర ఉన్నత పాఠశాలలో జరిగిన మెగా పేరెంట్స్ మీటింగ్ కార్యక్రమానికి ఆయన ముఖ్య అతథిగా హాజరయ్యారు. ఉన్నతమైన విలువలతో కూడిన మంచి విద్యా విధానాన్ని అమలుపరిచేందుకు కూటమి ప్రభుత్వం కృషి చేస్తుందని అన్నారు. అనంతరం పాఠశాలలో డొక్కా సీతమ్మ మధ్యాహ్న భోజన పథకం ద్వారా విద్యార్థులకు ఏర్పాటు చేసిన భోజనాలను వడ్డించి వారితో భోజనం చేసి, విద్యార్థులతో ముచ్చటించారు. తెలుగుదేశం పార్టీ చీపురుపల్లి నియోజకవర్గం మాజీ ఇంచార్జ్ త్రిమూర్తుల రాజు, మాజీ ఎమ్మెల్యే గద్దె బాబురావు, మాజీ ఆర్ ఇ సి ఎస్ చైర్మన్ దన్నాన రామచంద్రుడు, చీపురుపల్లి మండల పార్టీ అధ్యక్షుడు రౌతు కాము నాయుడు, గవిడి నాగరాజు విసిగిరి శ్రీనివాసరావు, పాఠశాల ఉపాధ్యాయులు, సిబ్బంది, స్థానిక ఎన్డీయే నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

## విద్య, ఉద్యోగ కల్పన లక్ష్యంతో ప్రభుత్వం ముందడుగు




**బొబ్బిలి, జూలై 10, ప్రభాతవార్త:** విద్యా ఉద్యోగ ఉపాధి లక్ష్యంతో కూటమి ప్రభుత్వం లక్ష్యమని ఎమ్మెల్యే రంగారావు అన్నారు. స్థానిక ఏపీ రెసిడెన్షియల్ పాఠశాలలో మెగా పేరెంట్స్ డే సందర్భంగా ముఖ్య అతిథిగా విచ్చేశారు. ప్రిన్సిపాల్ రఘునాథ్ అధ్యక్షతన నిర్వహించారు. ఎమ్మెల్యే మాట్లాడుతూ ఈ పాఠశాలను నేను స్వయంగా దత్తత తీసుకున్న దీనిపై ప్రత్యేక పెద్దతో పాఠశాల అభివృద్ధికి నా వంతు కృషి చేస్తానన్నారు.విద్యార్థులు, ఉపాధ్యాయులు, తల్లిదండ్రులు, పట్టణ సిఐ కే సతీష్ కుమార్ తదితరులు పాల్గొన్నారు.

## సాయిమందిరంలో ఘనంగా గురుపౌర్ణమి వేడుక

**సాలూరు, జూలై 10, ప్రభాతవార్త:** సాలూరు పట్టణ శివాలయం రోడ్ లో ఉన్న షిర్డీ సాయి బాబా ఆలయంలో ట్రస్ట్ కమిటీ సభ్యులు గురుపౌర్ణమి ఘనంగా నిర్వహించారు. తెల్లవారుజామునుండే సాయిబాబా విగ్రహానికి అర్చకులు అలంకరణ చేసి ప్రత్యేక పూజలు నిర్వహించారు. మధ్యాహ్నం వేలాది భక్తులు సాయి అన్న ప్రసాదాన్ని స్వీకరించారు.ట్రస్ట్ కమిటీ సభ్యులు కూనిశెట్టి భీమా, కిలపర్తి శంకర్ తదితరులు పాల్గొన్నారు.

## పాఠశాలకు మురళీ మాస్టారు సౌండ్ సిస్టం వితరణ

**సాలూరు, జూలై 10, ప్రభాతవార్త:** సాలూరు పట్టణ మున్సిపల్ పరిధిలో ఉన్న వడ్డీవీధి మోడల్ ప్రైమరీ స్కూల్ ప్రధానోపాధ్యాయుడు బుడ్డెపు మురళి పాఠశాలకు రూ.40 వేలు విలువ గల సౌండ్ సిస్టంను వితరణ చేశారు.గురువారం ఆ పాఠశాల ఆవరణలో నిర్వహించిన మెగా పేరెంట్స్ డే సందర్భంగా ముఖ్య అతిథులుగా హాజరైన కౌన్సిలర్ హర్షవర్ధన్,మజ్జి శైలజ దంపతులు చేతుల మీదుగా అహుజ సౌండ్ సిస్టంను పాఠశాల విద్యా కమిటీ చైర్మన్ మీసాల భవానికి అంద జేశారు. ఉపాధ్యాయులు ఉషారాణి,సాయికుమార్, సాల్మన్ రాజ్, వార్డు పెద్దలు నటరాజ్ ఆది పాల్గొన్నారు.

## విద్యార్థులకు సైకిళ్ల పంపిణీ

### టెన్త్‌లో అత్యధిక మార్కులు సాధించిన విద్యార్థులకు దాత రమేష్ రూ.లక్ష చెక్కు అందజేత

**బాడంగి, జూలై 10, ప్రభాతవార్త:** స్థానిక బాడంగి జడ్పీ పాఠశాలలో తల్లిదండ్రుల ఆత్మీయ సమావేశం ఘనంగా జరిగింది. క్రీడా పోటీలలో తల్లిదండ్రులతో పాటు బుడా చైర్మన్ కూడా తగ్ అఫ్ వార్ పోటీలో ఉత్సాహంగా పాల్గొన్నారు. అనంతరం విద్యార్థులు వారి తల్లిదండ్రులకు పాదపూజ చేసి ఆశీర్వాదాలు పొందారు. ముఖ్య అతిధిగా పాల్గొన్న బుడా చైర్మన్ తెంటు లక్ష్మునాయుడు మాట్లాడుతూ ప్రభుత్వం ఎవరూ చేయని విధంగా అనేక సంక్షేమ కార్యక్రమాలు అమలు చేస్తుందని వాటిని ప్రతి ఒక్కరు సద్వినియోగం చేసుకోవాలని కోరారు. అనంతరం వీకే ఫ్యామిలీ ఫౌండేషన్, క్రేజీబి సర్వీసెస్ సమాకూర్చిన ఎనిమిది సైకిల్స్ విద్యార్థినులకు అందజేశారు. దివ్యాంగ విద్యార్థికి ట్రైసైకిల్ అందించారు. ఇటీవల పదో తరగతి పరీక్షలలో ఉత్తమ మార్కులు సాధించిన నలుగురు విద్యార్థులకు ఆర్ఆర్ ఇన్ఫ్రా ప్రాజెక్ట్స్ చైర్మన్ పెంట.రమేష్ వారి తల్లిదండ్రుల సమక్షంలో లక్ష రూపాయల చెక్కును ప్రోత్సాహక బహుమతిగా అందించారు. వైస్ ఎంపీపీ భాస్కరరావు,ఎంపీటీసీ శ్రీనివాసరావు, తెంటు రవి,ఎల్ సత్యం, మాజీ ఎంపీపీ త్రినాథ తహసీల్దార్ సుధాకర్,హెచ్ఎం, ఎస్ఎంసి చైర్మన్ భారతి, వైస్ చైర్మన్ సూర్యనారాయణ వార్డెన్ దాసు పాల్గొన్నారు.

## రబ్బర్ డ్యాం నుంచి నీటి విడుదల

**కొమరాడ, జూలై 10, ప్రభాతవార్త:** జంఝావతి రబ్బర్ డ్యాం నుండి నీటిని ఖరీఫ్ పంటకు గురువారం జలవనరుల శాఖ విడుదల చేసింది. తొమ్మిది వేల ఎకరాలకు సాగు నీరు అందుతుంది. ప్రజా ప్రతినిధులు, ఉన్నత అధికారుల ఆదేశాల మేరకు నీటిని విడుదల చేయడం జరిగిందని బొబ్బిలి సర్కిల్ పర్యవేక్షక ఇంజనీర్ ఆర్.అప్పారావు తెలిపారు.ఉప కార్యనిర్వాహక ఇంజనీర్లు ఎం.భాస్కం రావు, ఎ.ఢిల్లీశ్వరరావు, బి.రవీంద్ర, కె.అప్పల నాయుడు, బి సురేష్ కుమార్, పాల్గొన్నారు.

## 17 ఏళ్లకే శాస్త్రవేత్త అయిన సిద్ధూ!: డిప్యూటీ సిఎం పవన్ అభినందన

**తెర్లాం, జూలై 10, ప్రభాతవార్త:** పువ్వు పుట్టగానే పరిమళించదు. అలాగే మనిషి పుట్టుకతోనే విద్యావేత్త, శాస్త్రవేత్త కాలేరు. 17 ఏళ్లకే శాస్త్రవేత్తగా మారిన సిద్దు అందరి చేత శభాష్ అనిపించుకుంటూ పిట్ట కొంచెం... కూత ఘనం..! అన్న చందంగా అతని మేధస్సుకు హ్యాట్సాఫ్ చెబుతున్న సంఘటన ఇది.. ఇక వివరాల్లోకి వెళితే మారుమూల కుగ్రామం. మండల పరిధిలోని పూనువలస పంచాయతీ మధుర జే. కొత్తవలస గ్రామానికి చెందిన రాజాపు సిద్దు ఇంటర్మీడియట్ ద్వితీయ సంవత్సరం రాజాం జి సి ఎస్ ఆర్ కాలేజ్ చదువుతున్నాడు. అతను ఆర్థిక స్తోమత లేక దాదాపు తన స్వగ్రామం నుంచి కాలేజీకి వెళ్లేందుకు సుమారు 15 కిలోమీటర్ల దూరం కావడంతో బస్సు మీద వెళ్లే ఆర్థిక స్తోమత లేక కాలినడకన చేరలేక చిన్న సైకిల్ కొనుగోలు చేసి దానిపై తరగతులకు వె డుతున్నాడు.



కాలక్రమేనా అతని వెళ్లి రావడానికి ఎన్నో ఇబ్బందులు పడుతున్న నేపథ్యంలో మనసులో ఏదో బాధ అతను వెంటాడుతూ ఏదో చేయాలని తపనతో ఆలోచనలో పడ్డాడు. ఆ ఆలోచన ఈరోజు ప్రపంచానికే కనువిప్పు కలిగేలా శాస్త్రవేత్తగా మారాడు. తొలుత సైకిల్‌కు బ్యాటరీ అమర్చి తద్వారా చార్జింగ్ సైకిల్ ఏర్పాటు చేసుకునేందుకు ఇంజన్ పార్టులు ఢిల్లీ రాజస్థాన్ పట్టణాలనుంచి ఆన్లైన్ ద్వారా సామాగ్రిని తెప్పించి తన స్నేహితుల సహాయంతో సైకిల్ ఇంజిన్ అమర్చి విజయ నేత గా విజయం సాధించాడు. సైకిల్ కి బ్యాటరీ అమర్చి మూడు గంటలు చార్జింగ్ పెట్టిన ఆ బ్యాటరీ సైకిల్ సుమారు 80 కిలోమీటర్ల వరకు ప్రయాణించి వచ్చినని రుజువు చేశాడు.

## రామభద్రపురం పీఏసీయస్‌ను సందర్శించిన నాబార్డ్ డీడీఎం నాగార్జున

**రామభద్రపురం, జూలై 10, ప్రభాతవార్త:** రామభద్రపురం పీఏసీయస్(కోపరేటివ్ బ్యాంకు)ను నాబార్డ్ నేషనల్ బ్యాంక్ ఫర్ అగ్రికల్చర్ అండ్ రూరల్ డెవలప్‌మెంట్ డీడీఎం నాగార్జున గురువారం సందర్శించారు. బ్యాంకు డెవలప్మెంట్ గురించి చైర్మన్(అధికార ప్రతినిధి) చొక్కాపురామారావు మరియు డైరెక్టర్లతో మాట్లాడారు. బ్యాంకుకు ఒక ట్రాన్స్పోర్ట్ వాహనం ఇస్తామని హామీ ఇచ్చారు. బ్యాంకు ఏబిఎం శ్రీలత, సిఈఓ వాసుదేవరావు మరియు చైర్మన్ (అధికార ప్రతినిధి)చొక్కాపు రామారావు, బ్యాంకు డైరెక్టర్ సువ్వాడ బలరాం, రామభద్రపురం ఎంపీటీసీ(2) వసంతుల తిరుపతి రావు, రామభద్రపురం ఎంపీటీసి(3) బవిరెడ్డి చంద్ర, బొబ్బిలి నియోజకవర్గ తెలుగు యువత అధ్యక్షుడు మజ్జి రాము, కోపరేటివ్ బ్యాంకు రిటైర్డ్ సీఈఓ చింతల ఆదినారాయణ, నాయకులు వసంతుల వెంకటరావు, తెంటు ఉమ పాల్గొన్నారు.



## పాచలవలసలో పారిశుద్ధ్య పనులు

**దత్తిరాజేరు, జూలై 10, ప్రభాతవార్త:** మండల పరిధిలో గల పాచలవలస. గ్రామంలో పారిశుద్ధ్య పనులు చేపట్టడం జరిగిందని మాజీ సర్పంచ్ సుమల వెంకటప్ప నాయుడు తెలిపారు. జెసిబితో మట్టిని ట్రాక్టర్లోకివేసి చెత్త సంపద కేంద్రంలోకి తరలించారు.

## కురుపాంలో ఘనంగా గురుపౌర్ణమి

**కురుపాం, జూలై 10, ప్రభాతవార్త:** కురుపాం షిర్డీసాయి ఆలయంలో ఘనంగా గురుపౌర్ణమి వేడుకలు నిర్వహించారు. ధర్మకర్తలు కోరో రమాబాయి ,కళావతి ఆధ్వర్యంలో క్షీరాభిషేకం, ప్రత్యేక పూజలు , సాయి నామసంకీర్తన చేపట్టారు.

11-7P□g7exHMNWJQE.qxd:11-7P□g7exHMNWJQE.qxd 1/1/02 7:08 AM Page 1





## భద్రకాళి అమ్మవారిని దర్శించుకున్న మంత్రి కొండా సురేఖ

**హన్మకొండ బ్యూరో, జూలై 10, ప్రభాతవార్త:** భద్రకాళి శాకాంబరీ నవరాత్రి మహోత్సవాల సందర్భంగా అటవీ, పర్యావరణ, దేవాదాయ ధర్మాదాయ శాఖ మంత్రి కొండా సురేఖ గురువారం వరంగల్ భద్రకాళి అమ్మవారిని దర్శించుకున్నారు. ఆలయ అర్చకులు పూర్ణకుంభంతో మంత్రి కొండా సురేఖ కు ఘనస్వాగతం పలికారు. అనంతరం మంత్రి కొండా సురేఖ అమ్మవారిని దర్శించుకుని ప్రత్యేకపూజలు నిర్వహించారు. రాష్ట్ర ప్రజలు సుఖ సంతోషాలతో, ఆయురారోగ్యాలతో జీవించాలని మంత్రి కొండా సురేఖ కోరు కున్నారు. ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డి నాయకత్వంలో రాష్ట్రం అభివృద్ధిలో మరింత ముందుకుపోవాలని మంత్రి కొండా సురేఖ ప్రార్థించారు. అమ్మవారి ఆశీస్సులు వరంగల్ ప్రజలకు ఎలావేళలా ఉండాలి అమ్మవారిని వేడుకున్నారు.

## రాష్ట్రంలో ఇబిసి కమిషన్ ఏర్పాటు చేయాలి

### మహేష్‌కుమార్‌గౌడ్‌ను కలిసిన ఇబిసి జాతీయ అధ్యక్షుడు రవీందర్‌రెడ్డి

**హైదరాబాద్, జూలై 10, ప్రభాతవార్త:** ఇబిసి జాతీయ అధ్యక్షుడు, అగ్రకులాల నిరుపేదల సంఘాల జేఏసీ చైర్మన్ వల్లపురెడ్డి రవీందర్‌రెడ్డి గురువారం తెలంగాణ రాష్ట్ర కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు మహేష్ కుమార్ గౌడ్‌ను ఆయన నివాసంలో కలిశారు. ఈ సందర్భంగా రవీందర్‌రెడ్డి రాష్ట్రంలో ఇబిసి కమిషన్ ఏర్పాటు చేయాలని, ఇబిసిల అభివృద్ధికి మంత్రిత్వశాఖను ఏర్పాటు చేయాలని, వారి సంక్షేమం కోసం ఫైనాన్స్ కార్పొరేషన్ ఏర్పాటు చేయాలని కోరుతూ ఈ మేరకు వినతిపత్రం అందజేశారు. ఎస్సీ, ఎస్టీ, బిసిల సంక్షేమానికి చేపడుతున్న సంక్షేమ అభివృద్ధి కార్యక్రమాలు అన్నిటినీ అగ్రవర్ణాలలోని నిరుపేదలకు వర్తింపజేయాలని వినతిపత్రంలో పేర్కొన్నారు. మహేష్ కుమార్‌గౌడ్ సానుకూలంగా స్పందించారని రవీందర్‌రెడ్డి తెలిపారు.

## ఇందిరమ్మ ఇళ్ల లబ్ధిదారుల ఎంపికలో ఎంపిలకు అవకాశం కల్పించాలి

### సిఎం రేవంత్‌రెడ్డికి ఎంపి రఘునందన్‌రావు లేఖ

**హైదరాబాద్, జూలై 10, ప్రభాతవార్త:** ఎమ్మెల్యే మాదిరిగా ప్రజల చేత ఎన్నుకోబిన ఎంపిలు సైతం ప్రజా ప్రతినిధులేనని, ప్రభుత్వం పేదలకు అందిస్తున్న ఇందిరమ్మ ఇండ్ల లబ్ధిదారుల ఎంపికలో ఎంపిలకు అవకాశం కల్పించాలని మెదక్ ఎంపి రఘునందన్ రావు అన్నారు. ఇందిరమ్మ ఇండ్ల లబ్దిదారుల ఎంపికలో ఎంపిలకు అవకాశం కల్పించాలని కోరుతూ రాష్ట్ర ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డికి లేఖ రాశారు. ఇందిరమ్మ లబ్దిదారుల ఎంపికలో ఎంపిలకు 40 శాతం కోటా ఇవ్వాలని కోరారు. పార్టీలకు అతీతంగా మొత్తం 17 మంది ఎంపిలకు ఈ అవకాశం కల్పించాలని, లబ్దిదారుల ఎంపికలో సహేతుకత పెరగడానికి దోహదం చేస్తుందని తన అభిప్రాయాన్ని సిఎంకు రాసిన లేఖలో వ్యక్తం చేశారు. కేంద్ర ప్రభుత్వ ప్రధాన మంత్రి ఆవాస్ యోజన నిధులు కూడా అనుసంధానించడం శుభపరిణామమని, పేద ప్రజలకు మరింత న్యాయం జరగడం కోసం ఈ నిర్ణయం తీసుకోవాలని కోరారు. గతంలో తమకు కూడా ఎంపిగా పనిచేశారని రఘునందన్ రావు లేఖలో గుర్తు చేశారు. తన అభ్యర్ధన మేరకు వెంటన నిర్ణయం తీసుకుంటారని ఆశిస్తున్నానని లేఖలో పేర్కొన్నారు.

## సంస్థాగత నిర్మాణంలో కార్యకర్తల పనితీరే గీటురాయి

### పిసిసి వర్కింగ్ ప్రెసిడెంట్ జగ్గారెడ్డి

**హైదరాబాద్, జూలై 10, ప్రభాతవార్త:** హైదరాబాద్ జిల్లా పార్టీ సంస్థాగత నిర్మాణంలో కార్యకర్తల పనితీరుకు గీటురాయిగా పదవుల పంపకం ఉంటుందని టిపిసిసి వర్కింగ్ ప్రసిడెంట్ జగ్గారెడ్డి తెలిపారు. గురువారం గాంధీభవన్‌లో ఉమ్మడి హైదరాబాద్ జిల్లా సమావేశం జగ్గారెడ్డి నిర్వహించారు. హైదరాబాద్ జిల్లా పార్టీ కమిటి ల పై చర్చించారు. 15 నియోజకవర్గాలు, 2 పార్లమెంట్‌లో .ఎమ్మెల్యే, ఎంపీ గా పోటీ చేసిన, డిసిసి అధ్యక్షులు, సీనియర్, ముఖ్య నాయకుల అభిప్రాయం తీసుకున్నామని తెలిపారు. పార్టీ సంస్థాగత నిర్మాణంలో బిసి, ఎస్సి, ఎస్టీ, మైనారిటీ, మహిళ అన్ని కులాల వారికి ప్రాధాన్యత ఇస్తామని జగ్గారెడ్డి అన్నారు. మూడు జిల్లాలకి సంబందించిన పరిశీలకులు, పార్లమెంట్ నియోజకవర్గ ఇంచార్జిలతో సమావేశం ఉంటుం దని అన్నారు. మొదటి నుండి పార్టీ లో ఉన్న వారికీ ఫస్ట్ ప్రియారిటీ కింద పదవులు లభిస్తాయని చెప్పారు పార్టీ మారి వచ్చిన వారికీ సెకండ్ ప్రియారిటీ ఉంటుందని అన్నారు.

## బిసి గురుకుల పాఠశాలల సీట్లుపెంచాలి

### సిఎం రేవంత్‌రెడ్డికి ఎంపి ఆర్.కృష్ణయ్య లేఖ

**హైదరాబాద్, జూలై 10, ప్రభాతవార్త:** బిసి గురుకుల పాఠశాల సీట్లకు పెద్ద ఎత్తున డిమాండ్ ఉందని, వేల సంఖ్యలో విద్యార్థులుంటే వందల సంఖ్యలో సీట్లు ఉండటంతో సీట్లు దొరకక విద్యార్థులు ఇబ్బందులు పడుతున్నారని, సీట్లు, తరగతులు పెంచాలని బిసి సంక్షేమ సంఘం జాతీయ అధ్యక్షుడు, రాజ్యసభ సభ్యుడు ఆర్.కృష్ణయ్య డిమాండ్ చేశారు. ఈ మేరకు గురువారం ఆయన ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డికి లేఖ రాశారు. 'బీసీ గురుకుల పాఠశాలల పిల్లలకు సీట్లు కావాలని వందల సంఖ్యలో ప్రతిరోజు తల్లిదండ్రులు పిల్లలను వెంటబెట్టుకొని హైదరాబాద్‌లోని సంక్షేమభవన్‌కు తిరుగుతున్నారు. ఆదిలాబాద్, మంచిర్యాల, గద్వాల, కొత్తగూడెం, పాల్వంచ, భద్రాచలం, ఖమ్మం, గద్వాల్, వరంగల్, కరీంనగర్ తదితర అనేక ప్రాంతాల నుండి వందల కిలోమీటర్ల దూరం నుంచి, తమ పిల్లల భవిష్యత్తు కోసం, అష్టకష్టాలు పడుతూ, ఆఫీసుల చుట్టూ అధికారులకు వేడుకుంటున్నారని, చివరకు గురు కులాల్లో సీట్లు దొరకక నిరాశతో వెనుతిరిగి పోతున్నారు. ప్రస్తుతం కొన సాగుతున్న బీసీ గురుకులాలకు 10 శాతం చొప్పున సీట్లు పెంచాల'ని ఆర్. కృష్ణయ్య ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డికి రాసిన లేఖలో పేర్కొన్నారు.

## మహిళా సంఘాలకు రూ.50 వేల నుంచి రూ.2 లక్షల రుణం

# ఇందిరమ్మ ఇళ్ల లబ్ధిదారులకు శుభవార్త

**హైదరాబాద్, జూలై 10, ప్రభాతవార్త :** ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా చేపట్టిన ఇందిరమ్మ ఇళ్ల పథకం వేగవంతం చేసేందుకు చర్యలు చేపట్టింది. ఆర్థిక ఇబ్బందుల వల్ల ఇల్లు కట్టుకోలేని లబ్ధిదారులకు మహిళా సంఘాల ద్వారా రుణాలు అందిస్తున్నారు. యాదాద్రి జిల్లాలో మొదటి విడతగా 9,175 ఇళ్లను మంజూరు చేయగా, ఇప్పటివరకు 393 మందికి రూ.4.34 కోట్ల రుణాలు అందజేశారు. త్వరలో మున్సిపాలిటీల్లోని లబ్ధిదారులకు కూడా రుణాలు ఇవ్వనున్నట్లు అధికారులు తెలిపారు. తెలంగాణలోని కాంగ్రెస్ ప్రభుత్వం ఇందిరమ్మ ఇళ్ల పథకాన్ని ప్రతిష్టాత్మకంగా అమలు చేస్తున్న సంగతి తెలిసిందే. ఇప్పటికే పలు విడతల్లో అర్హులైన లబ్ధిదారులకు ఇళ్లు మంజూరు చేసింది. శరవేగంగా ఇంటి నిర్మాణ పనులు సాగుతున్నాయి. ఇందిరమ్మ ఇళ్ల నిర్మాణాన్ని వేగవంతం చేయాలని ప్రభుత్వం భావిస్తోంది. ఇందుకోసం కీలక నిర్ణయం తీసుకుంది. దీనిలో భాగంగా లబ్ధిదారులకు రుణాలు అందేలా చర్యలు తీసుకుంటున్నారు. మహిళా సంఘాల ద్వారా రుణాలు ఇస్తున్నారు. ఆర్థిక ఇబ్బందుల వల్ల ఇల్లు కట్టుకోలేకపోతున్న లబ్ధిదారులకు ప్రభుత్వ నిర్ణయం వల్ల ఊరట లభిస్తోంది. యాదాద్రి జిల్లాలో మొదటి విడతగా 9,175 ఇందిరమ్మ ఇండ్లను ప్రభుత్వం మంజూరు చేసింది. లబ్ధిదారులకు రుణాలు ఇప్పించేందుకు అధికారులు చర్యలు చేపట్టారు. యాదాద్రి జిల్లాలో మొదటి విడతగా 9,175 ఇందిరమ్మ ఇండ్లను ప్రభుత్వం మంజూరు చేసింది. ఇల్లు మంజూరైన సమయంలోనే పేదలకు రుణాలు ఇప్పిస్తామని ప్రభుత్వం తెలిపింది. జిల్లాలో 5,980 ఇండ్లకు పునాది వేశారు. చాలామంది డబ్బులు లేక ఇల్లుకట్టడం మొదలు పెట్టలేదు. దీంతో లబ్ధిదారులకు మహిళా సంఘాల ద్వారా రుణాలు ఇప్పించేందుకు అధికారులు ప్రయత్నాలు చేస్తున్నారు. ఇల్లు మంజూరైన లబ్ధిదారులు మహిళా సంఘాల్లో సభ్యులైఉంటే రుణం తీసుకోవడానికి అర్హులు. సంఘాల లీడర్లతో అధికారులు మాట్లాడి రుణాలు ఇచ్చేలా చూస్తున్నారు. మూడు రకాలుగా రుణాలు తీసుకునే అవకాశం ఉంది. బ్యాంకు లింకేజీ, స్త్రీ నిధి, సంఘం అంతర్గత పొదుపు ద్వారా రుణం ఇస్తారు. డిస్ట్రిక్ట్ రూరల్ డెవలప్‌మెంట్ ఏజెన్సీ (డీఆర్‌డీఏ) ఇందుకు సంబంధించిన బాధ్యతలు చూసుకుంటుంది. సభ్యుల అర్హతను బట్టి రూ. 50 వేల నుంచి రూ. 2 లక్షల వరకు రుణం ఇస్తారు. సంఘంలో తీసుకున్న రుణాన్ని 10 వాయిదాల్లో కట్టవచ్చు. గతంలో రుణం తీసుకుంటే, ప్రభుత్వం నాలుగు విడతలుగా ఇచ్చే డబ్బులోంచి ఆ రుణం చెల్లించాల్సి ఉంటుంది. జిల్లాలో మొత్తం 2 వేల మందికి మహిళా సంఘాల ద్వారా రుణాలు ఇప్పించాలని అధికారులు లక్ష్యంగా పెట్టుకున్నారు. ఇప్పటివరకు 393 మందికి రూ. 50 వేల నుంచి రూ. 2 లక్షల వరకు రుణాలు ఇచ్చారు. మొత్తం రూ. 4.34 కోట్లు రుణంగా అందించారు. ఇప్పటివరకు గ్రామీణప్రాంతాల లబ్ధిదారులకే రుణాలు ఇచ్చారు. ఇప్పుడు మున్సిపాలిటీల్లోని లబ్ధిదారులకు కూడా రుణాలు ఇప్పించడానికి సిద్ధమవుతున్నారు. సంఘాల్లో సభ్యులుగా ఉన్నవారికి రుణాలు ఇప్పిస్తారు.

ఇల్లు మంజూరైన లబ్ధిదారుల్లో నిర్మాణం ప్రారంభించడానికి డబ్బులు లేక ఇబ్బంది పడుతున్నారు. ప్రభుత్వ ఆదేశాలతో వారికి మహిళా సంఘాలు, బ్యాంకు లింకేజీ, స్త్రీ నిధి ద్వారా రుణాలు అందించే విధంగా చర్యలు తీసుకున్నామని, 2 వేల మందికి ఇప్పించాలని లక్ష్యంగా పెట్టుకున్నాం అని అధికారులు తెలిపారు.

# సిఎంఎ ఫౌండేషన్ పరీక్షలో ఎస్‌సి గురుకుల విద్యార్థుల సత్తా

### సొసైటీ కార్యదర్శి అలగు వర్షిణి

**హైదరాబాద్, జూలై 10, ప్రభాతవార్త:** కాస్ట్ అండ్ మేనేజ్‌మెంట్ అకౌంటెంట్ (సిఎంఎ ఫౌండేషన్) పరీక్షలో సాంఘిక సంక్షేమ గురుకుల విద్యార్థులు సత్తా చాటారు. ఇంటర్మీడియట్‌లో ఎంఈసీ, సీఈసీ కోర్సు చదువుతూనే ఈ పరీక్షలో విశేష ప్రతిభ చాటారని ఎస్‌సి గురుకుల సొసైటీ కార్యదర్శి డాక్టర్ విఎస్ అలగు వర్షిణి తెలిపారు. సిఎంఎ ఫౌండేషన్ పరీక్షను ప్రతి ఏడాది నవంబర్, జూన్ మాసంలో నిర్వహిస్తారు. ఈ ఏడాది జూన్ మాసంలో నిర్వహించిన సిఎంఎ ఫౌండేషన్ పరీక్షలో సాంఘిక సంక్షేమ గురుకుల విద్యాలయాల సంస్థకు చెందిన విద్యార్థులు 74 మంది పరీక్షకి హాజరు కాగా వారిలో 39 మంది అర్హత సాధించినట్టు సొసైటీ సెక్రటరీ తెలిపారు. వారిలో ఇబ్రహీంపట్నం బ్రాంచ్‌లో 23మంది విద్యార్థులు పరీక్ష రాయగా 14 మంది, మేడ్చల్ బ్రాంచ్‌లో 23మంది పరీక్ష రాయగా అందులో ఏడుగురు, గౌలిదొడ్డి బ్రాంచ్‌లో 28మంది విద్యార్థులు పరీక్ష రాస్తే.. అందులో 18 మంది అర్హత సాధించారు. సిఎంఎ ఫౌండేషన్ పరీక్షలో 4 పేపర్లు ఉంటాయి. ఇందులో ఫండమెంటల్ ఆఫ్ ఎకనామిక్స్ అండ్ మేనేజ్మెంట్, ఫౌండేషన్ ఆఫ్ అకౌంటెన్సీ, ఫౌండేషన్ అఫ్ లాస్ అండ్ ఎథిక్స్, ఫౌండేషన్ ఆఫ్ బిజినెస్ మ్యాథమెటిక్స్ అండ్ స్టాటిస్టిక్స్ ఉన్నాయి. ప్రతి పేపర్‌లో 100 మార్కులు ఉండగా.. కనీసం 40 మార్కుల చొప్పున.. అలాగే నాలుగు పేపర్‌లలో 200 మార్కులు సాధిస్తేనే అర్హత సాధించినట్టుగా పరిగణిస్తారు.

సిఎంఎ ఫౌండేషన్ పరీక్షలో అర్హత సాధించిన విద్యార్థులు తదుపరి సిఎంఎ కోర్సు (మూడేళ్ళ అండర్ గ్రాడ్యుయేట్) చేసేందుకు అర్హులు. ఈ మూడేళ్లు పూర్తి చేసుకున్న తర్వాత చార్టెడ్ అకౌంటెంట్ దగ్గర పనిచేసేందుకు అవకాశం ఉంటుంది. సిఏ దగ్గర పనిచేసే వారికీ ఏడాదికి రూ.7 లక్షల వరకు ప్యాకేజీ పొందే అవకాశం ఉంటుంది. సిఎంఏ ఫౌండేషన్ పరీక్షలో ఉత్తమ ఫలితాలు సాధించిన విద్యార్థులను సాంఘిక సంక్షేమ శాఖ మంత్రి అడ్లూరి లక్ష్మణ్ కుమార్ అభినందించారు. భవిష్యత్తులో ఇంకా మంచి ర్యాంకులు సాధించి గొప్ప స్థాయిలో స్థిరపడాలని మంత్రి విద్యార్థులను ఆశీర్వదించారు. విద్యార్థులు ముున్ముందు సిఎంఏ గ్రాడ్యుయేట్ కోర్సు ని విజయవంతంగా పూర్తి చేసుకొని సిఏగా మంచి ప్యాకేజీతో స్థిరపడాలని సొసైటీ సెక్రటరీ అలగు వర్షిణి విద్యార్థులను ఆశీర్వదించారు. మరింత మంది విద్యార్థులను ఈ రంగంలో నిష్ణాతులను చేయడానికిగాను ఈ విద్య సంవత్సరం నుండి ఇబ్రహీంపట్నం, సరూర్ నగర్ ఫౌండేషన్ సిఓఈల్లో 480 మంది విద్యార్థులకు ప్రత్యేక శిక్షణ కార్యక్రమాన్ని అందించనున్నట్టు కార్యదర్శి స్పష్టం చేశారు.

## మంత్రి ఉత్తమ్‌కు నాన్‌బెయిలబుల్ నోటీసులు

### 16న హాజరు కావాలని నాంపల్లి కోర్టు ఆదేశాలు

**హైదరాబాద్, జూలై 10, ప్రభాతవార్త:** ఎన్నికల కోడ్ ఉల్లంఘించిన కేసులో విచారణకు హాజరుకాకపోవడంతో నాంపల్లి ప్రజాప్రతినిధుల కోర్టు రాష్ట్ర నీటపారుదల, పౌరసరఫరాల శాఖ మంత్రి ఉత్తమ్‌కుమార్‌రెడ్డికు నాన్ బెయిలబుల్ నోటీసులు జారీ చేసింది. గత అసెంబ్లీ ఎన్నికల ప్రచారంలో భాగంగా ఎన్నికల కోడ్ అమలులో ఉన్నప్పటికీ సభలు నిర్వహించి, ట్రాఫిక్ జామ్ చేసిన నేపథ్యంలో ఉత్తమ్‌కుమార్‌రెడ్డిపై పోలీసులు పలు సెక్షన్ల కింద కేసులు నమోదు చేశారు. అయితే, కేసులో విచారణకు ఉత్తమ్ హాజరు కాకపోవడంతో తాజాగా ఆయనపై నాంపల్లి ప్రజాప్రతినిధుల కోర్టు నాన్ బెయిలబుల్ వారెంట్ జారీ చేసింది. అదేవిధంగా తదుపరి విచారణ ఈ నెల 16కు వాయిదా వేస్తూ మంత్రి ఉత్తమ్‌కుమార్‌రెడ్డి తప్పకుండా విచారణకు హాజరు కావాలని కోర్టు ఆదేశాలు జారీ చేసింది.

## పోడు భూముల సాగుకు సహకరించని అటవీ అధికారులు

### నెన్నెల మండలంలో రూ.30 కోట్లతో రోడ్లు

### బెల్లంపల్లి ఎమ్మెల్యే గడ్డం వినోద్

**హైదరాబాద్, జూలై 10, ప్రభాతవార్త:** పోడు భూముల సాగుకు ఫారెస్ట్ డిపార్ట్‌మెంట్ నుంచి సహకారం ఉండటం లేదని, మంత్రి కొండ సురేఖ చొరవ తీసుకోవాలని బెల్లంపల్లి ఎమ్మెల్యే గడ్డం వినోద్ అన్నారు. గాంధీభవన్‌లో ఎమ్మెల్యే గడ్డం వినోద్‌కుమార్ ప్రజాప్రతినిధుల కార్యక్రమంలో హాజంయ్యారు. ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డి టిపిసిసి అధ్యక్షుడు, ఎమ్మెల్సీ మహేష్ కుమార్‌గౌడ్ ఆదేశాల ప్రకారం ప్రజా ప్రతినిధుల కార్యక్రమంలో పాల్గొనడం జరిగిందని తెలిపారు. ప్రతిరోజూ ప్రజా ప్రతినిధుల (ప్రజా వినియోగం) బృహత్తర కార్యక్రమం చేపట్టినందుకు ముఖ్యమంత్రికి, పిసిసి చీఫ్‌కి ప్రత్యేక ధన్యవాదాలు తెలిపారు. ప్రజావినతులపై ఆయా శాఖల అధికారులతో మాట్లా డి సమస్యల పరిష్కారానికి కృషి చేశామని అన్నారు. కాంగ్రెస్ పార్టీ ఎల్లప్పుడూ ప్రజా సమస్యల కోసం పాటుపడుతోందని చెప్పారు. ప్రజా సంక్షేమం ధ్యేయంగా కాంగ్రెస్ ప్రజాపాలన ఉంటుంది అని తెలిపారు. ఇచ్చిన హామీల అమలుకు అనుగుణంగా రేవంత్ ,మంత్రుల బృందం కృషి చేస్తోందని చెప్పారు.. ప్రజాభవన్ కేంద్రంగా సిఎం రేవంత్‌రెడ్డి, మంత్రి ఉత్తమ్ కుమార్‌రెడ్డి కాళేశ్వరం, కృష్ణా నీళ్లకు సంబంధించి వాస్తవాలను వివరించే ప్రయత్నం చేశారు. బెల్లంపల్లిలో ఉగ్గ టెంపుల్‌కి రోడ్డు వేయించిన ఘనత కాంగ్రెస్ పార్టీదని ఆయన వివరించారు. సీఎం రేవంత్‌రెడ్డి చొరవతో గతంలో ఎన్నడూలేని విధంగా నెన్నెల్ మండలంలో రూ.30 కోట్లతో రోడ్లు వేశామని అన్నారు. కాశిపేట మండల అభివృద్ధికి ప్రత్యేక ప్రణాళికతో ముం దుకెళ్తున్నామని అన్నారు. బెల్లంపల్లి మున్సిపాలిటీ ప్రత్యేక నిధుల కోసం ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డికి విన్నవించామన్నారు.

## పాలన వైఫల్యాలను తప్పించుకునేందుకు

# సిఎం రేవంత్ ఢిల్లీ యాత్రలు

### బిజెపి రాష్ట్ర ప్రధాన కార్యదర్శి గుజ్జుల ప్రేమేందర్‌రెడ్డి



**హైదరాబాద్, జూలై 10 ప్రభాతవార్త:** ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డి మాటిమాటికీ ఢిల్లీకి వెళ్లి తెలంగాణ రాష్ట్రం కోసం, ప్రజల కోసం శ్రమిస్తున్నామని చెబుతు న్నారు, కానీ ఇక్కడ చేయవలసిన పనులు చేయకుండా, తన పాలనా వైఫల్యాల నుండి ప్రజల దృష్టి మరల్చడానికి ఢిల్లీ యాత్రలు చేస్తున్నారని బిజెపి రాష్ట్ర ప్రధాన కార్యదర్శి గుజ్జుల ప్రేమేందర్ రెడ్డి అన్నారు. గురువారం బిజెపి రాష్ట్ర కార్యాలయంలో ఏర్పాటు చేసిన మీడియా సమావేశంలో మాట్లాడారు. ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి ఢిల్లీకి వెళ్లి, యూరియా కొరత ఉందని కేంద్ర మంత్రిని కలిసి ఫిర్యాదు చేశారు. నిజంగా మన రాష్ట్రంలో ప్రజలకు లేదా రైతులకు అవసరాలు, కొరతలు ఉంటే కేంద్ర ప్రభుత్వ దృష్టికి తీసుకెళ్లడం తప్పనిసరి. కానీ ఈ యూరియా కొరత విషయంలో రాష్ట్ర ప్రభుత్వం తాను ఏమి చేసిందో స్పష్టత ఇవ్వాలి అన్నారు. కేంద్ర ప్రభుత్వం గత సంవత్సరం వర్షాకాలం సీజన్‌తో పోలిస్తే, ఈ ఏడాది తెలంగాణకు 12.4 శాతం అధికంగా యూరియా సరఫరా చేసిందని, ఇది రాష్ట్ర ప్రభుత్వ లెక్కల ప్రకారమే అన్నారు. అయితే, రాష్ట్రంలో యూరియా కొరత ఎలా వచ్చింది? దేశంలోని ఇతర రాష్ట్రాల్లో ఎక్కడా యూరియా కొరత లేదు. అదే దేశవ్యాప్తంగా యూరియా కొరత లేనప్పుడు, తెలంగాణలో మాత్రం ఎందుకు ఉందో సిఎం రేవంత్ రెడ్డి సమాధానం చెప్పాలన్నారు. యూరియా కొరత, బ్లాక్ మార్కెట్, అవకతవకలు, షాపుల వద్ద లైన్లు, దోపిడీలు, డ్రగ్స్, నల్ల మందు, భూకబ్జాలు, కల్తీ కల్లు, ఇవన్నీ కాంగ్రెస్ అధికారంలో ఉన్నప్పుడే జరుగుతాయన్నారు. ఈ వర్షాకాలం సీజన్‌లో యూరియాను రైతులు ముఖ్యంగా నాట్లు వేసిన తర్వాత మొదటి కలుపు తీసిన సమయంలో ఉపయోగిస్తారన్నారు. అదిలాబాద్ నుంచి యూరియా లారీలను దొంగతనంగా తరలిస్తుండగా, స్థానిక రైతులు ఫిర్యాదు చేయడంతో అధికారులు పట్టుకున్నారు. అంటే ఇలాంటి ఘటనలు మిగతా ప్రాంతాల్లో ఎన్ని జరుగుతున్నాయో ఎవరికీ తెలియదు. ఇదంతా చూస్తుంటే, యూరియా సరఫరాలో జరుగుతున్న తప్పిదాలపై చర్యలు తీసుకోవాల్సి న ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి ఢిల్లీకి వెళ్లి సింపుల్‌గా కేంద్ర ప్రభుత్వంపై నిందలు మోపడం దారుణంగా ఉందన్నారు. కేంద్ర ప్రభుత్వం గత ఏడాదితో పోలిస్తే ఈసారి 12.4 శాతం యూరియా సరఫరా చేసింది. కేంద్ర ప్రభుత్వం తెలంగాణ రాష్ట్రానికి అవసరాలకు అదనంగా యూరియా సరఫరా చేసిందన్నారు. అయితే పలు ప్రాంతాల్లో కేంద్రం 266 రూపాయలకు ఇచ్చే యూరియాను 280, 300, 320 రూపాయలకు అమ్ముతున్నారు. ఇది బ్లాక్ మార్కెటింగ్ కాదా? అన్నారు. కేంద్ర ప్రభుత్వం రైతులకు క్రాప్ లోన్‌పై 3 వడ్డీ రాయితీ ఇస్తోంది. రాష్ట్ర ప్రభుత్వం అదనంగా 4 శాతం ఇవ్వాల్సి ఉంటుంది. కానీ అది కూడా ఇవ్వడం లేదన్నారు. ఒకవేళ కేంద్ర-రాష్ట్ర రెండు వడ్డీ రాయితీలుంటే, రైతులు ఏడాది లోపు చెల్లిస్తే, రుణం పూర్తిగా జీరో వడ్డీతో లభిస్తుంది. కానీ రాష్ట్ర ప్రభుత్వం భాగస్వామ్యం లేకపోవడంతో రైతులకు అది కూడా అందడం లేదని దుయ్యబట్టారు.

## ట్రాఫిక్ నిబంధనల పేరుతో యువతకు చలానా వేయొద్దు

### ట్రాఫిక్ పోలీసులు వాహనదారులను వేధించవద్దు

### పిసిసి మాజీ అధ్యక్షుడు వి.హనుమంతరావు

**హైదరాబాద్, జూలై 10, ప్రభాతవార్త:** ట్రాఫిక్ నిబంధనల పేరుతో యువతకు చలానా వేయవద్దని మాజీ పిసిసి అధ్యక్షుడు వి.హనుమంతరావు కోరారు. గాంధీభవన్‌లో గురువారం మీడియాతో హనుమంతరావు మాట్లాడుతూ గత బిఆర్ఎస్ ప్రభుత్వం నమోదు చేసిన కేసులను కాంగ్రెస్ ప్రభుత్వం కొట్టి వేయాలని సూచించారు. కాంగ్రెస్ పార్టీ అధికారంలోకి రావడానికి కార్యకర్తల పాత్ర అధికంగా ఉందని కాంగ్రెస్ కార్యకర్తలపై నమోదు చేసిన కేసులు ఎత్తివేయాలని కోరారు. స్థానిక పంచాయతీ, గ్రేటర్, జూబ్లీహిల్స్ ఉప ఎన్నికలు ఉన్నాయి.. పంచాయతీ ఎన్నికల్లో యువకుల పాత్ర ప్రముఖమైనదని వాహనాలపై వెళుతున్న యువతను ఆపి ట్రాఫిక్ పోలీసులు చీటికీ మాటికి చలాన్స్ వేస్తున్నారని ఆయన ఆరోపించారు. ప్రభుత్వం చొరవ తీసుకుని సంబంధించిన పోలీస్ అధికారులకు సూచన చేయాలని ఆయన కోరారు. చలాన్స్ వేయకుండా చర్యలు తీసుకోవాలని ఆయన కోరారు. ద్విచక్ర వాహనాలే లక్ష్యంగా చలాన్స్ వేస్తున్నారు. ఎన్నికల వేల చలాన్స్ పేరుతో యువకులను ఇబ్బంది పెట్టవద్దని సంయమనం పాటించాలని సూచించారు.

## ప్రభుత్వ పాఠశాలల్లో మౌలిక సదుపాయాలు కల్పించాలి

### ప్రైవేటు స్కూళ్లన్నీ రెండో శనివారం సెలవు ఇవ్వాలి

### పాఠశాల విద్య డైరెక్టర్‌కు విద్యార్థి, యువజన సంఘాలు విజ్ఞప్తి

**హైదరాబాద్, జూలై 10, ప్రభాతవార్త:** రాష్ట్రంలో ఉన్న ప్రభుత్వ పాఠశాలలో మౌలిక సదుపాయాలు కల్పించాలిలని భారత విద్యార్థి ఫెడరేషన్ (ఎస్ఎఫ్ఐ), భారత ప్రజాతంత్ర యువజన సమాఖ్య (డివైఎఫ్ఐ), తెలంగాణ ప్రైవేట్ టీచర్స్ లెక్చరర్స్ ఫెడరేషన్ (టిపిటిఎల్ఎఫ్) డిమాండ్ చేశాయి. రాష్ట్రంలోని అన్నీ ప్రైవేటు, కార్పొరేట్ స్కూల్స్ రెండవ శనివారం తప్పకుండా సెలవు ఇచ్చేలా చర్యలు తీసుకోవాలని కోరుతూ సంఘాలు గురువారం పాఠశాల విద్య డైరక్టర్ నవీన్ నికోలస్‌కి విజ్ఞప్తి చేశాయి.

డైరెక్టర్‌ని కలిసిన వారిలో టిపిటిఎల్ఎఫ్ రాష్ట్ర కన్వీనర్ ఏ విజయ్ కుమార్, ఎస్ఎఫ్ఐ రాష్ట్ర కార్యదర్శి టి నాగరాజు, అధ్యక్షులు రజనీ కాంత్, డివైఎఫ్ఐ రాష్ట్ర కార్యదర్శి అనగంటి వెంకటేష్, అధ్యక్షుడు కోట రమేష్, టిపిటిఎల్ఎఫ్ రాష్ట్ర ఉపాధ్య క్షులు కొమ్ము విజయ్, డి సైదులు, పి.విజయ్, ఎస్ ఎఫ్ఐ రాష్ట్ర ఉపాధ్యక్షులు దామెర కిరణ్, డివైఎఫ్ఐ నాయకులు హాష్మీ ఉన్నారు. రాష్ట్రంలో ప్రభుత్వ పాఠశాలలు ప్రారంభం అయినప్పటికీ విద్యార్థులకు ఇప్పటికీ పూర్తి స్థాయిలో పాఠ్యపుస్తకాలు, యూనిఫామ్(ఒక్క జత మాత్రమే అందించారు) అందించలేదని.. వాటిని పంపిణి చేయాలని నాయకులు డైరక్టర్‌ని కోరారు. ఉర్దూ మీడియం, కన్నడ, మరాఠీ మీడియం పాఠ్యపుస్తకాలు కూడా ఇంకా అంద లేదన్నారు.

మధ్యాహ్నం భోజనానికి నిధులు కూడా సరిపడా ఇవ్వడం లేదని.. రన్నింగ్ వాటర్ సౌకర్యం లేదని. శానిటరీ నాప్ కిన్ అందించ లేదన్నారు. అన్నీ పాఠశాలల్లో మౌలిక సదుపాయాలు కల్పించాలని, ప్రైవేట్, కార్పోరేట్ విద్యాసంస్థలు ప్రతి నెల రెండవ శనివారం సెలవు ఇవ్వాలని ప్రభుత్వ ఉత్తర్వులు ఉన్నప్పటికీ.. ప్రైవేట్, కార్పొరేట్ స్కూల్స్ సెలవు ఇవ్వడం లేదన్నారు. రెండవ శనివారం సెలవు ఇవ్వకుండా అటు విద్యార్థులను, ఇటు టీచర్లను వేధిస్తున్న పరిస్థితి ఉందని కాబట్టి రెండో శనివారం సెలవు దినం తప్పక అమలు చేయాలని డిమాండ్ చేశారు.

రాష్ట్రంలో ప్రైవేటు, కార్పొరేట్ పాఠశాలలు ఫీజులు దందా కొనసాగు తుందని.. ఎల్‌కెజి నుండే లక్షలాది రూపాయలు వసూళ్లు చేస్తున్నారని.. ఫీజులపై నియంత్రణ లేదని, ఫీజులను నియంత్రణ చేయాలన్నారు. పాఠ్యపుస్తకాలు ఓపెన్‌గా దుకాణం పెట్టి మరి అమ్ముతున్నారని.. వాటిని పర్యవేక్షణ చేసి చర్యలు తీసీకోవడంలో అధికారులు విఫలం చెందు తున్నారని మండిపడ్డారు. పేద విద్యార్థులకు ప్రైవేటు, కార్పోరేట్ పాఠశాలలో 25 శాతం ఉచితంగా విద్యాహక్కు చట్టం ప్రకారం ప్రవేశాలు కల్పించేలా చర్యలు తీసుకోవాలని పాఠశాల విద్య డైరక్టర్‌కి విజ్ఞప్తి చేశారు.



ఎసిబికి చిక్కిన డిప్యూటీ కలెక్టర్ రాజు, డిప్యూటీ తహసీల్దార్ సతీష్, డ్రైవర్ దుర్గయ్య

## ఎసిబి వలలో డిప్యూటీ కలెక్టర్‌సహా ముగ్గురు

**జహీరాబాద్, జూలై 10, ప్రభాతవార్త:** జహీరాబాద్ సమీపంలో ఏర్పాటవుతున్న నీమ్జ్‌లో భూములు కోల్పోయిన రైతులకు చెల్లించాల్సి న నష్టపరిహారం చెక్కులను ఇచ్చేందుకు జహీరాబాద్‌లోని నీమ్జ్ భూసేకరణ ప్రత్యేక డిప్యూటీ కలెక్టర్ రాజు, డిప్యూటీ తహసీల్దార్ సతీష్, డ్రైవర్ దుర్గయ్యలు రైతు నుంచి డబ్బులు డిమాండ్ చేసూత బాధితుల నుంచి లంచం తీసుకుంటుండగా గురువారం మధ్యాహ్నం ఏసీబీ అధికారులు వల పన్ని రెడ్ హ్యాండెడ్‌గా పట్టుకున్నారు. మెదక్ రీజియన్ ఏసీబీ డిఎస్పి సుదర్శన్ మీడియాకు తెలిపిన వివరాల ప్రకారం... న్యాల్‌కల్ మండలంలోని హుసెళ్లి గ్రామ పరిధిలోని ఒక రైతుకు సంబంధించిన మూడు ఎకరాల 21 గుంటల భూమి నీమ్జ్‌లో కోల్పోవడంతో సదరు రైతుకు 52 లక్షల నష్టపరిహారం ప్రభుత్వం చెల్లించింది. అందుకు సంబంధించిన చెక్కును రైతుకు ఇచ్చేందుకు డిప్యూటీ కలెక్టర్ రాజు 50 వేల రూపాయలను, డిప్యూటీ తహసీల్దార్ సతీష్ 15వేల రూపాయలను లంచంగా తీసుకుంటుడగా పట్టుకున్నామన్నారు. దీప్తి కలెక్టర్‌కు ఇవ్వాల్సి న 50వేల రూపాయలను తన ఇంటి వద్ద ఇవ్వాలని బాధితుడికి తెలిపారని డిఎస్పి వివరించారు. సదరు బాధితుడికి సంబంధికి సంబంధించిన బంధువుల కేసును పరిష్కరించేందుకు డ్రైవర్ దుర్గయ్య లక్ష రూపాయలు డిమాండ్ చేశారని, డ్రైవర్‌ను సైతం పట్టుకున్నామన్నారు. డబ్బులు తీసుకున్నట్లు కెమికల్ పరీక్షలో తేలిందని డిఎస్పి వివరించారు. ముగ్గురిని అరెస్టు చేసి నాంపల్లిలోని ఎసిబి కోర్టులో హాజరు పరిచామన్నారు. ప్రభుత్వ ఉద్యోగులు ఎవరికైనా లంచంగా డబ్బులు డిమాండ్ చేస్తే ఏసీబీ అధికారులను సంప్రదించాలని డిఎస్పి సూచించారు.

## అన్ని రంగాల్లో విఫలమైన ప్రభుత్వం

### బిజెపి ఒబిసి మోర్చా రాష్ట్ర అధ్యక్షుడు ఆనంద్‌గౌడ్

**హైదరాబాద్, జూలై 10, ప్రభాతవార్త:** తెలంగాణలో ప్రభుత్వ యంత్రాంగం పూర్తిగా స్తబ్దతకు గురైందని, కూకట్‌పల్లిలో జరిగిన విషాద ఘటన నిరూపిస్తుందని బిజెపి ఒబిసి మోర్చా రాష్ట్ర అధ్యక్షులు ఆనంద్ గౌడ్ మండిపడ్డారు. గురువారం పార్టీ కార్యాలయంలో ఏర్పాటు చేసిన మీడియా సమావేశంలో మాట్లాడారు. హైదర్‌నగర్, ఇందిరానగర్, భాగ్యనగర్ కాలనీల పరిధిలోని కల్లు కాంపౌండ్‌లలో మత్తు, విష పదార్థాలు కలిపిన కల్లు విక్రయించారని, ఈ కల్తీకల్లు తాగిన వందల మంది అస్వస్థతకు గురయ్యారున్నారు. ఇప్పటికే ఐదుగురు మృతిచెందారని, పలువురు వాంతులు, కడుపునొప్పి వంటి తీవ్రమైన ఆరోగ్య సమస్యలతో బాధపడుతున్నారని అన్నారు. ఈ ఘటనలో బాధితులు రోజువారీ కూలీలే ఎక్కువ అన్నారు. రాష్ట్ర అధ్యక్షులు రాంచందర్ రావుతో కలిసి నిమ్స్ ఆసుపత్రిలో బాధితుల

# కల్తీకల్లు ఘటన దారుణం

పరిస్థితిని అడిగి తెలుసుకున్నామని అన్నారు. చికిత్స పొందుతున్న వారిలో ఏడు మంది బాధితులకు కిడ్నీపై తీవ్ర ప్రభావం పడిందని, వారిలో కొంతమందికి డయాలసిస్ కంటిన్యూ చేయాల్సి న పరిస్థితి ఏర్పడిందన్నారు. డాక్టర్లు చెప్పిన వివరాల ప్రకారం, కల్లులో అధిక మోతాదులో ఆల్కహాల్‌తోపాటు హానికరమైన డ్రగ్‌లు అల్ప్రాజోలమ్, డయజెపామ్ వంటి కెమికల్స్ కలపడం వల్ల తీవ్ర అనారోగ్యానికి గురయ్యారని అన్నారు. అసలు ఈ మత్తుపదార్థాలు ఎక్కడి నుంచి వచ్చాయి? ఎవరు తెచ్చారు? ఎవరి అనుమతితో విక్రయించారు? ఇదంతా రాష్ట్ర ప్రభుత్వానికి తెలియదంటే ప్రజలు ఎలా నమ్మాలి? అంటూ ప్రశ్నించారు. గంజాయి, డ్రగ్స్ దందా స్కూళ్ల దాకా వెళ్తున్న పరిస్థితి రాష్ట్రంలో ఉందన్నారు. యువత డ్రగ్స్ బారిన పడుతుందని, బిఆర్ఎస్ హయాంలో ఈ దుష్పరిణామాలు మొదలై, ఇప్పుడు కాంగ్రెస్ హయాంలో రెట్టింపు అయ్యాయన్నారు. వయసు పిల్లల నుంచి యువత వరకు డ్రగ్స్ బారిన పడుతున్నారని, కాలేజీలూ, స్కూళ్లవరకు ఈ కల్చర్ విస్తరిస్తుందన్నారు. రాష్ట్రంలో మత్తుపదార్థాల ప్రవాహం ఆపకుండా, మాఫియాలకు అనుకూలంగా ప్రభుత్వం వ్యవహరిస్తుందన్నారు. ఇవన్నీ కేవలం వ్యాపారంగా కాకుండా, ప్రజల ప్రాణాలతో చెలగాటం ఆటలాడటమే. అధికారంలోకి వచ్చాక కాంగ్రెస్ నేతలకు తక్షణంగా డబ్బు సంపాదించాలన్న తపన మొదలైందన్నారు. కల్లు దుకాణాల పేరుతో కల్తీ మత్తు పదార్థాలు విక్రయించడం ఈ వ్యవస్థలో భాగంగా మారింది. ఈ మత్తు పదార్థాలు అల్ప్రాజోలం, డైజోపామ్ వంటి డేంజరస్ డ్రగ్స్. ఇవి ఎక్కడి నుంచి వచ్చాయి? ఫార్మా కంపెనీల నుంచి వచ్చినాయా? లైసెన్సులు ఎవరు ఇచ్చారు? ఎక్సైజ్, పోలీసు శాఖలు ఎందుకు మౌనంగా ఉన్నాయంటూ ప్రశ్నించారు. కాంగ్రెస్ పాలనలో ప్రతి శాఖలో లంచాలే ప్రమాణంగా మారి పోయాయి. ఇటీవల మహిళా అధికారులు లంచాల కేసుల్లో పట్టుబడుతున్నారుని, ప్రజల ప్రాణాలకు విలువ లేకుండా, ఏ వ్యాపారమైనా డబ్బులు వస్తే చాలని అధికార పార్టీ నడవడంలో స్పష్టంగా కనిపిస్తుందన్నారు. కాంగ్రెస్ అంటేనే దోపిడీ దాచుకునే పాలకుల పాలన. దేశంలో కర్ణాటక-తెలంగాణ దోపిడీకి ప్రధాన కేంద్రాలుగా మారిన రాష్ట్రాలుగా మారాయి.

11- 7pg 9 Cheli.qxd:11- 7pg 9 Cheli.qxd 1/1/02 6:02 AM Page 1



# స్త్రీల ఆత్మగౌరవాన్ని తగ్గించకూడదని..

**చిన్న పిల్లలకోసం ఓ క్లినిక్, కుక్క పిల్లలకోసం ఓ క్లినిక్.. ముక్కు, గొంతు, చెవి, కన్ను అంటూ అవయవానికో ఆసుపత్రి ఉండటం మనకు తెలిసిందే. కానీ, బిహార్‌లోని బిషన్‌పుర్ బాగ్‌నగరి సర్పంచ్ బబితా కుమారి మాత్రం వాళ్ల ఊరిలో ఓ 'టాయిలెట్ క్లినిక్' ఏర్పాటు చేశారు.**

**అదెందుకో తెలుసుకుందాం..**



మార్పు ఒక్కరోజులో రాదు.. కానీ, ఆ ప్రయత్నాలకు మహిళలు తోడైతే సామాజికాభివృద్ధిలో విప్లవం మొదలవుతుంది. అంటారు బబిత. అందుకే స్త్రీల ఆత్మగౌరవాన్ని తగ్గనివ్వకూడదని.. పాడైన, నిరుపయోగంగా ఉన్న మరుగుదొడ్లను బాగు చేయడానికి నడుం బిగించారు. మరుగుదొడ్ల క్లినిక్' ఏర్పాటు చేశారు. తమ ప్రాంతంలో స్వచ్ఛభారత్ మిషన్-గ్రామీణ్ కింద నిర్మించిన 1269 మరుగుదొడ్లలో దాదాపు 190 శిథిలావస్థకు చేరాయని తెలిశాకే తాను ఈ నిర్ణయం తీసుకున్నా అంటారామె. 11 మంది కార్మికులను అందులోనూ ఆరుగురు ఆడవాళ్లను పారిశుధ్య కార్మికులుగా నియమించి ఈ పనిచేస్తున్నారు. డిస్ట్రిక్ట్ వాటర్ అండ్ శానిటేషన్ కమిటీ, యేనిసెఫ్ మద్ధతుతో, జీవిక లైఫ్లీ హుడ్ మిషన్ వంటి సంస్థలు ఈ విషయంలో బబితకు తోడుగా నిలుస్తున్నాయి. 'స్వచ్ఛతా హీ సేవా' ప్రచారం సందర్భంగా ఇంటింటికీ వెళ్లి తోలు బొమ్మల ప్రదర్శనలు, కొవ్వొత్తుల ప్రచారంతో పారిశుధ్య శుభ్రత సామాజిక వ్యవహారంగా మారింది.

**గృహహింస నుంచి బయటపడేలా..**

2021లో సర్పంచ్‌గా ఎన్నికైన బబిత అందరిలా భర్త చాటు భార్యలా కాకుండా.. స్పష్టమైన ప్రణాళికలతో మహిళ భాగస్వామ్యంతో గ్రామాన్ని అభివృద్ధి పథంలో నడిపించాలని కున్నారు. తాను ఎన్నికయ్యాక మొదటిసారి ఏర్పాటు చేసిన గ్రామసభలో మహిళలెవరూ లేకపోవడాన్ని గుర్తించారు. వారికోసమే ప్రత్యేకంగా సమావేశాలు నిర్వహిస్తున్నారు. ప్రతి పనిలోనూ వారిని భాగస్వాముల్ని చేయాలనుకున్నారు. గృహహింస నుంచి డ్రైనేజీ ప్రణాళికల వరకూ అనేక నిర్ణయాల్లో మహిళల పాత్రను పెంచారు. హింస నుంచి బయటపడటానికి మహిళలకు నైతిక మద్దతు ఇస్తున్నారు. పోలీసులకు ఫిర్యాదు చేసేలా పంచాయతీ వ్యవస్థలను అలర్ట్‌గా ఉంచుతున్నారు. ఇక, టాయిలెట్ల పునర్వినియోగంతో పాటు నీటి కొరతను కూడా తీర్చారామె. గ్రామ ప్రణాళికలో బావుల పునరుజ్జీవనాన్ని చెర్చారు. ఎండిపోయిన 27 బావుల్లో 17ని వినియోగంలోకి తెచ్చారు. చెట్ల పెంపకం ద్వారా భూగర్భ జలాలను రీఛార్జ్ చేస్తున్నారు. అంతేనా, గ్రామంలో తొమ్మిది రకాల కంపోస్ట్‌లను తయారు చేస్తూ వాటిని అమ్ముతూ ఆదాయాన్ని అందుకుంటున్నారు. ఈ కృషికే ఎన్నో అవార్డులూ, రివార్డులూ బబితను వరించాయి. □

# పర్యావరణ పరిరక్షణకు కృషి

**పెళ్లిళ్లు, రాజకీయ, సామాజిక కార్యక్రమాలు ఎక్కడికెళ్లినా ఆమె సందడే. తాను స్వయంగా తయారుచేసిన తాను ఉత్పత్తులను బహుమతులుగా అందరికి అందిస్తాను కూడా. తనెవరు? ఎందుకలా వస్తోందో తెలుసుకుదాం..**



కన్యాకుమారికి దగ్గర్లోని ఎతవిలై గ్రామం ఈఎల్ ప్రతీజీన్‌ది. ఎత్తైన తాటి చెట్లు, వాటినుంచి వచ్చే చల్లని గాలి, తాటి ఆకుల్లో షర్బత్ తాగటం.నార చాపలపైనే పడుకోవటం, తాటి బెల్లం, ముంజలు తినటం.. తన బాల్యమంతా గడిచిపోయింది. ఇలానే ఇలాంటి వాతావరణంలో పెరగటం వల్లేమో, తాటి చెట్లతో ఆమెకు తెలియని అనుబంధం ఏర్పడింది. పెరిగి పెద్దయ్యాక ఆ ప్రేమ పోలేదు హిస్టరీలో పిజి, తమిళ్ లిటరేచర్‌లో డిగ్రీ, మాంటిస్సోరీ ట్రైనింగ్ తీసుకున్న జీన్ టీచర్‌గా పనిచేసింది. పదేళ్లకు పైగా అనుభవం సంపాదించాక ఆ వృత్తిని విడిచిపెట్టి, 40 ఏళ్ల వయసులో జీవితంలో కొత్త అధ్యాయాన్ని ప్రారంభించింది. అదే తాటి చెట్ల సంరక్షణ. తన చిన్ననాటి రోజులు మళ్లీ రావాలనుకుంది. తాటి చెట్లు కోల్పోయిన వైభవాన్ని తిరిగి తీసుకురావాలనే తపనతో తాన్(టిఎఎన్) పామ్ ఫౌండేషన్ ప్రారంభానికి శ్రీకారం చుట్టింది.

**టీచింగ్ అనుభవంతోనే...**

ఈ ఫౌండేషన్ ద్వారానే తమిళనాడు అంతటా తిరుగుతూ తాటి మొక్కల ప్లాంటింగ్ డ్రైవ్‌లు నిర్వహిస్తోందిమె. భవిష్యత్ తరాలకూ తాటి చెట్లు, వాటి ఉత్పత్తుల వల్ల లాభాలు ఏముంటాయో తెలియజేయాలని స్కూళ్లు, కాలేజీల్లో వర్క్‌షాప్‌ఐ నిర్వహిస్తోంది. రైతులకి తాటి విత్తనాలను పంచుతూ, అవగాహన కార్యక్రమాలూ చేపడుతోంది. అంతేకాదు, తాటాకులతో బుట్టలు, టోపీలు, ఫ్యాన్‌లు, డెకరేటివ్ ఉత్పత్తులు వంటివి తయారుచేయటంలో మహిళలకు శిక్షణా ఇస్తోంది కోస్తా తీరంలో నీటి వనరులు ఉన్న చోట తాటి చెట్లు పెంచటం వల్ల అవి నేల కొట్టుకుపోకుండా కాపాడతాయి. జీవవైవిధ్యానికి సాయపడతాయి. వీటన్నింటి గురించీ ప్రజలకు తెలియజేస్తోంది. ఇవి అక్కడి వాళ్లను బాగా ఆకర్షించాయి. ఆలోచింపచేశాయి కూడా. అందుకే, అక్కడి వాళ్లంతా జీన్‌ను 'పామ్ స్టార్' అంటూ పిలుచుకుంటారు. అంతగా ప్రజల్లోకి ఈ



విషయాలు చేరువ చేయటంలో జీన్‌కు ఉన్న టీచింగ్ అనుభవం బాగా ఉపయోగపడిందట. చిన్నప్పటి నుంచీ తాటిచెట్ల మధ్యే పెరిగా. అవి కేవలం చెట్లు కాదు. మా జీవితంలో ఓ భాగం, జీవనరేఖ. ఆహారం, నివాసం, ఆదాయం.. ఇలా అన్నింటినీ ఇస్తాయి మరి. వాటినిసంరక్షిస్తే.. మన వారసత్వాన్ని రక్షించుకున్నట్లే. ఇది కేవలం చెట్ల సంరక్షణ గురించి చేసే ఓ పోరాటం కాదు, పర్యా వరణాన్ని కాపాడే జీవన విధానం కూడా. హోమియో వైద్యురాలైన అమ్మ లీలాబాయి వల్లే ఈ జీవన విధానం నాకు అలవాటయ్యింది. దీనిపై గౌరవం పెరిగింది. అని చెబుతోంది జీన్. తాటి చెట్ల సంరక్షణ మీద, వాటి ఉత్పత్తుల ప్రోత్సాహం కోసంఎంతగానో కృషిచేస్తున్నారు జీన్ అంటూ అక్కడి అధికారుల మెప్పునూ పొందింది జీన్. తాటిచెట్ల సంరక్షణకూ, తద్వారా సస్టైనబుల్ జీవన విధానానికీ, పర్యావరణ పరిరక్షణకూ కృషి చేస్తోన్న జీన్ ప్రయత్నం అభినందనీయమే కదా! □

# తమలపాకు పండింది..



అమ్మాయి అరచేయి.. ఎర్రగాపండి కనిపిస్తోంటే ఎంత అందమో కదా! వేడుకలప్పుడు చేతిపై ఆ అందం లేకపోతే బోసిపోయినట్లే అనిపిస్తుంది. కానీ అస్తమానం గోరింటాకేకావాలంటే చాలామందికి కష్టమే. అయితే తమలపాకు తెచ్చేసుకోండి. దానితోనూ అరచేత ఎర్రదనం పండించుకోవచ్చు. ఎలాగంటే తాజా తమలపాకులు ఓ పది తీసుకుని, కాడలు తీసేయండి. వాటికి అరస్పూను చొప్పున పసుపు, సున్నం కలిపి, మెత్తగా మిక్సీ పట్టండి. నీళ్ల కలపొద్దు, నిల్వ ఉన్న ఆకుల్నీ వాడొద్దు. తరవాత రసాన్ని వడకట్టి, బాగా ఎర్రగా ఉన్న కుంకుమ కలుపుకోవాలి.



ఆ మిశ్రమంతో చేతిపై నచ్చిన డిజైను వేసుకోండి. ఆరిన తరువాత కడిగేసి చూసుకోండి. అచ్చమైన గోరింటాకు లాగే పండుతుంది. మొత్తం ప్రక్రియకు ఎక్కువ సమయం కూడా పట్టదు. కావాలంటే ప్రయత్నించి చూడండి. □

# పిల్లలకు లెక్కలు సులభంగా..

కొంతమంది చిన్నారులు కొన్ని సబ్జెక్టుల్లో ముందుంటే లెక్కల్లో మాత్రం వెనకబడి ఉంటారు. మీ పిల్లల్లో కూడా ఇదే తీరు కనిపిస్తే ఈ చిన్న చిట్కాలు పాటించండి. ఇవి ముందు వారిలో ఆ సబ్జెక్టుపై ఉంటే భయాన్ని పోగొడతాయి..



ఏ అంశాన్నైనా సరదాగా చేయిస్తే పిల్లలు సులభంగా గుర్తుంచుకుంటారు. లెక్కలను పాఠంలా కాకుండా ఒక ఆటలా నేర్పించాలి. అందుకే వారికి కార్డు గేమ్, సుడోకు, బోర్డు గేమ్‌లు, కలర్ చార్టు చూపిస్తూ చెప్పాలి. అప్పుడే వాటిపై ఆసక్తి పెరుగుతుంది. అంతేకాదు, ఆటలతో వారిలో నైపుణ్యాలు మెరుగుపడతాయి. లెక్కలపై ఆసక్తి పెరుగుతుంది నిజానికి మనం రోజూ చేసే పనుల్లోనే లెక్కలు దాగున్నాయని వారికి తెలిస్తే చాలు, ఉదాహరణగా కూరగాయలు కొనడం, తోటి పిల్లలకి ఎత్తూ, బరువులు కొలవడం నేర్పండి. వారికిచ్చే ప్యాకెట్ మనీని పిగ్గీ బ్యాంక్‌లో దాచుకుని ప్రతి నెలా ఎంత మొత్తం పెరిగిందో లెక్కేసి చెప్పమనండి. వారిలో పొదుపుపై అవగాహన కలగడమే కాదు. సులభంగా లెక్కలూ నేర్చు కుంటారు. ఏదైనా పని సాధనలోనే దాగుందనే రహస్యాన్ని చెప్పాలి, సులభమైన వర్క్‌లతో సాధన ప్రారంభించడం కష్టంగా ఉంటే పరిష్కరించేలా చూడాలి, అప్పుడే వాటిని, మరచిపోకుండా ఉంటారు చేసిన తప్పులు పునరావృతం కాకుండా ఉండేందుకు అర్థమయ్యేలా చెప్పండి. ఎంత చెప్పినా తప్పులు తెలియకుండా వాటిని వివరిస్తే తిరిగి ప్రయత్నించాలంటే ఉత్సుకత పెరుగుతుంది. □

# సేమియా బొబ్బట్లు

**కావలసినవి:**

సేమియా, గోధుమపిండి కప్పు చొప్పున, పంచదార, కొబ్బరి తురుము ముపా కప్పు చొప్పున, నూనె రెండు స్పూన్లు, నెయ్యి తగినంత, ఉప్పు రుచికి సరిపడా, బాదం, జీడిపప్పు రెండు టేబుల్‌స్పూన్ల చొప్పున, యాలకుల పొడి అర చెంచా



**తయారీ:** ఒక గిన్నెలో గోధుమపిండి, తగినన్ని నీళ్లు, ఉప్పు, నూనె వేసి కలపండి. పిండి మెత్త అయ్యిందనుకున్నాక పక్కన పెట్టండి బాదం, జీడిపప్పులను గ్రైండ్ చేయండి. కడాయిలో నెయ్యి వేడయ్యాక సేమియాను వేయించి.. లేత గోధుమరంగులోకి మారాక పళ్లెంలోకి తీయండి. కడాయిలో రెండు కప్పుల నీళ్లను మరిగించి.. అందులో వేయించిన సేమియా, పంచదార వేసి దగ్గరగా అయ్యేవరకు ఉడికించండి. సెగ తగ్గించి కొబ్బరి తురుము, బాదం, జీడిపప్పుల పొడి యాలకుల పొడి వేసి కలియబెట్టి, నిమిషం తర్వాత సెగ తీసేయండి. సేమియా మిశ్రమం చల్లారాక.. చిన్న బాల్స్ చేయండి. గోధుమ పిండితో చపాతీ చేసి.. మ సేమియా ముద్ద ఉంచి మరోసారి రోల్ చేయండి అన్నీ అయ్యాక.. నేతితో రెండువైపులా కాల్చుకోండి. అంతే టేస్టీ సేమియా బొబ్బట్లు తయారై పోతాయి. వీటి మీద కాస్త నెయ్యి రాసు తింటే మరింత రుచిగా ఉంటాయి. □

# బొమ్మలు వేయడానికి చిట్టి పెన్సిళ్లు

**అక్షరాలు రాకపోయినా పిల్లలు బొమ్మలు గీయడం, రంగులు వేయడం వంటివి ఎంచక్కా చేసేస్తారు.** ప్రీస్కూల్లోనే వీళ్లకి ఇవి పరిచయం అవుతున్నాయి. అంటే పెన్సిల్ ఎంతముఖ్యమో రంగు పెన్సిళ్లే, క్రేయాన్లూ అంతే అవసరమనేగా! మనమేమో. అరెరే ఎంత చక్కగా బొమ్మలు గీస్తున్నారో, ఎంత ముచ్చటగా రంగులద్దుతున్నారో' అని పెద్ద పెద్ద కలరింగ్ బాక్సులు కొని తెచ్చేస్తాం. వాళ్లేమో అన్నింటినీ కలగాపులగం చేస్తారు. అంతటితో ఆగుతారా? ఎంత ఖర్చు పెట్టి కొన్నవైనా వాళ్లకి కొద్దిరోజుల్లోనే బోర్ కొట్టేస్తాయి. వాటిని విరిచేయడం, పడేయడం సరేసరి. ఇక్కడ రంగు లేకపోయినా మళ్లీ బాక్సు అంతా కొనాల్సిందే ఆ పాత వాటిని



వేయడానికి మళ్లీ ఓ డబ్బా వెతకాలి. ఎందుకొచ్చిన శ్రమ ఇదంతా? పైగా డబ్బులూ వృథా వీటన్నింటికీ 'మినీ' ఉపాయం. ఏం లేదండీ.. కలర్ పెన్సిళ్లు, క్రేయాన్స్ చిట్టి సైజుల్లో దొరుకుతాయి. వాటిని తెచ్చేయండి. ఇవైతే చక్కగా డబ్బాల్లోనూ వస్తాయి. పనయ్యాక



వాళ్లే దానిలో సర్దుకుంటారు. ఖర్చూ తక్కువే కాబట్టి, పోగొట్టినా, బోర్ కొట్టాయన్నా కొనడానికి మనకీ ఇబ్బంది అనిపించదు ఏమంటారు? □

# మహాభారతం

**దేవతలంతా దేవేంద్రునితో** అగ్నికుమారుడు చాలా పరాక్రమవంతుడు. నీ పదవి ఆక్రమించాలనే దురుద్దేశ్యముతో ఉన్నాడు. ముందు నువ్వే పోయి అతణ్ణి సంహరించు అన్నారు. వెంటనే సప్త మాత్రుకల్ని అగ్నిపుత్రుణ్ణి చంపటానికి పంపాడు. వారు అగ్నిపుత్రుణి తేజస్సుకు భయపడి శరణు వేడారు. ఆ బాలుడు వారికి అభయమిచ్చి పంపేశాడు. ఇంద్రుడే స్వయంగా దండెత్తాడు. కానీ చివరకు ఆయన కూడా అగ్నిపుత్రుణ్ణి (కుమారస్వామిని) శరణువేడాడు. ఋషులు, దేవతలు, ఇంద్ర పదవిని నువ్వే చేపట్టు అని అన్నారు. దేవేంద్రుడు కూడా దేవతలు కోరినట్టు నీవే ఇంద్రపదవిని చేపట్టు. నీవే అర్హుడవు, అన్నాడు అపుడు కుమారస్వామి ఇంద్రునితో, నీవే ఇంద్ర, పదవిలో కొనసాగు, నేను నీ శ్రేయోభిలాషిగా నీకు సాయపడుతాను, నీసైన్యాధిపతిగా వ్యవహరిస్తాను అన్నాడు. దేవతలందరి సమక్షంలో కుమారస్వామికి సర్వసైన్యాధ్యక్షుడిగా పట్టం కట్టాడు ఇంద్రుడు. ఇది కథ (పుటలు 359, 360. అరణ్యపర్వము పంచమాశ్వాసము శ్రీమదాంధ్ర మహాభారతము, రామకృష్ణ మఠం) నేటి రాజకీయనాయకులకు, సంస్థల్లో, సంఘాల్లో పదవుల కొరకుపాటుబడేవారికి కావాలసినంత నీతి లభిస్తుంది. భారతములోని ఈ చిన్న కథలో. కుమారస్వామి ఒక బాలుడు పదవిపై కాంక్ష ఎందుకుంటుంది? దేవతలు వెళ్లి దేవేంద్రునితో నీ పదవిని చేపట్టాలనే దురుద్దేశము కుమార స్వామికి ఉందని చెప్పారు. అలా చెప్పేవారు నేడు అన్నిట్లోనూ ఉన్నారు. జాగ్రత్తపడాలి అది నిజమా, కాదా అని విచారించక దేవేంద్రుడు కుమారస్వామిని అంతమొందించాలని పోయి అవమానాల పాలయ్యాడు. అదే దేవతలే మళ్ళీ ఇంద్రుని ఎదుటే కుమారస్వామితో, నీవే ఇంద్రపదవి చేపట్టు అన్నారు. అచ్చం అలాగే ఉంటారు. నేడు ఎంతో మంది తప్పని పరిస్థితుల్లో, ఔను, వారు చెబుతున్నది సరైనదే, నీవే ఇంద్రపదవి చేపట్టు అన్నాడు ఇంద్రుడు కూమారస్వామితో. అప్పుడు కుమారస్వామి, పదవిలో నీవే ఉండు, నేను నీకు తోడ్పడుతాను. అన్నాడు. ఎంత బాగుంది నేడు సేవా సంస్థల్లో కూడా పదవులకు పోటీపడుతున్నారు. పదవిలో ఉండటానికి ఎవరు ముందుకు వచ్చినా వారికి పదవినిచ్చి కేవలం సేవలో ఇతరులు నిమగ్నం కావాలి.

**- రాచమడుగు శ్రీనివాసులు**

ఆధ్యాత్మికం

# ఇవి ఇతరులతో పంచుకోరాదు

**ఆపాదమస్తకం అందంగా మెరిసిపోవాలని అందరికీ ఉంటుంది. అందుకోసం మేకప్‌ను కూడా ఆశ్రయిస్తూ ఉంటాం. ఈ క్రమంలో కొందరు మేకప్ ఉత్పత్తులు అందులో ఉపయోగించే బ్రష్‌లను సైతం ఇతరులతో పంచుకొంటూ ఉంటారు. మీరూ అంతేనా? అయితే జాగ్రత్త! అలా చేయడం వల్ల చర్మానికి హాని కలిగే అవకాశాలు చాలానే ఉన్నాయంటున్నారు నిపుణులు. మరి, సౌందర్య సంరక్షణలో భాగంగా ఏయే ఉత్పత్తులను ఇతరులతో పంచుకోకూడదో తెలుసుకుందామా..**

స్నేహితులు లేదా బంధువుల్లో ఎవరివైనా లిప్‌స్టిక్/లిప్‌గ్లాస్/ మేకప్ నరబష్.. ఇలా ఏది కనిపించకపోయినా వెంటనే పక్కనున్న వాళ్ల ఇదిగో.. నాది తీసుకో అంటూ అందించడం లేదంటే మనమే వాళ్లను అడగడం సర్వసాధారణమే. అయితే ఆ క్షణానికి అందంగా కనిపించడానికి అది ఉపయోగపడినా ముందు ముందు మాత్రం సౌందర్యపరంగా చాలా నష్టాలే ఎదుర్కోవాల్సి రావచ్చు. అందుకే సౌందర్య సంరక్షణలో భాగంగా కొన్ని ఉత్పత్తులను ఇతరులతో అస్సలు పంచుకోకూడదు.




**పౌడర్ రూపంలో ఉంటే...** మేకప్‌లో ఉపయోగించే ఫౌండేషన్, ఐ షాడో.. వంటివి కొన్ని పౌడర్ రూపంలో కూడా ఉంటాయి. అయితే వీటిని ఒకరి కంటే ఎక్కువమంది చేతితో తాకినా లేదా బ్రష్‌తో అప్లై చేసుకున్నా అందులో బ్యాక్టీరియా చేరే అవకాశాలు ఎక్కువ. ఫలితంగా మొటిమలు రావడం, చర్మ సంబంధిత ఇన్ఫెక్షన్లు దరిచేరడం వంటి సమస్యలు రావచ్చు. కాబట్టి పౌడర్ రూపంలో ఉన్న ఉత్పత్తులను ఇతరులతో అస్సలు పంచుకోకూడదు.



**లిప్‌స్టిక్/లిప్‌గ్లాస్:..** చాలామంది రంగు బాగుందనో లేక మంచి లుక్ ఇస్తుందనో ఇతరుల లిప్‌స్టిక్/ లిప్‌గ్లాస్ ఉపయోగిస్తూ ఉంటారు. అయితే ఇతరులవి మనం ఉపయోగించడం వల్ల వాటిపై ఉన్న బ్యాక్టీరియా మన అధరాల పైకి చేరే అవకాశాలు లేకపోలేవు. అలాగే మన అధరాలపై ఉన్న తేమలో ఉండే బ్యాక్టీరియా కూడా వాటికి తోడై పెదాలకు హాని కలిగించవచ్చు. కాబట్టి ఇవి కూడా ఎవరివి వారూ ఉపయోగించుకోవడం శ్రేయస్కరం.

**కళ్ల సంబంధిత ఉత్పత్తులు.....** ఐ షాడో, మస్కారా, ఐ లైనర్.. వంటి ఐ మేకప్ ఉత్పత్తులను చాలా జాగ్రత్తగా ఉపయోగించాల్సి ఉంటుంది. ముఖ్యంగా ఇతరుల ఐ మేకప్ ఉత్పత్తులు ఉపయోగించేటప్పుడు వారికి ఏమైనా కళ్ల సంబంధిత ఇన్ఫెక్షన్లు ఉంటే అవి మనకు కూడా వచ్చే అవకాశాలు లేకపోలేవు. అలాగే ఆ ఉత్పత్తుల్లోని బ్యాక్టీరియా వల్ల కళ్లు ఎర్రబడడం, నీళ్లు కారడం, మండడం.. వంటి సమస్యలు కూడా తలెత్తుతాయి.



**మూతలు ఉండేవి..** కొన్ని రకాల క్రీమ్‌లు, పౌడర్లు మూతలు ఉండే చిన్న చిన్న సీసాల్లో లభ్యమవుతుంటాయి. వీటిని కూడా ఇతరులతో పంచుకోకూడదు. అలా షేర్ చేసుకోవడం వల్ల వారు ఉపయోగించినప్పుడు వారి చేతుల్లో ఉండే హానికారక బ్యాక్టీరియా ఈ ఉత్పత్తుల్లోకి చేరుతుంది. అవి మనం వాడడం వల్ల మన చర్మానికి కూడా నష్టం వాటిల్లుతుంది.

**మేకప్ బ్రష్‌లు...** మేకప్ వేసుకోవడానికి ఉపయోగించే బ్రష్‌లను కూడా ఇతరులతో పంచుకోకూడదు. ఇతరులు వాటిని ఉపయోగించినప్పుడు వారి చర్మం మీద ఉండే బ్యాక్టీరియా, క్రిములు వంటివి మేకప్ ఉత్పత్తుల్లోకే కాదు. వాటిని తిరిగి మనం ఉపయోగించినప్పుడు మన చర్మం మీదకు కూడా చేరతాయి. కాబట్టి మేకప్ వేసుకోవడానికి ఉపయోగించే బ్రష్‌లను ఎప్పటికప్పుడు శుభ్రం చేసుకోవడంతో పాటు ఇతరులతో పంచుకోకుండా ఉండడం మంచిది.



ఇవి కూడా.. లిక్విడ్ ఫౌండేషన్, లిక్విడ్ ఐ లైనర్, క్రీమ్ రూపంలో ఉండే ఉత్పత్తులు, నెయిల్‌పాలిష్, హెయిర్ బ్రష్‌లు, క్లెన్సింగ్‌కి ఉపయోగించే స్పాంజ్‌లు మేకప్ వేసుకోవడానికి వాడే పఫ్‌లు, ఐ లాష్ కర్లర్, ట్వీజర్స్, ప్లక్కర్స్, లిప్‌బామ్, స్నానానికి ఉపయోగించే ఉత్పత్తులు, సాధనాలు.. మొదలైనవన్నీ ఇతరులతో పంచుకోకుండా ఉండడం మంచిది. □

# డైటింగులు అవసరం లేదు

**అందానికి ప్రాధాన్యం ఇచ్చేవారిలో అమ్మాయిలే** ముందుంటారు కదా! దానికోసం చేయని డైటింగులు, శారీరక వ్యాయామాలుండవు. అంతేకాదు, వారు బరువు పెరగకుండా ఉండేందుకు ఆహారాన్ని చాలవరకు పరిమితం చేసుకుంటారు. ఎంత బరువు తగ్గినా ఇంకా పెరిగిపోతున్నామనే భయం వీరిని వెంటాడుతుందట. దీనివల్ల తరవాత వారికి తినాలని ఆసక్తి కొద్దీ తిన్నా పొట్ట కుంచించుకుపోయి, ఆహారం కాస్త ఎక్కువైనా వాంతులు అవుతుంటాయి. నెమ్మదిగా ఇదే వ్యాధిలా కూడా మారుతుంది. దీనినే



అనోరెక్సియా అంటారు. ఈ లక్షణం ఉన్నవారు ఎంత బరువు తగ్గినా ఇంకా పెరిగిపోతున్నామనే భయం వీరిని వెంటాడుతుందట. అయితే ఈ లక్షణాలు, టీనేజీ అమ్మాయిల్లోనూ, ముప్పైల్లోపు స్త్రీలలోనూ ఎక్కువగా కనిపిస్తుంది. దీనివల్ల పోషకాహారలోపానికి గురవ్వడమే కాకుండా, మెదడు, గుండె, మూత్రపిండాలతో సహా శరీరంలో ప్రతి అవయవం దెబ్బతినే ప్రమాదం ఉందట. దీనిని అదుపు చేయాలంటే మాత్రం వైద్యుల్ని సంప్రదించి ఆహార నియమాల్లో మార్పులు తప్పనిసరి అంటున్నారు నిపుణులు. కాబట్టి అమ్మాయిలు ముందు మనం ఆరోగ్యంగా ఉంటేనే ఎన్ని జాగ్రత్తలు అయినా పాటించవచ్చు. □

11-7-25 TERA PAGE 8 final.qxd:11-7-25 TERA PAGE 8 final.qxd 1/1/02 5:57 AM Page 1



# తెర

## లంబకోణాలు నేర్పిన చోటే..
# కుంభకోణాలు

స్నేహ చిత్ర పిక్చర్స్ బ్యానర్‌లో ఆర్ నారాయణ మూర్తి స్వీయ దర్శకత్వంలో తెరకెక్కిన చిత్రం యూనివర్సిటీ (పేపర్ లీక్). ఈ చిత్రం ఆగస్టు 22 న ప్రేక్షకుల ముందుకు వస్తున్న సందర్భంగా ప్రసాద్ ల్యాబ్ లో మీడియా సమావేశం జరిగింది. ఈ కార్యక్రమంలో ఆర్ నారాయణ మూర్తి,



గోరేటి వెంకన్న, అద్దంకి దయాకర్, దేశపతి శ్రీనివాస్, అందేశ్రీ, జయరాజ్, నందిని సిద్దారెడ్డి, ప్రొఫెసర్ ఖాసీంతో పాటు పలువురు విద్యార్థి సంఘం నాయకులు పాల్గొన్నారు. వక్తలు ప్రసంగిస్తూ .. యూనివర్సిటీ పేపర్ లీక్ సినిమా కేవలం విద్యార్థులే కాదు ఉపాధ్యాయులు, తల్లిదండ్రులు అందరూ చూడదగిన మంచి చిత్రం అని కొనియాడారు. ఆర్ నారాయణ మూర్తి మాట్లాడుతూ ఈ సినిమాలో 5 పాటలు ఉన్నాయి. కీర్తిశేషులు స్వర్గీయ గద్దర్ గారు, జలదంకి సుధాకర్, వేల్పుల నారాయణ, మోటపలుకుల రమేష్ గొప్పగా రాశారు. ఈ చిత్రం కథాశం ఏమిటంటే..గత కొన్నేళ్లుగా మన విద్యారంగంలో జరుగుతున్న పేపరు లీక్‌లు..గ్రూపు 12 లాంటి ఉద్యోగ ప్రశ్న పత్రాల లీకులు చూస్తుంటే ఈ చదువులకేమైంది అని పిస్తుంది. ఇలా జరుగుతూ వుంటే విద్యార్థుల భవిష్యత్ ఏం కావాలి ? నిరుద్యోగుల జీవితాలు ఏమైపోవాలి ? లంబకోణాలు నేర్పిన వాళ్ళే కుంభకోణాలు జేస్తూ ఉంటుంటే రెక్కలు తెగిన జ్ఞాన పావురాలు విలవిల కొట్టుకుంటూ ఊపిరాడక నెల రాలుతుంటే కన్న తల్లితండ్రులు ఏమై పోవాలి. వాళ్లకు పాఠాలు బోధించిన గురువులు ఏమి కావాలి. రెండవ ప్రపంచ యుద్ధంలో అమెరికా నాగాసాకి హీరోషిమాల మీద వేసిన ఆటంబాంబులు కంటే హైడ్రోజెన్ బాంబులు కంటే టొర్నాడోటార్పిడో ల కంటే సునామీల కంటే చాలా ప్రమాదకరమైనది కాపీయింగ్. చూసి రాసిన వాళ్ళు డాక్టర్లు అయితే పేషెంట్ బ్రతుకుతాడా?? అలాంటి వాళ్ల ఇంజినీర్ అయితే బ్రిడ్జిలు నిలబడుతయా? పేషెంట్లు బ్రతకాలి అన్న బ్రిడ్జిలు కూలిపోకుండా ఉండాలి అన్న, ప్రశ్న పత్రాలు లీకులు మాయం కాకూడదు. అందుకే విద్యను ప్రవేటు మాఫియా కబంధ హస్తాల నుంచి విముక్తి చేసి విద్యను జాతీయం చేయాలి. ప్రభుత్వ విద్యారంగాన్ని బలోపేతం చేయాలి. అని చాటి చెప్పేదే ఈ యూనివర్సిటీ పేపర్ లీక్ చిత్రం. ఆగస్టు 22 న ఈ సినిమాను రిలీజ్ చేస్తున్నాము అని అన్నారు.



## సూర్యుడికే కన్ను గప్పి..

పవన్‌కల్యాణ్ కథానాయకుడిగా జ్యోతి కృష్ణ తెరకెక్కించిన చిత్రం హరిహర వీరమల్లు. ఏ.ఎం.రత్నం నిర్మించారు. నిధి అగర్వాల్ కథానాయిక. ఈ నెల 24న చిత్రం పాన్ ఇండియా స్థాయిలో విడుదలవుతోంది. బాబీ డియోల్ ప్రతినాయకుడి పాత్రను పోషించారు. పవన్ తొలిసారి చారిత్రక యోధుడి పాత్రను పోషించడంతో సినిమాపై అంచనాలు తారాస్థాయిలో ఉన్నాయి. ఇప్పటికే విడుదలైన టీజర్, ట్రైలర్, పాటలు ఆకట్టుకున్నాయి. తాజాగా, ఈ సినిమా నుంచి ఎవరది ఎవరది.. అతగాడో పొడుపు కథ.. దొరకనే దొరకడే అతగాడో మెరుపుకథ.. సూర్యుడికే కన్నుగప్పి సంచరించే యోధుడు.. చంద్రుడ్నే సంచికెత్తి తస్కరించె ధీరుడు అంటూ సాగే పాటను విడుదల చేసింది చిత్రబృందం.

## రాజా సాబ్‌తో చిందు ?



ప్రభాస్ నటిస్తున్న ది రాజా సాబ్ సినిమాలో తమన్నా ఐటెమ్ సాంగ్ చేస్తుందన్న వార్తలు సినీ వర్గాల్లో హాట్‌టాపిక్‌గా మారాయి.

మిల్కీ బ్యూటీ ఇటీవల ఐటెమ్ సాంగ్‌తో సందడి చేస్తోంది. తాజాగా ఈ చిత్రంలో తమన్ కంపోజ్ చేసిన బీట్స్‌పై ప్రభాస్‌తో కలిసి డాన్స్ చేస్తుందట. గతంలో వీరిద్దరు రెబల్ సినిమాలో జంటగా కనిపించారు. ఇప్పుడు మళ్లీ ఈ కాంబో ఐటెమ్ సాంగ్‌లో రీ యూనియన్ కానుందన్న టాక్‌తో అభిమానులు ఆసక్తిగా ఎదురుచూస్తున్నారు. డిసెంబర్ 5న విడుదలయ్యే ఈ హారర్ రొమాంటిక్ ఎంటర్‌టైనర్‌లో ఐటెమ్ సాంగ్ మినహా షూటింగ్ పూర్తయిందని సమాచారం. సినిమా అంటే ప్రేక్షకులకు ఎమోషన్. మూడ్ బాగున్నా, బాగోలేకపోయినా, అకేషన్ ఉన్నా, సెలబ్రేషన్ ఉన్నా సినిమా చూస్తేనే అదోక కిక్కు. సినిమాల్లో కథ, స్క్రీన్‌ప్లే ఎంత బాగున్నా సాంగ్స్ కూడా రిజల్ట్‌ని డిసైడ్ చేస్తుంటాయి. మూవీలో హీరో హీరోయిన్ల మధ్య ఎన్ని సాంగ్స్ ఉన్నా ఐటెమ్ సాంగ్స్ కూడా పెడుతుంటారు మేకర్స్. ఇందులో అందంతో పాటు డ్యాన్స్ బాగా చేసే నటీమణులను తీసుకుంటుంటారు. గతంలో తెలుగు సినిమాల్లో ఎన్టీఆర్, ఏఎన్నార్ తరంలో ఐటెమ్ సాంగ్స్ చేసేందుకు జ్యోతిలక్ష్మి, జయమాలిని, అనురాధ, సిల్క్‌స్మిత, ఆ తర్వాత అభినయశ్రీ, ఆల్ఫాన్సా లాంటి తారలు ప్రత్యేకంగా ఉండేవారు.




## పత్తి మంటల్లో
# దిగాలుగా

నేషనల్ అవార్డ్ విన్నింగ్ యాక్టర్ ధనుష్ తన లేటెస్ట్ బ్లాక్‌బస్టర్ కుబేర తర్వాత ఇదే జోరులో 54వ చిత్రం అధికారికంగా అనౌన్స్ చేశారు. విమర్శకుల ప్రశంసలు పొందిన థ్రిల్లర్ పోర్ తోజిల్ ఫేం విఘ్నేష్ రాజా దర్శకత్వం వహిస్తున్నారు. ఈ చిత్రం పూజా కార్యక్రమాలతో ఈరోజు ప్రారంభమైంది. రెగ్యులర్ షూటింగ్ కూడా ప్రారంభమైంది. అనౌన్స్ మెంట్ పోస్టర్‌లో ధనుష్ పవర్ ఫుల్ లుక్‌లో, అగ్ని దగ్గర నిలబడటం సినిమా సీరియస్ టోన్‌ని సూచిస్తుంది. ఇందులో ధనుష్ నిలబడి దిగాలుగా కనిపిస్తుండగా తన పత్తి పంట కాలిపోతున్న దృశ్యాలు కనిపిస్తున్నాయి. దీనితో ఈ సినిమాలో ధనుష్ ఒక రైతుగా కనిపిస్తాడని అనిపిస్తుంది. మొత్తానికి మాత్రం ధనుష్ మరో సాలిడ్ రూరల్ ఎమోషనల్ డ్రామాతో రాబోతున్నాడని చెప్పవచ్చు. ఇక ఈ చిత్రానికి జీవి ప్రకాష్ సంగీతం అందిస్తుండగా వేల్స్ ఫిల్మ్స్ ఎంటర్టైన్మెంట్స్ అలాగే థింక్ స్టూడియోస్ వారు నిర్మాణం వహిస్తున్నారు. ప్రస్తుతం ఈ సినిమా షూటింగ్ మొదలు పెట్టుకుంది.



## ఈసారి గూఢచారి?

అక్కినేని నాగచైతన్య రీసెంట్‌గా తండేల్ చిత్రంతో బ్లాక్‌బస్టర్ హిట్ అందుకున్నాడు. ఈ సినిమా ఇచ్చిన బూస్ట్‌తో ఆయన ఇప్పుడు తన నెక్స్ట్ చిత్రాన్ని విరూపాక్ష ఫేం దర్శకుడు కార్తీక్ దండుతో చేస్తున్నాడు.

ఈ సినిమా మిస్టిక్ అడ్వెంచర్ థ్రిల్లర్‌గా తెరకెక్కుతుండటంతో ఈ సినిమాపై భారీ అంచనాలు ఏర్పడ్డాయి. అయితే, ఇప్పుడు చైతూ ఈ సినిమా షూటింగ్ దశలో ఉండగానే మరో ప్రాజెక్ట్‌ని ఒకే చేసే పనిలో ఉన్నాడు. తమిళ దర్శకుడు పిఎస్. మిత్రన్ డైరెక్షన్‌లో చైతూ ఓ సినిమా చేసేందుకు ఆసక్తిగా ఉన్నట్లు తెలుస్తోంది. ఇక ఈ సినిమాలో నాగ చైతన్య ఓ స్పై పాత్రలో నటిస్తాడనే టాక్ సినీ సర్కిల్స్‌లో వినిపిస్తోంది. మిత్రన్ ఇప్పటికే అభిమన్యుడు, సర్దార్ వంటి సినిమాలతో మంచి ఫేం తెచ్చుకున్నారు. ఇక ఇప్పుడు మరోసారి యాక్షన్ ఎంటర్‌టైనర్ చిత్రంతో నాగచైతన్యను స్పై గా మనకు చూపెట్టేందుకు ఆయన రెడీ అవుతున్నారు. మరి ఈ సినిమాకు సంబంధించిన అఫీషియల్ అనౌన్స్‌మెంట్ ఎప్పుడు వస్తుందో చూడాలి.



## మార్షల్ షూటింగ్ షురూ

సత్యం సుందరంతో అలరించిన హీరో కార్తీ ఇప్పుడు విమర్శకుల ప్రశంసలు పొందిన తానక్కారన్ ఫేం డైరెక్టర్ తమిజ్ తో కలిసి తన 29వ చిత్రం కోసం చేతులు కలిపారు. ఈ ప్రాజెక్టును డ్రీమ్ వారియర్ పిక్చర్స్ బ్యానర్‌పై ఎస్ఆర్ ప్రకాష్ బాబు,ఎస్ఆర్ ప్రభు నిర్మిస్తారు. ఇషాన్ సక్సేనా సహ నిర్మాతగా వ్యవహరిస్తున్నారు. కార్తీని ఇంటెన్స్‌గా ప్రెజెంట్ చేసిన అద్భుతమైన పోస్టర్‌తో మేకర్స్ మార్షల్ అనే టైటిల్‌ను రిలీజ్ చేశారు. గురూరం శుభ పూజా కార్యక్రమంతో రెగ్యులర్ షూటింగ్ ప్రారంభమైంది. ఈ భారీ బడ్జెట్ చిత్రంలో కళ్యాణి ప్రియదర్శన్ కథానాయికగా నటిస్తోంది. సత్యరాజ్, ప్రభు, లాల్, జాన్ కొక్కెన్, ఈశ్వరి రావు, మురళీ శర్మ ఇందులో కీలక పాత్రల్లో నటిస్తున్నారు. మార్షల్‌ను అత్యున్నత స్థాయి సాంకేతిక, నిర్మాణ విలువలతో భారీ స్థాయిలో రూపొందిస్తున్నారు. ప్రఖ్యాత సినిమాటోగ్రాఫర్ సత్యన్ సూర్యన్ కెమెరామెన్‌గా వ్యవహరిస్తుండగా, సంగీత సంచలనం సాయి అభ్యాంకర్ సంగీతం అందిస్తున్నారు. ఫిలోమిన్ రాజ్ ఎడిటర్‌గా, అరుణ్ వెంజరమూడు ప్రొడక్షన్ డిజైనర్‌గా పనిచేస్తున్నారు. ఎక్సయిటింగ్ టైటిల్ రివీల్‌తో మార్షల్ కార్తీ ఫిల్మోగ్రఫీకి మెమరబుల్ మూవీగా ఉంటుందని హామీ ఇచ్చారు.


## గ్రామీణ ప్రేమకథగా ఉసురే

యదార్ధ సంఘటనలతో, సమాజంలో జరిగిన వాస్తవ కథను తెరపై ఆసక్తికరంగా చూపిస్తే ఆ చిత్రాలు తప్పకుండా ప్రేక్షకాదరణ పొందుతాయి. ఇప్పుడు ఈ కోవలోనే యదార్థ సంఘటనలతో రూపొందిన ఓ వైవిధ్యమైన గ్రామీణ ప్రేమకథగా ఉసురే ఆగస్టు 1న థియేటర్స్‌లో ప్రేక్షకుల ముందుకు రాబోతుంది. టీజయ్ అరుణాసలం, జననీ కునశీలన్ హీరో, హీరోయిన్స్‌గా రూపొందుతోన్న ఈ చిత్రానికి నవీన్ డి.గోపాల్ దర్శకుడు. శ్రీకృష్ణ ప్రొడక్షన్స్ సమర్పణలో బకియా




లక్ష్మి టాకీస్ పతాకంపై మోళి ఎం రాధాకృష్ణ ఈ చిత్రాన్ని నిర్మిస్తున్నారు. నిర్మాణానంతర పనులు తుదిదశకు చేరుకున్న ఈ చిత్రాన్ని ఆగస్టు 1న విడుదల చేస్తున్నారు మేకర్స్. సీనియర్ హీరోయిన్ రాశి ఈ చిత్రంలో ముఖ్యపాత్రలో నటిస్తున్నారు. దర్శకుడు చిత్ర విశేషాలను తెలియజేస్తూ ఇదొక వైవిధ్యమైన ప్రేమకథ. ఎంతో రియలిస్టిక్ అప్రోచ్‌తో ఈ ప్రేమకథ అందరి హృదయాలకు హత్తుకుంటుంది. సమాజంలో జరిగిన యధార్థ సంఘటనల ఆధారంగా ఈ సినిమాను తెరకెక్కించాం. రొమాన్స్, కామెడి, డ్రామా గా రూపొందుతున్న ఈ చిత్రంలో ప్రతి అంశం ఎంతో ఆస్తకికరంగా, ఉత్కంఠగా ఉంటుంది.

# ఏ ఊరికి వెళతావే పిల్లా..



యాక్షన్ కింగ్ అర్జున్ తొలిసారి తెలుగులో దర్శకత్వం వహిస్తూ కూతురు ఐశ్వర్యను హీరోయిన్‌గా టాలీవుడ్‌కు పరిచయం చేస్తున్న చిత్రం సీతా పయనం. అర్జున్ స్వయంగా నిర్మిస్తూ, కథ, స్క్రీన్ ప్లే అందించిన ఈ సినిమాతో కన్నడ సూపర్ స్టార్ ఉపేంద్ర సోదరుడి కుమారుడు నిరంజన్ హీరోగా ఎంట్రీ ఇస్తున్నాడు. అనూప్ రూబెన్స్ సంగీతం అందించాడు. అర్జున్, ప్రకాశ్ రాజ్, ధృవ్ సర్జా కీలక పాత్రల్లో నటిస్తున్నారు. అయితే.. ఇప్పటికే ఈ చిత్రం నుంచి విడుదల చేసిన టీజర్ సినిమాపై మంచి హైప్ తీసుకు రాగా తాజాగా ఈ ఏ ఊరికి వెళతావే పిల్లా అంటూ సాగే మెలోడీ పాటను విడుదల చేశారు. అస్కార్ విన్నర్ చంద్రబోస్ సాహిత్యం అందించిన ఈ పాటను రాహుల్ సిప్లీగంజ్, మధు ప్రియ పాడారు. ముఖ్యంగా రెండు తెలుగు రాష్ట్రాలలోని ప్రముఖ ప్రాంతాల పేర్లను వాడుతూ సాగిన పాట వినడానికి చూడడానికి వినడానికి వినసొంపుగా కనులకింపుగా ఉండి అద్యంతం అకట్టుకునేలా ఉంది. శ్రేష్టి వర్మ అందించిన డ్యాన్స్ కూడా అదిరిపోయేలా ఉంది.



## కొత్తపల్లిలో ఒకప్పుడు ఏం జరిగింది?

కేరాఫ్ కంచరపాలెం చిత్రంతో విమర్శకుల ప్రశంసలతోపాటు చక్కని విజయం అందుకున్నారు నిర్మాత ప్రవీణ పరుచూరి. తదుపరి ఉమా మహేశ్వర ఉగ్రరూపస్య చిత్రాన్ని ప్రేక్షకుల ముందుకు తీసుకొచ్చారు. ఇప్పుడామె కొత్తపల్లిలో ఒకప్పుడు అనే సినిమాతో దర్శకురాలిగా పరిచయం అవుతున్నారు. రవీంద్ర విజయ్ ప్రధాన పాత్రలో నటించారు. రానా నిర్మాతగా వ్యవహరిస్తున్న ఈ సినిమా జులై 18న ప్రేక్షకుల ముందుకు రానుంది. ఈ నేపథ్యంలో ఈ సినిమా ట్రైలర్‌ను విడుదల చేసారు మేకర్స్.

## విశాఖలో అల్లు భారీ మల్టీప్లెక్స్

అల్లు అర్జున్ మల్టీప్లెక్స్ ప్రస్తుతం వైజాగ్ ఆడియెన్స్ కోసం రాబోతోంది. ఏసియన్ సునీల్ నారంగ్‌తో కలిసి టాలీవుడ్ హీరోలంతా థియేటర్ బిజినెస్‌లో దిగుతున్న సంగతి తెలిసిందే. మహేష్ బాబుతో ఏఎంబీ, బన్నీతో ఎఎఎ, రవితేజతో ఏఆర్‌టీ మల్టీప్లెక్సుల్ని సునీల్ నారంగ్ ఏర్పాటు చేసిన సంగతి తెలిసిందే. విజయ్ దేవరకొండతో ఏవీడీ అనే మల్టీప్లెక్స్‌ని కూడా ప్రారంభించారు. అయితే ఇప్పుడు వైజాగ్ సిటీలో ఎఎఎ మల్టీప్లెక్స్ రాబోతోంది. త్వరలోనే ఈ మల్టీప్లెక్సుని ప్రారంభించబోతోన్నారు.

వైజాగ్‌లోని ఎఎఎలో 8 స్క్రీన్లు ఉంటాయని తెలుస్తోంది. అత్యంత అధునాతన సాంకేతికత, సౌకర్యాలతో ఈ మల్టీ ప్లెక్సుని నిర్మించినట్టుగా సమాచారం. ఇక ఈ మల్టీప్లెక్స్‌ని వార్ 2, కూలీ చిత్రాలతోనే ఓపెన్ చేసేలా ఉన్నారు. ఒక వేళ వైజాగ్‌లో కూడా అమీర్ పేట్‌లోని ఎఎఎ క్లిక్ అయినట్టుగా అయితే ఇతర నగరాల్లోనే మరిన్ని మల్టీప్లెక్సులు ఓపెన్ చేస్తారేమో చూడాలి.

## దీపావళికి 'రీర్యాంప్ష్

యంగ్ టాలెంటెడ్ హీరో కిరణ్ అబ్బవరం నటిస్తున్న కొత్త సినిమా 'రీర్యాంప్ష్. కిరణ్ అబ్బవరం హీరోగా నటిస్తున్న 11వ చిత్రమిది. ఈ సినిమాను ప్రముఖ నిర్మాణ సంస్థ హాస్య మూవీస్, రుద్రాంశ్ సెల్యులాయిడ్ బ్యానర్ల మీద సక్సెస్ ఫుల్ ప్రొడ్యూసర్ రాజేష్ దండ, శివ బొమ్మకు సంయుక్తంగా నిర్మిస్తున్నారు. యుక్తి తరేజా హీరోయిన్‌గా నటిస్తోంది. ఈ సినిమాకు జైన్స్ నాని దర్శకత్వం వహిస్తున్నారు. జెట్ స్పీడ్‌తో షూటింగ్ జరుపుకుంటున్న 'రీర్యాంప్ష్ సినిమా తాజాగా కేరళ షెడ్యూల్ కంప్లీట్ చేసుకుంది. ఇక్కడి బ్యూటిఫుల్ లొకేషన్స్‌లో చిత్రీకరించిన సీన్స్ మూవీలో ఐ ఫీస్ట్‌గా ఉండబోతున్నాయి. ఇటీవల ఈ సినిమా నుంచి రిలీజ్ చేసిన హీరో కిరణ్ అబ్బవరం ఫస్ట్ లుక్ పోస్టర్‌కు హ్యూజ్ రెస్పాన్స్ వచ్చింది. ప్రస్తుతం చిత్రీకరణ తుది దశకు చేరుకున్న 'రీర్యాంప్ష్ మూవీ దీపావళికి గ్రాండ్ థియేట్రికల్ రిలీజ్‌కు రెడీ అవుతోంది.

## ప్రహ్లాదుడిని రక్షించడానికి మహావతార్

హోంబాలే ఫిల్మ్స్ సమర్పణలో క్లీమ్ ప్రొడక్షన్స్ మహావతార్ నరసింహా విజువల్ వండర్, శక్తివంతమైన కథనంతో ఒక ప్రత్యేకమైన సినిమాటిక్ ఎక్స్ పీరియన్స్ ఇవ్వబోతోంది. ఎంతో ఆసక్తిగా ఎదురుచూస్తున్న మహావతార్ నరసింహా ట్రైలర్ రిలీజ్ అయ్యింది. ట్రైలర్ అత్యద్భుతంగా వుంది. హిరణ్యకశిపుడు బ్రహ్మ దేవుడి వరం కోసం ఘోర తపస్సు చేసే సీక్వెన్స్‌తో మొదలైన ట్రైలర్ ఆద్యంతం కట్టిపడేసింది. విష్ణువుపై భక్తితో ప్రహ్లాదుడు, తన నాస్తిక తండ్రి హిరణ్యకశిపుడి నుండి వ్యతిరేకతను



ఎదుర్కొంటాడు. ప్రహ్లాదుడిని రక్షించడానికి దిగివచ్చిన విష్ణువు అవతారమైన మహావతార్ నరసింహుడి రాకతో ట్రైలర్ గూస్ బంప్స్ తెప్పించింది.

ఎపిక్ విజువల్స్, అద్భుతమైన నేపథ్య సంగీతంతో ఈ ట్రైలర్ విజువల్ వండర్ లా వుంది. సినిమా నెక్స్ట్ లెవల్ కి చేరుకుంది. భారతీయ చరిత్ర నుండి ఈ ఐకానిక్ కథను ఇంత అద్భుతంగా చూపడం ఇంతకు చూడలేదు.

### యూరప్ పర్యటనలో..
# భారత్ హాకీ జట్టు విక్టరీ
### ఐర్లాండ్‌పై 6-1 తేడాతో విజయం



**న్యూఢిల్లీ:** భారత పురుషుల హాకీ జట్టు హాకీ క్లబ్ ఆరంజేరూడ్‌లో ఐర్లాండ్‌పై 6-1 తేడాతో ఆధిపత్య విజయంతో తమ యూరప్ పర్యటనను ప్రారంభించింది. కనీసం ఒక్క అడుగు కూడా తప్పు చేయకుండా నాలుగు క్వార్టర్లలో భారత్ పూర్తి ప్రదర్శన కనబరిచింది. ఉత్తమ్ సింగ్ పురుషుల జట్టుకు గోల్ చేయడం ప్రారంభించగా, తరువాత అమన్‌దీప్ లక్రా జట్టు ఆధిక్యాన్ని పెంచాడు. దీని తర్వాత ఆదిత్య లాలేజ్ వరుసగా గోల్స్ చేయడంతో అద్భుతమైన బ్రేస్‌ను సాధించాడు. ఫార్వర్డ్ ఆటగాళ్లు సెల్వం కార్తీ మరియు బాబీ సింగ్ ధామి కూడా ఒక్కొక్క గోల్ చేసి స్కోరు షీట్‌లో చోటు సంపాదించారు. భారత్ తమ డిఫెండింగ్‌లో పటిష్టంగా ఉండటంతో ఐర్లాండ్ ఒక ఓదార్పు గోల్ మాత్రమే చేయగలిగింది. కాగా యూరప్ పర్యటనలో ఐర్లాండ్ తర్వాత భారత్ తదుపరి ఫ్రాన్స్, ఇంగ్లాండ్, బెల్జియం మరియు ఆతిథ్య నెదర్లాండ్స్‌తో తదుపరి రెండు వారాల పాటు ఆడుతుంది. ఈ పర్యటనతో, హాకీ ఇండియా భారత పురుషుల జాతీయ జట్టు కోసం ప్రతిభ సమూహాన్ని బలోపేతం చేయడం మరియు తదుపరి తరం భారత హాకీ స్టార్‌లకు అంతర్జాతీయ మ్యాచ్ సమయాన్ని అందించడం లక్ష్యంగా పెట్టుకుంది.

### యుఎస్ స్మాష్ టేబుల్ టెన్నిస్‌లో..
# క్వార్టర్ ఫైనల్స్‌కు మానవ్-మనుష్
### సింగిల్స్‌లో శ్రీజ, సత్యన్ నిష్క్రమణ





**న్యూఢిల్లీ:** యుఎస్ స్మాష్ 2025 ప్రారంభ ఎడిషన్‌లో భారత నంబర్ 1 పురుషుల డబుల్స్ జోడీ మానవ్ ఠక్కర్ మరియు మనుష్ షా క్వార్టర్ ఫైనల్‌కు దూసుకెళ్లింది. అమెరికాలోని లాస్ వెగాస్‌లోని ఓర్లీన్స్ అరీనాలో జరిగిన ప్రీక్వార్టర్ ఫైనల్స్‌లో క్రొయేషియాకు చెందిన టోమిస్లావ్ పుకార్ మరియు స్లోవేనియాకు చెందిన లుబోమిర్ పిస్తేజ్ మిక్స్‌డ్ జోడీపై భారత ద్వయం 4గేమ్‌ల (12-14, 11-9, 11-8, 11-7) తేడాతో విజయం సాధించింది. వారు ఇప్పుడు క్వార్టర్ ఫైనల్స్‌లో నాల్గవ సీడ్ దక్షి ణ కొరియా జంట లిమ్ జోంగ్‌హూన్ మరియు అన్ జేహ్యున్‌తో తలపడనున్నారు. కాగా డబ్ల్యూటీటీ గ్రాండ్ స్మాష్ ఈవెంట్‌లో తమ తొలి సెమీఫైనల్ ప్రదర్శనను భారత్ జోడీ లక్ష్యంగా పెట్టుకుంది. తదుపరి దియా చిటాలేతో జతకట్టిన మనుష్, ప్రపంచ పతక విజేత హాంకాంగ్ జంట వాంగ్ చున్ టింగ్-డూ హోయ్ కెమ్ చేతిలో తీవ్రంగా పోరాడిన ఐదు గేమ్‌ల (3-11, 7-11, 11-5, 11-4, 7-11) మిక్స్‌డ్ డబుల్స్ క్వార్టర్ ఫైనల్ మ్యాచ్‌లో ఓడిపోయారు. రెండు ఆటలలో వెనుకబడిన భారత జంట అద్భుతమైన పునరాగమనం చేసి నిర్ణయాత్మక జట్టును నిలబెట్టింది. కానీ చివరికి, అనుభవజ్ఞులైన హాంకాంగ్ జంట చివరి ఆటలో వ్యూహాత్మక విజయంతో భారతీయులను అధిగమించింది. ఇక రెండో రౌండ్‌లో ముగిసిన భారత సింగిల్స్ ప్రచారం పురుషుల సింగిల్స్‌లో సత్యన్ జ్ఞానశేఖరన్ మరియు మహిళల సింగిల్స్‌లో శ్రీజ అకుల ఇద్దరూ తమ తమ మ్యాచ్‌ల్లో ఓడిపోవడంతో భారత సింగిల్స్ ప్రచారం రెండో రౌండ్‌లో ముగిసింది. సాథియాన్ తొలి గేమ్ గెలిచినప్పటికీ, నాలుగు గేమ్‌లలో చైనాకు చెందిన పెంగ్ జియాంగ్ చేతిలో ఓడిపోయింది, శ్రీజ తన వరుస గేమ్ రౌండ్ ఆఫ్ 32 మ్యాచ్‌అప్‌లో జపాన్ ప్యాడ్లర్ హునోకా హాషిమోటో చేతిలో ఓడిపోయింది.

### మహిళల తొలి టి20లో..
# భారత్ సూపర్ విక్టరీ




### ఇంగ్లండ్‌పై 6 వికెట్ల తేడాతో గెలుపు

**న్యూఢిల్లీ:** తొలి టీ20 సిరీస్‌లో ఇంగ్లండ్‌పై భారత మహిళలువిజయాన్ని నమోదు చేశారు. మాంచెస్టర్‌లో జరిగిన ఐదు మ్యాచ్‌ల నాల్గవ టీ20 సిరీస్‌లో ఇంగ్లాండ్‌పై 6 వికెట్ల తేడాతో చారిత్రాత్మక విజయాన్ని నమోదు చేసింది. ఇంగ్లండ్‌పై 3-1 తేడాతో భారత మహిళా క్రికెట్ జట్టు టీ20లో తిరుగులేని ఆధిక్యంలో నిలిచింది. ఈ సిరీస్‌లో ఇంకా ఒక ఆట మిగిలి ఉండగానే ఈ విజయం సాధించింది. దాదాపు రెండు దశాబ్దాల టీ20 క్రికెట్ ప్రయాణంలో ఈ విజయం ప్రాధాన్యతను సంతరించుకుంది. ఇక ఈ సిరీస్ అంతటా భారత స్పిన్నర్లు తమ ఆధిపత్యాన్ని కొనసాగించారు, ఇంగ్లాండ్‌ను 126 పరుగులకే పరిమితం చేశారు. ఆ తర్వాత భారత బ్యాటర్లు కేవలం 17 ఓవర్లలోనే 4 వికెట్లు మాత్రమే కోల్పోయి లక్ష్యాన్ని ఛేదించారు. ఆతిథ్య జట్టు టాస్ గెలిచి ముందుగా బ్యాటింగ్ ఎంచుకుంది. ఇంగ్లీష్ ఓపెనర్ సోఫియా డంక్లీ ప్రారంభంలోనే రెండు బౌండరీలతో భారత్‌పై ఒత్తిడి పెంచడం ప్రారంభించింది. కానీ ఆరో ఓవర్‌లో స్టార్ ఇండియన్ బౌలర్ దీప్తి శర్మ ఆమె ఇన్నింగ్స్‌ను తగ్గించింది. రెండు వికెట్లు త్వరగా కోల్పోయిన తర్వాత, కెప్టెన్ టామీ బ్యూమాంట్ మరియు ఆలిస్ కాప్సే భాగస్వామ్యాన్ని నిర్మించడం మరియు ఆట వేగాన్ని నియంత్రించడం ప్రారంభించారు. అయితే, భారత స్పిన్నర్లు వారి ప్రయత్నాలకు అడ్డుకట్ట వేశారు. 11వ ఓవర్లో వారి భాగస్వామ్యానికి చెక్ పెట్టి 17వ ఓవర్లో 7 వికెట్లకు 101 పరుగులకు అకస్మాత్తుగా పతనానికి కారణమయ్యారు. ఆల్ రౌండర్లు సోఫీ ఎక్లెస్టోన్ మరియు ఇస్సీ వాంగ్ ఏదో ఒకవిధంగా ఇంగ్లాండ్‌ను గౌరవప్రదమైన స్కోరుకు తీసుకెళ్లగలిగారు. ఇచ్చిన 20 ఓవర్లలో 126 పరుగులు చేశారు. 127 పరుగుల స్వల్ప లక్ష్యాన్ని ఛేదించే క్రమంలో భారత ఓపెనర్లు షఫాలీ వర్మ (31), స్మృతి మంధాన (32) 56 పరుగుల భాగస్వామ్యంతో బలమైన ఆరంభాన్ని అందించారు. తరువాతి 15 పరుగులలోపు ఇద్దరు ఓపెనర్లు వెనుదిరిగినప్పటికీ, వారు జెమిమా రోడ్రిగ్స్ మరియు కెప్టెన్ హర్మన్‌ప్రీత్ కౌర్‌లకు గట్టి పునాది వేశారు, వారు రెండు వికెట్లు ఆలస్యంగా కోల్పోయినప్పటికీ భారతదేశాన్ని విజయపథంలో నడిపించారు. ఇక ఈ నెల 12న జరిగే టీ20 సిరీస్‌లోని చివరి మ్యాచ్ కోసం భారత జట్టు బర్మింగ్‌హామ్‌కు బయలుదేరింది.



### ఆర్చరీ ప్రపంచ కప్ ఫైనల్స్‌కు
# భారత్ మహిళల జట్టు
### క్వార్టర్ ఫైనల్స్‌లో పురుషుల టీం ఔట్

**న్యూఢిల్లీ:** ఆర్చరీ ప్రపంచ కప్-2025 టోర్నమెంట్‌లో భారత మహిళల కాంపౌండ్ జట్టు ఫైనల్‌కు చేరుకుంది. అంటాల్యలో నిరాశపరిచిన ప్రపంచ కప్ తర్వాత భారత కాంపౌండ్ ఆర్చర్లు తిరిగి ఫామ్‌లోకి వచ్చారు, స్పెయిన్‌లో జరిగిన మాడ్రిడ్ ఆర్చరీ ప్రపంచ కప్‌లో మహిళల జట్టు బంగారు పతక మ్యాచ్‌కు చేరుకున్నారు. జ్యోతి సురేఖ వెన్నం, ప్రితికా ప్రదీప్, పర్నీత్ కౌర్‌లతో కూడిన భారత త్రయం సెమీఫైనల్లో ఇండోనేషియాను 230-226 తేడాతో ఓడించి, ప్రపంచ కప్ సర్క్యూట్‌లో ఈ సీజన్‌లో రెండవ ఫైనల్ ప్రవేశాన్ని నిర్ధారించుకుంది. అంతకుముందు, భారత్ ర్యాంకింగ్ రౌండ్‌లో అద్భుతమైన 2116 పాయింట్లను నమోదు చేసి చార్టులలో అగ్రస్థానంలో నిలిచింది. ఇక మొదటి రౌండ్ ఎలిమినేషన్లలో బైను పొందింది. ఆ తర్వాత, క్వార్టర్ ఫైనల్స్‌లో తమ ప్రచారాన్ని ప్రారంభించిన ఈ బృందం 235-226 విజయంతో ఎల్ సాల్వడార్‌పై ఆధిపత్యం చెలాయించారు. కాగా భారత పురుషుల కాంపౌండ్ జట్టు వరుసగా రెండోసారి ప్రపంచ కప్ పతకాన్ని కోల్పోయింది, క్వార్టర్ ఫైనల్‌లో ఫ్రాన్స్ చేతిలో 233-234 స్కోరు చేసి ఒక్క పాయింట్ తేడాతో ఓడిపోయింది.

### వింబుల్డన్‌లో
# స్వియాటెక్ విజయం

**న్యూఢిల్లీ:** వింబుల్డన్-2025లో ఇగా స్వియాటెక్ వరుస విజయాలతో దూసుకుపోతోంది. ప్రపంచ 8వ సీడ్ క్రీడాకారిణి లియుడ్మిలా సామ్సోనోవాను 6-2, 7-5 తేడాతో ఓడించి తన కెరీర్‌లో తొలిసారిగా వింబుల్డన్ సెమీఫైనల్లో తన స్థానాన్ని బుక్ చేసుకుంది. ఐదుసార్లు గ్రాండ్ స్లామ్ ఛాంపియన్ అయిన సామ్సోనోవాపై కమాండింగ్ ప్రదర్శనను ప్రదర్శించింది. ఆమె తొలిసారి మేజర్ క్వార్టర్ ఫైనలిస్ట్ అయిన సామ్సోనోవాపై ఆడింది. 19వ సీడ్ రష్యన్ క్రీడాకారిణిపై వరుసగా ఐదవ విజయాన్ని నమోదు చేయడానికి




స్వియాటెక్ 1 గంటా 49 నిమిషాలు పట్టింది. డబ్ల్యూటీఏ ప్రకారం ఆమె అజేయమైన హెడ్ టు హెడ్ రికార్డును 50కి పెంచుకుంది. ప్రపంచ నంబర్ 1గా మొత్తం 125 వారాలు గడిపిన స్వియాటెక్, ఇప్పుడు నాలుగు గ్రాండ్ స్లామ్‌లలోనూ సెమీఫైనల్‌కు చేరుకున్న నాల్గవ క్రియాశీల క్రీడాకారిణిగా నిలిచింది. అరినా సబలెంకా, విక్టోరియా అజరెంకా, కరోలినా ప్లిస్కోవా తర్వాతి స్థానంలో నిలిచింది. అలాగే 23 ఏళ్ల పోల్ ఈ సంవత్సరం 8-1 తేడాతో ఫైనల్ చేరుకుంది. ఈ సంవత్సరం, ఆమె రెండు వారాల క్రితం బాడ్ హోంబర్గ్‌లో జరిగిన తన మొట్టమొదటి గ్రాస్‌కోర్ట్ ఫైనల్‌కు చేరుకుంది. జెస్సికా పెగులాతో రన్నరప్‌గా నిలిచింది. తొలి గేమ్‌లో బ్రేక్ పాయింట్‌ను సేవ్ చేసుకుని, మొదటి సెట్‌ను ఆధిపత్యం చేయడంతో పాటు స్వియాటెక్ బలంగా ప్రారంభమైంది. ఆమె తన ఫస్ట్‌సర్వ్ పాయింట్లన్నింటినీ గెలుచుకుంది. రెండుసార్లు సామ్సోనోవాను బ్రేక్ చేసి 6-2తో కైవసం చేసుకుంది. రెండవ సెట్‌లో, స్వియాటెక్ 6-2, 4-2, 40-0తో ఆధిక్యంలో ఉంది, కానీ సామ్సోనోవా ఆలస్యంగా పునరాగమనం చేసి 5-5తో సమం చేసింది. కానీ స్వియాటెక్ తిరిగి 5-5తో సర్వ్ చేస్తూ, ఆమె 0-30తో వెనుకబడినప్పటి నుండి దృఢంగా నిలిచింది, తర్వాత తదుపరి గేమ్‌లో సామ్సోనోవాను ఓడించి విజయాన్ని సాధించింది. ప్రపంచ నంబర్ 1 అరినా సబలెంకా జర్మనీకి చెందిన లారా సీజ్‌మండ్ నుండి బలమైన సవాలును ఎదుర్కొని మహిళల సింగిల్స్ సెమీఫైనల్లో చోటు దక్కించుకుంది. మరో మ్యాచ్‌లో, క్వార్టర్ ఫైనల్ పోరులో అనస్తాసియా పావ్లియుచెంకోవాను 6-1, 7-6(9) తేడాతో ఓడించి చివరినాలుగు దశలో తన స్థానాన్ని సుస్థిరం చేసుకుంది.

# సెకండాఫ్‌లో ఐపిఒల సందడి..

**ముంబై, జులై 10:** ప్రైమరీ మార్కెట్‌లో ఈ యేడాది ఇప్పటి వరకు ఐపిఒల సందడి పెద్దగా లేదనే చెప్పాలి. మార్కెట్ ఒడుదుడుకుల కారణంగా ఈ కేలండర్ ఇయర్‌లో తొలి అర్ధ భాగంలో పరిమిత సంఖ్యలోనే కంపెనీలు పబ్లిక్‌ఇష్యూకు వచ్చాయి. అందులోనూ హెచ్‌డిఎఫ్‌సి బ్యాంకుకు చెందిన హెచ్‌డిబి ఫైనాన్షియల్ రూ.12,599కోట్ల ఐపిఒ మినహా చెప్పుకోదగ్గవి ఏవీ మార్కెట్లోకి రాలేదు. ఈ యేడాది ద్వితీయార్థంలో మాత్రం పెద్ద పెద్ద కంపెనీలు ఎంట్రీ ఇవ్వనున్నాయి. మొత్తంగా 50కిపైగా కంపెనీలు సుమారు రూ.1.50 లక్షల కోట్లు మార్కెట్ నుంచి సమీకరించనున్నాయని జెఫ్రీస్ ఫైనాన్షియల్ గ్రూప్ అంచనా వేస్తోంది. సెకండాఫ్‌లో రానున్న ఐపిఒల జాబితాలో టాటా కేపిటల్ లిమిటెడ్, ఐసిఐసిఐ ప్రుడెన్షియల్ సెట్ మేనేజ్‌మెంట్ కంపెనీ, నేషనల్ సెక్యూరిటీస్ డిపాజిటరీ లిమిటెడ్, ఎల్‌జి ఎలక్ట్రానిక్స్ ఇండియా, మీషో, గ్రో ఇన్వెస్ట్‌మెంట్ టెక్ ప్రైవేట్ లిమిటెడ్, లెన్స్‌కార్ట్ సొల్యూషన్స్ వంటివి ఈ జాబితాలో ఉన్నాయి. ఈ యేడాది తొలి అర్ధభాగంలో కేవలం




24 ఐపిఒలు మాత్రమే ఐపిఒకు వచ్చాయి. అంతకు ముందు యేడాది ఇదే సమయంలో 91 సంస్థలు పబ్లిక్ ఇష్యూకు రావడం విశేషం. విదేశీ ఇన్వెస్టర్ల కొనుగోళ్లు, ఆర్‌బిఐ వడ్డీరేట్ల తగ్గింపు వంటివి మార్కెట్‌లో కొత్త ఉత్సాహానికి కారణమని జెఫ్రీస్ పేర్కొంది. టాటా గ్రూప్‌నకు చెందిన టాటా కేపిటల్ ఈ యేడాది చివరికి ఐపిఒకు రావొచ్చు. మార్కెట్ నుంచి దాదాపు రూ.17,200 కోట్లు సమీకరించనుందని అంచనా. దక్షిణ కొరియాకు చెందిన ఎలక్ట్రానిక్స్ దిగ్గజం ఎల్‌జి ఎలక్ట్రానిక్స్ ఇండియా కూడా రూ.15వేల కోట్లు సమీకరించేందుకు పబ్లిక్ ఇష్యూకు రానుంది. ప్రమోటర్లు తమ వాటాలను విక్రయించనున్నారు. కళ్లజోళ్ల తయారీ సంస్థ లెన్స్‌కార్ట్ కూడా సుమారు రూ.8,600 కోట్లు మార్కెట్ నుంచి సమీకరించనుంది. ఇవికాకుండా హీరో ఫిన్‌కార్ప్ రూ.3,408 కోట్లు, జెఎస్‌డబ్ల్యూ సిమెంట్ రూ.4వేల కోట్లు, ఎన్‌ఎస్‌డిఎల్ రూ.3,421 కోట్లు సమీకరించేందుకు ఐపిఒకు వచ్చేందుకు సన్నద్ధమవుతున్నాయి.

## టాటా కన్సల్టెన్సీ నికర లాభం రూ.12,760కోట్లు

**ముంబై, జులై 10:** ఐటీ దిగ్గజం టిసిఎస్ 2025-26 ఆర్థిక సంవత్స రం మొదటి త్రైమాసికం ఫలితాలను గురువారం ప్రకటించింది. ఏకీకృత నికర లాభంలో 6 శాతం పెరిగి కంపెనీ నికర లాభం 12,760 కోట్లుగా నమోదైంది. గతేడాదితో పోలిస్తే, ఏకీకృత నికర లాభం 4.4 శాతం పెరిగింది. కార్యకలాపాల నుండి ఏకీకృత ఆదాయం వార్షిక ప్రాతిపదికన (సంవత్స రానికి) 1.3 శాతం స్వల్పంగా పెరిగి 63,437 కోట్లకు చేరింది. గత యేడాది ఇదే కాలంతో పోలిస్తే, 64,479 కోట్ల నుండి 1.6 శాతం తగ్గింది. మార్కెట్ నిపుణులు రూ.64,342.93 కోట్లుగా అంచనా వేశారు. ఒక రూపాయి ముఖ విలువ కలిగిన ఈక్విటీ షేరుకు 11 మధ్యంతర డివిడెండ్‌ను ప్రకటించింది. చెల్లింపుకు అర్హత కలిగిన వాటాదారులను నిర్ణయించడానికి కంపెనీ జూలై 16, 2025ని రికార్డు తేదీగా నిర్ణయించింది. విభాగాల వారీగా, ఇంధనం, వనరులు మరియు యుటిలిటీలు




స్థిరమైన కరెన్సీలో 2.8 శాతంతో సంవత్సరానికి అత్యధిక వృద్ధిని నమోదు చేశాయి, తరువాత సాంకేతికత మరియు సేవలు 1.8 శాతం వృద్ధిని నమోదు చేశాయి. బ్యాంకింగ్, ఆర్థిక సేవలు, బీమా రంగం 1.0 శాతం స్వల్ప పెరుగుదలతో స్థిరంగా ఉంది. దీనికి విరుద్ధంగా, లైఫ్ సైన్సెస్ మరియు హెల్త్‌కేర్ మరియు కమ్యూనికేషన్ మరియు మీడియా రెండూ ఒక్కొక్కటి 9.6 శాతం పదునైన

# మరోసారి ఎల్‌ఐసిలో వాటాల విక్రయం

**న్యూఢిల్లీ, జులై 10:** ప్రభుత్వ రంగ జీవిత బీమా సంస్థ లైఫ్ ఇన్సూరెన్స్ కార్పొరేషన్ (ఎల్‌ఐసి) కేంద్ర ప్రభుత్వం మరోసారి తన వాటాను విక్రయించనుంది. పెట్టుబడుల ఉపసంహరణ విభాగం దీనిపై పనిచేస్తోందని సంబంధిత వర్గాలు పేర్కొన్నాయి. ఎల్‌ఐసిలో కేంద్రానికి ప్రస్తుతం 96.5శాతం వాటా ఉంది. 2022 మే నెలలో ఐపిఒలో భాగంగా 3.5శాతం వాటాను కేంద్రం విక్రయించింది. ఒక్కో షేరుకు ధరల శ్రేణిని రూ.902-949గా పేర్కొంది. తద్వారా రూ.21వేల కోట్లు ఖజానాకు సమకూరాయి. ఈ నేపథ్యంలో ఎల్‌ఐసిలో ఆఫర్ ఫర్ సేల్ రూపంలో తదుపరి వాటా విక్రయానికి ప్రభుత్వం గ్రీన్ సిగ్నల్ ఇచ్చినట్లు కూడా పేర్కొన్నాయి. ప్రస్తుతానికి ఈ చర్చలు ఇంకా ప్రారంభ దశలో ఉన్నాయని తెలిసింది. మార్కెట్ పరిస్థితులకు అనుగుణంగా వాటా విక్రయ ప్రక్రియను పెట్టుబడుల ఉపసంహరణ విభాగం పూర్తి చేయనుంది.




2027 మార్చి 16 నాటికి పబ్లిక్ షేర్ హోల్డింగ్‌ను 10శాతం ఉండాలన్న నిబంధనను చేరుకోవడంలో భాగంగా మరో 6.5శాతం వాటాను కేంద్రం విక్రయించాల్సి ఉంటుంది. అయితే ఎంత మేర వాటా విక్రయిస్తారు? ఎంత ధరకు విక్రయిస్తారు? ఎప్పుడు విక్రయిస్తారు? అనేవివరాలు కూడా తెలియాల్సి ఉంది. ప్రస్తుతం ఎల్‌ఐసి మార్కెట్ విలువ రూ.5.85 లక్షల కోట్లుగా ఉంది.

## వందేళ్లయినా ఎఐ ఈ పని చేయలేదు: బిల్‌గేట్స్ ఆసక్తికర వ్యాఖ్యలు

**వాషింగ్టన్, జులై 10:** కృత్రిమ మేధతో ఉద్యోగాలు పోయే ప్రమాదం ఉందని ఆందోళన వ్యక్తమవుతూనే ఉంది. అయితే వాటివల్ల కొత్త ఉపాధి అవకాశాలు లేకపోలేదనేది నిపుణుల మాట. ఈ అంశంపై తాజాగా మైక్రోసాఫ్ట్ సహ వ్యవస్థాపకుడు బిల్‌గేట్స్ స్పందిస్తూ ఆసక్తికర వ్యాఖ్యలు చేశారు. వచ్చే 100 యేళ్లయినా ప్రోగ్రామర్లను ఎఐ భర్తీ చేయలేదని అన్నారు. ఇక కోడింగ్‌కు కూడా మానవ మేధ అవసరమని అభిప్రాయపడ్డారు. ఓ ఇంటర్వ్యూలో మాట్లాడుతూ ఆయన ఈ వ్యాఖ్యలు చేశారు. 'ప్రోగ్రామింగ్ రంగంలో ఎఐ మనకు అసిస్టెంట్‌గా వ్యవహరిస్తుంది. డీబగ్గింగ్ లాంటి బోరింగ్ అంశాల్లో సాయం చేస్తుంది. అంతేగానీ, పూర్తిగా ప్రత్యామ్నాయంగా మారదు. ప్రోగ్రామింగ్‌లో అత్యంత సవాల్‌తో కూడుకున్నది ఏంటంటే, క్లిష్టమైన సమస్యను సృజనాత్మకంగా పరిష్కరించడం. దాన్ని మెషిన్స్ చేయలేవు. ప్రోగ్రామింగ్‌కు జడ్జిమెంట్, ఊహాత్మక ఆలోచనా ధోరణి, పరిస్థితులకు అనుకూలంగా సర్దుబాటు అవసరం. ఈ లక్షణాలు ఎఐలో లోపించాయి అని బిల్‌గేట్స్ అన్నారు. ఇక కోడింగ్ రాయడమంటే కేవలం టైపింగ్ చేయడం కాదు. చాలా లోతుగా ఆలోచించాల్సి ఉంటుందని బిల్‌గేట్స్ తెలిపారు. మానవ మేధకు ఉండే సృజనాత్మకతకు ఏ అల్గారిథమ్ సరిపోదు అని అభిప్రాయపడ్డారు. గతంలోనూ బిల్‌గేట్స్ ముప్పు తక్కువేనని ఆయన అంచనా వేశారు. సమస్యలను పరిష్కరించే సామర్థ్యం, సృజనాత్మకత, పరిస్థితులకు తగ్గట్టుఆ సామర్థ్యాన్ని మెరుగుపర్చుకొనే లక్షణాన్ని ఎఐ ఇంకా సొంతం చేసుకోలేకపోవడమే ఇందుకు కారణమని నాడు చెప్పారు. 2030 నాటికి ప్రపంచవ్యాప్తంగా 8.5 కోట్ల ఉద్యోగాలను ఎఐ భర్తీ చేసే అవకాశం ఉందని ఇటీవల వరల్డ్ ఎకనామిక్ ఫోరమ్ అంచనా వేసింది. అదే సమయంలో 9.7 కోట్ల కొత్త ఉద్యోగాల సృష్టి జరగొచ్చని ఆశాభావం వ్యక్తం చేసింది. దీనిపైనా గేట్స్‌స్పందిస్తూ, ఎఐ వల్ల పొంచి ఉన్న ముప్పు గురించి తానూ ఆందోళన చెందుతున్నట్లు తెలిపారు.



# నష్టాలను వీడని స్టాక్ సూచీలు

**ముంబై, జులై 10:** దేశీయ స్టాక్‌మార్కెట్లు గురువారం నష్టాల్లో ముగిసాయి. భారత్-అమెరికా ట్రేడ్ డీల్‌పై సందిగ్ధత, మొదటి త్రైమాసిక ఫలితాల నేపథ్యంలో ఇన్వెస్టర్లు అప్రమత్తత పాటించారు. భారతీ ఎయిర్‌టెల్, హెచ్‌డిఎఫ్‌సి వంటి షేర్లు సూచీలపై ప్రభావం చూపాయి. దీంతో సూచీలు వరుసగా రెండోరోజూ నష్టాల్లో ముగిసాయి. ఉదయం 83,658.20 పాయింట్ల వద్ద లాభాల్లో ప్రారంభమైన కాసేపటికే నష్టాల్లోకి జారుకున్న సూచీ ఇంట్రాడేలో 83,134.97 పాయింట్ల వద్ద కనిష్టానికి చేరింది. చివరికి 345.80 పాయింట్లు నష్టపోయి 83,190.28 పాయింట్ల వద్ద నిలిచింది. నిఫ్టీ కూడా 120.85 పాయింట్లు క్షీణించి 25,355.25 పాయింట్ల వద్ద నిలిచింది. డాలరుతో మారకంలో రూపాయి విలువ రూ.85.67గా ఉంది. భారతీ ఎయిర్‌టెల్, ఏసియన్ పెయింట్స్, ఇన్ఫోసిస్, బిఇఎల్, టెక్ మహీంద్రా షేర్లు అమ్మకాలతో నష్టాల్లో ముగిసాయి.



మారుతి సుజుకీ, టాటా స్టీల్, బజాజ్ ఫైనాన్స్, బజాజ్ ఫిన్‌సర్వ్, ట్రెంట్ షేర్లు లాభాల్లో ముగిసాయి. అంతర్జాతీయ విపణిలో బ్రెంట్ క్రూడాయిల్ బ్యారెల్ ధర 69.44 డాలర్ల వద్ద ట్రేడవగా, బంగారం ఔన్సు 3,331 డాలర్ల వద్ద కొనసాగింది.

## వాణిజ్యం

### 'మెటా'లో పనిచేయడం.. కేన్సర్ కంటే ప్రమాదం..

**వాషింగ్టన్, జులై 10:** ప్రముఖ టెక్ కంపెనీ మెటా సూపర్ ఇంటలిజెన్స్ ల్యాబ్‌ను ఏర్పాటు చేసేందుకు ముమ్మరంగా ముందుకు సాగుతున్న తరుణంలో కంపెనీ మాజీ ఉద్యోగి చేసిన వ్యాఖ్యలు వైరల్‌గా మారుతున్నాయి. కంపెనీలో ఉద్యోగం మానేసి బయటకు వస్తున్న సమయంలో అంతర్గతంగా ఆ ఉద్యోగి ఇ-మెయిల్ పంపించాడు. దీనిలో కంపెనీ కృత్రిమమేధ విభాగం గురించి తీవ్రమైన ఆందోళనలు లేవనెత్తారు. ది ఇన్ఫర్మేషన్‌లో టిజ్మెన్ బ్లాంకెవర్ట్ రాసిన కథనంలో మెటాలోని సంస్కృతిని సంస్థ అంతటా వ్యాపిస్తున్న 'మెటాస్టాటిక్ కేన్సర్'తో పోల్చాడు. మెటా ఎల్‌ఎల్‌ఎంఎం మోడళ్లపై పనిచేసే బృందంలక్ష బ్లాంకెవర్ట్ కూడా కొంత కాలం పనిచేశాడు. ఉద్యోగం నుంచి నిష్క్రమించే ముందు అతడు మెటా నాయకత్వాన్ని, అక్కడి పని విధానాన్ని విమర్శిస్తూ ఒక సుదీర్ఘ లేఖ రాశాడు. 'మెటాలో పని చేస్తున్నన్ని




రోజులు చాలా మంది ఉద్యోగులు ఎంతో నష్టపోయారు. అక్కడ భయంతో కూడిన సంస్కృతి ఉంది. తరచుగా పనితీరు సమీక్షలు, తొలగింపులు ఉద్యోగుల నైతిక స్థైర్యాన్ని, సృజనాత్మకతను దెబ్బతీశాయి. ప్రస్తుతం 2వేల మందికి పైగా బలంగా ఉన్న ఎఐ విభాగానికి దిశా నిర్దేశం కొరవడింది. చాలా మందికి మెటాలో పని చేయడం ఇష్టం లేదు. తమ మిషన్ ఏమిటో కూడా వారికి తెలియదు. పదే పదే అంతర్గత విభేదాలు, అస్పష్టమైన లక్ష్యాలు నిర్దేషిస్తారు. ఇది జట్టు నూతన ఆవిష్కరణల సామర్థ్యాన్ని దెబ్బతీస్తుంది. దీంతో పనిచేయక పోవడం మాత్రమే కాదు, మెటాస్టాటిక్ కేన్సర్‌లా ఇది సంస్థను ప్రభావితం చేస్తుంది' అని ఆయన అన్నారు. ఓపెన్ ఎఐ, గూగుల్ డీప్‌మైండ్ వంటి ప్రత్యర్థులను ఎదుర్కొనేందుకు మెటా తన ఎఐ కార్యకలాపాలను దూకుడుగా విస్తరిస్తున్న నేపథ్యంలో ఆయన విమర్శలు గుప్పించారు. ఆర్టిఫిషియల్ జనరల్ ఇంటెలిజెన్స్ (ఎజిఐ) నిర్మాణంపై దృష్టిసారించే సూపర్ ఇంటెలిజెన్స్ ల్యాబ్స్ అనే కొత్త విభాగాన్ని కంపెనీ ఇటీవల సృష్టించింది. మెటా పరిశ్రమ అంతటా అగ్రశ్రేణి ప్రతిభావంతులను నియమించుకుంటోంది.

Printed and Published by Gireesh Sanghi, CMD and Managing Editor on behalf of AGA Publications Ltd., at Flat.No. 22, G Block ,Industrial park Auto Nagar , Gajuwaka, Visakhapatnam-530 012, Phones:2706784,2706785,2706786,2706787,2706622, Fax: 2706522, RNI No.64864/96, Editor : *Damerla Sai Baba, *Responsible for selection of News under the PRB Act. Regd.No. H/SD/337/12-14.